సూపర్ నా సంచలనాల సైటిల్స్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

9-10-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 248 పేజీలు: 16 వెల: 6.50


## బీహార్ కూటములో సీట్ల తకరారు!

## మద్రాసు హైకోర్టు తీర్పుపై సుప్రీంలో విజయ్ సవాల్

5లో



ప్రమాదం వివరాలను అధికారులను అడిగి తెలుసుకుంటున్న హోంమంత్రి అనిత

# భగ్గుమన్న పటాసుల తయారీ కేంద్రం

### ఏడుగురు దుర్మరణం, వారిలో ఆరుగురు మంటల్లో బుగ్గి

### కోనసీమ జిల్లా రాయవరంలో దుర్ఘటన

### మృతుల కుటుంబాలను ఓదార్చిన హోంమంత్రి అనిత

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 8 (ప్రభాతవార్త):** బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం జరిగి ఏడుగురు మృతి చెందగా వీరిలో ఆరుగురు సజీవదహనమైన విషాద సంఘటన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం కొమరిపాలెం శివారు వి.సావరంలో శ్రీ గణపతి ఫైర్ వర్క్స్ కేంద్రంలో జరిగింది. ఈ సంఘటన తెలిసిన వెంటనే హుటా >>2

## సిఎం చంద్రబాబు ఆవేదన 2లో

# రాష్ట్రానికి భారీ ఎఫ్‌డిఐ



బుధవారం ఎస్ఐపిబి సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

## రూ. 87, 520 కోట్లతో విశాఖలో 'రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్' ఏర్పాటు

### రూ. 1,14,824 కోట్ల పెట్టుబడులకు 11వ ఎస్ఐపిబి ఆమోదం

### 26 ప్రాజెక్టులద్వారా 67 వేలమందికి పైగా ఉద్యోగావకాశాలు

### మెగా ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు

**విజయవాడ,అక్టోబరు 08, ప్రభాతవార్తప్రతినిధి:** పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించిందని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని (ఎఫ్‌డిఐ) ఆకర్షించిందన్నారు. అమెరికావెలుపల అతిపెద్ద డేటాసెంటర్‌ను గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా లిమిటెడ్ విశాఖలో ఏర్పాటు చేయనుందన్నారు. రూ.87,520 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఈ డేటా సెంటర్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన 11వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది. విశాఖలోని తర్లువాడ, అడవివరం, అచ్యుతాపురం సమీపంలోని రాంబిల్లి వద్ద మూడు క్యాంపస్‌లలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్లను ఏర్పాటు చేయనుంది. విశాఖకు రానున్న కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు అనుసంధానంగా ఈ క్యాంపస్‌లు ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రాజెక్టుతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల ద్వారా రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. తద్వారా 67,218 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. దాదాపు 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఎస్ఐపిబి సమావేశం.. ఇంధన రంగంతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, ఏరో స్పేస్, ఆటోమొబైల్ మాన్యుఫాక్చరింగ్ రంగాలతో పాటు పర్యాటకానికి ఊతం ఇచ్చేలా ఆతిథ్య రంగానికి చెందిన ప్రాజెక్టులకు ఆమోదాన్ని తెలియచేసింది. రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ద్వారా దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఎపికి సాధించటంపై ఐటి మంత్రి నారా లోకేష్‌కు ముఖ్యమంత్రి, మంత్రులు అభినందనలు తెలియచేశారు. క్వాంటం వ్యాలీ తరహాలోనే డేటా సెంటర్లు ఎపికి టెక్నాలజీ గేమ్ చేంజర్‌గా మారతాయనిఅన్నారు. కేవలం 15 నెలలకాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని సిఎం ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. డేటా సెంటర్లతో ఓ ఎకో సిస్టం వస్తోందని.. విశాఖ నగరం తదుపరి స్థాయి ఎఐ సిటీగా మారుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యుత్ తక్కువ ధరకు అందిస్తే ఐటీరంగానికి మేలు జరుగుతుందని సిఎం వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకూ జరిగిన 11 ఎస్ఐపిబిల ద్వారా రూ.7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 6.20 లక్షల మందికి నేరుగా ఉద్యోగాలు దక్కనున్నాయి.

క్వాంటం వ్యాలీ తరహాలోనే రాష్ట్రానికి వస్తున్న ఈ డేటా సెంటర్లు టెక్నాలజీ రంగంలో కీలక మలుపు అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. విశాఖ పారిశ్రామిక అభివృద్ధికోసం ఏర్పాటు చేసిన ఎకనమిక్ కారిడార్ తరహాలోనే రాయల >>2



# పసిడి మరింత పైపైకి

### ఆల్‌టైమ్ గరిష్టానికి బంగారం, వెండి ధరలు

### అప్పుడు తులం రూ. 99, ఇప్పుడు రూ. 1.25 లక్షలు పైనే

**ముంబయి, అక్టోబరు 8:** బంగారం ధరలు చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా సరికొత్త రికార్డు సృష్టించాయి. బుధవారం అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర తొలిసారిగా ఔన్సుకు 4,000 డాలర్ల మార్కును దాటింది. ఈ ప్రభావంతో భారత మార్కెట్లోనూ ధరలు ఆకాశాన్నంటాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి, రాజకీయ ఉద్రిక్తతలే బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అమెరికాలో ప్రభుత్వ షట్‌డౌన్, ఫ్రాన్స్‌లో రాజకీయ సంక్షోభం, జపాన్, అర్జెంటీనాలలో ఆర్థిక ఆందోళనలు, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం తీవ్రతరం కావడం వంటి కారణాలతో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. దీనికితోడు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చనే అంచనాలు కూడా పసిడికి మరింత డిమాండ్ పెంచుతున్నాయి. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో 10 గ్రాముల బంగారం ధర రూ.1,22,000 దాటి ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరింది. అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 4,002.53 డాలర్ల వద్ద ఆల్ టైమ్ రికార్డును నమోదుచేసింది. అదే సమయంలో యూఎస్‌కమొడిటీ ఎక్స్ఛేంజ్‌లో డిసెంబర్ గోల్డ్ ఫ్యూచర్స్ 0.5శాతం పెరిగి ఔన్సుకు 4,025 డాలర్ల వద్దట్రేడ్‌అయింది. ఇక దేశీయమార్కెట్ విషయానికొస్తే, ఎంసిఎక్స్‌లో డిసెంబర్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర బుధవారం ఉదయం ట్రేడింగ్‌లో ఏకంగా రూ.1,22,101కి చేరింది. ప్రస్తుతం 0.69 శాతం పెరుగుదలతో రూ.1,21,949 వద్ద కొనసాగుతోంది. బంగారం బాటలోనే వెండి కూడా పయనించింది. సిల్వర్ ఫ్యూచర్స్ 0.73 శాతం పెరిగి కెజి ధర రూ.1,46,855 పలికింది. ఈ ఏడాది ఇప్పటికే దేశీయంగా బంగారం >>2



## బాణాసంచా ప్రమాదంపై డి.సిఎం పవన్ దిగ్భ్రాంతి

**విజయవాడ,అక్టోబరు 8, ప్రభాతవార్తప్రతినిధి:** బాణాసంచా తయారీ కేంద్రంలో అగ్ని ప్రమాదం తీవ్ర ఆవేదన కలిగించిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యారించారు. డిసిఎంవో కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో బాణసంచా తయారీ కేంద్రంలో చోటు అగ్ని ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం పాలయ్యారని తెలిసి తీవ్రమైన బాధ కలిగిందని పవన్ అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. ఈ ప్రమాదంపై జిల్లా అధికార యంత్రాంగం నుంచి వివరాలు అందాయి. ఈ దురదృష్టకర ఘటనలో క్షతగాత్రులైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశాను. దీపావళి సమయంలో బాణాసంచా తయారీ కేంద్రాల్లో, సంబంధిత గోదాముల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు అమలయ్యేలా చర్యలు చేపట్టాలి. మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం భరోసాగా ఉంటుంది అన్నారు.

## అనంతపురం మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి నాగమణి సస్పెన్షన్

### శిశు గృహంలో నెలల పసికందు మరణం కేసులో తొలి వేటు

**విజయవాడ,అక్టోబరు 8,ప్రభాతవార్త ప్రతినిధి:** అనంతపురం శిశుగృహంలో రెండు నెలల పసికందు మాస్టర్ నిరూప్ మృతిపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. శిశుగృహను పర్యవేక్షించడంలో లోపం, బాలుడు మరణించినా ప్రాథమిక నివేదికను ఉన్నతాధికారులకు సకాలంలో తెలియచేయడంలో జాప్యం కారణంగా ఆ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్) పిడి నాగమణిని సస్పెండ్ చేసింది. ఈమేరకు మహిళా శిశుసంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఘటనకుకారణాలపై పూర్తి సమాచారం సేకరించి దానికనుగుణంగా ఇతర బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

# రూ. 212 కోట్లతో రాజ్‌భవన్

### నిర్మాణానికి సిఆర్‌డిఎ ఆమోదం: సిఎం చంద్రబాబు

### భూములిచ్చిన ఊళ్లోనే రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాలి

### అమరావతితోపాటు స్థానిక రైతులూ అభివృద్ధి చెందాలి: సిఎం

**విజయవాడ అక్టోబర్ 8,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి అభివృద్ధితో పాటు... రాజధానికి భూములిచ్చిన రైతులు కూడా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లను తక్షణం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 53వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. మొత్తంగా 18 అంశాలపై అథార్టీ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాజధాని నిర్మాణ పనులు రీస్టార్ట్ చేశాం. రాజధాని కోసం భూములను త్యాగం చేసిన రైతులకే మొదటగా రాజధాని అభివృద్ధి ఫలాలు అందాలి. రాజధాని రైతులకు కౌలు చెల్లింపుల్లోనూ ఎలాంటి జాప్యం జరగకూడదు. భూములిచ్చిన రైతులకు ఎక్కడ రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తామని చెప్పామో... అక్కడే ఇవ్వాలి. ఏ ఊళ్లో భూములిచ్చిన వారికి ఆ ఊళ్లోనే ప్లాట్లు ఇస్తామని హామీ ఇచ్చాం.. అలాగే ఎలాట్మెంట్ చేయాలి. రాజధాని నిర్మాణ పనుల్లో మరింత వేగం పెరగాలి. సెక్రటేరియేట్ టవర్లతో సహా ఇతర నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి. వెస్ట్ బైపాస్ రోడ్డును వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. ఏమైనా సాంకేతిక ఇబ్బందులుంటే.. వాటిని వెంటనే పరిష్కరించుకుని ఖాజా టోల్ గేట్ దగ్గర జాతీయ రహదారిని చేరేలా ఉన్న రోడ్ నిర్మాణ పనులను పూర్తి చేయాలి. కరకట్ట రోడ్డును విస్తరించాలి. మూడు నెలల్లో రాజధాని నగరాన్ని ఓ రూపునకు తీసుకురావాలి." అని సిఎం చెప్పారు.

**రాజ్ భవన్ సహా వివిధ నిర్మాణలకు ఆమోదం..**

అమరావతిలో గవర్నర్ నివాసం రాజ్ భవన్ నిర్మాణానికి సిఆర్‌డిఎ అథార్టీ ఆమోదించింది. రూ. 212 కోట్ల వ్యయంతో రాజ్ భవన్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. కృష్ణా నదీ ఒడ్డున అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా రాజ్ భవన్ నిర్మాణం జరగనుంది. రాజ్ భవన్ నిర్మాణానికి సంబంధించిన డిజైన్ అద్భుతంగా ఉండాలని సిఎం సూచించారు. మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి 25 శాతం నిధులను సిఆర్‌డిఎ ఇచ్చేందుకు అథార్టీ



ఆమోదం తెలిపింది. రాజధాని ప్రాంతంలో నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి అథార్టీ అంగీకరించింది. రాజధాని నగర జోనింగ్ నిబంధనల్లో గ్రీన్ సర్టిఫైడ్ భవనాలు ఉండేలా అవసరమైన మార్పులు చేర్పులు అథార్టీ ఆమోదించింది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి ఎగ్జిక్యూటీవ్ ఏజెన్సీగా సిఆర్‌డిఎ వ్యవహరించేలా >>2

## క్వారీలో పిడుగు పడి ముగ్గురు మృతి

### శ్రీకాకుళం జిల్లాలో ఘటన

**శ్రీకాకుళం, అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లాలోని మెళియాపుట్టి మండలంలో దుర్ఘటన జరిగింది. మండలంలోని జంగాలపాడులోని క్వారీలో పిడుగు పడి ముగ్గురు మృతి చెందారు. మరో నలుగురికి గాయాలయ్యాయి. గాయపడిన క్షతగాత్రులను వెంటనే వేర్వేరు ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

**క్షతగాత్రులను పరామర్శించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ:** పిడుగుపాటుకు గురైన బాధితులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వరరెడ్డితో కలిసి బుధవారం పరామర్శించారు. జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులనుకలిసి సంఘటనగురించి అడిగి తెలుసుకున్నారు. కూలి పనులు చేస్తూ పిడుగుపాటుకు గురై షాక్ నుండి బయటపడిన తీరును జిల్లా కలెక్టర్‌కు బాధితులు వివరించారు. చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్యపరిస్థితిపై వైద్యులను అడిగి ఆరా తీశారు. మెరుగైన >>2

# విద్యా వ్యవస్థను నం.1 చేయడమే లక్ష్యం

### ఉపాధ్యాయుల సహకారం కూడా కావాలి: మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చర్చించుకుని మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో ఎమ్మెల్సీలు ఆలపాటి రాజేంద్రప్రసాద్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు అంతర్ జిల్లా బదిలీల ఉపాధ్యాయులు, భాషా పండితులతో మంత్రి సమావేశమయ్యారు. టీచర్ల అంతర్ జిల్లా బదిలీలను (మ్యూచువల్, స్పౌజ్) విజయవంతంగా నిర్వహించడంతో పాటు ఏళ్లుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న భాషా పండితుల సమస్యను పరిష్కరించడం పట్ల మంత్రి నారా లోకేష్‌ను ప్రత్యేకంగా కలిసి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విద్యాశాఖలో మొదటి ఏడాది సంస్కరణలు పూర్తిచేశాం. వచ్చే నాలుగేళ్ల పాటు ఫలితాలపైనే దృష్టిసారిస్తాం. గత ప్రభుత్వం మాదిరిగా విద్యార్థులను డ్రాప్ బాక్స్‌లోపెట్టి దొంగ లెక్కలు చూపబోం. పారదర్శకంగా వ్యవహరిస్తాం. విద్యాశాఖను ఛాలెంజింగ్‌గా తీసుకున్నాం. ఎపిలో




విద్యావ్యవస్థను నెం.1గా తీర్చిదిద్దాలనేదే లక్ష్యం. ఇందుకు ఉపాధ్యాయుల సహకారం కావాలి. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచించాలి. అభ్యసన ఫలితాల్లో విద్యార్థులు వెనుకబడి ఉన్నారు. దీనిని అధిగమించేందుకు కృషిచేస్తున్నాం. 150రోజుల్లో డిఎస్సీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేశాం. ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించాం.

**విద్యార్థులకు బాగా చదువు చెబితే అదే పెద్ద గిఫ్ట్**

టీచర్ల అంతర్ జిల్లా బదిలీలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు భాషా పండితులకు పదోన్నతులుకల్పించిన మంత్రి నారా >>2



సుసుము కిటగావా



రిచర్డ్ రాబ్సన్



ఒమర్ ఎం.యాఘి

## రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

### ఎడారి గాలి నుంచి నీటి సేకరణ టెక్నాలజీ ఆవిష్కరణ, మెటల్ ఆర్గానిక్స్ ఫ్రేమ్‌వర్క్స్ అభివృద్ధికి గుర్తింపు

### మానవాళి సవాళ్లకు పరిష్కారం చూపే పరిశోధకులుగా ప్రశంసలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** కొత్త తరహా మాలిక్యులర్ ఆర్కిటెక్చర్‌ను అభివృద్ధి చేసినందుకు శాస్త్రవేత్తలు సుసుము కిటగావా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ ఎం.యాఘిలకు రసాయన శాస్త్రంలో నోబెల్ పురస్కారం లభించింది. లోహ-సేంద్రీయ చట్రాల అభివృద్ధి ద్వారా, మానవ సమాజం ఎదుర్కొంటున్న కొన్ని సవాళ్లను పరిష్కరించడానికి కొత్త అవకాశాలను అందించారు అని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ తెలిపింది. ఈ ముగ్గురూ ఎడారి గాలి నుండి నీటిని సేకరించడానికి, కార్బన్ డయాక్సైడ్‌ను సంగ్రహించడానికి ఉపయోగపడే పరమాణు నిర్మాణాలను సృష్టించారని అకాడమీ తెలిపింది. >>2

# అమరావతి నిర్మాణానికి మరో సంస్థ

### గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు సహా పలు ప్రాజెక్టులు

**విజయవాడ,అక్టోబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణం కోసం మరో సంస్థను ఏర్పాటు చేశారు. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌తో పాటు పలు ప్రాజెక్టులను ఈసంస్థ చేపట్టనుంది. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణ, ఆర్థిక అంశాలు, అప్పులు, చెల్లింపులతోపాటు ఇతర అంశాలన్నిటనీ ఇది పర్యవేక్షించనుంది. కంపెనీ చట్టంకింద ఏర్పాటు చేసే ఈ సంస్థకు పదిలక్షల షేర్లను ఒక్కోటి రూ.10 చొప్పున కేటాయించారు. బోర్డు డైరెక్టర్ల నిర్ణయం మేరకు ఈ ధర పెరుగుదల ఉండదనుంది. ఇప్పటికే రాజధాని కోసం ఏర్పాటుచేసిన ఎపి సిఆర్‌డిఏతోపాటు అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కూడా ఉంది. ఇవికాకుండా వేర్వేరు పేర్లతో సుమారు 14 కంపెనీలు రిజిస్టరయి ఉన్నాయి. కొత్తగా ఏర్పాటు చేసే సంస్థ ఆధ్వర్యంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుతో పాటు ఎన్‌టిఆర్ విగ్రహం, స్మార్ట్ ఇండిస్ట్రీస్, ఐకానిక్ వంతెన, స్పోర్ట్స్ సిటీ, రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్, రోప్‌వే, ఇన్నర్ రింగురోడ్డు, కొత్తగా గుర్తించే ఇతర ప్రాజెక్టులను దీని ద్వారా చేపట్టనున్నారు.

దీనిలో పట్టణాభివృద్ధిశాఖ, ఆర్థికశాఖ, విద్యుత్, ఆర్‌అండ్‌బి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శులతోపాటు ఎపి సిఆర్‌డిఏ కమిషనర్ డైరెక్టర్లుగా ఉంటారు. అనంతరం ముగ్గురు ఇండిపెం డెంట్ డైరెక్టర్లను ఎన్నుకునేందుకు అవకాశం కల్పించారు. కొత్తగా ఏర్పాటు చేసే సంస్థకు అవసరమైన నిధులు సమకూర్చడంతోపాటు భూములు తనఖా పెట్టుకునే హక్కును కూడా ఇచ్చారు. అలాగే యూజర్ ఛార్జీలు వసూలుకూ అవకాశం కల్పించారు. >>2

09-10pg2exHMNWJQE.qxd:09-10pg2exHMNWJQE.qxd 1/1/02 6:39 AM Page 1





బుధవారం న్యూఢిల్లీలోని యశోభూమిలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# నం.1 చేయడమే లక్ష్యం

>> లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపేలా రాష్ట్రవ్యాప్తంగా 'థాంక్యూ లోకేష్' కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఉపాధ్యాయులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అందుకు మంత్రి స్పందిస్తూ.. అలాంటి కార్యక్రమాలేవీ వద్దని, విద్యార్థులకు చదువు బాగా చెబితే అదే పెద్ద గిఫ్ట్ అని వారితో చెప్పారు. ఏలూరు జిల్లాలో ఎస్జీటీగా పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు బి.లక్ష్మీ ప్రసన్న, నా భర్త కడపలో పనిచేస్తున్నారు. ఎవరికి ఆరోగ్యం బాగాలేకపోయినా వందల కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ.. గత ఐదేళ్లుగా మేం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. బదిలీ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా సక్సెస్ కాలేకపోయాం. ఇక బదిలీ కాదు అనే స్థిర నిర్ణయానికి వచ్చాం. ఈ సమయంలో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిగారి కలిసి మా సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లాం. ధైర్యంగా ఉండాలని, విద్యాశాఖ మంత్రి కచ్చితంగా అంతర్ జిల్లా బదిలీలు చేస్తారని చెప్పారు. అనుకున్నట్లుగానే అంతర్ జిల్లాల బదిలీలకు సంబంధించి నోటిఫికేషన్ ఇచ్చారు. అంతర్ జిల్లాల బదిలీలు అంటే చాలా ప్రాసెస్ ఉంటుంది. ఎన్నో ఏళ్లు పడుతుంది. ఎప్పటికో అవుతుందిలే అని భావించాం. నిర్దిష్ట సమయంలోనే నోటిఫికేషన్ రావడం, జీవో రావడం జరిగిపోయింది. మేం స్కూల్‌లో కూడా జాయిన్ అయ్యాం. ఇవాళ చాలా సంతోషంగాఉంది. మీకు కృతజ్ఞతలు చెప్పుకోవడానికి వచ్చాం. ఈ ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటామని భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఏ.కొండయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసరాజు, జనరల్ సెక్రటరీ బి.హైమారావు, ఫైనాన్షియల్ సెక్రటరీ జే.శ్రీనివాస్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ అధ్యక్షులు సంపత్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా పేలుడు ఘటనపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

**విజయవాడ,అక్టోబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** కోనసీమలో బాణసంచా పేలుడు ఘటనలో పలువురి మృతిపై వైసిపి అధ్యక్షుడు వైఎస్.జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు ఘటనలో పలువురు మరణించడం అత్యంత విషాదకరమని అన్నారు. రాయవరంలో జరిగిన ఈ ఘటన అత్యంత దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. మరణించినవారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలను ఉదారంగా ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## మమ్ముట్టి, దుల్కర్‌ల ఇళ్లల్లో ఇడి సోదాలు!

**తిరువనంతపురం, అక్టోబరు 8:** భూటాన్ లగ్జరీకార్ల స్మగ్లింగ్ కుంభకోణం కేసు మలయాళ చిత్ర పరిశ్రమలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు బుధవారం కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ప్రముఖ నటులు మమ్ముట్టి, ఆయన కుమారుడు దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ సుకుమారన్, అమిత్ చక్కలక్కల్ నివాసాలతో పాటు మొత్తం 17 ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా) ఉల్లంఘనల ఆరోపణలపై ఈడీ ఈ చర్యలు చేపట్టింది. భూటాన్, నేపాల్ మార్గాల ద్వారా టయోటా ల్యాండ్ క్రూయిజర్, ల్యాండ్‌రోవర్ డిఫెండర్ వంటి ఖరీదైన వాహనాలను అక్రమంగా దిగుమతి చేస్తున్న ఓ ముఠాపై తమకు కచ్చితమైన సమాచారం అందిందని ఈడీ అధికారులు తెలిపారు. ఈ ముఠా భారత సైన్యం, అమెరికా రాయబార కార్యాలయం, విదేశాంగ మంత్రిత్వ శాఖ పేరుతో నకిలీ పత్రాలు సృష్టించి, అరుణాచల్ ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో అక్రమంగా వాహన రిజిస్ట్రేషన్లు పొందినట్లు అధికారులు గుర్తించారు. ఆ తర్వాత ఈ కార్లను సినీ ప్రముఖులతో సహా పలువురికి తక్కువ ధరకు విక్రయించినట్లు ఆరోపణలున్నాయి. 'ఆపరేషన్ నుమ్‌ఖోరు' కింద కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న తన కారును విడుదల చేయాలని కోరుతూ దుల్కర్ సల్మాన్ కేరళ హైకోర్టును ఆశ్రయించేందుకు అనుమతి పొందిన మరుసటి రోజే ఈడీ దాడులు జరగడం గమనార్హం. దుల్కర్ తరఫు న్యాయవాది వాదిస్తూ, ఆ కారును 2004లో రెడ్ క్రాస్ కోసం చట్టబద్ధంగా దిగుమతి చేశారని, ఆ తర్వాత తాము కొనుగోలు చేశామని కోర్టుకు తెలిపారు. అయితే, కేసు విచారణ కొనసాగుతున్నందున కారును సీజ్ చేసే హక్కు తమకుందని కస్టమ్స్ అధికారులు వాదించారు.

# తయారీ కేంద్రం

>> హుటిన రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనిత సంఘటనా స్థలానికి చేరుకుని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోనసీమ జిల్లా బాణసంచా తయారీ కేంద్రానికి వచ్చే ఏడాది వరకు అనుమతి ఉందని ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యుదాఘాతం వల్లే ప్రమాదం జరిగిందని బాధితులు చెప్పడం జరిగిందన్నారు. మృతుల కుటుంబాలకు అన్ని రకాలుగా అండగాఉంటామన్నారు. మృతుల కుటుంబాలకు త్వరలో పరిహారం ప్రకటిస్తామన్నారు. బాణసంచా తయారీ కేంద్రాలు, దుకాణాలు ముందస్తు జాగ్రత్త నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. బాణ సంచా తయారుచేసే కార్మికులకు బీమా కల్పించేలా చూస్తామన్నారు. బాణసంచా తయారీ కేంద్రాలు, దుకాణాలు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అయినా ప్రతికీ దురదృష్టవశాత్తు ఇటువంటి సంఘటనలు జరగడం బాధాకరమన్నారు. ఆమె తొలుత కోనసీమ జిల్లా రాయవరం మండలం కొమరిపాలెం శివారు వి సావరం ప్రమాద స్థలాన్ని పరిశీలించిన గణపతి గ్రాండ్ ఫైర్‌వర్క్స్ తయారీ కేంద్రం పరిశీలించిన అనిత సహాయ చర్యలు, ఇతర వివరాలు తెలుసుకున్నారు. లింగం చిన్న బాబు, వాసంశెట్టి విజయలక్ష్మి [illegible], చిట్టూరి యామిని అనే క్షతగాత్రులను కాకినాడ జీజీహెచ్‌కు మెరుగైన వైద్య సేవల నిమిత్తం తరలించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆమె తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించడం జరిగిందన్నారు. మృతుల కుటుంబాలకు మంత్రి సానుభూతిని తెలిపారు. విద్యుత్ ఘాతంతో జరిగిన ఈ దురదృష్టకర సంఘటనలో ఆరుగురు కార్మికులు సజీవ దహనం కావడం బాధాకర మన్నారు. గాయ పడిన వారు త్వరగా కోలుకోవాలని ఆమె భగవంతుని ప్రార్థించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ రాహు ల్ మీనా, ఆర్డీవో దేవరకొండ అఖిల, జిల్లా అగ్నిమాపక విపత్తుల స్పందన శాఖ అధికారి సారథి, డీఎస్పీ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు ఆవేదన

**విజయవాడ,అక్టోబర్ 8,ప్రభాతవార్తప్రతినిధి:** అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన అగ్నిప్రమాద ఘటన కలచి వేసిందని సిఎం చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా సీఎం స్పందిస్తూ.. ఈ ఘోర ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. ప్రమాద కారణాలు, ప్రస్తుత పరిస్థితి, సహాయక చర్యలు, వైద్య సాయంపై అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. స్వయంగా సంఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనాలని ఉన్నతాధికారులను ఆదేశించామన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సాయం అందించాలకు సూచించామని.. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇస్తూ సిఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. కోనసీమ జిల్లా రాయవరం విషాద ఘటనపై సిఎం చంద్రబాబుతో పాటు రాష్ట్ర మంత్రులు స్పందిస్తూ.. విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కోనసీమ జిల్లాలో అగ్నిప్రమాదంపై హోం మంత్రి అనిత స్పందించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మంటలు అదుపులోకి వచ్చాయన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను హోం మంత్రి అనిత ఆదేశించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాద ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటన గురించి జిల్లా అధికారులతో మాట్లాడారు మంత్రి. ప్రమాదంలో పలువురు చనిపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. మృతులు, గాయపడిన వారిపై అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రమాదానికి గురైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గాయపడిన బాధితులకు మెరుగైన వైద్యం అందచేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

**మృతుల కుటుంబాలకు మంత్రి సుభాష్ సంతాపం**

కోనసీమ అగ్నిప్రమాదంపై మంత్రి వాసం శెట్టి సుభాష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాయవరంలోని బాణసంచా ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులతో మంత్రి ఫోన్లో మాట్లాడి సహాయ చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రమాద కారణాలపై పూర్తి స్థాయి వివరాలు ఇవ్వాలని మంత్రి సుభాష్ కోరారు. భద్రతా నిబంధనల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు.

## పిడుగు పడి ముగ్గురు మృతి

>> వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. అత్యవసరమైన పరిస్థితిలో శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించాలని వైద్యులను సూచించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, త్వరలో కోలుకునే విధంగా వైద్య సేవలు అందిస్తామని, అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మాట్లాడుతూ ముగ్గురు కార్మికులు చనిపోగా, జిల్లా ఆస్పత్రిలో నలుగురు క్యాజువాల్టీ వార్డులో చికిత్స పొందుతున్నారన్నారు. మరొకరి పరిస్థితి విషమంగాఉండటంతో కార్పొరేట్ హాస్పిటల్‌కి తరలించామని తెలిపారు. ప్రస్తుతానికి ఆరోగ్యం నిలకడగాఉన్నట్లు వెల్లడించారు. బాధితులకు ప్రభుత్వపరంగా మెరుగైన వైద్య సదుపాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మెళియాపుట్టి మండలంప్రాంతంలో ఎక్కువ పిడుగుపాటు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో శాస్త్రీయంగా నివారణకు కమిటీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.



తూ.గో జిల్లా రాయవరంలో అగ్నికీలల్లో పటాసుల తయారీ కేంద్రం

## రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

>> "వారు పదార్థాలను సృష్టించడానికి మార్గాలను కనుగొన్నారు. పూర్తిగా కొత్త పదార్థాలు, వాటి లోపలి భాగంలో పెద్ద కుహరాలు ఉంటాయి. వీటిని హోటల్‌లోని గదుల మాదిరిగా చూడవచ్చు. తద్వారా అతిథి అణువులు ఒకే పదార్థం నుండి ప్రవేశించి మళ్లీ నిష్క్రమించవచ్చు" అని నోబెల్ కమిటీ ఫర్ కెమిస్ట్రీ చైర్మన్ హైనర్ లింకే తెలిపారు. "అటువంటి చిన్న మొత్తంలో పదార్థం హ్యారీ పాటర్‌లోని హెర్మియోన్ హ్యాండ్‌బ్యాగ్ లాగా ఉంటుంది. ఇది చిన్న పరిమాణంలో భారీ మొత్తంలో గ్యాస్‌ను నిల్వ చేయగలదు" అని లింకే పేర్కొన్నారు. కిటగావా జపాన్‌లోని క్యోటో విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్‌గా ఉండగా, రాబ్సన్ ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. యాఘి అమెరికాలోని కాలిఫోర్నియా వర్సిటీలో ప్రొఫెసర్‌గా ఉన్నారు. మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అభివృద్ధిలో ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు కీలక పాత్ర పోషించారు. ఎడారి గాలి నుంచి స్వచ్ఛమైన నీటిని సేకరించడం, వాతావరణంలోని హానికర కర్బన ఉద్గారాలను బంధించడం వంటి అసాధారణ పనులకు వీలు కల్పించే వినూత్న ఆవిష్కరణ చేశారు. కొత్తరకం పరమాణు నిర్మాణాన్ని వీరు అభివృద్ధి చేశారు.

మెటల్‌ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్‌ల అభివృద్ధి అనేది రసాయన శాస్త్రవేత్తలకు సమాజంలోని పలు సవాళ్లను పరిష్కరించడానికి కొత్త అవకాశాలను అందించింది. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో సెమీకండక్టర్ల తయారీకి అవసరమైన విషపూరిత వాయువులను నిల్వ చేయడానికి ఎంఒఎఫ్ పదార్థాలను ఉపయోగిస్తున్నారు. ఫ్యాక్టరీలు, విద్యుత్ కేంద్రాల నుంచి కార్బన్ డై ఆక్సైడ్‌ను సంగ్రహించి, గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి అనేక కంపెనీలు ఎంఒఎఫ్ పదార్థాలను పరీక్షి స్తున్నాయి. ఈ ముగ్గురు శాస్త్రవేత్తల ఆవిష్కరణలు పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమలలో సురక్షి తమైన, సమర్థవంతమైన పరిష్కారాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ రంగంలో 1989లో రిచర్డ్ రాబ్సన్ తొలి అడుగులు వేయగా, ఆ తర్వాత సుసుము కిటగావా, ఒమర్ యాఘి తమ పరిశోధనలతో దీనిని మరింత ముందుకు తీసుకెళ్లారు. కిటగావా ఈ నిర్మాణాల్లోకి వాయువులు స్వేచ్ఛగా ప్రవహిస్తాయని నిరూపించగా, యాఘి అత్యంత స్థిరమైనలను సృష్టించి, వాటిని మనకు కావాల్సిన విధంగా మార్చుకునే పద్ధతిని ఆవిష్కరించారు. వీరి కృషి ఫలితంగా ఇప్పటివరకు పదివేల రకాలకు పైగా రూపుదిద్దుకున్నాయి. మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. మనకు అవసరమైన సరికొత్త ప్రయోజనాలతో పదార్థాలను రూపొందించుకో వడానికి ఇది ఊహించని అవకాశాలను అందిస్తున్నాయి అని నోబెల్ కమిటీ చైర్మన్ హైనర్ లింకే ఈ సందర్భంగా ప్రశంసించారు.

**ఫిజిక్స్‌లో గూగుల్ శాస్త్రవేత్తలకు నోబెల్: సుందర్ పిచాయ్ హర్షం**

భౌతిక శాస్త్రంలో 2025కు గాను జాన్ క్లార్క్, మిషెల్ డెవోరెట్, జాన్ ఎం మార్టినిస్‌లకు నోబెల్ శాంతి పురస్కారం లభించడం పట్ల గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ హర్షం వ్యక్తం చేశారు. ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో సంభవించే ఎనర్జీ క్వాంటిజేషన్‌పై చేపట్టిన డిస్కవరీకి గుర్తింపుగా నోబెల్ అవార్డు వరించిన విషయం తెలిసిందే. ముగ్గురిలో ఇద్దరు గూగుల్‌సంస్థలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు కావడం విశేషం. మిషెల్ డెవోరెట్.. గూగుల్ క్వాంటమ్ ఎఐ ల్యాబ్‌లో హార్డ్‌వేర్ చీఫ్ సైంటిస్ట్‌గా, జాన్ మార్టినిస్ హార్డ్‌వేర్ టీమ్‌కి చాలా ఏళ్లుగా నాయకత్వం వహించారు. ఈ నేపథ్యంలో వారికి ఈ అత్యున్నత పురస్కారం దక్కడంపై సుందర్ పిచాయ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. "భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన మిషెల్ డెవోరెట్, జాన్ మార్టినిస్, జాన్ క్లార్క్‌లకు అభినందనలు. మిషెల్ మా క్వాంటమ్ ఎఐ ల్యాబ్‌లో హార్డ్‌వేర్ చీఫ్ సైంటిస్ట్‌గా, జాన్ మార్టినిస్ చాలా ఏళ్లుగా హార్డ్‌వేర్ టీమ్‌కి నాయకత్వం వహించారు. ఐదు మంది నోబెల్ గ్రహీతలు ఉన్న కంపెనీలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నా" అని పేర్కొన్నారు.

## పేలుడు పదార్థాల అక్రమ రవాణా కేసులో ఒకరికి ఐదేళ్లు జైలు

**చిత్తూరు, అక్టోబరు 8 ప్రభాతవార్త:** అనుమతి లేకుండా అక్రమంగా పేలుడు పదార్థాలను రవాణా చేస్తున్న వ్యక్తికి చిత్తూరు జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు బుధవారం ఐదేళ్ల జైలు శిక్షతో పాటు 5 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. వివరాలిలా వున్నాయి. 2019 సంవత్సరంలో తమిళనాడు నుండి కుప్పంకు చట్టబద్ధమైన ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పేలుడు పదార్థాలను మురుగన్ మన్నుకన్ రవాణా చేస్తూ కుప్పం పోలీసులకు పట్టుబడ్డాడు. అప్పటి కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జిటి నాయుడు 22 ఫిబ్రవరి 2019 సాయంత్రం 4 గంటల సమయంలో కుప్పం మండలం కృష్ణాపురం గ్రామం మల్లనూరు వద్ద వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో ఓ ట్రాక్టర్ తమిళనాడు నుండి కుప్పం వైపుకు వచ్చింది. ఈ సమయంలో అక్కడ వున్న పోలీసులను చూసిన డ్రైవర్ మురుగన్ మన్నుకన్ భరత్ పెట్రోల్ బంకు వద్ద ట్రాక్టరును వదలి పారిపోవడానికి ప్రయత్నించాడు. అయితే ఇన్స్పెక్టర్, సిబ్బంది వెంబడించి అతనిని పట్టుకుని విచారించగా తన పేరు మురుగన్ మన్నుకన్ అని, తాను రాళ్లను పేల్చి జీవనం సాగించేవాడని, తన వద్ద ఎలాంటి చట్టబద్ధ లైసెన్స్ లేదని తెలిపారు. తాను వేలూరు జిల్లాలోని అక్రమ విక్రేతల నుండి తక్కువ ధరకే జెలిటిన్ స్టిక్స్, డిటోనేటర్లను కొనుగోలు చేసి గ్రామానికి తీసుకెళ్తున్నట్లు అంగీకరించాడు. ఈ క్రమంలో అప్పటి ఎస్ఐ ఇ వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడి నుండి పోలీసులు 40 డిటోనేటర్లు, 40 జెలిటిన్ స్టిక్స్, ఒక మగ్గర్ బాక్స్, ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుడిని రిమాండ్‌కు తరలించగా కోర్టు కేసు పూర్వపరాలను విచారించిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక బుధవారం తీర్పు వెలువరించారు.

# భారీ ఎఫ్‌డిఐ

>> సీమకూ ఓ ప్రత్యేక కారిడార్‌ను ఏర్పాటు చేయాల్సి ఉందని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించారు. ఆమేరకు మూడు ప్రాంతాలను పారిశ్రామిక జోన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. తూర్పుగోదావరి నుంచి శ్రీకాకుళం వరకూ విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను ఏర్పాటు చేస్తున్నామని అదే తరహాలో అమరావతి కేంద్రంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి నుంచి ప్రకాశం వరకూ ఒక ఆర్థిక ప్రగతి రీజియన్‌ను, నెల్లూరు, రాయలసీమ జిల్లాలతో మరో ఎకనామిక్ డెవలప్మెంట్ రీజియన్లను ఏర్పాటు చేసుకోవాలని సిఎం సూచించారు. ప్రస్తుతం రాయలసీమ ప్రాంతంలో ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్ సిటీలతో పాటు ఆటోమొబైల్ కారిడార్లు అభివృద్ధి అవుతున్నాయని సిఎం అన్నారు. వీటితో పాటు ఉద్యాన పంటలకు కేంద్రంగా ఉన్న రాయలసీమ ఆగ్రో ప్రాసెసింగ్ హబ్‌గా మారుతోందని త్వరలోనే ప్రపంచ ప్రసిద్ధి చెందిన కేంద్రంగా ఈ ప్రాంతం మారుతుందని అన్నారు. అమరావతి రాజధాని నగరం క్వాంటం వ్యాలీతో నాలెడ్జి ఎకానమీ కేంద్రంగా మారుతుందని సిఎం అన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లును కూడా అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంగా తయారు చేయాలని.. దీని కోసం ల్యాండ్ బ్యాంక్‌ను సిద్ధం చేసుకుని ప్రాజెక్టులను ఆహ్వానించాలని అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు వచ్చినా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిఎం ఆదేశించారు. అభివృద్ధిని ఎవరు అడ్డుకున్నా ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక ప్రాజెక్టులను రైల్వే లైన్‌కు కూడా అనుసంధానిస్తే లాజిస్టిక్స్ వ్యయం తగ్గి ఆయా ప్రాజెక్టులకు ప్రయోజనం కలుగుతుందని సిఎం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో విలువ జోడింపుపైనా దృష్టి పెట్టాలని అన్నారు. అలాగే ఆతిథ్య రంగానికి చెందిన ప్రాజెక్టులపైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టి పర్యాటకులకు నాణ్యమైన వసతి లభించేలా చూడాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న వివిధ కేటగిరీల హోటళ్లకు అనుబంధంగా ఎకో సిస్టం కూడా వచ్చేలా చూడాలని సూచించారు. తిరుపతిలో ఉన్న కలినరీ ఇనిస్టిట్యూట్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా హోదా పెంచి వివిధ సంస్థలను అనుసంధానించాలని పేర్కొన్నారు. కూచిపూడి, థింసా లాంటి సంప్రదాయాలతో పాటు వివిధ ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేసే అంశంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇటీవల విజయం సాధించిన విజయవాడ ఉత్సవ్ తరహాలోనే విశాఖ, రాజమహేంద్రవరం లాంటి చోట్ల కూడా ఉత్సవ్‌లను నిర్వహించాలని సూచించారు.

అమెరికాలో వర్జీనియా నగరం డేటా వ్యాలీగా ఉందని.. ప్రస్తుతం విశాఖ కూడా రైడెన్, గూగుల్ ప్రాజెక్టులతో డేటా వ్యాలీగా రూపొందుతుందని ఐటీ మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రికి వివరించారు. టిసిఎస్ సంస్థ కూడా ఇక్కడ త్వరలోనే క్యాంపస్‌ను ప్రారంభించనుందని.. ఒక్క విశాఖ నగరంలోనే 5 లక్షల మందికి ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి తెలిపారు. దీనిపై స్పందించిన సిఎం.. ఐటీ సంస్థల్లు, అందులో పనిచేసే ఉద్యోగులకు హౌసింగ్‌తో పాటు రహదారులు, ఇతర మౌలిక వసతులు ఉండేలా ప్రణాళికలు చేయాలని సూచించారు. మాస్టర్ ప్లాన్‌తో స్థానిక టౌన్ షిప్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. అనకాపల్లి నుంచి విజయనగరం వరకూ ఉన్న ప్రాంతాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. వీటితో పాటు 5 లక్షల మంది వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఉద్యోగాలు చేసుకునే అవకాశం కల్పించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రామాయపట్నం సమీపంలో వస్తున్న భారత్ పెట్రోలియం కార్పొరేషన్ రిఫైనరీతో పాటు ఆర్సెలార్ మిట్టల్, రైడెన్ డేటా సెంటర్ లాంటి భారీ ప్రాజెక్టులు ప్రారంభం అయ్యే వరకూ పర్యవేక్షణ చేసేలా ప్రత్యేక అధికారులను నియమించాలని అన్నారు. పారిశ్రామిక ప్రాజెక్టులకు లాజిస్టిక్స్‌ను ఇంటిగ్రేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని పారిశ్రామిక ప్రాంతాలు, నీటి సరఫరా, వినియోగం లాంటి అంశాలపై మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులను సిఎం ఆదేశించారు. 2028 నాటికల్లా జిందాల్ స్టీల్ ప్లాంట్ పూర్తి చేసేలా చూడాలని సిఎం పరిశ్రమల శాఖను ఆదేశించారు. ఎస్ఐపిబి సమావేశానికి మంత్రులు నారా లోకేష్, కె.అచ్చెన్నాయుడు, పి.నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, అనగాని సత్యప్రసాద్‌తో పాటు సీఎస్ కె.విజయానంద్, పరిశ్రమలు, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, పర్యాటకం, ఆర్థికశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పసిడి మరింత పైపైకి

>> ధరలు 55 శాతానికి పైగా పెరిగాయి. ప్రపంచ, కేంద్ర బ్యాంకులు పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేయడం, గోల్డ్ ఇటిఎఫ్‌లలోకి పెట్టుబడులు పెరగడం వంటివి కూడా ధరల పెరుగుదలకు దోహదపడ్డాయి. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు ఇలాగే కొనసాగితే, బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పదిగ్రాముల బంగారం రూ 1,25,780గాను, 22 క్యారెట్ల బంగారం 1,12,900గాను నిలిచింది. ఢిల్లీలో 1.22,080రూపాయలు, 22 క్యారెట్లు 1,12,030గాను కొనసాగాయి. ముంబయిలో 24, 22 క్యారెట్లు వరుసగా రూ.1,22,030లు, 1,11,860లుగానడిచాయి. కోల్‌కత్తాలో కూడా రూ.1,22,030, రూ.1,11,860లుగా ఒకేరకంగా కొనసాగాయి. ఇక దక్షిణాదిలో కీలకంగా పరిగణించే చెన్నైలో కూడా అవేధరలు కొనసాగాయి. బెంగళూరులో ధరలు 24 క్యారెట్లు 1,22,030గాను, 22 క్యారెట్లు 1,11,860గాను కొనసాగాయి. బంగారంతోపాటే వెండిధరలు కూడా ర్యాలీ తీసాయి. హైదరాబాద్‌లో కిలో వెండి 1,66,900గా కొనసాగితే విజయవాడలో 1,66,900, ఢిల్లీలోరూ.1,57,100, చెన్నైలో 1,66,900, కోల్‌కత్తాలో 1,57,100, ముంబయిలో 1,57,100గా కొనసాగాయి. బెంగళూరులో కూడా 1,57,100గాను, ఆభరణాల తయారీ ఎక్కువ ఉండో వదోదర, అహ్మదాబాద్‌లలో కూడా రూ.157,100గా నడిచాయి. అంతర్జాతీయంగా కరెన్సీ మార్కెట్, ఫండ్స్,ఈక్విటీల్లో ఎదురవుతున్న ప్రతికూల పవనాలు బులియన్ మార్కెట్‌కు కలిసొస్తున్నాయి. ఫెడ్‌రిజర్వుతోపాటు కీలక సెంట్రల్‌బ్యాంకులు ఫండ్‌రేట్స్ సడలిస్తే ఆప్రభావం బులియన్‌పై చూపిస్తోంది. 1950 నుంచి ఉన్న పసిడి ధరలను ఒకసారి పరిశీలిస్తే అన్నివర్గాలకు ఆశ్చర్యం కలుగక మానదు. ఈఏడాదిలోనే ఇప్పటివరకూ బంగారం 50వేల రూపాయలకు పైబడి పెరిగింది.

| సంవత్సరం | ధర 10 గ్రాములు. రూ.లలో |
|---|---|
| 1950 | 99 |
| 1970 | 184 |
| 1980 | 1330 |
| 1990 | 3200 |
| 2000 | 4400 |
| 2010 | 18,500 |
| 2020 | 48,651 |
| 2024 | 75,000 |
| 2025 (మార్చి) | 82,100 |
| 2025 (అక్టోబరు 8) | 1,25,780 |

## వారం - వర్జ్యం

09-10-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
తదియ రా.10.56
భరణి రా.8.04
వర్జ్యం : ఉ.6.49-8.15
దు.ఉ.9.56-10.43, 2) మ.2.41-3.28
శుభసమయం: ఉ.5.30-6.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ప్రకృతి వైద్యం మేలు చేస్తుంది. దూరప్రాంతాల నుండి శుభ వార్తలు.

**వృషభం:** ఉద్యోగాలలో ఎదురైన ఆటంకాలు అధిగమిస్తారు. సన్నిహితుల కలయిక.

**మిథునం:** భూ వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. వస్తు లాభం.

**కర్కాటకం :** అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**సింహం:** జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు ఏర్పడతాయి. వాహనయోగం.

**కన్య :** సన్నిహితుల సహాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**తుల :** దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊపిరి పీల్చుకుంటారు. శుభవార్తలు.

**వృశ్చికం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఇంటాబయటా అనుకూలం.

**ధనుస్సు:** ఇతరుల విషయాలలో జోక్యం వద్దు. వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**మకరం:** శుభకార్యాలను విజయవంతంగా పూర్తిచేస్తారు. వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. సమయస్ఫూర్తితో మెలగడం మంచిది.

**మీనం :** డాక్యుమెంట్లు, ముద్రణా పరమైన బాకీలు ఇబ్బందులకు గురిచేస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రూ. 212 కోట్లతో రాజ్‌భవన్

>> అథార్టీలో నిర్ణయించారు. హ్యాపీ నెస్ట్, ఎపి ఎన్నార్టీ ప్రాజెక్టులకు చెందిన బిల్డింగ్ పర్మిషన్ ఫీజును మాఫీ చేసేందుకు అథార్టీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజధానిలో నిర్మించే హోటళ్ల వద్ద పార్కింగ్ నిబంధనల్లోనూ స్వల్ప మార్పులు చేసేందుకు అథార్టీ అంగీకరించింది. కొండవీడు వాగు సమీపంలో నీటి ప్రవాహాల కోసం 8400 క్యూసెక్కుల సామర్థ్యంతో మరో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి అథార్టీ నిర్ణయించింది. దీంతో పాటు మరికొన్ని సాంకేతిక అంశాలకు, పరిపాలనా అంశాలకు అథార్టీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సిఎం కొన్ని సూచనలు చేశారు. భవిష్యత్తులో వాహనాల సంఖ్య బాగా పెరిగే అవకాశం ఉందని... పార్కింగ్ సమస్య లేకుండా ప్రణాళికలు చేయాలని సూచించారు. అమరావతి రాజధానిలో రోడ్డుపై వాహనాల పార్కింగ్ చేసే పరిస్థితి లేకుండా చూడాలన్నారు. కామన్ పార్కింగ్ ప్రాంతాలు ఉండేలా ప్రణాళికలు చేయాలని సిఎం అధికారులకు చెప్పారు. విజయవాడ, గుంటూరు, మంగళగిరితాడేపల్లి కార్పొరేషన్లు, తెనాలి మున్సిపాలిటీ, రాజధాని ప్రాంతంతో ఇంటిగ్రేట్ చేయాలని... బ్లూ గ్రీన్ అమరావతిగా రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సిఆర్డీఏ అథార్టీ సమావేశానికి మంత్రి నారాయణ, సిఎస్ కె.విజయానంద్, సిఆర్‌డిఎ, ఎడిసి మౌలికసదుపాయాల కల్పన శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## అమరావతి నిర్మాణానికి మరో సంస్థ

>> **కొత్తగా ఏర్పాటయ్యే సంస్థ బాధ్యతలు**

కొత్త ప్రాజెక్టులకు నిధుల సేకరణతోపాటు అవసరమైన ప్రాజెక్టులు రూపొందించి వాటికి డిపిఆర్‌లు తయారు చేయనుంది. పిపిపి, ఇపిసి, హెచ్‌ఎఎం వంటి పద్ధతుల్లో కాంట్రాక్టర్లకు నిర్మాణ బాధ్యతలను అప్పగించనుంది. ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టులను అమలు చేసేందుకు వీలుగా పత్రాలు తయారు చేసే బాధ్యతనూ నిర్వర్తించనుంది. పిపిపి పద్ధతిలో ప్రాజెక్టు నిర్వహణకు అవసరమైన ప్రణాళికనూ తయారు చేయనుంది. ఇక్కడ ప్రాజెక్టులు చేపట్టేందుకు వీలుగా కార్పొరేట్ సంస్థలనూ ఎంపిక చేసుకునే అవకాశమూ కొత్తగా ఏర్పాటు చేసుకునే సంస్థకు ఇచ్చారు.

## రాజధానిలో భూసేకరణకు ఉత్తర్వులు

### సమీకరణలో ఇవ్వని భూమిని తీసుకోవాలని నిర్ణయం

**విజయవాడ, అక్టోబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో 217 చ.కి.మీల పరిధిలో సమీకరణలో రైతులు ఇప్పటి వరకు ఇవ్వని భూముల్ని...సేకరణ విధానంలో తీసుకునేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో 343.36 ఎకరాల సేకరణకు జారీ చేసిన నోటిఫికేషన్లను ఉపసంహరించుకొని,వాటిపై పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసుల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టేందుకు సీఆర్‌డీఏకు అనుమతినిచ్చింది. రాజధానిలో సమీకరణలో ఇవ్వని భూమి ఇంకా సుమారు 2,800 ఎకరాల వరకు ఉంది. ఆ మొత్తం సేకరణకు ఒకేసారి నోటిఫికేషన్ ఇవ్వకుండా...రాజధానిలో చేపట్టే ప్రాజెక్టుల వారీగా అవసరమైన చోట సేకరణ చేపడతారు. ఎక్కడ ఎంత భూమి అవసరమో సీఆర్‌డీఏ కమీషనర్ చెబితే...దాని సేకరణకు గుంటూరు జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ ఇస్తారు. '2013 భూసేకరణ చట్టం'నిబంధనల్ని అనుసరించి భూమిని సేకరిస్తారు. రాజధానిలో అక్కడక్కడా కొంత భూమిని సమీకరణలో ఇవ్వకపోవడంతో...మౌలిక వసతుల ప్రాజెక్టులు,వివిధ సంస్థలకు భూ కేటాయింపులు,రైతులకు స్థలాలు కేటాయించడం వంటి ప్రక్రియలకు విఘాతం కలుగుతోందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది.

09-10Pg3exHMNWJQETP.qxd:09-10Pg3exHMNWJQETP.qxd 1/1/02 6:41 AM Page 1



# కల్తీ లిక్కర్‌పై ఉక్కుపాదం

## ములకల చెరువు కేసులో 21 మంది నిందితులుగా గుర్తింపు

## న- వారిలో 12 మంది అరెస్టు

## - ఫేక్ ప్రచారంపైనా చర్యలు

## : సిఎం చంద్రబాబు



లిక్కరుపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష దృశ్యం

**విజయవాడ.అక్టోబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కల్తీ లిక్కర్ తయారీ, అమ్మకాలను ఏ మాత్రం ఉపేక్షించవద్దని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కల్తీ లిక్కర్‌తో ప్రజల ప్రాణాలను హరించే వారిపై కఠిన చర్యల ద్వారా ఉక్కుపాదం మోపాలని సీఎం స్పష్టం చేశారు. 15 నెలల్లో పటిష్ట చర్యల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను అరికట్టామని...ఇంతే సమర్థవంతంగా పనిచేసి రాష్ట్రంలో కల్తీ లిక్కర్ అనేది లేకుండా చేయాలని చెప్పారు. ఏ ఒక్క చోటా కల్తీ లిక్కర్ తయారీ కేంద్రాలు కానీ, అటువంటి వ్యక్తులు కానీ ఉండకూడదని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అన్నమయ్య జిల్లాలో కల్తీ లిక్కర్ వ్యవహారంలో తీసుకున్న చర్యలను, దర్యాప్తు వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అన్నమయ్య జిల్లా ములకలచెరవు కేసులో మొత్తం 21 మంది నిందితులుగా గుర్తించామని...అందులో ఇప్పటికి వరకు 12 మందిని అరెస్టు చేశామని...మిగితా నిందితులను కూడా త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు. ములకలచెరువు కేసులో ఎ1 గా ఉన్న అద్దేపల్లి జనార్ధన్‌రావు లావాదేవీలు, వ్యాపారాలపై విచారణ జరపుతున్నామని తెలిపారు. ముకలచెరువు కేసుల ఆధారంగా ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జనార్ధన్‌రావుకు చెందిన వ్యాపారాలపై తనిఖీలు జరిపామని తెలిపారు. ఈ తనిఖీల్లో కిరాణా షాప్ వెనుక కల్తీ మద్యం నిల్వలను గుర్తించినట్లు తెలిపారు. అద్దేపల్లి జనార్ధన్‌రావు ఇబ్రహీంపట్నంలోని మెస్సర్స్ తివిళి బార్ రెస్టారెంట్ నిర్వహిస్తున్నాడు. అతను 15 సంవత్సరాలుగా మద్యం వ్యాపారం చేస్తున్నాడు. అధిక లాభాల కోసం నకిలీ మద్యం తయారీ ద్వారా చట్ట విరుద్ధ కార్యక్రమాలు నిర్వహించారు. తన సోదరుడు అద్దేపల్లి జగన్ మోహన్ రావు ద్వారా కల్తీ మద్యం తయారీ, సరఫరా, అమ్మకం చేపట్టాడు. వీరిద్దరు కొందరితో కలిసి కల్తీ మద్యం తయారు చేసినట్లు తనిఖీల్లో గుర్తించామని అధికారులు తెలిపారు. ఇక్కడ జరిపిన తనిఖీల్లో కల్తీ లిక్కర్ సీసాలు పట్టుకున్నామని తెలిపారు. ఇక్కడ కల్తీ లిక్కర్ వ్యవహారంలో మొత్తం 12 మందిని నిందితులుగా గుర్తించామని వీరిలో ముగ్గురిని ఇప్పటికి అరెస్టు చేశామని తెలిపారు. నలుగురిని పీటీ వారెంట్‌పై తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. నిందితుల కాల్ రికార్డులతో పాటు అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నామని అధికారులు వివరించారు. కల్తీ లిక్కర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి.....ఈ మొత్తం వ్యవహారంలో పలు కీలక సూచనలు చేశారు. అన్నమయ్య జిల్లాలో జరిగిన కల్తీ లిక్కర్ వ్యవహారంపై రాష్ట్రంలో రాజకీయ పక్షాలు తప్పుడు ప్రచారంతో రాజకీయ ప్రయోజనం కోసం ప్రయత్నం చేస్తున్నాయని సీఎం అన్నారు. రాష్ట్రం అంతటా కల్తీ లిక్కర్ అని తప్పుడు ప్రచారంతో ప్రజలను భయపెడుతున్నారని....ప్రతి మూడు బాటిల్స్‌లో ఒక బాటిల్ కల్తీ లిక్కర్ బాటిల్ ఉందని ఫేక్ ప్రచారం చేస్తున్నారని సీఎం అన్నారు. రాష్ట్రంలో కల్తీ లిక్కర్‌తో ప్రాణాలు పోతున్నాయని ఫేక్ ప్రచారాలు మొదలు పెట్టిన విషయాన్ని మంత్రులు కూడా అర్థం చేసుకోవాలని.... వైసీపీ నేతల రాజకీయ కుట్రలను ఎప్పటికప్పుడు భగ్నం చేయాలని సూచించారు. కల్తీ లిక్కర్ కారణంగానే అక్కడ చనిపోయారు...ఇక్కడ చనిపోయారు అని ప్రచారం చేస్తున్నారని.... ప్రతీ ఆరోపణ పైనా విచారణ జరపించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరమైతే పోస్టుమార్టం వంటి విధానాల ద్వారా మృతికి కారణాలు సైంటిఫిక్‌గా నిర్థారించి...వాస్తవాలు వెల్లడించాలని అధికారులను ఆదేశించారు. ఏది నిజమో చెప్పడంతో పాటు..రాజకీయ కుట్రల్లో భాగంగా సహజ మరణాలపై తప్పుడు ప్రచారాలు చేసేవారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కల్తీ లిక్కర్‌తో మరణాలు అని ప్రచారం చేస్తే దానికి రుజువు చూపాలని అడగాలని...తప్పుడు ప్రచారం అని తేలితే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా అయినా, సోషల్ మీడియా అయినా తప్పుడు ప్రచారం చేస్తే ఉపేక్షించవద్దని సీఎం స్పష్టం చేశారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి లాభం పొందుదామనుకుంటే ప్రభుత్వం, ప్రభుత్వ శాఖలు సైలెంట్‌గా చూస్తూ ఊరుకోవని సీఎం హెచ్చరించారు. ఈ సమావేశానికి మంత్రులు కొల్లు రవీంద్ర, లోకేష్ నేరుగా హాజరవ్వగా..హోంమంత్రి సహా పలువురు మంత్రులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. 2019లో వివేకా హత్య సమయంలో వైసీపీ ఆడిన డ్రామాలు, శవ రాజకీయాలను మరిచిపోవద్దని చెప్పారు. వాళ్లు ఫేక్ ప్రచారంతోనే ప్రజలను నమ్మించాలనే ప్రయత్నంలో ఉంటారన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి సేవలో 1008 సత్యాత్మతీర్థస్వామి



**తిరుమల,అక్టోబర్ 8ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగంలో భగవంతుని నామస్మరణతోనే మోక్షం కలుగుతుందని, భక్తులు భగవంతుని ఆశీస్సులు పొందుతారని ఉడిపి మఠం పీఠాధిపతి 1008 సత్యాత్మ తీర్థస్వామి తెలిపారు. బుధవారం ఉదయం తిరుమలకు శిష్యులతో కలసి వచ్చిన స్వామికి పెద్దజీయర్ మఠం సమీపంలోని రాగిచెట్టువద్ద నుండి ఆలయ సాంప్రదాయాలతో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్,డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఆలయ మహద్వారం నుండి ఆలయంలోపలకు వెళ్ళిన స్వామి శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ సింఘాల్, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేశవ్యాప్తంగా అందుబాటులోకి టిటిడి క్యాలండర్లు డైరీలు



**తిరుమల,అక్టోబర్ 8ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి సంబంధించి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ముద్రించిన 2026 నూతన సంవత్సరం క్యాలండర్లు, డైరీలు భక్తులకు అందుబాటులోకి వచ్చాయి. వీటిని గతనెల 24వతేదీ సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించిన విషయం విదితమే. ప్రస్తుతం తిరుమల,తిరుపతితోబాటు హైదరాబాద్, విజయవాడ,విశాఖపట్నం, హిమాయత్‌నగర్, న్యూఢిల్లీ,ముంబై, బెంగుళూరు, వేలూరు,చెన్నైలతోబాటు ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, రాజమండ్రి, కాకినాడ, నెల్లూరులోని టిటిడి కల్యాణమండపాల్లో టిటిడి నూతన సంవత్సరం క్యాలండర్లు, డైరీలు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. 12పేజీలు క్యాలండర్, ఆరపేజీల క్యాలండర్, టేబుల్‌టాప్ క్యాలండర్, డీలక్స్‌డైరీలు, పెద్దడైరీలు ఇలా స్వామివారి ప్రతిమల క్యాలండర్లు కొనుగోలుచేసుకునే అవకాశం కలిగింది. టిటిడి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా భక్తులు బుక్‌చేసుకునే సదుపాయం టిటిడి కల్పించింది. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకున్న వారికి తపాలశాఖ ద్వారా ఇంటివద్దే టిటిడి డైరీలు, క్యాలండర్లు అందజేయబడుతాయి. "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్‌జి,టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్ వెబ్‌సైట్‌లో పొందవచ్చు.

## శ్రీవారి సేవలో విఐపిలు - అందరికీ శుభాలు కలగాలి



**తిరుమల,అక్టోబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమలశ్రీ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని, సుఖసంతోషాలతోఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయంనైవేద్యాల విరామ సమయంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టిటిడి బోర్డుసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సినీనటుడు నారా రోహిత్, ఏపిఈఆర్‌సి ఛైర్మన్ పివిఎస్‌రెడ్డి, సినీరచయిత కోన వెంకట్, నటి అషరెడ్డి కుటుంబంతో కలసి వేర్వేరుగా ఉదయం ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# డిసిఎం పవన్‌ను విమర్శించే స్థాయి పాలేరు నానికి లేదు

## - జనసేననేత కిరణ్ రాయల్




**తిరుపతి,అక్టోబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను విమర్శించే స్థాయి పాలేరునానికి లేదని, నాని ఎవరి మనిషి అనేది ప్రజలందరికీ తెలుసని తిరుపతి జనసేన ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ తెలిపారు. పేర్నినాని కాదని పాలేరునాని అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. డిసిఎం పవన్‌కల్యాణ్ గురించి విమర్శించే స్థాయి పాలేరునానిగానీ, మాజీ సిఎం జగన్‌కుకూడా లేదని గట్టిగా స్పందించారు. పవన్‌కల్యాణ్ ఎక్కడ పర్యటిస్తున్నారు, ఏం చేస్తున్నారనేది పాలేరుకేమి తెలుసని ఎద్దేవాచేశారు.బుధవారం తిరుపతిలో మీడియాతో కిరణ్ మాట్లాడారు. దేశరాజకీయాల్లో పవన్‌కల్యాణ్ అవసరం ఎన్డీఎలో కీలకంగా ఉందన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే బందర్‌బస్టాండ్‌లో నాని నాలుకోస్తామని హెచ్చరించారు. సుగాలిప్రీతి కేసు గత ఐదేళ్లలో కానిస్టేబుల్ కూడా విచారణకు ఇవ్వలేదని, అలాంటిది ఐదేళ్ళ వైసిపి పాలనలో నకిలీ మద్యం పట్టుకున్నారా?ఒక్కరిపైనా కేసు పెట్టారా?అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కేసు సిబిఐకి ఇచ్చిందని, నకిలీ మద్యంలో పెద్దోళ్ళు జైలుకెళ్ళడం తెలియదాఅని అన్నారు. ఈ మీడియా సమావేశంలో జనసేన నేతలు హేమకుమార్,రుద్రకిశోర్; మనోజ్, సాయిదేవ్, సాయి.ఆది, లోకేశ్ పాల్గొన్నారు.

# విజయవాడ హత్య కేసులో వీడిన మిస్టరీ

## - ఇద్దరు నిందితుల అరెస్ట్

**విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 8,ప్రభాతవార్త** తన భార్య తనను వదిలి వెళ్ళడానికి కారణమైందనే కారణంతో తన పిన్నిని హత్య చేసినట్లుగా నమోదైన కేసులో సిసి కెమేరాల ద్వారా పోలీసులు నిందితుడిని పట్టుకున్న ఉదంతమిది.సిపి రాజశేఖరబాబు తలిపిన వివరాల ప్రకారం గొల్లపూడి లోని బొమ్మసాని సుబ్బారావు నగర్ వద్ద మురుగునీటిలో రెండు చేతులు,రెండు కాళ్ళు,తల లేని కేవలం ఒక మొండెం భాగం మాత్రమే ఉన్న మహిళ మృతదేహం ఉందనే సమాచారంపై భవానీపురం పోలీసులు అనుమానాస్పద మృతి క్రింద కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు పశ్చిమ జోన్ ఏడిసిపి గుణ్ణం రామకృష్ణ,ఏసిపి దుర్గారావుల పర్యవేక్షణలో సిఐ ఉమామహేశ్వం రావు అథ్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సంఘటనా స్థలంలో ఆధారాలు సేకరించి చుట్టుపక్కల విచారించారు. ఈ నేపథ్యంలో పొత్తూరి విజయలక్ష్మి (70) చిట్టినగర్ లోని సాయిరాం థియేటర్ సమీపంలోని వాసవి కళ్యాణ మండపం వద్దకు వెళ్ళి తిరిగి ఇంటికి రాలేదని వచ్చిన సమాచారం మేరకు అక్కడ పోలీసులు ఏర్పాటు చేసిన సిసి కెమేరాలను పరిశీలించి సదరు మహిళను ఒక వ్యక్తి బైక్‌పై తీసుకెళ్ళినట్లు గుర్తించారు. సదరు వ్యక్తి ఇంటి సమీపం లోని సీసీ కెమేరా పుటేజి పరిశీలించగా మృతురాలిని గత నెల 30ర సాయంత్రం 4 గంటల సమయంలో ఇంటికి లోపలికి తీసుకువెళ్ళినట్లు అప్పటి నుండి మృతురాలు తిరిగిరానట్లు తర్వాత నిందితులైన వంకదార హనుమాన్ జి.సుబ్రహ్మణ్యం,అతని కుమారుడు వంకధార లక్ష్మీ నరసింహస్వామిలు పలుమార్లు ఇంటి నుండి బయటకు బ్యాగులతో బయటకు వచ్చి బండిపై వెళ్ళినట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించారు.

# ప్రత్యేక ప్రాజెక్టుల కోసం ఎస్‌పివి ఏర్పాటు

**విజయవాడ.అక్టోబరు 8,ప్రభాత వార్తప్రతినిధి:** రాజధాని అమరావతి ప్రాంతంలో ప్రత్యేక ప్రాజెక్టుల కోసం స్పెషల్ పర్పస్ వెహికల్(ఎస్‌పీవీ) ఏర్పాటు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్‌పీవీ పరిధిలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం,స్మార్ట్ ఇండస్ట్రీలు, నీరుకొండపై ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు,స్పోర్ట్స్ సిటీ,అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులు రానున్నాయి. మరోవైపు రాజధానిలో భూసేకరణకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సమీకరణలో ఇవ్వని భూమిని తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

# వైకుంఠ ద్వార దర్శనం రెండా? పదిరోజులా?

## డిసెంబరు 31న వైకుంఠ ఏకాదశి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రఖ్యాతి గాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో రానున్న డిసెంబర్‌లో వైకుంఠద్వార దర్శనాలు ఎన్ని రోజులు తెరిచి ఉండనున్నారనేది ఇప్పుడు అటు శ్రీవారి భక్తుల్లో ఇటు టిటిడి వర్గాల్లో చర్చ మొదలైంది. ఈ ఏడాది డిసెంబర్ 31వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు మొదలవుతాయి. 2026 నూతన సంవత్సరం జనవరి 1వతేదీ వైకుంఠ ద్వాదశిపర్వదినం మోక్షం లభించే ఘడియలు. అయితే దక్షణిభారతదేశంలోని పలు వైష్ణవాలయాలు అనాదికాలంగా పదిరోజులపాటు పవిత్రమైన వైకుంఠద్వారాలను తెరచి ఉంచి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. ఇదే ఆనవాయితీని 2023వ సంవత్సరంలో తిరుమలతిరుపతిదేవస్థానం పాలకమండలి ,అధికారులు నిర్ణయించి పదిరోజుల వైకుంఠద్వారాలను తెరచి ఉంచి భక్తులకు దర్శనం చేయిస్తున్నారు. గతంలో 2021వరకు తిరుమల ఆలయంలో ఆనంద నిలయంలోని వైకుంఠద్వారాలను కేవలం అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల్లో మాత్రం తెరచివుంచి దాదాపు 2లక్షలమంది వరకు భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయించేవారు. అయితే ప్రముఖుల నుండి, ఆగమపండితుల నుండి వచ్చిన విజ్ఞప్తులతో తిరుమల ఆలయంలోనూ పదిరోజులపాటు తెరచివుంచి సామాన్యభక్తులకు ఈ పవిత్రమైన వైకుంఠ ద్వార దర్శనం ప్రశాంతంగా చేయిస్తున్నారు. అయితే ఈ ఏడాది జనవరిలోనూ పది రోజులు వైకుంఠద్వార దర్శనాలు కల్పించడం, అందుకు భారీగా భక్తులు తరలిరావడం తో 2025 జనవరి 8వతేదీ రాత్రి తిరుపతిలో తొక్కిసలాటు, తోపులాట ఘటనల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం, యాభైమందికి పైగా భక్తులు క్షతగాత్రులైన విషాద ఘటన చోటుచేసుకుంది. దీంతో అప్పట్లోనే తీవ్రస్థాయిలో భక్తుల నుండి వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో అప్పట్లోనే రాష్ట్రప్రభుత్వం పదిరోజుల వైకుంఠ ద్వారదర్శనాలను ఆగమ సలహాదారులు, అర్చకులు పునరాలోచన చేయాలని భక్తులు కోరారు. 2025 జనవరి 10వతేదీ నుండి 19వతేదీ వరకు పదిరోజులు వైకుంఠద్వారాలను తెరచివుంచి భక్తులకు దర్శనం చేయించారు. ఆ పదిరోజులు దాదాపు 8లక్షలమంది భక్తులు పవిత్రమైన మోక్ష మార్గంలో ఏడుకొండల స్వామిని దర్శించు కోగలిగారు. ఇప్పుడు తిరుమల బోర్డు, తిరుమల ఆలయ అధికారులు తీసుకునే నిర్ణయంపై వైకుంఠ ద్వారాలు ఎన్నిరోజులు తెరచివుంచనున్నారనేది సందిగ్ధంలో ఉంది. టిటిడిలో చోటుచేసుకున్న పరిణామాలు, ప్రస్తుత పాలకమండలి, ఉన్నతాధికారులు రానున్న డిసెంబర్ నెలలో 31వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు,2026 జనవరి 1వతేదీ వైకుంఠ ద్వాదశి ఘడియలు వస్తున్నాయి. ఆ రెండురోజులు మాత్రమే వైకుంఠద్వారాలను తెరచి ఉంచుతారా?లేక పదిరోజుల వైకుంఠద్వారాలను తెరచి భక్తులకు దర్శనం చేయిస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఈ విషయంపైకూడా భక్తుల నుండి అభిప్రాయసేకరణ చేపట్టేందుకు టిటిడి అధికారులు ఆలోచన చేస్తున్నారు. మరీ దేశంలోని పలు వైష్ణవాలయాలలో పదిరోజులు వైకుంఠ ద్వారాలు తెరచి ఉంచుతున్నపుడు తిరుమల ఆలయంలో తీసుకోనున్న నిర్ణయాలు పై భక్తుల్లో సందిగ్ధత నెలకొంది. మరీ గతంలోలాగే వైకుంఠ ద్వార దర్శనాలకు అనుమతినిస్తారా,లేక పదిరోజులు దర్శనాలకు అనుమతినిస్తారా అనేది త్వరలోనే టిటిడి బోర్డు పెద్దలు, అధికారులు భక్తులకు ఒక స్పష్టత నిచ్చే అవకాశం ఉంది.

# కాన్పూర్‌మిశ్రీగంజ్‌లో భారీ పేలుడు

## మహిళ సహా ఆరుగురికి తీవ్రగాయాలు



**కాన్పూర్, అక్టోబరు 8:** నగరంలోని మిశ్రీ బజారులో బుధవారం సాయంత్రం రెండు పార్కింగ్‌చేసిన స్కూటర్లలో అమర్చిన బాంబులు పేలడంతో భారీ విస్ఫోటనం సంభవించింది. ఈ పేలుడులో కనీసం ఆరుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. బాధితులను వెంటనే సమీపం లోని ఉర్సులా ఆసుపత్రికి తరలించారు. రాత్రి 7.15 గంటలప్రాంతంలో మిశ్రీ బజార్ ప్రాంతంలో ఈ పేలుడు సంభవించింది. జెసిపి అశుతోష్‌కుమార్ మాట్లాడుతూ రెండు స్కూటర్లనుంచి ఈ పేలుడు సంభవించిందని మహిళ సహా ఆరుగురు గాయపడినట్లు చెప్పారు. మా ఫోరెన్సిక్ బృందాలుసంఘటనాస్థలాలో వివరాలు సేకరిస్తున్నాయని అన్నారు. పేలుడు సంభవించిన స్కూటర్‌ను గుర్తించామని, ఇందుకు సంబంధించి అన్ని కోణాలనుంచి దర్యాప్తు జరుగుతోందని అశుతోష్ వెల్లడించారు. ఇది ప్రమాదమా లేక కుట్రపూరితమా అన్న కోణంలో కూడా దర్యాప్తు సాగుతున్నట్లు జెసిపి అశుతోష్ చెప్పారు. పోలీస్, బాంబు నిర్వీర్యంచేసే బృందాలతోపాటుఫోరెన్సిక్ టీమ్‌లుకూడా వెంటనే ప్రమాదస్థలానికి చేరుకు ఉన్నాయి. అంతేకాకుండా చెల్లాచెదురయిన ఈ ప్రాంతాన్ని మొత్తం సీజ్‌చేసి పేలుడుకు సంబంధించిన మొత్తం వివరాలను పరిశీలనచేస్తున్నారు.

# దశాబ్దాల అనంతరం ఒకే వేదికపై రైల్వే గార్డులు, టిఎంఆర్‌లు..

## భావోద్వేగాల మధ్య రైల్వే పూర్వ గార్డుల ఆత్మీయ కలయిక



**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 08, ప్రభాత వార్త:** వారు కొన్ని దశాబ్దాలపాటు వృత్తి పట్ల బాధ్యత, నిబద్ధతలతో కలిసి విధులు నిర్వర్తించి రైల్వే అభివృద్ధిలో పాలుపంచుకున్నవారు. ఉద్యోగ విరమణ చేసి దశాబ్దాల విరామం అనంతరం తాము ఒకరినొకరు కలిసి యోగాక్షేమాలు తెలుసుకొని అలనాటి తమ తమ అనుభవాలను మరోసారి నెమరువేసుకుంటు ఆనందంగా గడపటం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ లో పనిచేసిన అప్పట్టి గార్డులు, ట్రైన్ మేనేజర్లు ఉద్యోగ విరమణ చేసిన అనేక సంవత్సరాలకు దేశంలోనే తొలిసారిగా నిర్వహించిన ఈ చారిత్రాత్మక కార్యక్రమం స్థానిక రైల్వే ఇన్స్‌టిట్యూట్ లో ఆనందోత్సాహాలమధ్య, ఆడంబరంగా జరిగింది పూర్వ గార్డుల సమ్మేళనం కార్యక్రమం. భారతీయ రైల్వే చరిత్రలో మొట్ట మొదటిసారిగా నిర్వహించిన ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో అలనాటి పూర్వపు గార్డులు శ్రీనివాస మూర్తి, నీలకంఠారెడ్డి, రంగనాయకులు, జి.రామచద్రారెడ్డి, ఎస్.ఎం. బాషా, యస్ మొహమ్మద్ అలీ, వాఘేశ్వరన్, బి.శ్రీనివాసులు,ధర్మన్న, రామనాయక్, శ్రీధరన్, చిట్టిబాబు, రవికుమార్, వై.పి.ఆంజనేయులతో పాటు అధిక సంఖ్యలో సీనియర్ గార్డులు ఈఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని తమ తమ అనుభవాలను, అనుబంధాలను గుర్తుచేసుకొని ఆనందోత్సాహాలు, భావోద్వేగాలకు లోనయ్యారు. తమ సహచరులను, మిత్రులను కలుసుకొని అలనాటి తమ తీపి,మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు... " చెదరని బెదరని చెలిమే తమది.. చెరగని తరగని స్నేహం తమది.. జీవితమంతా విడదీయలేని వాడని వీడని బంధం తమది.. అంటూవృత్తిపట్ల నిబద్ధతలతో చక్కగాఒక్కటిగా కలిసి మెలిసి పనిచేసినరోజులను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఉన్న పలువురు గార్డులు బరువెక్కిన వేదనాభరిత హృదయంతో భావోద్వేగానికి లోను కావడం చూపరులను కంటతడి పెట్టించింది. ఈసందర్భంగా కార్యనిర్వాహక కమిటీ సభ్యులు రాబిన్ థామస్, వాఘేశ్వరన్, హనుమంతరావు,ధన్ రాజ్, సాయిశేఖర్ సభ్యులు తమ సీనియర్ లను భక్తిశ్రద్ధలతో ఘనంగా శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి పాదాభివందనాలుచేసి ఆశీస్సులు పొందారు... బతుకు తెరువుకై వెళ్తున్నాం.. మళ్లిఎప్పుడోఎక్కడో కలుసుకుందామంటూ టాటా చెప్పుకున్నారు.

# ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించింది

## - ఎస్సార్సీ ఎంపి వైవి సుబ్బారెడ్డి



**విజయవాడ,అక్టోబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించిందని వైకాంగ్రెస్ పార్టీ ఎంపీ వైవి సుబ్బారెడ్డి ఆరోపించారు. ప్రజల పక్షాన తమ పార్టీ విరామం లేకుండా పోరాడుతుందన్నారు.తమ నేత జగన్ ప్రజల మధ్యకు వచ్చి జనం కోసం ఉద్యమిస్తున్నారన్నారు.తాము ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తుంటే ప్రభుత్వ అక్రమ కేసులు బనాయిస్తుందన్నారు. ఈ మేరకు వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వైవి సుబ్బారెడ్డి ఒక ప్రకటన విడుదల చేసారు.రైతుల పక్షాన పోరాడి యూరియా కష్టాలు తీర్చడానికి కృషి చేశామన్నారు.వైసీపీ,కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు.ప్రతి నియోజక వర్గంలో ఉన్న సమస్యలు మా దృష్టిలో ఉన్నాయన్నారు.ఎవరు కేసులకు భయపడాల్సిన పని లేదన్నారు.వర్షాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.డయేరియా భాధితులను అలాగే వదిలేసిందన్నారు.ఎవరు ఎన్ని తప్పులు చేసినా మీడియాని అడ్డంపెట్టుకొని వాస్తవాలు కప్పి పెడుతుంది.జగన్ దూరదృష్టితో 17 మెడికల్ కాలేజీలుకి శ్రీకారం చుడితే ప్రభుత్వం వాటిని ప్రైవేట్‌పరం చేస్తోంది.విద్యా,వైద్యం,పేదలకు అందుబాటులో ఉండాలని జగన్ పని చేశారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.కల్తీ మద్యం చేసింది కూటమి ప్రభుత్వం నిందలు వేసేది మాత్రం వైసీపీ మీద అన్నారు.ప్రతి ఇల్లకూ కల్తీ మద్యం ఫ్యాక్టరీ పెట్టేశామన్నారు.గ్రామ మండల స్థాయి కమిటీలు అన్నీ పూర్తి చేస్తామన్నారు,పార్టీ అధినేత జగన్ ఆదేశం ప్రకారం 29 అనుబంధ విభాగాల నియామకం జరుగుతుంది.కోటి సంతకాల సేకరణ చేస్తాం.దాని ద్వారా ప్రభుత్వపై పోరాడతాం.రాష్ట్రంలో తమ ప్రభుత్వంలో రోడ్ల మరమ్మత్తులకు 1000 కోట్ల నిధులు మంజూరు చేసామన్నారు.రాష్ట్రంలో 274 రోడ్డు పనుల కోసం రూ.1000 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.వీటిలో స్టేట్ హైవేస్ 108కి సంబంధించిన పనులకు రూ.400 కోట్లు మంజూరు చేసిందన్నారు.మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్స్ 166 పనులకు రూ.600 కోట్లు మంజూరు చేసింది.చంద్రబాబు ప్రభుత్వం చేసిందేమిటో చెప్పాలన్నారు.అంకెల గారడీతో జనాన్ని పదే,పదే మోసగించలేమన్నారు.

# నూజివీడు ట్రిపుట్ ఐటి విద్యార్థులకు నాణ్యమైన భోజనం: మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ట్రిపుల్ ఐటీల్లో మెస్ నిర్వహణ భాధ్యతను అక్షయపాత్రకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అప్పగించారు. లోకేష్ తన మాట నిలబెట్టుకున్నారని విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు విద్యార్థులు. ఇటీవల నూజివీడు ట్రిపుల్ ఐటీ భోజనం సరిగా పెట్టడం లేదని విద్యార్థులు ఆందోళన చేశారు. అయితే అక్షయపాత్ర ద్వారా నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని లోకేష్ నిర్ణయం తీసుకున్నారు. అక్షయపాత్ర ద్వారా నాణ్యమైన భోజనం అందుతుండటంతో సంతోషం వ్యక్తం చేశారు విద్యార్థులు.

తమ సమస్య పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ కృషి చేశారని ట్రిపుల్ ఐటీ విద్యార్థులు అభినందనలు తెలిపారు. అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన భోజనాలతో ఇప్పుడు నిజమైన మార్పు కనిపిస్తోందని విద్యార్థులు పేర్కొన్నారు.

వార్త

పుస్తకం విలువ దాని ఖరీదుతో వెలకట్టకండి,
ఆ పుస్తకం ఇచ్చే అపార విజ్ఞానంతో
వెలకట్టండి.
-ఆస్కార్‌వైల్డ్

# ప్రతిష్ఠాత్మక భేరి !

బీహార్లో వైశాలి ప్రపంచానికి ప్రజాస్వామ్య మార్గాన్ని చూపినట్లే, ఈసారి బీహార్ ఓటర్ల జాబితా ప్రక్షాళన దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నది ఎన్నికల కమిషన్ ఆకాంక్ష. అందుకేనేమో! ఇలా ప్రత్యేక ముమ్మర ఓటర్ల సవరణ ప్రక్రియ పూర్తవగానే బీహార్ ఎన్నికల నోటిఫికేషన్ అలా ప్రకటించేసింది ప్రధాన ఎన్నికల కమిషన్. 22ఏళ్ల తర్వాత బీహార్ రాష్ట్రంలో ఇలాంటి ఓటర్ల జాబితా ప్రక్షాళన జరిగిందని సిఇసి ఎందుకలా గొప్పగా చెప్పుకుంటుందో అర్థంకాదు. ఇంతక్రితం అలాంటిదేమీ జరుగలేదని కాబోలు. కానీ ఏ స్థాయి ఎన్నికలైనా త్వరలో వస్తాయనగా లేదా ఏటా విస్తృత ఓటర్ల జాబితా సవరణ వంటి సవరణలు జరుగుతూనేఉంటాయి. అవన్నీ బూటకమేనా! అలాంటి సవరణల్లో కనీసం కొత్త నవయువ ఓటర్ల చేర్పింపు, అదే సమయంలో నకిలీ ఓటర్ల గుర్తింపు, జాబితాల నుంచి ఓటర్ల బదలీ వంటివి సాధారణం. వీటన్నిటినీ మించి బీహార్ జాబితా సవరణ లేదా ప్రక్షాళన సంపూర్ణమైందంటే ఆహ్వానించదగిన పరిణామమే. అయినా ఎన్నడూ లేనిది ఓటర్ల జాబితా తప్పొప్పుల విషయం మాత్రమే చర్చించే విపక్షాలు ఈసారి గొంతెత్తి అరిచాయి. వారి విమర్శలు చిరిగి చిరిగి కన్నం చాటయ్యిందన్న చందాన ఉన్నాయి. జాతీయ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యల్ని సిఇసి సీరియస్‌గా తీసుకుని క్షమాపణలు కోరిన పరిస్థితి వచ్చింది. చెప్పాలంటే సిఇసి తన బాధ్యతలను విస్మరించి వ్యక్తిగత స్థాయిలో విమర్శల్లోకి వెళ్లిపోవడాన్ని ఎవరూ సమర్థించలేదు. అన్ని అధికారాలు ఉన్న స్వతంత్ర సంస్థ ఎన్నికల కమిషన్. అలాంటి ఎంతో హుందాగా వ్యవహరించాల్సి ఉందని పలువురు బ్యూరోక్రట్స్ కూడా సూచించారు. అది సద్దుమణిగినా బీహార్ ఓటర్ల జాబితా విషయంలో ఎన్నికల కమిషన్ ఆరోపణలు ఎదుర్కొంటూనే ఉంది. భారతీయులు కానివారు, మరణించినవారు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారు, ఒకటి రెండు చోట్ల ఒకే వ్యక్తికి ఓటుంటే వారి ఓట్లను తొలగించారు. ఇవన్నీ వాస్తవంగా చేయగలిగి ఉంటే అంతకన్నా పెద్ద ప్రక్షాళన మరేదీ ఉండదు. ఎన్నికల కమిషన్‌ను అభినందించాల్సిందే. ఎప్పుడూ ఏ ఎన్నికకూ లేనట్లు బీహార్ ఎన్నికలపైనా శ్రద్ధ పెట్టడం అటుంచితే ఆగస్టులో ముసాయిదా ప్రచురణకు ముందే బీహార్ ఓటర్ల జాబితాలోంచి 65 లక్షల మంది పేర్లను తొలగించడం, ఎన్నో విమర్శలకు గురైనా సుప్రీంకోర్టు మార్గదర్శకత్వంలో మరికొన్ని జాగ్రత్తలతో నెల రోజులపాటు స్వీకరించిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియతో మరో 3.66 లక్షల మంది పేర్లను తొలగించడంలో ఎన్నికల కమిషన్ విశేష శ్రమ తీసుకుందనే చెప్పాలి. ఇప్పటికీ ఓటర్లు వ్యక్తిగతంగా వారి వారి హక్కుల కోసం ఎన్నికల కమిషనర్‌ను సంప్రదించవచ్చుననే వెసులుబాటును కూడా ఇచ్చింది. ఏది ఏమయినా బీహార్ ఎన్నికలప్రక్రియకు ముందే ఎన్ని ఆరోపణలున్నా వాటిని అంచెలంచెలుగా సర్దుబాటు చేసుకుని రావడం, అసాంతం కొత్త కొత్త విధానాలకు కమిషన్ శ్రీకారం చుట్టింది. గతంగతః బీహార్ ఓటర్ల జాబితా ప్రక్షాళనలో అనుసరించిన పద్ధతులన్నీ ఇతర రాష్ట్రాలకువర్తింప చేయడంలో ఎన్నికల కమిషన్ ఔచిత్యాన్ని ప్రశంసించాల్సిందే. తగిన సమయంలో అన్ని రాష్ట్రాలకు ఇదేప్రక్రియ విస్తరించేందుకు కమిషన్ ముందుకువచ్చింది. 15రోజుల్లో ఓటర్లకు ఎపిక్ కార్డులను అందచేసేందుకు నడుం కట్టింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ముందే 17 నూతన సంస్కరణలకు అంకురార్పణ చేయడం విశేషం. ఈవిఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలను వినియోగిస్తారు. పార్టీ ఎన్నికల గుర్తు కూడా రంగుల్లోనే. వందశాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్. ఇవన్నీ ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత పెంచేందుకేనని సిఇసి జ్ఞానేశ్ కుమార్ స్పష్టంచేశారు. ఈ ఎన్నికలు దేశానికే రోల్‌మోడల్ అవుతాయని విశ్వాసంతో ముందడుగు వేస్తున్నారు. వెబ్‌కాస్టింగ్ వల్ల అనుమానాలకు తావుండదు. ఈ ప్రక్రియ మొత్తాన్ని సిసిటివి కెమెరాల్లో రికార్డుచేశారు. ఈవిఎం కౌంటింగ్ యూనిట్లలో ఓట్లులెక్కింపు జరిగినప్పుడు వివిప్యాట్ల వ్యత్యాసం గుర్తించదగినట్లుగా ఉంటే రీకౌంటింగ్‌కు ఆస్కారమిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియలో నిష్పాక్షికత, పారదర్శకత కోసం తీసుకున్న చర్యలను ఎన్నికల కమిషన్ సభ్యులు ముగ్గురూ దేశానికి తేటతెల్లం చేశారు. నవంబరు 22తో బీహార్ శాసనసభ సభాకాలం ముగుస్తుంది. ఆలోగానే బీహార్ ఎన్నికలు పూర్తి చేసే తలంపుతో నవంబరు 6, 11న పోలింగ్, 14న కౌంటింగ్ జరుగుతుందని ఇసి ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్ జారీచేసింది. అయినా సుప్రీంకోర్టు కూడా బీహార్ ఓటర్ల జాబితా ప్రక్షాళనపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. దేశమంతటా ఇదే తరహాలో వాస్తవ ఓటర్ల జాబితా కోసం చేపట్టాలనుకున్న ప్రక్రియను పరిశీలించాలనుకుంటోంది. ఆ నేపథ్యంలోనే బీహార్ తుదిఓటర్ల జాబితా నుంచి తొలగించిన 3.66 లక్షల పేర్లు, వివరాలతో అందచేయాలని సుప్రీం కేంద్ర ఎన్నికలసంఘాన్ని ఆదేశించింది. ఎలక్టోరల్ జాబితాలు పటిష్టంగా ఉంటే ఎన్నికలుఎంత సజావుగా నిర్వహించవచ్చునో బీహార్ ఎన్నికల ద్వారానే దేశానికి వెల్లడించేందుకు ఇసి నడుం కట్టడం అభిలషించదగినదే. ఇప్పుడు బీహార్ ప్రతిష్టాకర అంకంలోకి అడుగు పెడుతోంది. ఎన్‌డిఎ కూటమి అండతో ప్రస్తుత ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, మూడోసారి రంగంలోకి దిగుతుండగా, లాలూప్రసాద్ యాదవ్ తనయుడు తేజస్వి నేతృత్వంలో విపక్ష కూటమి కూడా పోటీకి ఉరుకులు పరుగులు తీస్తోంది. వీటన్నిటిని మించి ఎన్నో ఎన్నికల్లో ప్రధాన పార్టీల విజయానికి ప్రభావితం చేసిన ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిషోర్ 'జనసురాజ్' కూడా పకడ్బందీ వ్యూహంతో ముందుకు కదులుతోంది.

తెలిసినవాడు సత్యం కోసం వాడిగా వేడిగా వాదిస్తాడు. తెలియని వాడు తన అభిప్రాయం కోసం వాదిస్తాడు.



టాల్‌స్టాయ్

మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.



పాస్కల్

## ప్రజావాక్కు



### అప్రమత్తతే మన రక్షణ కవచం

ఇటీవలి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఛింద్వారా జిల్లాలో జరిగిన చిన్నారుల మరణాలు దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన కలిగించాయి. ప్రాథమిక విచారణలో ఈమరణాలు కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ సేవనంతో సంబంధం ఉన్నట్లు తేలింది. తమిళనాడు రాష్ట్రంలోని కాంచీపురం జిల్లాలో తయారైన ఈ సిరప్‌లో డైఎథిలీన్ గ్లైకాల్ అనే అత్యంత విషపూరిత రసాయనం అధిక మోతాదులో ఉన్నట్టు ప్రయోగశాల పరీక్షలువెల్లడించాయి. ఈసంఘటన తర్వాత మధ్యప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఆ మందు విక్రయాన్ని, పంపిణీని, వినియోగాన్ని పూర్తిగా నిషేధించాయి. ఔషధ తయారీ, పంపిణీ వ్యవస్థల్లో పారదర్శకత లేకపోతే ప్రజారోగ్యం ఎంత ప్రమాదంలో పడుతుందో ఈ ఘటన స్పష్టంగా చూపించింది.

- డా. కృష్ణ కుమార్ వేపకొమ్మ, హైదరాబాద్

### ప్రాణాలు తీస్తున్న ఆస్పత్రులు

జైపూర్‌లోని ప్రముఖ ప్రభుత్వ ఆసుపత్రి సవాయి మాన్ సింగ్‌లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదం దేశవ్యాప్తంగా ఆందోళనరేపింది. ముఖ్యంగా అత్యవసరచికిత్స అవసరమైన రోగులు ఉన్న విభాగంలో మంటలు చెలరేగడం వలన పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మొదట షార్ట్ సర్క్యూట్ కారణమని చెప్పినా, వాస్తవానికి ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం, అగ్నిభద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, పరికరాలు సరిగా పనిచేయకపోవడం వంటిఅంశాలే ప్రధాన కారణాలుగా స్పష్టమవుతున్నాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో రోగులను తరలించే ప్రయత్నాలు జరిగినా గందరగోళం కారణంగా పరిస్థితిని అదుపులోకి తెలికగా తీసుకురాలేకపోయారు.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### న్యాయమూర్తి మీద దాడి అమానుషం

సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్‌బి.ఆర్. గవాయ్ పై జరిగిన దాడి రాజ్యాంగం, దేశంపై జరిగిన దాడే అని చెప్పవచ్చు. ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయటంతో దేశ రాజ్యాంగాన్ని ఏమైనా చేయగలమనే ఉన్మాదానికి తెగించారు. బి.ఆర్. గవాయ్‌పై జరిగిన దాడిని అందరూ తీవ్రంగా ఖండిస్తున్నారు. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకూడదని కోరుకుందాం.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### ఆచి తూచి మాట్లాడాలి

రాజకీయ నాయకులు ఓట్లకోసం పదవులకోసం ఏదైనా మాట్లాడతారు. కాని బాధ్యతాయుతమైన పదవులలో నున్నవారు ఆచి తూచి మాట్లాడాలి. ఆపరేషన్ సిందూర్ మరోమారు సంభవిస్తే పాకిస్థాన్ అనే దేశం ఉండదని రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ ఓ వేదిక మీద అన్నారు. కాని భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పాకిస్థాన్‌ను ధ్వంసం చేస్తామని ప్రకటించడం సబబు కాదేమోనని అనిపిస్తోంది. నిజంగా మరోసారి యుద్ధమే సంభవిస్తే పాకిస్థాన్‌కు ఏలా బుద్ధి చెప్పాలో ప్రభుత్వమే సంకేతాలు ఇస్తుంది. యుద్ధానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడం సైనికులుకు యుద్ధంజరుగుతున్నప్పుడే. యుద్ధం అంటూ వస్తే భారత్‌ను సర్వనాశనం చేస్తామని పాక్ మంత్రి ఒకరు అన్నారని వార్త. భారత్‌తో పాకిస్థాన్ ఎన్నో యుద్ధాలు చేసింది. ఒక్కటైనా గెలవగలిగిందా? అమెరికా, సౌదీ అరేబియా, ఇరాన్ అండదండలు చూసుకుని పాక్ పేట్రేగిపోతున్నది.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అమెరికా ఆర్థిక మాంద్యం

జరుగుతున్న పరిణామాలు చూస్తే అలాగే అనిపిస్తోంది దానికి కారణాలు రెండు ఉన్నయి. ఒకటి ఆధిపత్య ధోరణికి ప్రపంచం బయపడడం లేదు రెండు వర్ధమాన దేశాలు అమెరికా వంటి అగ్ర దేశపు డాలర్‌ను ఉమ్మడి ఆర్థిక వస్తువుగా లేదా ఉమ్మడి చెల్లుబాటు నాణెంగా గుర్తించడానికి నిరాకరిస్తున్నాయి. అందుకే ఆసియాన్ అభివృద్ధి బ్యాంక్ ఏర్పడింది. ఇప్పుడు ఎస్ సీవో అభివృద్ధి బ్యాంక్ కూడా ఫామ్ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఆఫ్రికన్ కూటమిని జీ20 దేశాల కూటమిలోకి ఆహ్వానించి భారత్ ముందడుగు వేసింది. ఇప్పుడు అమెరికా నిజానికి మేకపోతు గాంభీర్యం తప్ప ఏమీ చేయలేకపోతోంది.

-యార కొమురయ్య, అక్కపల్లిగూడెం

### వికలాంగులకు రక్షణ కల్పించాలి

వికలాంగుల హక్కుల చట్టాలను కఠినతరం చేయాలి. వికలాంగుల ఇళ్ల స్థలాలను ఆక్రమించుకుంటున్నారు. దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారు. దూషిస్తున్నారు. గ్రామపంచాయతీ నుండి మంచి నీటి కోసం సొంతగా తీసుకున్న నల్లా కలెక్షన్ పైప్‌కు రంధ్రాలు చేసి వికలాంగుల ఇళ్లకు మంచి నీళ్లు రాకుండా చేస్తున్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు, పోలీస్‌లకు ఫిర్యాదు చేసినా కూడా ఎవరు పట్టించుకోవడం లేదు. పోలీస్ స్టేషన్ నుండి వికలాంగులకు రక్షణ కలిపించాలి.

- రాపాక రవీందర్, జనగాం

మనవి: ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జీవన ప్రమాణానికే కాటు..గుండెపోటు

**గుండెపోటు ఇప్పుడు చిన్న,మధ్య వయస్కుల జీవితాలను దెబ్బతీస్తోంది. ఛాతీనొప్పి, చేయి లేదా దవడ వరకు నొప్పి రావడం, అకస్మాత్తుగా ఆయాసం రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే జాగ్రత్త పడాలి. ముందస్తు గుర్తింపు ప్రాణాలను కాపాడుతుంది. కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉన్నా, జీవనశైలి సరిగా లేకపోయినా, ఈసీజీ, కొలెస్ట్రాల్, రక్తపోటు వంటి కీలకమైన పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం. ఆరోగ్యకరమైన ఆహారం, చురుకైన జీవనం గుండె పోటు ప్రమాదాన్ని సగానికి తగ్గిస్తాయి. పొగాకును మానేయడం, ఒత్తిడిని తగ్గించుకోవడం కేవలం మందులు వాడ టం కంటే మెరుగైన ఫలితాన్నిస్తాయి. పెరుగుతున్న ఈ మరణాలకు తక్షణమే పరిష్కారం చూపాలి. గుండె ఆరోగ్యంపై దృష్టి పెట్టడం, మనందరి ప్రవర్తనలో మార్పురావడం రాబోయే దశాబ్దంలో అత్యంత కీలకం.**

డి జయరాం

గుండెపోటు ఈ రోజుల్లో ప్రధాన ఆరోగ్య సమస్యగా మారింది. ఇది కేవలం వృద్ధులకే కాకుండా, చిన్న వయసు వారికి కూడా వస్తోంది. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా అకాల మరణాల సంఖ్య అకస్మాత్తుగా పెరుగుతోంది. ఇటీవల, కర్ణాటకలోని హాసన్ జిల్లాలో కేవలం 40 రోజుల్లో 22 మంది గుండెపోటుతో మరణించారు. వీరిలో దాదాపు సగం మంది 45ఏళ్ల లోపు వారు ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ భయంకరమైన పరిస్థితిని గమనిస్తే, మన దేశం ఈ హృదయ సంబంధిత జబ్బుల ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అర్థమవుతోంది. మనదేశంలో గత మూడు సంవత్సరాలుగా గుండెపోటు మరణాలు విపరీతంగా పెరిగాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో తెలిపిన వివరాల ప్రకారం, 2022లో గుండెపోటు కారణంగా 32,457 మంది మరణించారు. ఇది అంతకుముందు సంవత్సరంలో నమోదైన 28,413 మరణాల కంటే చాలా ఎక్కువ. ఈ నివేదిక ప్రకారం 2022లోనే గుండెపోటు కేసులలో 12.5పెరుగుదల నమోదైంది. ప్రపంచ గణాంకాలలో భారతదేశం హృద్రోగ మరణాల రేటులో రెండవ స్థానంలో ఉంది. మన దేశంలో ఏటా మరణిస్తున్న వారిలో సుమారు 20శాతం పురుషులు, 17శాతం స్త్రీలు ఉన్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదిక ప్రకారం మన దేశంలో స్త్రీల కంటే పురుషులలో హృదయ సంబంధిత మరణాల రేటు ఎక్కువగా ఉంది. లక్ష మందిలో పురుషులలో 349 మంది, స్త్రీలలో 265 మంది మరణిస్తున్నారు. ఈ రేట్లు యూనైటెడ్ స్టేట్స్ కంటే రెండు నుండి మూడు రెట్లు ఎక్కువగా ఉండటంగమనార్హం. దేశంలో అకస్మాత్తుగా సంభవించే మరణాలలో దాదాపు 57 శాతం కేవలం గుండెపోటు వల్లే జరుగుతున్నాయి. మరణిస్తున్న వారిలో ఎక్కువ మంది 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్కులైన పురుషులే ఉన్నారు. అంతేకాకుండా 2020 నుంచి 2023 మధ్య వచ్చిన గుండెపోటు కేసుల్లో దాదాపు సగం మంది 40 ఏళ్లలోపు వారే. ఇది యువతలో గుండె జబ్బులు వేగంగా, తక్కువ వయసులోనే వస్తున్నాయనే ప్రమాదకరమైన వాస్తవాన్ని తెలియజేస్తోంది. ముఖ్యంగా, 30ఏళ్ల లోపువారిలో మరణాలు గత కొన్ని సంవత్సరాలలో 40 శాతంపెరిగాయి. గుండెపోటు మరణాలు ప్రధానంగా మహారాష్ట్ర, కేరళ, గుజరాత్ రాష్ట్రాలలో ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ జాబితాలో మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉంది. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు వంటి ఇతర పెద్ద రాష్ట్రాలలో కూడా వేల సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి. ఈ సంక్షోభం కేవలం పట్టణాలకే పరిమితం కాకుండా దేశంలోని అన్ని ప్రాంతాలకూ విస్తరించి ఉందని ఇది నిరూపిస్తుంది. జీవనశైలి, జనాభా, ఆరోగ్య సంరక్షణ సదుపాయాల కొరత వంటి కారణాల వల్ల పశ్చిమ, రాష్ట్రాలపై దీని ప్రభావం ఎక్కువ కనిపిస్తోంది. హాస్పిటల్ అధ్యయనాలు కూడా 2020 నుంచి దాదాపు సగం మంది గుండెపోటు రోగులు 40ఏళ్లలోపు వారే అనిచెబుతున్నాయి. గతంలో హృద్రోగాలు వృద్ధులకే వస్తాయనే భావన ఉండేది. కానీ ఇప్పుడు గుండె సమస్యలతో యువకులు అకాల మరణాలకు గురవుతున్నారు. ఇది ఆందోళన కలిగించే విషయం. ముఖ్యంగా, యువతలో గుండెపోటు సమస్యప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ఒకటి. చాలా మందికి తమకు ప్రమాదం ఉందని కూడా తెలియదు. యువ నిపుణులు, విద్యార్థులు, కార్మికులు వంటి వివిధ వర్గాల వారు కూడా అకస్మాత్తుగా గుండెపోటుకు గురవుతున్నారు. దేశంలో గుండెపోటు కేసులు పెరగడానికి ఒకదానితో ఒకటి



ముడిపడి ఉన్న అంశాలు దోహదపడుతున్నాయి. అందులో ముఖ్యమైనవి ఫాస్ట్‌ఫుడ్, అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలతో నిండిన ఆధునిక జీవనశైలి యువతలో ఊబకాయం, అధిక రక్తపోటు, అనారోగ్యకరమైన కొవ్వునిల్వలకు (లిపిడ్ ప్రొఫైల్‌లో తేడాలు) దారితీస్తున్నాయి. యువత తమ దినచర్యలో ఎక్కువ భాగాన్ని పనిలో లేదా విశ్రాంతి పేరుతో కూర్చుని గడుపుతున్నారు. ఇది బరువు పెరగడానికి, హృదయనాళ ఫిట్‌నెస్‌లో క్షీణతకు, తద్వారా గుండె సమస్యలకు దారితీసే ప్రమాదాన్ని పెంచుతుంది. పొగాకు వినియోగం, మాదకద్రవ్యాలు, మద్యం వాడకం మరొక ముఖ్య కారణం. ఉద్యోగాల్లో ఒత్తిడి, ఎక్కువ పని గంటలు, సరైన విశ్రాంతి లేకపోవడంవల్ల దీర్ఘకాలికంగా ఒత్తిడి పెరిగి గుండె ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. దీర్ఘకాలిక ఒత్తిడి అనేక విధాలుగా గుండె ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. డిప్రెషన్‌ను ఎదుర్కొంటున్న యువకులకు, డిప్రెషన్ లేని వారితో పోలిస్తే, గుండె జబ్బులు వచ్చే అవకాశాలు రెండింతలు ఎక్కువగా ఉన్నాయని కొత్త అధ్యయనాలు కనుగొన్నాయి. దీనికితోడు, వంశపారంపర్యంగా ప్రజలకు గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో సరైన అత్యవసర సేవలు, గుండె పరీక్షా కేంద్రాలు లేకపోవడం వల్ల చికిత్స అందించడంలో ఆలస్యం అవుతోంది. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే, గుర్తించని దీర్ఘకాలిక జబ్బులు అధిక సంఖ్యలో ఉన్నాయి. అధిక రక్తపోటు, డయాబెటిస్ వంటివి చాలా మందిలో అసలున్నట్లు కూడా గుర్తించడం లేదు. ఒకవేళ గుర్తించినా 20శాతంకంటే తక్కువ మంది మాత్రమే వాటిని అదుపులో ఉంచుకుంటున్నారు. ఈ ప్రమాదకరమైన పరిస్థితిని మార్చడానికి తక్షణమే అనేక చర్యలు తీసుకోవాలి. మొదటగా, పెద్దఎత్తున గుండె ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. గుండెఆరోగ్యం గురించి, దానిలక్షణాల గురించి ప్రజల్లో విస్తృతంగాప్రచారం చేయాలి. అంతేకా కుండా పనిప్రదేశాలు, పాఠశాలల్లో తగిన ఆరోగ్య చర్యలు తీసుకోవాలి. అంటే, ఆఫీసులు, స్కూళ్లలో సరైనపని వేళలు, ఒత్తిడిని తగ్గించే పద్ధతులు, ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులో ఉండేలా చూడాలి. తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, పండ్లు, కూరగాయలతో కూడిన సమతుల్య ఆహారం హృద్రో గాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి సహాయపడుతుంది. ప్రపంచఆరోగ్య సంస్థ పెద్దలందరికీ ప్రతివారం కనీసం 150 నిమిషాల మితమైన వ్యాయామం చేయాలని సిఫార్సు చేసింది. ధూమపానం మానేయడం హృదయ సంబంధవ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆల్కహాల్ అధిక వినియోగం హృదయ సంబం ధిత వ్యాధులకు దోహదం చేయడంతో పాటు, రక్తపోటుకు కూడా దారితీస్తుంది. చిన్న పట్టణాలు, గ్రామాల్లో అత్యవసర ఆరోగ్య సేవలు, గుండె జబ్బుల మందులు తక్కువ ధరలో అందేలాచూడాలి. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, స్క్రీన్‌సమయాన్ని తగ్గించడంవల్ల బరువుతగ్గడం, ఇతర సమస్యలు దూరమవుతాయి. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి పేదలకు సబ్సిడీ ఆరోగ్య సేవలు, ఉచిత స్క్రీనింగ్ క్యాంపుల నిర్వహణను తమ ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకోవాలి. గుండెపోటు ఇప్పుడు చిన్న, మధ్య వయస్కుల జీవితాలను దెబ్బతీస్తోంది. ఛాతీ నొప్పి, చేయి లేదా దవడ వరకు నొప్పిరావడం, అకస్మాత్తుగా ఆయాసం రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే జాగ్రత్తపడాలి. ముందస్తు గుర్తింపు ప్రాణాలను కాపాడుతుంది. కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉన్నా, జీవనశైలి సరిగా లేకపోయినా, ఈసీజీ, కొలెస్ట్రాల్, రక్తపోటు వంటి కీలకమైన పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం. ఆరోగ్యకరమైన ఆహారం, చురుకైన జీవనం గుండె పోటు ప్రమాదాన్ని సగానికి తగ్గిస్తాయి. పొగాకును మానేయడం, ఒత్తిడిని తగ్గించుకోవడం కేవలం మందులు వాడటం కంటే మెరుగైన ఫలితాన్నిస్తాయి. పెరుగుతున్న ఈ మరణాలకు తక్షణమే పరిష్కారంచూపాలి. గుండె ఆరోగ్యంపై దృష్టి పెట్టడం, మనందరి ప్రవర్తనలో మార్పురావడం రాబోయే దశాబ్దంలో అత్యంత కీలకం. ●

# కుండపోత వర్షాలతో రైతాంగం విలవిల

మేకిరి దామోదర్

దేశవ్యాప్తంగా వాతావరణ మార్పులు భూగోళానికి సవాలు విసురుతున్నాయి. అధిక ఉష్ణోగ్రతలు ఒకవైపు, అకాల వర్షాలు మరొకవైపు. ఈ రెండింటి దెబ్బకు ఋతువులు గతి తప్పుతున్నాయి. ప్రకృతి పగబట్టి అన్నదాతల ఆరుగాలం శ్రమను ముంచేస్తోంది. దీని ప్రభావంతో దేశంలో ఆహార ద్రవ్యోల్బణం పెరిగి, కూరగాయల ధరలు ఎగిసే అవకాశం ఉందని క్లైమేట్ ట్రెండ్స్ నివేదిక హెచ్చరించింది. 2022-23లో వేడి తీవ్రత సాధారణంకంటే 30రెట్లు అధికంగా నమోదైంది. గత 40ఏళ్లలో 30శాతం జిల్లాల్లో తక్కువ వర్షపాతం, మరోవైపు కొన్ని జిల్లాల్లో అతివృష్టి పెరిగిందని గణాంకాలు తెలుపుతున్నాయి. వర్షాధారంగా సాగుచేస్తున్న 15-40శాతం ప్రాంతాల్లో 2050 నాటికి ప్రస్తుత పద్ధతులు అనుకూలం కాని పరిస్థితి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది వానాకాలం ప్రారంభంలో నిరాశపరిచినా, చివర్లో విరుచుకుపడి రైతులను ముంచింది. జూన్‌లో వర్షాల మధ్య విరామాలుఉండగా, తర్వాత ఉపరితల ఆవర్తనాలు, అల్పపీడనాలు, ద్రోణాలతో రాష్ట్రవ్యాప్తంగా భారీవర్షాలు కురిశాయి. రాష్ట్ర సగటు వర్షపాతం 740.6 మి.మీ. కాగా, 33శాతం అధికంగా 988.3 మి.మీ. నమోదైంది. నైరుతి రుతుపవనాలు తిరుగుముఖం పట్టగా, అక్టోబర్15లోపు పూర్తిగా నిష్క్రమించనున్నాయి. నారాయణపేట జిల్లా మరికల్‌లో 64.8 మి.మీ., మహబూబ్‌నగర్ ముసాపేటలో 63.6 మి.మీ., దేవరకద్రలో 63.1 మి.మీ. వర్షపాతం నమోదయింది. రాష్ట్రవ్యాప్తంగా 137 మండలాల్లో అత్యధిక వర్షాలు (60పైగా), 294 మండలాల్లో అధిక వర్షాలు (20-59 ), 187 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. ఇలా ప్రకృతి పగతో రైతులు విలవిలలాడుతున్నారు. ముందస్తు వర్షాలు, అధిక వర్షాల పరిస్థితుల్లోనూ రైతన్నకు నష్టమే. మొదట్లో పత్తి సాగు ఉత్సాహంగా సాగినప్పటికీ, రెండు నెలల వర్షాభావం పంటల ఎదుగుదల దెబ్బతీసింది. ఇప్పుడు తిరిగి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు పంటలను పూర్తిగా నాశనం చేస్తున్నాయి. పత్తి చేలల్లో మొలకలు వస్తున్నాయి, మొక్కజొన్న కుళ్లిపోతోంది. మిర్చి మొక్కలు కాయలతోనే కూలిపోతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుత సీజన్‌లో 45.47లక్షల ఎకరాల్లో పత్తి, 6.44 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 1.2 లక్షల ఎకరాల్లో మిరప సాగు జరిగింది. పంటలపై క్రమపద్ధతిలో వర్షాభావం-అతివృష్టి దెబ్బ తగిలి రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. నీటితో నిండిన పొలాల్లో వేర్లు ఊపిరాడక పంటలు పాడైపోతున్నాయి. పత్తిలో రసంపీల్చే పురుగులు, మొక్కజొన్నలో కాండం కుళ్లు వ్యాపించాయి. ఇది కేవలం వ్యవసాయ సమస్య మాత్రమేకాదు, వాతావరణ సంక్షోభానికి సంకేతం కూడా. అకాల వర్షాలు, భూకంపాలు, ఆమ్లవర్షాలు ఇవన్నీ మానవ జాతి మనుగడకే ముప్పుతెస్తున్నాయి. ఈ పరిణామాలపై ప్రపంచ స్థాయిలో చర్చించి నివారణ చర్యలు చేపట్టడం అత్యవసరం. ప్రభుత్వాలు శీఘ్రప్రగతి పేరుతో సహజ వనరుల నాశనానికి దారితీసే పారిశ్రామికీకరణను నియంత్రించాలి. భూతాప ఉద్గారాలను తగ్గించే విధానాలు రూపకల్పన చేయాలి. వాతావరణ మార్పులను తట్టుకునే రకాలవిత్తనాలను ప్రోత్సహించి, గ్రీన్‌హౌస్ సాగు, రక్షిత వ్యవ సాయ పద్ధతులు విస్తరించాలి. రైతులకు కోల్డ్‌స్టోరేజీలు, శీతల రవాణా వసతులు, మెరుగైన సరఫరా గొలుసు వ్యవ స్థలు అందుబాటులో ఉండాలి. మానవ మనుగడను కాపాడేమార్గం ప్రకృతిని గౌరవించడం ద్వారానే సాధ్యం. అందరూ తమవంతు బాధ్యత నిబద్ధతతో నిర్వర్తించినప్పుడే జీవకోటి నిలబడగలదు. ●

# న్యాయవ్యవస్థలో పారదర్శకత పెరగాలి

శిరందాసు నాగార్జున

దేశంలో ఎన్నడూ లేనంతగా న్యాయవ్యవస్థ కొంతమంది న్యాయమూర్తులు అవినీతికి పాల్పడుతున్నారనే అపప్రథ తలకెత్తుకుంది. హైకోర్టులతోపాటు సుప్రీం కోర్టు ఇచ్చిన కొన్నితీర్పులు, చేసిన వ్యాఖ్యానాలు విస్మయం కలిగిస్తున్నాయి. శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థ, మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగు మూల స్తంభాలు. వీటిలో ఏ ఒక్కటీ మరొకదాన్ని ప్రభావితం చేసే ప్రయత్నం చేసినా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది. ముఖ్యంగా అస్థిరమైన రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా న్యాయవ్యవస్థ ఉండాలి. ఆదిశగా న్యాయవ్యవస్థ స్వీయప్రక్షాళనకు దిగింది. అయినా, న్యాయం అందరికీ సమానంగా అందుతుందా? బెయిల్ విషయంలో పేదవాడికి ఒక రకంగా, రాజకీయ నాయకుడు, ఆర్థిక నేరగాళ్లకు ఒక రకంగా ఉంటుందన్న అనుమానాలు ఉన్నాయి. ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడం, జైళ్లపాలు కావడంతో, న్యాయమూర్తులు తమకు అనుకూలమైన వారుగా ఉండాలనే భావన వారిలో మొదలైంది. ఈరకమైన ఆలోచనలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. అయినా, న్యాయవ్యవస్థలో ప్రభుత్వం జోక్యానికి ఎమర్జెన్సీ కాలంలోనే బీజం పడింది. అప్పటి ప్రధానమంత్రి ఎన్నికను అలహాబాద్ కోర్టు రద్దు చేసింది. ఈ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో తీర్పుతమకు అనుకూలంగా రావాలన్న ఆలోచన ఆనాటి ప్రభుత్వ పెద్దల్లో వచ్చింది. దాంతో, అప్పుడు సీనియారిటీ ప్రకారం సుప్రీంకోర్టు సీనియర్ జడ్జిని కాదని, 4వ స్థానంలో ఉన్న జడ్జిని ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. ఆ నియామకాన్ని వ్యతిరేకిస్తూ, సీనియర్ జడ్జీలు రాజీనామాలు చేశారు. అప్పటి నుంచి కేంద్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా, జడ్జీల నియామకాల్లో, బదలీల్లో ప్రభుత్వం జోక్యం చేసుకుంటూ వస్తోంది. అవినీతికి పాల్పడిన కొందరు రాజకీయ నాయకులు, వ్యాపారులు న్యాయమూర్తులను ప్రలోభాలకు గురిచేస్తున్నారు. రూ.1.9 కోట్ల మోసం కేసులో సరైన ఆధారాలు లేకుండా నిందితులైన దంపతులకు బెయిల్ మంజూరు చేసిన ఢిల్లీ సెషన్స్ కోర్టుకు చెందిన ఇద్దరు న్యాయమూర్తులకు గత సెప్టెంబరు నెలలో సుప్రీం కోర్టు శిక్ష విధించింది. గతంలో కూడా అనేక సంఘటనలు జరిగాయి. 2009లో అప్పటి సిక్కిం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు ఆరోపణలు రావడంతో, ఆయన రాజీనామా చేశారు. అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి ఒకరు 2011లో రాజీనామా చేశారు. రాజ్యసభ అభిశంసనకు గురైన తొలి న్యాయమూర్తిగా ఆయన నిలిచారు. ఓబులాపురం మైనింగ్ కేసులో నిందితుడు గాలి జనార్ధన రెడ్డి ప్రలోభాలకు లోనై బెయిలు ఇచ్చిన కేసులో 2012లో నలుగురు జడ్జీలు అరెస్ట్ అవడం అప్పట్లో సంచలనం కలిగించింది. ఇటీవల అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి ఇంట్లో కోట్ల



రూపాయల నోట్ల కట్టలు దొరికాయి. ఆయనపై రాజ్యసభలో, లోక్‌సభలో వివిధ రాజకీయ పార్టీలు అభిశంసన నోటీసులు కూడా ఇచ్చాయి. ఇవన్నీ బహిరంగమైన అంశాలు. న్యాయమూర్తుల అవినీతికి సంబంధించిన అన్ని అంశాలు వెల్లడికావు. ఇందుకు సంబంధించి వారికి అంతర్గత విచారణ వ్యవస్థ ఒకటి ఉంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులపై ఫిర్యాదులు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి మాత్రమే చేరతాయి. న్యాయవ్యవస్థ పనితీరు, అవినీతి ఆరోపణలకు సంబంధించి 2017 జనవరి 1నుంచి 2021 డిసెంబర్ 31వరకు 1631 ఫిర్యాదులు అందాయి. కేంద్ర మంత్రి లోక్‌సభకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానం ద్వారా ఈ విషయాలు తెలిశాయి. అయితే, అంతర్గత విచారణ వ్యవస్థ రహస్యంగా ఉంటుంది. అందువల్ల, ఈఫిర్యాదులపై విచారణ ఏ స్థాయిలో ఉందో, ఏ రకమైన చర్యలు తీసుకున్నారో బయటకు తెలియదు. ఇంతేకాకుండా, కోర్టు వ్యాఖ్యలు, తీర్పులపై కూడా అనేక భిన్నమైన విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెళ్లైన తర్వాత భార్య అయినా, భర్త అయినా మరొకరితో ఇష్టంగా శృంగారంలో పాల్గొంటే నేరం కాదని సుప్రీం కోర్టు పేర్కొంది. భార్య అనుమతి లేకుండా ఆమెతో భర్త అసహజ శృంగారం జరపడం నేరం కాదని ఛత్తీస్‌గఢ్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. కుల వ్యవస్థపై నిర్మితమైన మన సమాజంలో న్యాయమూర్తుల నియామకాల విషయంలో కూడా కొందరు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2018 నుంచి మొత్తం 715 మంది హైకోర్టు న్యాయమూర్తులను నియమించారు. వారిలో 551 మంది (77.06 ) అగ్రవర్ణాలకు చెందినవారే ఉన్నారని కేంద్ర న్యాయశాఖ మంత్రి ఈ ఏడాదిలో మార్చిలో రాజ్యసభలో వెల్లడించారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్‌మేఘ్వాల్ తెలిపిన ప్రకారం, 2018 నుంచి ఈ ఏడాది జూలైవరకు హైకోర్టు న్యాయమూర్తులుగా నియమితులైన 743 మందిలో 93 మంది ఓబీసీలు (12.5 శాతం) మాత్రమే ఉన్నారు. పదవీవిరమణ చేసిన వెంటనే కొందరు న్యాయమూర్తులు పదవులలో నియమితులు కావడం పలు విమర్శలకు గురౌతోంది. ఆ విధంగా ప్రభుత్వ పదవులు పొందడం మంచి పద్ధతి కాదు. ఆ పదవులు ఆశించే, న్యాయమూర్తులు పదవిలో ఉండగా, ప్రభుత్వాలకు, రాజకీయ నాయకులకు అనుకూలంగా తీర్పులుఇచ్చే అవకాశం ఉంటుందని ప్రజలు భావించే అవకాశంఉంది. మరోవైపు, రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం న్యాయవ్యవస్థపై ప్రజలు నమ్మకం కోల్పోయేలా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, సుప్రీంకోర్టు, వివిధ హైకోర్టులకు చెందిన 21 మంది రిటైర్డ్ న్యాయమూర్తులు, 600 మంది న్యాయవాదులు గత ఏడాది ఏప్రిల్‌లో సుప్రీం ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. అనవసర ఒత్తిళ్ల నుంచి న్యాయవ్యవస్థను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ ఏ విధమైన ఒత్తిళ్లకు లొంగకుండా న్యాయవ్యవస్థ పవిత్రత, స్వయం ప్రతిపత్తిని కాపాడుకోవలసిన బాధ్యతను గుర్తుచేశారు. ఈ పరిస్థితుల్లో, లోపాలను సరిదిద్దడంతోపాటు న్యాయవ్యవస్థ స్వతంత్రను కూడా కాపాడాలి. న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసం సన్నగిల్లకుండా ఉండేందుకు అటు రాజకీయ వ్యవస్థ, ఇటు న్యాయ వ్యవస్థ తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో, న్యాయవ్యవస్థ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను, విశ్వసనీయతను పరిరక్షించడంలో పలువురు న్యాయమూర్తులు పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం నుండి ఎలాంటి పదవులు తీసుకోరాదని బహిరంగంగా ప్రతిన చేశారు. అలాగే, 21 మంది న్యాయమూర్తులు వారి ఆస్తుల వివరాలను వెల్లడించారు. ఆ వివరాలను సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో పోస్ట్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఇవన్నీ స్వాగతించదగినవే. ఈ విధంగా న్యాయవ్యవస్థ స్వీయ ప్రక్షాళన ఆవశ్యకత ఎంతో ఉంది. ●

9-10Pg5.qxd:9-10Pg5.qxd 1/1/02 5:51 AM Page 1



# మద్రాసు హైకోర్టు తీర్పుపై సుప్రీంలో విజయ్ సవాల్

## సిట్ పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నదని ఆరోపణ

**చెన్నై, అక్టోబరు 8:** తమిళనాడులోని కరూర్‌లో టీవీకే చీఫ్ విజయ్ నిర్వహించిన ప్రచార సభలో తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 60 మందికిపైగా గాయపడ్డారు. ఇక ఈ ఘటనపై సిట్ దర్యాప్తునకు మద్రాసు హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీవీకే పార్టీ సుప్రీంకోర్టు ను ఆశ్రయించింది. సిట్ దర్యాప్తును దేశ అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. ఐపీఎస్ అధికారి అశ్రా గార్గ్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను టీవీకే సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఘటనపై దర్యాప్తునకు హైకోర్టు రాష్ట్ర పోలీసు అధికారులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. తమ పార్టీ పట్ల సిట్ పక్షపాతంతో వ్యవహరిస్తోందని ఆరోపించింది. ఈ మేరకు తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. కాగా, కరూర్ ఘటన విషయంలో విజయ్ తీరును మద్రాసు హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టిన విషయం తెలిసిందే. తొక్కిసలాట జరిగిన వెంటనే టీవీకే అధ్యక్షుడు, సినీ నటుడు విజయ్ అక్కడ నుంచి మాయం కావడం, ఆయనపై ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోకపోవడాన్ని తీవ్రంగా తప్పు పట్టింది. ఇదేం రాజకీయ పార్టీ అంటూ టీవీకేని విమర్శించిన జస్టిస్ ఎన్ సెంథిల్‌కుమార్ తొక్కిసలాట మరణాల తర్వాత అక్కడి నుంచి ఆ పార్టీకి చెందిన బాధ్యులందరూ పారిపోయారని, ఎవరూ బాధ్యతను తీసుకోలేదని మండిపడ్డారు.

ముఖ్యంగా పిల్లలు, మహిళలు మరణించడాన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయమూర్తి టీవీకే వ్యవహార శైలిని ఖండించారు. దుర్ఘటన పట్ల టీవీకే కనీసం పశ్చాత్తాపం కూడా వ్యక్తం చేయలేదని, ఆ పార్టీ నాయకుడి మానసిక స్థితికి ఇది అద్దం పడుతుందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. తొక్కిసలాట ఘటనపై సీబీఐ దర్యాప్తును కోరుతూ దాఖలైన పిటిషన్‌ని తిరస్కరించిన కోర్టు సీనియర్ ఐపీఎస్ అధికారి, నార్త్ జోన్ ఐజీ అస్రా గర్గ్ నేతృత్వంలో సిట్‌ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. ఘటనపై 'సిట్' దర్యాప్తు మొదలైంది. సిట్‌లో తనతోపాటు మరో ఇద్దరు ఐపీఎస్ స్థాయి అధికారులు సహా 11మంది పోలీసు అధికారులు ఉన్నారని సిట్ ప్రధాన అధికారి గార్గ్ చెప్పారు. ఘటనాస్థలాన్ని సిట్ అధికారులు పరిశీలించారు.

# దీపావళికి కాలిఫోర్నియాలో ప్రభుత్వ సెలవు



**కాలిఫోర్నియా, అక్టోబరు 8:** భారత్‌లో ఎంతో పవిత్రంగా జరుపుకునే దీపావళి పండుగకు అమెరికాలోని కాలిఫోర్నియాలో గుర్తింపు దక్కింది. దీపావళిని రాష్ట్ర పండుగగా గుర్తించింది. ఆ రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించింది. ఈ మేరకు ఏబీ-268 బిల్లుపై కాలిఫోర్నియా గవర్నర్ గ్యావిన్ న్యూసమ్ సంతకం చేశారు. దీపావళిని రాష్ట్ర పండుగగా గుర్తించాలని ప్రతిపాదిస్తూ గతంలోనే ఆ దేశ కాంగ్రెస్‌లో ఓ బిల్లును తీసుకొచ్చారు. ఇప్పుడు దానికి ఆమోదం లభించింది. తాజాగా ఈ బిల్లును గవర్నర్ కూడా ఆమోదించడంతో ఇది చట్టంగా మారింది. 2026 జనవరి 1వ తేదీ నుంచి ఇది అమలులోకి రానుంది. దీని ప్రకారం కాలిఫోర్నియా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి రోజు వేతనంతో కూడిన సెలవు లభిస్తుంది. అలాగే పాఠశాలలు, కమ్యూనిటీ కాలేజీలకు కూడా సెలవు ఇవ్వొచ్చు. అయితే కోర్టులకు మాత్రం ఈ సెలవు వర్తించదని నిబంధనలు చెబుతున్నాయి. ఇప్పటికే అమెరికాలోని పెన్సిల్వేనియా, కనెక్టికట్ రాష్ట్రాలు దీపావళిని రాష్ట్ర పండుగగా గుర్తించాయి. ఇప్పుడు ఈ జాబితాలో మూడో రాష్ట్రంగా కాలిఫోర్నియా నిలిచింది. కాగా, అమెరికాలో భారతీయ సంస్కృతికి ఇది గొప్ప గుర్తింపు అని సాంస్కృతిక వైవిధ్యానికి గౌరవం తెలిపే చారిత్రక అడుగు అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఎగుమతుల స్థాయికి చేరిన మేడిన్‌ఇండియా 4జిస్టాక్

## ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** టెలికాం రంగంలో భారత్ మరో కీలక మైలురాయిని అందుకుంది. దేశీయంగా అభివృద్ధి చేసిన మేడ్‌ఇన్‌ఇండియా 4జీ స్టాక్ ఇప్పుడు ఎగుమతికి సిద్ధంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ప్రకటించారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) 2025 ప్రారంభ సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు ఇది నిదర్శనమని అన్నారు. గత దశాబ్ద కాలంలో దేశ టెలికాం రంగం అద్భుతమైన పురోగతి సాధించిందని ప్రధాని గుర్తుచేశారు. ఒకప్పుడు 2జీ నెట్‌వర్క్ కోసం ఇబ్బంది పడిన స్థాయి నుంచి నేడు దేశంలోని దాదాపు అన్ని జిల్లాలకు 5జీ సేవలు విస్తరించాయని ఆయన తెలిపారు. ఒకప్పుడు వెనుకబడిన మనం, ఇప్పుడు చాలా దూరం ప్రయాణించాం. నేడు దేశం నలుమూలలా 5జీ అందుబాటులో ఉందని ప్రధాని తెలిపారు. దేశవ్యాప్తంగా లక్ష టవర్ల ఏర్పాటు ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని, భారీ టెలికాం మౌలిక సదుపాయాలను నిర్మించడంలో మన సామర్థ్యాన్ని ఇది రుజువు చేసిందని పేర్కొన్నారు. ఈ కొత్త 4జీ టెక్నాలజీ ద్వారా వేగవంతమైన ఇంటర్నెట్, నమ్మకమైన సేవలు, అంతరాయం లేని కనెక్టివిటీ సాధ్యమవుతాయని, ఇది టెక్నాలజీలో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని మోదీ చెప్పారు. 2014 నుంచి దేశంలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి ఆరు రెట్లు పెరిగిందని, మొబైల్ ఫోన్ల తయారీ 28 రెట్లు పెరిగిందని ప్రధాని మోదీ గణాంకాలతో వివరించారు. ఇదే సమయంలో మొబైల్ ఎగుమతులు ఏకంగా 127 రెట్లు పెరిగాయని చెప్పడం గమనార్హం. ఈ ఘనత వెనుక స్టార్టప్‌ల ఆవిష్కరణలు, యువత శక్తి ఉన్నాయని ఆయన ప్రశంసించారు. డిజిటల్ ఇన్నోవేషన్ స్క్వేర్, టెలికాం టెక్నాలజీ డెవలప్‌మెంట్ ఫండ్ వంటి పథకాలు కొత్త ఆలోచనలకు నిధులు అందించి ప్రోత్సహిస్తున్నాయని పేర్కొన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఆధునిక చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ అవసరమని ప్రధాని నొక్కి చెప్పారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ ఇప్పుడు ఆసియాలోనే అతిపెద్ద డిజిటల్ టెక్నాలజీ ఫోరంగా ఎదిగిందని, ఇది దేశ ప్రతిభకు, ఆవిష్కరణలకు ప్రపంచ వేదికగా నిలుస్తోందని మోదీ అన్నారు.

# జుబిన్‌గార్గ్ కజిన్ సందీపన్‌గార్గ్ అరెస్ట్

**గువాహతి, అక్టోబరు 8:** అసోంకు చెందిన ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ మృతి కేసులో ఆయన కజిన్, అసోం పోలీస్ సర్వీస్ అధికారి సందీపన్ గార్గ్‌ను అరెస్టు చేశారు. జుబీన్ గార్గ్ ఇటీవల సింగపూర్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందగా, ఆయన మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జుబీన్ గార్గ్ మృతి చెందిన సమయంలో సందీపన్ ఆయనతోనే ఉన్నారు. ఈ మృతిపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంట్ వరుస విచారణలు జరిపిన అనంతరం సందీపన్‌ను అదుపులోకి తీసుకుంది. జుబీన్ గార్గ్ ఇద్దరు వ్యక్తిగత సిబ్బంది బ్యాంకు ఖాతాలను అధికారులు పరిశీలించగా, వారి ఖాతాల్లో దాదాపు రూ. 1 కోటి లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. గార్గ్ మరణంలో వారి ప్రమేయం ఉందా అనే కోణంలో విచారణ చేస్తున్నారు. నార్త్ ఈస్ట్ ఇండియా ఫెస్ట్ కోసం జుబీన్ గత నెలలో సింగపూర్ వెళ్లారు. సెప్టెంబర్ 19న యాట్ పార్టీలో భాగంగా ఈతకు వెళ్లి ప్రాణాలు కోల్పోయాడు.




# బీహార్ కూటముల్లో సీట్ల తకరారు

## అడిగిన సీట్లు ఇవ్వాల్సిందే - లేదంటే మా దారి మాదే

### తేల్చి చెబుతున్న చిన్నపార్టీలు - తలపట్టుకుంటున్న కూటమి నేతలు

### కొలిక్కిరాని సీట్ల సర్దుబాటు - రేపే తొలి దశ నోటిఫికేషన్

**పాట్నా, అక్టోబర్ 8:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదునుపెడుతున్నారు. శుక్రవారం 10వ తేదీన తొలి దశ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుండగా, సీట్ల సర్దుబాటుపై పార్టీలు దృష్టి సారించాయి. అధిక బీహార్‌లో ఎన్‌డీఏ, మహాఘట్ బంధన్ కూటములు ఉన్న విషయం తెలిసిందే. ఈ కూటముల మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. శుక్రవారం తొలి దశ నోటిఫికేషన్ రానుంది. ఈ నేపథ్యంలో కూటముల్లోని ఆయా పార్టీల మధ్య సీట్ల సర్దుబాటుకు ప్రాథమిక చర్చలు ప్రారంభమయ్యాయి. కూటముల్లోని చిన్న పార్టీలు ఈసారి తమకు గతం కంటే ఎక్కువ స్థానాలు పట్టుబడుతున్నాయి. అధికార ఎన్‌డియే కూటమిలో సీట్ల పంపకాలపై ఇప్పటికే నేతల మాటల యుద్ధం జరుగుతోంది. కీలక భాగస్వామి, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ ఈ సారి తమకు 45-50 స్థానాలు ఇవ్వాల్సిందే, లేదంటే తమ దారి తాము చూసుకుంటామని బిజెపి పెద్దలకు తేల్చిచెప్పారు. మరో కేంద్ర మంత్రి, హెచ్‌ఏఎం అధినేత జితన్ రామ్ మాంజీ కూడా కూటమి నేతలకు అల్టిమేటమ్ జారీ చేశారు. తమకు 15 సీట్లకు తక్కువ కాకుండా చూడాలని ప్రతిపాదించారు. అయితే, బిజెపి అగ్రనాయకత్వం మాత్రం ఆచితూచి అడుగులేస్తోంది. ఎన్‌డియేలో కీలక భాగస్వామ్య పార్టీలైన బిజెపి- జెడియులు చెరో 103, 102 స్థానాల్లో పోటీ చేయాలని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. మిగిలిన 38 స్థానాలను కూటమిలోని పార్టీలకు సర్దుబాటు చేయడానికి బిజెపి పెద్దలు, సిఎం నితీశ్ కుమార్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. చిరాగ్‌కు 20 సీట్లు, మాంజి, ఉపేంద్ర కుష్వాహకు 10, 8 సీట్లు కేటాయించాలని సూత్రప్రాయంగా నిర్ణయించి నట్లు ఎన్‌డియే వర్గాలు తెలిపాయి. రెండు మూడు రోజుల్లో కూటమి నేతల మధ్య చర్చలు కొలిక్కి వస్తాయని, సీట్ల సర్దుబాబుపై ప్రకటన ఉంటుందని బిజెపి నేతలు చెబుతున్నారు. ఇప్పటికే చిరాగ్‌తో తమ పార్టీ అగ్రనాయకత్వం చర్చలు జరుపుతోందని, అంతా సర్దుకుంటుం దని అభిప్రాయం వ్యక్తం చేశారు. అటు మహాఘట్ బంధన్‌లో కూడా సీట్ల సర్దుబాటుపై చర్చోపచర్చలు సాగుతున్నాయి. అయితే, మహాఘట్ బంధన్‌లోని ఆయా పార్టీల సిట్టింగ్ ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాల్లో ప్రచారం ప్రారంభించాలని ఆదేశించినట్లు పార్టీ వర్గాల సమాచారం. అనధికారిక సమాచారం ప్రకారం, ఆర్‌జెడీ ఈసారి 130 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేయనుందని, కాంగ్రెస్ 50 సీట్లలో అభ్యర్థులను నిలబెట్టే అవకాశ ముంది. వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఐ(ఎం ఎల్), సిపిఐ(ఎం) మొత్తం 35 స్థానాలు, లోక్ జనశక్తి పార్టీ (ఎల్‌జెపి) పరాస్ వర్గానికి 2 సీట్లు, జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) 6 సీట్లు లభిస్తాయని మహాఘట్‌బంధన్ వర్గాలు తెలిపాయి. కూటమిలో అతిపెద్ద పార్టీగా ఆర్‌జెడి అత్యధిక సీట్లలో పోటీ చేయనుంది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్ బరిలో దిగనున్నారు. ఈసారి రెండు నియోజకవర్గాల్లో పోటీ చేయనున్నట్లు ఆర్‌జెడి వర్గాలు తెలిపాయి. కొంతమంది కాంగ్రెస్ నాయకులు మొదట్లో 70 సీట్లకు పైగా డిమాండ్ చేయగా, రాహుల్ గాంధీ - తేజస్వి యాదవ్ మధ్య జరిగిన సమావేశం తర్వాత 50 సీట్లకు అంగీకారం కుదిరిందని సమాచారం. గత ఎన్నికల్లో దాదాపు 9శాతం ఓట్లతో కాంగ్రెస్ 19 సీట్లు గెలుచుకుంది. ఈ సారి తమకు ఎక్కువ స్థానాలు కేటాయించాలని కాంగ్రెస్ నేతలు వాదించినట్లు తెలుస్తోంది. కానీ మహాఘట్ బంధన్‌లో ఐక్యతను కాపాడటానికి, కాంగ్రెస్ పార్టీ రాజీ ఫార్ములాకు అంగీకరించాలని నిర్ణయించుకుని ఉండవచ్చు అని సమాచారం. గత ఎన్నికల్లో సిపిఐ(ఎంఎల్) అత్యుత్తమ ఫలితాలు సాధించడంతోపాటు, ఆర్‌జెడి, కాంగ్రెస్‌కు అనేక నియోజకవర్గాల్లో సహాయ పడింది. దాంతో ఈసారి మహాఘట్ బంధన్‌లో వామపక్షాలు కీలక పాత్ర పోషించనున్నాయి. ఈసారి సిపిఐ (ఎంఎల్) 20 స్థానాల్లో, సిపిఐ 8, సిపిఎం 7 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. సీమాంచల్, మగధ్, తిర్హుట్ ప్రాంతాల్లో మహాపక్షాలకు పటిష్టమైన కేడర్‌తోపాటు గతంలో ఎన్‌డియేలో భాగమైన ముఖేష్ సాహ్ని వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ (విఐపి) ఈసారి మహాఘట్‌బంధన్‌తో చేతులు కలిపింది. విఐపికి 20 స్థానాలు కేటాయించే అవకాశ ముంది. జెఎంఎం సీమాంచల్, జార్ఖండ్ సరి హద్దులోని ఆరు స్థానాల్లో పోటీ చేయనుంది. పశుపతి కుమార్ పరాస్ వర్గమైన లోక్ జనశక్తి పార్టీ (ఎల్‌జెపి-ఆర్‌వి)కి రెండు సీట్లు దక్కనున్నాయి. ఇదిలా ఉండగా, మహాఘట్ బంధన్‌లోని పార్టీల మధ్య సీట్ల సర్దుబాటుకు సంబంధించిన రెండు రోజుల్లో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి, తుది నిర్ణయం తీసుకుంటామని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. కూటమిలోని పార్టీల మధ్య సీట్లకు సంబంధించి ఎలాంటి తకరారు లేదని, ఒకసారి అంతా కూర్చుని మాట్లాడుకుంటే సర్దుకుంటుందని పేర్కొన్నారు. మరోవైపు ప్రశాంత్ కిశోర్, అసదుద్దీన్, అరవింద్ కేజ్రీవాల్ కూటములతో సంబంధం లేకుండా ఒంటరిగా బరిలోకి దిగనున్నాయి. కేజ్రీవాల్ ఇప్పటికే 'ఆప్' తరఫున 11 మంది అభ్యర్థుల పేర్లు ప్రకటించారు. ఎంఐఎం అధినేత మాత్రం ముస్లిం ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో పోటీ చేయడానికి కసరత్తు చేస్తున్నారు. ఏదిఏమైనా రెండు మూడు రోజుల్లో కూటముల మధ్య సీట్ల సర్దుబాటుకు సంబంధించి ప్రకటన వెలువడే అవకాశముంది.

# హైవేపై 65 కిలోమీటర్ల పొడవున ట్రాఫిక్‌జామ్

**పాట్నా, అక్టోబరు 8:** దేశంలోని అత్యంత రద్దీ జాతీయ రహదారుల్లో ఒకటైన ఢిల్లీకోల్‌కతా హైవే (ఎన్‌హెచ్19)పై ప్రయాణం నరకంగా మారింది. బీహార్‌లో గత నాలుగు రోజులుగా ఏకంగా 65 కిలోమీటర్ల పొడవునా భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వందలాది వాహనాలు రోడ్లపైనే నిలిచిపోవడంతో డ్రైవర్లు, ప్రయాణికులు తిండి, నీళ్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. వివరాల్లోకి వెళితే, బీహార్‌లోని రోహ్‌తాస్ జిల్లాలో గత శుక్రవారం కురిసిన కుండపోత వర్షాల కారణంగా ఈ దుస్థితి తలెత్తింది. జాతీయ రహదారి 19పై ఆరు వరుసల రహదారి నిర్మాణ పనుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక మళ్లింపులు, సర్వీస్ రోడ్లు వరద నీటిలో కొట్టుకుపోయాయి. దీంతో రోడ్లన్నీ గుంతలమయంగా మారి, నీరు నిలిచిపోయింది. వాహనాలు బురదలో కూరుకుపోతుండటంతో ట్రాఫిక్ గంటగంటకు మరింత తీవ్రమవుతోంది. రోహ్‌తాస్ జిల్లాలో మొదలైన ఈ ట్రాఫిక్ జామ్ దాదాపు 65 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఔరంగాబాద్ వరకు విస్తరించింది. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, వాహనాలు 24 గంటల్లో కేవలం 5 కిలోమీటర్లు కూడా ముందుకు కదలడం లేదు. గత 30 గంటల్లో మేము కేవలం 7 కిలోమీటర్లే ప్రయాణించాం. టోల్, రోడ్ ట్యాక్స్‌లు అన్నీ కడుతున్నా గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకున్నాం. ఇక్కడ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) సిబ్బందిగానీ, స్థానిక అధికారులుగానీ కనిపించడం లేదని ప్రవీణ్ సింగ్ అనే ట్రక్కు డ్రైవర్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులుగా ట్రాఫిక్‌లోనే ఉన్నాం. ఆకలి, దాహంతో అల్లాడుతున్నాం. కొన్ని కిలోమీటర్లు దాటడానికే గంటలు పడుతోందని సంజయ్ సింగ్ అనే మరో డ్రైవర్ వాపోయారు. ఈ ట్రాఫిక్ జామ్ వల్ల పండ్లు, కూరగాయల వంటి త్వరగా పాడైపోయే సరుకులను రవాణా చేస్తున్న డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. అత్యవసర సేవలు అందించే అంబులెన్సులు, పర్యాటక వాహనాలు, పాదచారులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్పందించాలని



ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ రంజిత్ వర్మను కోరగా, ఆయన కెమెరా ముందు మాట్లాడటానికి నిరాకరించారు. స్థానిక యంత్రాంగం గానీ, నిర్మాణ సంస్థ గానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



# వద్దన్నా వినకుండా విహారయాత్రకు వెళ్లిన పంజాబీ గాయకుడు మృతి!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 8:** పంజాబీ గాయకుడు రాజ్‌వీర్ జవాండా (35) బుధవారం మృతి చెందారు. భార్య వద్దన్నా విహారయాత్రకు వెళ్లిన ఆయనకు ఇటీవల ప్రమాదం జరిగింది. దీంతో 11 రోజులుగా వెంటిలేటర్‌పై ఉన్న ఆయన బుధవారం ప్రాణాలు కోల్పోయారు. జవాండా తన మోటార్ సైకిల్‌పై ఇటీవల హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాకు విహారయాత్రకు బయలుదేరారు. సోలన్ జిల్లా సమీపంలో అడ్డుగా వచ్చిన పశువులను ఢీకొట్టడంతో జరిగిన ప్రమాదంలో ఆయన తల, వెన్నెముకకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు అక్కడి ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. పరిస్థితి సీరియస్‌గా ఉండటంతో మొహాలీలోని ఓ ఆసుపత్రిలో చేర్చారు. దాదాపు 11 రోజులుగా ఆయన వెంటిలేటర్ పైనే ఉన్నారు. ఈ క్రమంలో తాజాగా ఆయన ప్రాణాలు కోల్పోయారు. అయితే విహారయాత్రకు వెళ్లవద్దని జవాండా భార్య ముందుగానే హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఆమె మాటలు జవాండా వినలేదని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు. ఇక, గాయకుడి మృతిపై ఆప్ నేత మనీష్ సిసోడియా సహా పలువురు ప్రముఖులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేశారు. జవాండా లుధియానా జాగ్రావ్‌లోని పోనా గ్రామానికి చెందిన వ్యక్తి. ఆయన పంజాబీలో పలు పాటలు పాడారు. పాటలు పాడటమే కాకుండా సుబేదార్ జోగిందర్ సింగ్, 'జింద్ జాన్, మిండో తసీల్‌దర్నీ' వంటి చిత్రాల్లోను నటించారు.

# అమెరికాలో కాల్పులు: మరో భారతీయుడు బలి

**పిట్స్‌బర్గ్, అక్టోబరు 8 :** అమెరికాలో కాల్పుల మోతకు మరో భారతీయుడు బలయ్యాడు. పెన్సిల్వేనియాలోని పిట్స్‌బర్గ్‌లో మోటెల్ వ్యాపారి రాకేశ్ ఎహగబన్ (51)ను ఓ వ్యక్తి పాయింట్‌బ్లాంక్ రేంజ్‌లో తలపై గన్‌తో కాల్చాడు. ఈ ఘటనలో రాకేశ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. గత శుక్రవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాకేశ్ ఎహగబన్ పిట్స్‌బర్గ్‌లోని రాబిన్సన్ టౌన్‌షిప్‌లో మోటెల్ నడిపిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం తన మోటెల్ బయట గొడవ జరుగుతుండటంతో దాన్ని ఆపేందుకు రాకేశ్ బయటకు వెళ్లాడు. ఎందుకు గొడవ పడుతున్నారని అడగడంతో నిందితుడిని తన దగ్గర ఉన్న గన్‌తో పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో కాల్చాడు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు మోటెల్‌లోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. రాకేశ్‌పై కాల్పులు జరిపిన వ్యక్తిని స్టాన్లీ యుజెన్ వెస్ట్(37)గా పోలీసులు గుర్తించారు. రాకేశ్ తర్వాతే అక్కడే ఉన్న మరో యువతిపైనా నిందితుడు కాల్పులు జరిపినట్లు పోలీసులు వెల్లడించారు.

# పురుషులకంటే మహిళల్లోనే డిప్రెషన్ ఎక్కువ!

**మెల్‌బోర్న్, అక్టోబరు 8:** ఆరోగ్యపరంగా వైద్యపరిభాషలో మనం పిలుచుకునే కుంగుబాటు అంటే డిప్రెషన్ రుగ్మతలు పురుషులతో పోలిస్తే మహిళల్లోనే ఎక్కువ కనిపిస్తున్నదని ఎందుకు డిప్రెషన్ ఎక్కువగా కనిపిస్తుందనే ప్రశ్నలకు కూడా శాస్త్రవేత్తలు కీలక సమాధానం కనుగొన్నారు. దీని వెనుక బలమైన జన్యుపరమైన కారణాలు ఉన్నాయని ఆస్ట్రేలియా పరిశోధకులు తమ తాజా అధ్యయనంలో తేల్చారు. ఈ ఆవిష్కరణ భవిష్యత్తులో డిప్రెషన్ చికిత్స విధానంలో విప్లవాత్మక మార్పులకు దారితీయవచ్చని నిపుణులు భావిస్తున్నారు. క్యూఐఎంఆర్ బెర్గోఫర్ మెడికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన శాస్త్రవేత్తలు ప్రపంచంలోనే అతిపెద్ద అధ్యయనాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా లక్షలాది మంది డీఎన్‌ఏను విశ్లేషించారు. పురుషులతో పోలిస్తే మహిళల డీఎన్‌ఏలో డిప్రెషన్‌కు కారణమయ్యే జన్యుపరమైన లోపాలుదాదాపు రెట్టింపు సంఖ్యలో ఉన్నాయని ఈ బృంద ం గుర్తించింది. ఈ పరిశోధన వివరాలను సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బ్రిటనీ మిచెల్ వెల్లడించారు. సాధారణంగా మహిళలు తమ జీవితకాలంలో పురుషుల కన్నా రెండు రెట్లు ఎక్కువగా డిప్రెషన్‌కు గురవుతారని మాకు తెలుసు. అయితే దీనికి గల కచ్చితమైన కారణాలపై ఇప్పటివరకు స్పష్టత లేదు. మా అధ్యయనంలో స్త్రీ, పురుషులిద్దరిలో డిప్రెషన్‌కు కారణమయ్యే సుమారు 7,000 జన్యు మార్పులను గుర్తించాం. వీటికి అదనంగా, కేవలం మహిళల్లో మాత్రమే డిప్రెషన్‌కు దారితీసే మరో 6,000 జన్యు మార్పులను కనుగొన్నామని ఆమె తెలిపారు. మరో పరిశోధకురాలు డాక్టర్ జోడి థామస్ మాట్లాడుతూ, మహిళల్లో డిప్రెషన్ లక్షణాలు భిన్నంగా ఉండటానికి కూడా ఈ జన్యువులే కారణమని వివరించారు. మహిళల్లో డిప్రెషన్‌కు సంబంధించిన జన్యువులు, వారి శరీరంలోని జీవక్రియలకు (బరువు పెరగడం లేదా తగ్గడం, నీరసం వంటివి) సంబంధించిన జన్యువులతో ముడిపడి ఉన్నట్టు మేము గమనించాం. అందుకే డిప్రెషన్‌తో బాధపడే మహిళల్లో ఇలాంటి శారీరక లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయని ఆమె పేర్కొన్నారు.

ఈ పరిశోధన ఫలితాలు 'నేచర్ కమ్యూనికేషన్స్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

స్త్రీ, పురుషుల్లో డిప్రెషన్‌కు గల జన్యుపరమైన తేడాలను అర్థం చేసుకోవడం ద్వారా, ఒక్కొక్కరికీ సరిపోయే ప్రత్యేకమైన చికిత్సలను అందించేందుకు ఈ అధ్యయనం మార్గం సుగమం చేస్తుందని పరిశోధకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సంక్షిప్తంగా..

## ఆడంబరంగా విడాకుల వేడుక



**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** సమాజంలో విడాకులు తీసుకోవడం అనేది ఎంతో బాధాకరమైనఅంశంగానే హైందవసాంప్రదాయంలో భావిస్తారు. కానీ, ఓ వ్యక్తి మాత్రం తన విడాకులను ఒక పండగలా జరుపుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. భార్య నుంచి విడాకులు మంజూరు కావడంతో ఏకంగా కుటుంబ సభ్యుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నాడు. ప్రస్తుతం ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బీరాదర్ డీకే అనే వ్యక్తికి ఇటీవల తన భార్య నుంచి చట్టపరంగా విడాకులు లభించాయి. ఈ ఆనందాన్ని పంచుకోవడానికి అతను వినూత్నంగా వేడుకలు జరుపుకున్నాడు.

## రష్యాకోసం యుద్ధంలో పనిచేసిన భారత్ వ్యక్తి అరెస్టు



**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** భారత సంతతి వ్యక్తి, 22 ఏళ్ల మజోతి సాహిల్ మొహమ్మద్ హుస్సేన్‌ను ఉక్రెయిన్ దళాలు అరెస్టు చేశారు. గుజరాత్‌లోని మోర్బీకి చెందిన ఆ వ్యక్తి రష్యా ఆర్మీకి విధులు నిర్వహిస్తున్నట్లు ఉక్రెయిన్ ఆరోపించింది. అయితే సాహిల్ అరెస్టు విషయంలో భారతీయ అధికారులు ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన చేయలేదు. తొలుత చదువు కోసం హుస్సేన్ రష్యాకు వెళ్లాడని, ఆ తర్వాత అతన్ని రష్యా ఆర్మీలో చేర్చుకున్నారని తెలుస్తోంది. ఉక్రెయిన్‌కు చెందిన 63వ మెకనైజ్డ్ బ్రిగేడ్ ఓ వీడియో రిలీజ్ చేశారు. రష్యాలో డ్రగ్ సంబంధిత నేరంలో దొరికిన హుస్సేన్ ఏడేళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్నాడని ఆ బ్రిగేడ్ పేర్కొన్నారు. జైలులో ఉన్న సమయంలో రష్యన్ ఆర్మీలో చేరాలని హుస్సేన్‌తో కాంట్రాక్టు కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా స్పెషల్ మిలిటరీ ఆపరేషన్ కోసం సైనికుల్ని రిక్రూట్ చేస్తున్నది.

## భారత్‌లో అమెరికా రాయబారిగా సెర్జియోగోర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** భారత్‌కు అమెరికా తదుపరి రాయబారిగా డొనాల్డ్ ట్రంప్ అత్యంత సన్నిహితుడు, విశ్వాసపాత్రుడు అయిన సెర్జియో గోర్ (38) నియామకం ఖరారైంది. అమెరికా సెనేట్‌లో జరిగిన ఓటింగ్‌లో ఆయన నియామకానికి ఆమోదముద్ర లభించింది. దీంతో భారత్‌లో అమెరికా రాయబారిగా పనిచేయనున్న అత్యంత పిన్నవయస్కుడిగా సెర్జియో గోర్ రికార్డు సృష్టించనున్నారు. ట్రంప్ కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్‌కు కూడా ఆయన అత్యంత సన్నిహితుడు. గతంలో ట్రంప్ పరిపాలనలో 4,000కు పైగా కీలక నియామకాలను పర్యవేక్షించిన వైట్ హౌస్ ప్రెసిడెన్షియల్ పర్సనల్ ఆఫీస్ డైరెక్టర్‌గా గోర్ పనిచేశారు. ఆగస్టు 22న తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా గోర్ పేరును ట్రంప్ ప్రతిపాదించారు. "ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న ప్రాంతానికి, నా ఎజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు నేను పూర్తిగా విశ్వసించగల వ్యక్తి అవసరం. సెర్జియో ఒక అద్భుతమైన రాయబారి అవుతారు" అని ట్రంప్ ఆనాడు పేర్కొన్నారు.

## జావేద్ హబీబ్, అతని ఫ్యామిలీపై 20 కేసులు నమోదు

**లక్నో, అక్టోబరు 8:** దేశవ్యాప్తంగా పేరుగాంచిన ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ జావెద్ హబీబ్, ఆయన కుటుంబ సభ్యులు తీవ్రమైన మోసం ఆరోపణల్లో చిక్కుకున్నారు. కుటుంబంతో కలిసి ఒక గ్యాంగ్‌లా ఏర్పడి ప్రజలను కోట్ల రూపాయల మేర మోసగించారనే ఆరోపణలపై ఉత్తరప్రదేశ్ పోలీసులు వారిపై ఏకంగా 20 కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారం సెలబ్రిటీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ కేసు వివరాలను సంభల్ జిల్లా ఎస్పీ కృష్ణ బిష్ణోయ్ మీడియాకు వెల్లడించారు. జావెద్ హబీబ్, ఆయన భార్య, కుమారుడు కలిసి సుమారు రూ.7 కోట్ల మేర మోసానికి పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 35 మంది బాధితులు ముందుకు వచ్చి ఫిర్యాదు చేశారని ఆయన పేర్కొన్నారు. 'ఫాలికల్ గ్లోబల్ కంపెనీ' అనే సంస్థ పేరుతో ఈ మోసాలకు పాల్పడినట్లు పోలీసులు తమ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు.

## రూ60 కోట్లు డిపాజిట్ చేస్తే వెళ్లొచ్చు: శిల్పా దంపతులకు హైకోర్ట్ షాక్



**ముంబయి, అక్టోబరు 8:** బాలీవుడ్ నటి శిల్పాశెట్టి, ఆమె భర్తకు బాంబే హైకోర్టులో గట్టి షాక్ తగిలింది. ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేశారన్న కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ దంపతులు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి కోరగా, న్యాయస్థానం వారి పిటిషన్‌ను తిరస్కరించింది. ఒకవేళ దేశం విడిచి వెళ్లాలనుకుంటే, ముందుగా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రూ.60 కోట్లను డిపాజిట్ చేయాలని కఠిన షరతు విధించింది. ఈ ఆదేశాలను పాటించిన తర్వాతే వారి విజ్ఞప్తిపై తదుపరి విచారణ జరుగుతుందని స్పష్టం చేసింది. శిల్పాశెట్టి దంపతులపై రూ.60 కోట్ల ఆర్థిక మోసం కేసు విచారణలో ఉంది. ఈ కేసు నేపథ్యంలో ముంబయి పోలీసుల ఆర్థిక నేరాల విభాగం (ఈఓడబ్ల్యూ) వీరికి వ్యతిరేకంగా లుకౌట్ సర్క్యులర్ (ఎల్‌ఓసీ) జారీ చేసింది.

9-10pg6exHMNWJQE.qxd:9-10pg6exHMNWJQE.qxd 1/1/02 6:43 AM Page 1





ఆంధ్రప్రదేశ్ తెలుగు సంస్కృత అకాడమీ అధ్యక్షులు శరత్‌చంద్ర ఆహ్వానం అందిస్తున్న కలిమిశ్రీ

## సాంస్కృతిక ఉత్సవాలకు రండి

**విజయవాడ, అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో 22, 23 తేదీలలో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తున్నాం, ఆ ఉత్సవాలకు రావాలంటూ తెలుగు సాంస్కృత అకాడమీ అధ్యక్షుడు ఆర్‌డి విల్సన్‌ను ఉత్సవాల కమిటీ కన్వీనర్ కలిమిశ్రీ ఆహ్వానించారు. బుధవారంనాడు మంగళగిరిలోని తెలుగు సంస్కృత అకాడమీ కార్యాలయంలో ఆర్.డి.విల్సన్ కలిసి ఈమేరకు ఆహ్వాన పత్రిక అందజేశారు. తెలుగు భాష పరిరక్షణ కోసం, భాష, కళలు, సాహిత్యం, సంస్కృతుల పునర్ వైభవం కోసం ఇలాంటి సాంస్కృతిక ఉత్సవాలు ఎన్నో జరగాల్సిన అవసరముందని ఆర్‌డి విల్సన్ అభిప్రాయపడ్డారు. విల్సన్‌ను కలిసిన వారిలో కలిమిశ్రీతో పాటు ఉత్సవాల కమిటీ బాధ్యులు చొప్పా రాఘవేంద్రశేఖర్, వై.డి. ఆనంద్, విష్ణుభొట్ల రామకృష్ణ, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

### రైతు కష్టాలపై సర్కార్

## మొసలి కన్నీరు

### రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు



**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 8, ప్రభాత వార్త:** ఆరుగాలం శ్రమించి పండించిన టమాటాకు కనీస మద్దతు ధర కాదు కదా అగాధంలో కూరుకు పోయే పరిస్థితి వుందని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు అన్నారు. ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి మొసలి కన్నీరు కారుస్తుందని ధ్వజమెత్తారు. మండపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతు సంక్షేమ ప్రభుత్వమని గొప్పలు చెబుతున్న కూటమి ప్రభుత్వం స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్వంత జిల్లా చిత్తూరులో రైతుల వద్దకు వెళ్ళే దమ్ము ఉందా అంటూ ప్రశ్నించారు. ముఖ్యంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు చిత్తూరు జిల్లా పర్యటించాలని సవాల్ విసిరారు. రైతుల కష్టాలు తెలుసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు.

### సిజెఐ గవాయ్ పై దాడి

## రాజ్యాంగంపై దాడే

### బరవే ప్రధాన కార్యదర్శి తంగిరాల సోని

**విజయవాడ, అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజెఐ బి.ఆర్. గవాయ్ పై దాడి చేయడం అంటే రాజ్యాంగంపై దాడి చేయడమే అని బహుజన రచయితల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తంగిరాల సోని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగమే అందరికీ రక్షణ అని, అటువంటి రాజ్యాంగం పరంగా ఎన్నుకోబడిన సిజెఐ గవాయ్‌పై న్యాయవాది బూట్ విసరడం అంటే రాజ్యాంగాన్ని అవహేళన చేయటం, రాజ్యాంగాన్ని లెక్క చేయకపోవడమే అని, రాజ్యాంగం పట్ల నమ్మకం లేకపోవడమే వీటన్నిటికీ కారణమని అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై దాడిని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి దాడులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.




## లాయర్ జ్యోత్స్నకు నివాళి

**విజయవాడ, అక్టోబరు 8 ప్రభాతవార్త:** బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ భార్య గుళ్ళపల్లి జ్యోత్స్న మరణం న్యాయవాదులకే కాదు మహిళలందరికీ కూడ తీరని లోటని బెజవాడ బార్ అధ్యక్షులు ఎకె బాషా అన్నారు. బెజవాడ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది, బార్ కౌన్సిల్ మెంబర్ సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి, న్యాయవాది, మహిళా హక్కుల ఉద్యమ నేత జ్యోత్స్న మొదటి వర్ధంతి సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్‌లో బుధవారం ఆమె చిత్రపటానికి పూమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె చేసిన ఎన్నో సాంఘిక సేవా కార్యక్రమాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి బార్ కౌన్సిల్ మెంబరు సుంకర రాజేంద్రప్రసాద్ వారి కుటుంబ సభ్యులు, బిబిఏ గవర్నింగ్ బాడీ, సీనియర్ జూనియర్ న్యాయవాదులు సప్పా రమేష్, బొమ్మసాని రవి, క్రాంతి, చిలువేరు మార్కండేయ తదితరులు పాల్గొని ఆమెకు నివాళి అర్పించారు.

# పకడ్బందీగా ప్రధాని పర్యటన ఏర్పాట్లు

- 16న కర్నూలు జిల్లాకు రాక
- శ్రీశైలంలో జ్యోతిర్లింగం దర్శనం
- శక్తిపీఠ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు
- ఓర్వకల్లులో జిఎస్‌టి సంస్కరణల ఉత్సవ్ సభకు నరేంద్రమోడీ హాజరు
- ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**విజయవాడ, అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ నెల 16వ తేదీన రాష్ట్ర పర్యటన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షించారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం నిర్వహించిన ఈ సమీక్షలో మంత్రులు నారా లోకేష్, బిసి జనార్దన్ రెడ్డి, అనగాని, కందుల దుర్గేష్ పాల్గొన్నారు. సిఎస్, డిజిపిలు సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ఈ క్రమంలో అమరావతి, విశాఖల్లో ప్రధాని పాల్గొన్న కార్యక్రమాలను మించిన స్థాయిలో కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటనను సక్సెస్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తన పర్యటన సందర్భంగా ప్రధాని శ్రీశైల భ్రమరాంబ, మల్లిఖార్జున స్వామిని దర్శనం చేసుకోనున్నారు. ఆ తర్వాత కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరులో నిర్వహించే బహిరంగ సభకు హాజరు కానున్నారు. కేంద్రం తెచ్చిన జిఎస్‌టి 2.0 సంస్కరణలను స్వాగతించి.. దేశంలోనే తొలిసారిగా అసెంబ్లీలో అభినందనల తీర్మానం చేసింది ఏపీ ప్రభుత్వం. అలాగే జిఎస్‌టి సంస్కరణల ఉత్సవ్ పేరుతో దసరా నుంచి దీపావళి వరకు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలను చేపట్టింది. ఈ క్రమంలో జిఎస్‌టి సంస్కరణల ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రధాని పాల్గొనే ఈ సభను విజయవంతం చేసేలా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. ఈ సభ నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రధాని పర్యటన సందర్భంగా వాతావరణ పరిస్థితులను చూసుకుని.. దానికి తగ్గ ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ప్రధాని సభకు వచ్చే సభికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని, ఆహారం, తాగునీరు సౌకర్యం కల్పించాలని, సభకు వచ్చే అప్రోచ్ రోడ్లను పూర్తి చేయాలని, పార్కింగ్ నిమిత్తం ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.



అమరావతి ప్రెస్ క్లబ్ వెబ్‌సైట్ ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు

### అమరావతి ప్రెస్ క్లబ్ వెబ్‌సైట్ ఆవిష్కరణ

అమరావతి జర్నలిస్టులు రూపొందించిన ప్రెస్ క్లబ్ ఆఫ్ అమరావతి వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరావతి ప్రెస్ క్లబ్ కమిటీకి, జర్నలిస్టులకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాజధాని ప్రాంతంలోని జర్నలిస్టులు అంతా కలిసి ప్రెస్ క్లబ్ ఆఫ్ అమరావతి ఏర్పాటు చేసుకోవడంతో పాటు నేడు వెబ్ సైట్‌ను రూపొందించుకోవడాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. అమరావతి నిర్మాణంలో ముఖ్యమంత్రి ఆలోచనల స్ఫూర్తితోనే 2018లో ప్రెస్ క్లబ్ ఆఫ్ అమరావతి పురుడుపోసుకుందని కమిటీ సభ్యులు చెప్పారు. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, జర్నలిస్టులు ముఖ్యమంత్రిని కోరగా... ఆయన సానుకూలంగా స్పందించారు. రాజధానిలో మీడియా అవసరాలు తీర్చడానికి సహాయ సహకారాలు అంది స్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ అప్పాజీ, జనరల్ సెక్రటరీ సతీష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ నారాయణ, ట్రెజరర్ కె.పూర్ణచంద్రరావు, జాయింట్ సెక్రటరీ మహేష్, కమిటీ సభ్యులు శ్యామ్ సుందర్, మల్లేశ్వర రావు, శ్రీనివాస్, కె.గాంధీబాబు, అనిల్ పాల్గొన్నారు.



# వదలని వర్షం

- మరో రెండు రోజులు తప్పని తిప్పలు
- విజయవాడలో కుండపోత
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- రహదారులపై నిలిచిన వరద
- భారీగా ట్రాఫిక్ జామ్

**విజయవాడ, అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** వర్షం ఏపీని వదిలిపెట్టేటట్లు లేదు. బుధవారం రాత్రి విజయవాడ నగర వ్యాప్తంగా భారీగా వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుండటంతో రహదారులన్నీ జలమయ్యమయ్యాయి. ప్రధాన రహదారులైన బందరు రోడ్డు, పాలీక్లినిక్ రోడ్డుతో పాటు వన్ టౌన్‌లో ప్రాంతంలో రహదారులపై నీరు నిలవటంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పలు కాలనీల్లో డ్రైనేజీ, కాలువలు పొంగిపొర్లాయి. ప్రధాన రహదారులపై నిలిచిన ట్రాఫిక్‌ను సరిదిద్దడానికి పోలీసులు నానా ఇబ్బందులు పడ్డారు. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి గల్ఫ్ మన్నార్ వరకు తెలంగాణ, రాయలసీమ, అంతర్ తమిళనాడు మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో రెండు రోజులపాటు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు తెలిపారు.

గురువారం అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. మిగతా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో విశాఖ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా కురిసిన భారీ వర్షంతో మధురవాడ మార్కెట్ జలమయం అయ్యింది. మార్కెట్ అంతా నీరు చేరడంతో వ్యాపారులు, కొనుగోలుదారులు అవస్థలు పడ్డారు. కుండపోతగా కురిసిన వర్షానికి పల్లపు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. రోడ్లపై వెళ్లే వాహనదారులు వర్షానికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. చిన్న చినుకు పడినా మధురవాడలో పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, రెండు మూడు రోజులు వర్షపు నీరు నిలిచిపోవడం పరిపాటిగా మారింది. అధికారులు ఇప్పటికైనా స్పందించి వీలైనంత త్వరగా వర్షపు నీటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# రైల్వే ఆదాయం అదుర్స్

### తొలి అర్ధ సంవత్సరంలో రూ.9606.24 ఆర్జన

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 8, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలోని దక్షి ణ మధ్య రైల్వే ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం, తొలి అర్ధ సంవత్సరం ఏప్రిల్-సెప్టెంబర్ మధ్యకాలంలో రూ.9,606.24 కోట్లు ఆర్జించింది. ఇందుకు సంబంధించి డివిజన్ల వారీగా ఆర్జించిన స్థూల ఆదాయం వివరాలు ఇలా ఉన్నాయి.

సరుకు రవాణా విభాగంలో: సికింద్రాబాద్ డివిజన్‌లో 39.576 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా రూ.3732.47 కోట్ల మేర ఆదాయం లభించగా,

విజయవాడ డివిజన్‌లో 21.621 మిలియన్ టన్నుల సరుకు రవాణా ద్వారా రూ.2114.62 కోట్లు, గుంతకల్లు డివిజన్‌లో 7.374 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా రూ.418.13 కోట్లు, గుంటూరు డివిజన్‌లో 1.662 మిలియన్ టన్నుల సరుకు రవాణా ద్వారా రూ.173.41 కోట్లు, హైదరాబాద్ డివిజన్‌లో 0.668 సరుకు రవాణా ద్వారా రూ.116.73 కోట్లు, నాందేడ్ డివిజన్‌లో 0.242 మిలియన్ టన్నుల సరుకు రవాణా ద్వారా రూ.54.46 కోట్ల చొప్పున మొత్తం 71.142 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా రూ.6609.82 కోట్ల రూపాయల ఆదాయాన్ని దక్షి ణ మధ్య రైల్వే అర్జించింది.

ప్రయాణికుల విభాగంలో: సికింద్రాబాద్ డివిజన్‌లో అత్యధికంగా 40.99 మిలియన్ల ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.1,058.42 కోట్ల ఆదాయం లభించగా, విజయవాడ డివిజన్‌లో 36.84 మిలియన్‌ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.734.92 కోట్లు, గుంతకల్లు డివిజన్‌లో 22.18 మిలియన్‌ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.534.65 కోట్లు, నాందేడ్ డివిజన్‌లో 18.15 మిలియన్ల ప్రయాణికుల ద్వారా రూ.272.43 కోట్లు, హైదరాబాద్ డివిజన్‌లో 14.39 మిలియన్ల ప్రయాణికుల ద్వారా రూ.267.21 కోట్లు, గుంటూరు డివిజన్‌లో 9.85 మిలియన్ల ప్రయాణికుల ద్వారా రూ.128.80 కోట్ల ఆదాయం దక్షి ణ మధ్య రైల్వే జోన్ ఆర్జించింది.

సరుకు రవాణా విభాగంలో రూ.6609.82 కోట్లు, ప్రయాణికుల విభాగంలో రూ.2,996.42 కోట్లు వెరసి మొత్తంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ సంవత్సరంలో రూ.9606.24 కోట్ల రూపాయల ఆదాయాన్ని దక్షి ణ మధ్య రైల్వే జోన్ ఆర్జించింది.

# ప్రతి ఇంటికి జిఎస్‌టి 2.0 ఫలాలు అందాలి

- సంస్కరణలతో దేశాభివృద్ధికి బాటలు
- నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి




**నెల్లూరు రూరల్, అక్టోబరు 8 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జిఎస్‌టి 2.0 సంస్కరణలు దేశాభివృద్ధికి బాటలు వేస్తాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జిఎస్‌టి సంస్కరణలతో ప్రతి ఇంట్లో దీపావళి కాంతులు వెల్లివిరుస్తున్నాయని పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు జిల్లా సేల్స్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని పీఎస్‌ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన జిఎస్‌టి 2.0 అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిఎస్‌టి తగ్గింపుతో ప్రజలకు, వ్యాపారులకు కలిగే మేలును ఆయన వివరించారు. జిఎస్‌టి 2.0పై ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఎవరి పరిధిలో వారు.. వీలైనంత మందికి జిఎస్‌టి 2.0పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకరు మరో 10 మందికి అవగాహన కల్పిస్తే.. వారు మరికొందరికి అవగాహన కల్పించేలా చూడాలన్నారు. తమకు అందుతున్న మేలును వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఈ సంస్కరణలను స్వాగతిస్తూ, రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జిఎస్‌టి 2.0పై ఇప్పటికే క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిఎస్‌టి వల్ల ప్రజలకు ఎంతో లబ్ధి కలుగుతోందని పేర్కొన్నారు. రంగాలవారీగా జిఎస్‌టి లబ్ధిని ఆయన సభ ముందుంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేల్స్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్, ప్రోగ్రాం కన్వీనర్ కృష్ణమోహన్, మదీన వాచ్ అధినేత ఇంతియాజ్, ఎసిసి రాష్ట్ర అధ్యక్షులు రంగయ్యనాయుడు, నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, గుడి హరిరెడ్డి, వివిధ రంగాల ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



డిఆర్‌ఎంకు వినతిపత్రం అందజేసిన సిపిఐ ప్రతినిధి బృందం

### తిమ్మనచర్ల రైల్వే స్టేషన్‌లో

## పిట్ లైన్‌లు నిర్మించాలి

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 8, ప్రభాతవార్త:** గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రంలో రైలు బోగీల మరమ్మతుల నిర్వహణ నిమిత్తం తిమ్మనచర్ల రైల్వే స్టేషన్‌లో అదనంగా పిట్ లైన్‌లు ఏర్పాటు చెయ్యాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తాను కోరారు. బుధవారం గుంతకల్లు రైల్వే డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్ అధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందు, పట్టణ, గ్రామీణ కార్యదర్శులు ఎస్.గోపీనాథ్, రాము ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్యలతో కూడిన ప్రతినిధులు డిఆర్‌ఎం గుప్తాను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం గుంతకల్లు రైల్వే స్టేషన్లో అదనపు పిట్ లైన్‌లను నిర్మించేందుకు సరిపడా స్థలం లేనందున గూడ్స్ రైలును ఆపడానికి వెస్ట్ గుంతకల్లు స్టేషన్‌లో పెట్టి క్లీనింగ్ చేయిస్తున్నారు. అదే పద్ధతిలో ప్యాసింజరు రైళ్ళను పట్టణ శివారులోని తిమన్నచర్ల స్టేషన్‌లో అదనంగా ఐదు పిట్ లైన్‌లను ఏర్పాటు చేస్తే రైళ్ళ మరమ్మతులను నిర్వహించాలన్నారు. అలాగే హనుమాన్ సర్కిల్ ప్రాంతంలో ఉన్న రైల్వే సమీపంలో రోడ్డు చాలా దెబ్బతిన్నది, అందువల్ల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. కావున రైల్వేగేటు రైల్వే స్థలంలో రోడ్డు మరమ్మతులు చేయుటకు తగిన ఆదేశాలు ఇవ్వాలని, కసాపురం రైల్వే వంతెన కింద కూడా రోడ్డు మరమ్మత్తులు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని, గుంతకల్లు పట్టణంలోని ధర్మవరం గేటు వద్ద అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పనులను వెంటనే చేపట్టాలని వారు డిఆర్‌ఎంను కోరారు.



### వీరశైవ లింగాయత్‌లను

## కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలి

**ఉరవకొండ, అక్టోబరు 8 ప్రభాతవార్త:** ఆర్థిక, సామాజిక, విద్య, రాజకీయ అంశాల్లో చాలా వెనుకబడిన వీరశైవ లింగాయత్, లింగ బలిజ సమాజముల స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం ఓబీసీ జాబితాలో చేర్చేలా కృషి చేయాలని అఖిల భారత వీరశైవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు దండిన శివానంద కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో శైవ క్షేత్రాల్లో వీరశైవులకు ప్రాధాన్యత కల్పిస్తామని, శ్రీశైలం, శ్రీకాళహస్తి క్షేత్రాల పాలక మండళ్లకు అధ్యక్షులుగా వీరశైవ లింగాయత్‌లను మాత్రమే నియమిస్తామని హామీ ఇచ్చారని అయితే ఇప్పుడు ప్రకటించిన పాలక మండళ్లలో అధ్యక్షులుగా, సభ్యులుగా ఒక్క వీరశైవుడు, జంగమ మహేశ్వరులను నియమించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు అఖిల భారత వీరశైవ మహాసభ రాష్ట్రశాఖ విచారం వ్యక్తం చేసో్తందన్నారు. మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు లింగాయత్ సమాజమును ఓబీసీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని, ఆయనకు అఖిల భారత వీరశైవ మహాసభ, వీరశైవ లింగాయత్ సమాజము ధన్యవాదాలు తెలియజేస్తున్నదన్నారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సంక్షేమ సమాజం ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులు పాటిల్ నాగన్నగౌడ్, అఖిల భారత వీరశైవ మహాసభ డైరెక్టర్లు గంగాధర్, మణికంఠ, సురేష్‌గౌడ్, గుంతకల్లు జంగమ లింగాయత్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నాగరాజు, ఉరవకొండ నాయకులు పి.నిరంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



జిఎస్‌టిపై అవగాహన ర్యాలీ

## పేదల సంక్షేమానికే కూటమి మొగ్గు

**శ్రీకాళహస్తి, అక్టోబరు 8 ప్రభాతవార్త:** నిరుపేదలకు ధరలు అందుబాటులో ఉంచటానికే కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన వ్యాపార సంస్థలు వెలసిన నెహ్రూవీధి, నగరివీధి, బజారువీధుల్లోని దుకాణాల వద్దకు వెళ్ళి 'జిఎస్‌టిపై' అవగాహన నిర్వహించారు. సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ అనే కరపత్రాలను అందిస్తూ జిఎస్‌టి ఎందుకు తగ్గించాల్సి వస్తుందనే అంశాన్ని వ్యాపారులకు వివరించారు. ప్రభుత్వం తగ్గించిన జిఎస్‌టికి సంబంధించి ఉత్పత్తి దారులు, వ్యాపారులు సహకరించాలన్నారు. వస్త్రదుకాణాలు, మందుల షాపులు, పాదరక్షలు, ఎలక్ట్రానిక్ తదితర వ్యాపారసంస్థల వద్దకు వెళ్ళి యజమానులను చైతన్యవంతుల్ని చేసారు. ఎమ్మెల్యేతో పాటు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, జనసేనకు చెంది ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టేసాయి, తెలుగుదేశం నాయకులు విజయకుమార్ నాయుడు, రంగినేని చెంచయ్యనాయుడు, కాసరం రమేష్, సుబ్బయ్య, కంఠా రమేష్, అంజూరు చక్రధర్, మల్లీశ్వరి, బి.రేణుకమ్మ, ఢిల్లిబాబు, వాకచర్ల గుర్రప్పశెట్టి, బషీర్, నెమళ్లూరు బుజ్జి తదితరులు హాజరయ్యారు.

## సమర్థవంత పాలన అవసరం

**శ్రీకాళహస్తి, అక్టోబరు 8 ప్రభాతవార్త:** భారత దేశ భవిష్యత్తును రూపొందించటంలో సమర్థవంతమైన పరిపాలన వ్యవస్థ ఎంతో అవసరమని ఉద్యమ వ్యవస్థాపకుడు, ప్రజా విధాన నిపుణుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ అన్నారు. తిరుపతి ఐఐటిలో ఏర్పాటు చేసిన 'ఇండియా రోడ్ అహెడ్' కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సమావేశానికి తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రొఫెషర్ కె.ఎన్ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ... నేడు సామాజిక పరిస్థితిని బట్టి మార్పులు రావాల్సి ఉందన్నారు. విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ క్రమశిక్షణ, చట్టపాలన, విద్య, ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలను తీర్చటానికి ఎందుకు అవసరమో వివరించారు. పరిపాలన, సంస్కరణలలో తన అపార అనుభవం నుంచి స్థిరమైన సమానమైన సమాజానికి పాలన ఎలా వెన్నుముకగా పని చేస్తుందో వివరించారు. స్థిరమైన సమ్మిళిత వృద్ధి అనేది సమాన అభివృద్ధిని నిర్ధారించటానికి సమాజంలోని వివిధ వర్గాల మధ్య అభ్యంతరాన్ని తగ్గించటానికి రెండు స్తంభాలని జయప్రకాష్ నారాయణ వివరించారు.




# ఆటో డ్రైవర్ల సేవలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

**బుచ్చి (నెల్లూరు), అక్టోబరు 8 ప్రభాతవార్త:** రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవన్నీ ఆలోచించకుండా ఆటోవాలలకు ఒక్కొక్కరికి రూ. 15 వేలు చొప్పున అకౌంట్లు వేశారని నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెంలో ఆటో డ్రైవర్ల సేవలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు, ఎంకె లేవుట్ నుండి నారాయణాద్రి లేవుట్ వరకు భారీ స్థాయిలో ఆటో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఎంపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ముందు చూపుతు ఆటో కార్మికులందరికి న్యాయం చేయాలని ఆయన రూ.15 వేలు ఆటో కార్మికుల ఖాతాలు వేశారని తెలిపారు. అనంతరం కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... ఉచిత బస్సు పెట్టినందు వల్ల ఆటో కార్మికులు నష్టపోకూడదని ఒక్కొక్కరి అకౌంట్‌లో ముఖ్యమంత్రి రూ.15 వేలు వేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరస్తు ముందుకు పోతుందని వివరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, పుట్టా సుబ్రమణ్యంనాయుడు, నాయకులు కమలాకర్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, ఎం.వి శేషయ్య, మోర్ల మురళీ, వింజం రామానాయుడు, వైస్ చైర్మన్ పుట్టా శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పటాన్ నస్రీన్, కౌన్సిలర్లు శ్రీదేవి, రాచూరు సత్యనారాయణ, మౌళి, యూత్ నాయకులు వింజ మహేష్‌నాయుడు, బుచ్చి రూరల్ బ్యాంకు అధ్యక్షులు ఏటూరు శివరామకృష్ణారెడ్డి, చింతం శ్రీనివాసులురెడ్డి, దొడ్ల కోదండరామిరెడ్డి, తిరువాయి పాటి నందకుమార్, ఇమ్మడిశెట్టి మల్లికార్జున, తాళ్ళ నరసింహాస్వామి, కోవూరు మండల నాయకులు మల్లారెడ్డి పాల్గొన్నారు.

# అలుపెరుగని డాక్టరమ్మ



కరవు ప్రాంతం... మౌలిక వసతులన్నీ అందని ద్రాక్షే... ఆసుపత్రి ఊసే లేదు. వీటన్నింటి కారణంగా మాతాశిశు మరణాల రేటు కూడా ఎక్కువే వాటిని తగ్గించడానికి ఉద్యోగ విరమణ తర్వాత కూడా తన జీవితాన్ని గిరిపుత్రులకే అంకితం చేశారు డా.పి. సువర్ణా దేవి.

ఆంధ్రప్రదేశ్‌లో పుట్టి పెరిగారు సువర్ణ. పెళ్లయ్యాక ఒడిశాలోని బ్రహ్మపుర వెళ్లారు. చదువు పూర్తయ్యాక కటక్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో నియోనాటాలజిస్ట్ ప్రాక్టీస్ ప్రారంభించారు. తన 56 ఏళ్ల సర్వీసులో ఎన్నో వైద్య కళాశాలల్లో పనిచేశారు. నేను పిల్లల వైద్యురాలిగా విధులు మొదలు పెట్టినప్పుడు ఇక్కడ చాలా సమస్యలు చూశాను. ఒడిశాలోని పట్టణాలతో పోలిస్తే.. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో వైద్యం మీద అవగాహన చాలా తక్కువ. వైద్యులు కూడా మారుమూల ప్రాంతాలని ఇక్కడికి రావడానికి నిరాకరిస్తారు. అన్నీ ఒక ఎత్తైతే... కొండప్రాంతాల్లో ఉన్న వారేమో సమయానికి వైద్య సదుపాయం అందక చనిపోతుంటారు. నేను విధుల్లో ఉన్నప్పుడు ఇలాంటి ఘటనలు చాలానే చూశాను. 1988 నాటికి నా సర్వీసు ప్రారంభించా... మాతాశిశు మరణాల రేటు మాత్రం తగ్గలేదు. పుట్టే ప్రతి వెయ్యిమందిలో 88 మంది చనిపోయే వారు. వీరిలో 60 శాతం మంది నెల కూడా నిండనివారే. అందుకే ఉద్యోగ విరమణ తర్వాత కూడా ఇక్కడే ఉండిపోయా అంటారు సువర్ణ. తను వృత్తిలో ఉన్నప్పుడే వైద్యంతోపాటు 'చైల్డ్ హుడ్ సిర్రోసిస్' మీద పరిశోధనలు చేశారు. ఆమె అందించిన నివేదికలు తర్వాతి తరాల వారికి దిక్సూచిగానూ మారాయి. రిటైర్ అయ్యాక కూడా మూడేళ్లు శిశు మరణాల అంశంపై యూనిసెఫ్‌తో కలిసి పనిచేశారీమె. ఆ నైపుణ్యంతోనే వైద్యులకు, వైద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఈ విషయమై శిక్షణ కూడా ఇచ్చారు. ఈమె సేవల్ని మెచ్చిన అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీసియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ తదుపరి సేవలకు నిధులు కేటాయించింది. వాటితో ఓ అంబులెన్సు కొని.. గంజాం చుట్టుపక్కల గ్రామాలన్నీ తిరుగుతూ శిశు మరణాల నివారణకు కృషి చేశారు సువర్ణ. 'ధైర్య సాథీ పరీ' పుస్తకాన్నీ రాశారు. వైద్య సదుపాయాలు లేని గ్రామాల్లో మిడ్‌వైవ్స్ ఎలాంటి జాగ్రత్తలు తీసుకుని డెలివరీ చేయాలనే అంశాల్ని ఇందులో ప్రస్తావించారు. ప్రస్తుతం గంజాం జిల్లాలోని గోపాల్‌పుర్ గ్రామం సమీపంలో 'వన్‌నెస్' పేరుతో క్లినిక్ మొదలుపెట్టి 85 ఏళ్ల వయసులోనూ వైద్య సేవలు అందిస్తున్నారు. 'అభంశుభం ఎరుగని జీవితాల్ని కాపాడుతున్నానే తృప్తి నాకు సంతోషాన్ని ఇస్తుంది. నాకు వచ్చే పింఛను డబ్బులు చాలు, నా అవసరాలు తీర్చుకోవడానికి. ఓపిక ఉన్నంత వరకూ వీళ్లకు ఉచితంగా సేవ చేస్తా' అనే సువర్ణ ప్రయాణం స్ఫూర్తిదాయకమే కదూ !

# ఆడపిల్లల ఆటపాటల అట్లతద్ది



**మనకు ఉన్న పండుగలలో ,అందులోనూ ముఖ్యంగా పెళ్లి కావాల్సిన ఆడపిల్లలకు అట్ల తదియ ముఖ్యమైన పండుగల లో ఒకటి. అట్ల తద్ది లేదా అట్ల తదియ లేదా ఉమాగౌరీ వ్రతం. అని కూడా అంటారు.**


అట్లతద్దోయ్ ఆరట్లోయ్, ముద్ద పప్పు మూడ అట్లోయ్ అంటూ ఆడపడుచులకు, బంధువులకు, ఇరుగుపొరుగులకు వాయనం ఇవ్వడం పరిపాటి . ఈ నోమును ఆశ్వయుజ బహుళ తదియ నాడు చేస్తారు. వయోభేదం లేకుండా స్త్రీలందరూ ఈ వ్రతాన్ని నోచుకుంటారు. అట్ల తదియకు ముందు రోజును భోగి అంటారు ఈ రోజు ఉదయాన్నే ఆడపిల్లలు అంతా ఒక చోట చేరి కాళ్లకు, చేతులకు గోరింటాకు పెట్టుకుంటారు. కన్నెపిల్లలైతే పండిన గోరింటాకును చూసుకుని మురిసిపోతారు. తెల్లవారితే అట్లతద్ది తదియ రోజు సూర్యోదయానికి ముందే నిద్రలేచి, తలారా స్నానం చేసి అమ్మ చేసిన గోంగూర పచ్చడి, నువ్వులపొడి, ఉల్లిపాయ పులుసు, గడ్డపెరుగు తో కమ్మగా భోజనం చేస్తారు. తరువాత తాంబూలం వేసుకుని నోరు ఎర్రగా పండించుకుని, అన్నదమ్ముల సహాయంతో తోటలో లేదా, పెరడులో ఉయ్యాలలు వేసుకొని ఆ రోజంతా ఆడుతూ పాడుతూ గడుపుతారు. సూర్యాస్తమయ సమయానికి ముగింపు చెప్పేసి వ్రతానికి ఏర్పాట్లు మొదలుపెడతారు.



అట్లతద్దికీ ఒక కథ కూడా ఉంది. పూర్వం ఒకప్పుడు ఒక రాజు కూతురు, మంత్రి కూతురు, సేనాపతి కూతురు, పురోహితుని కూతురు, ఎంతో స్నేహంగా కలిసి మెలిసి ఆడుతూ పాడుతూ ఉండేవారు. ఆ రోజు రాత్రి చంద్రుడు ఉదయించాక చేసే పూజ కోసం వారు సన్నాహాలు చేసుకుంటు న్నారు. పెద్దలంతా రాత్రికి దేవీ పూజ నైవేద్యం కోసం అట్లు వేయడంలో నిమగ్నులయ్యారు. ఇంతలో రాజుగారి కూతురు ఆకలితో సొమ్మసిల్లి పడిపోయింది. రాజ కుమారుడు తనచెల్లి అవస్థ చూసి ఇంద్రజాలం చేశాడు ఒక అద్దంలో తెల్లని వస్తువు చూపించి అదిగో చంద్రోదయం అయింది. అమ్మ !కొంచెం పండ్లు తిని సేదతీరి పూజ చేసుకో అన్నాడు రాజకుమార్తె అన్నగారి మాట విశ్వసించి ఆహారం సేవించి పూజ చేసుకుంది.అయితే ఈ పూజ నియమం ఏమిటంటే చంద్రోదయం చూసి అప్పుడు షోడశోపచారాలతో ఉమాదేవిని పూజించాలి. అందుకే ఈ వ్రతానికి చంద్రోదయ ఉమావ్రతం అని పేరు వచ్చింది. ఆ రోజు స్త్రీలు దేవిని ఆరాధించి 9 అట్లు నైవేద్యంగా, పెట్టి తొమ్మిది అట్లు వాయనమిచ్చి, 9 పువ్వుల ముడితో తోరం కట్టుకుంటారు. ఇలా చేస్తే మంచి భర్త లభిస్తాడని నమ్మకం. రాజకుమార్తె తన స్నేహితు లతో అన్ని బాగానే చేసింది కానీ, అన్న చెప్పిన మాట నమ్మి చంద్రోదయానికి ముందే భోజనం చేసింది .ఆ రోజుల్లో ఆడపిల్లలకి బాల్యదశలోనే పెళ్లి చేసేవారు. ఆమెకు ముసలివాడు భర్తగా లభించాడు .అయ్యో అట్లతద్ది నోము చేస్తే అందమైన భర్త లభిస్తాడు అన్నారు కదా! నా స్నేహితురాళ్లందరికి మంచి భర్తలు లభించారు .నేనేమీ అపచారం చేశాను? అంటూ దుఃఖించి పార్వతీ పరమేశ్వరులను ప్రార్థించగా వారు ప్రత్యక్షమై మీ అన్న అజ్ఞానం, నీపై అతనికి ఉండే ప్రేమ వల్లనే వ్రత భంగం జరిగింది రేపు ఆశ్వయుజ బహుళ తదియ, నీవు నియమనిష్టలతో చంద్రోదయ ఉమావ్రతం చేస్తే నీ భర్త యవ్వనవంతుడు అవుతాడు అన్నారు .ఆమె నోము చేసి కథ చెప్పి అక్షతలు తీసుకొని భర్తమీద వేసేసరికి అతడు ఎవ్వనవంతుడయ్యాడు. కన్నెపిల్లలు ఈ వ్రతం చేస్తే కోరిన వరుడు లభిస్తాడు. వివాహిత స్త్రీలు ఈ వ్రతం చేస్తే ఉమాదేవి అనుగ్రహానికి పాత్రులై, సకల సౌభాగ్యాలను పొందుతారు . అట్లతద్ది అంతరార్థం త్రిలోక సంచారి అయిన నారదముని ప్రోద్బలంతో గౌరీదేవి శివుని పతిగా పొందగోరి మొదటిసారిగా చేసిన విశిష్టమైన వ్రతమే ఈ అట్లతద్ది .స్త్రీలు సౌభాగ్యం కోసమై చేసుకునే వ్రతం కూడా ఇదే .చంద్రారాధన ప్రధానమైన చంద్రకళల్లో కొలువై వున్న శక్తి అనుగ్రహం చేత స్త్రీ సౌభాగ్యం పెరుగు తుందని కుటుంబం లో సుఖశాంతులు వర్ధిల్లు తాయి అని శాస్త్రవచనం ఈ పండుగలో అమ్మవారికి అట్లని నైవేద్యంగా పెట్టడంలో ఓ అంతరార్థం వుంది. నవగ్రహాలలోని కుజుడుకీ అట్లంటే మహాప్రీతి. అట్లను ఆయనకు నైవేద్యంగా పెడితే కుజదోష పరిహారమై సంసార సుఖంలో ఎటువంటి అడ్డంకులూ రావని నమ్మకం. ఋతుచక్రం సరిగా వుండేలా చేసి కాపాడతాడు. అందువల్ల గర్భధారణలో ఎటువంటి సమస్యలుండవు. మినప పిండి బియ్యపు పిండిని కలిపి అట్లను తయారుచేస్తారు. మినుములు రాహువుకు బియ్యం చంద్రునికి సంబంధించిన ధాన్యాలు. గర్భదోషాలు తొలగిపోవాలంటే ఈ అట్లనే వాయనముగా ఇవ్వాలి. అట్లతద్ది స్త్రీలకూ ఎంతో శుభప్రదమైనది పిల్లలు పెద్దలు అందరూ కలిసి ఈ రోజున తెల్లవారు ఝామున మేల్కొని గౌరీదేవి పూజ చేయాలి. చంద్ర దర్శనం అనంతరం శుచియై తిరిగి గౌరీపూజ చేసి ఆమెకు పది అట్లు నైవేద్యంగా పెట్టాలి. తర్వాత ముత్తయిదువులకు అలంకారం చేసి పది ఫలాలు వాయనంగా సమర్పిం చాలి. అట్లతద్ది నోము కథ చెప్పుకొని అక్షింతలు వేసుకోవాలి. అనంతరం భోజనం చేయాలి 10 రకాల ఫలాలను తినడం 10 మార్లు తాంబూలం వేసుకోవడం, 10 మార్లు ఊయల ఊగడం ఈ పండుగలో ఒక విశేషం. గౌరీదేవికి నైవేద్యంగా అట్లు పెడతారు గనుకే ఈ పండుగకు అట్లతద్ది అనే పేరు వచ్చింది. దీనినే ఉయ్యాల పండుగ అని గోరింటాకు పండుగ అని అంటారు .ఈ విధంగా వాయనం ఇచ్చుకుంటే గౌరీదేవి అనుగ్రహంతో పెళ్ళికాని అమ్మాయిలకు గుణవంతుడైన రూపసి భర్త లభిస్తాడని, పిల్లలు కలుగుతారని ఐదవతనం తో పాటు పుణ్యం లభిస్తుందని తరతరాలనుంచి వస్తున్న నమ్మకము. పదిమంది ముత్తైదువులకు నల్లపూసలు, లక్కకోళ్ళు, రవిక గుడ్డలు, దక్షిణ తాంబూలాలు మరియు పది అట్లు వాయనమిచ్చి భోజనాలు పెట్టి ఆశీస్సులు తీసుకోవాలి .పదేళ్ల ఈ వ్రతాన్ని నిర్వహించి ఉద్యాపనం చెప్పుకున్న స్త్రీలకు సంసారంలోని సర్వసుఖాలు లభిస్తాయి .సృష్టి స్థితి లయలకు కారకులు అయిన బ్రహ్మ,విష్ణు,మహేశ్వరుల భార్యలు అయిన సరస్వతి, లక్ష్మి ,పార్వతీ లకు నెల పొడవునా ఉత్సాహంగా సాగే మాసం ఈ ఆశ్వీయుజం. అమ్మవారికి ఆటపాటలంటే ఇష్టం కాబట్టి ఇంకా రజస్వల కాని ఆడపిల్లలు ఆడినా పాడినా వాళ్ళంతా అమ్మవారి సేవ చేస్తున్నట్టే అని చెప్తున్నాయి పురాణాలు. ఈ నెల 9న కన్నె పిల్లల అట్లతద్ది నోము నోచుకుని మంచి భర్తలను పొందాలని, పెళ్లి అయిన ఆడవారు ఈ నోము నోచుకుని సౌభాగ్యాన్ని పొందాలని, అమ్మవారి కృపా కటాక్షాలు అందరిపై ప్రసారించాలని కోరుతూ..

- పాలపర్తి సంధ్యారాణి

# వేడుకకు మువ్వల హారం



ఫ్యాషన్ ఫ్యాషన్

పండుగ, పెళ్లి... వంటి సంప్రదాయ వేడుకల్లో ధగధగలాడిపోవాలంటే ఎంపిక తగ్గట్లు నగలూ ఉండాలి. అందుకే, ఇలాంటప్పుడు ఎక్కువమంది ఓటేసేది పసిడి డైమండ్స్, పోల్కీలు, ముత్యాలు, పచ్చలు... ఇలా ఎన్ని హంగులు చేర్చినా పసిడి అందమే వేరు. అక్కడక్కడ గుత్తుల్లా వేలాడదీసినా, ఒకదానిపక్కన మరొకటి చేసినా... మెడలో నిండుగా కనిపించడం ఖాయం. అందుకే, ఇప్పుడు అమ్మాయి. గొలుసులు మొదలుకుని కాస్త హెవీగా కనిపించే నెక్లెస్‌ల వరకూ అన్నింటా వీట్ కోరుకుంటున్నారు. తయారీదారులు కూడా గాజులు, చెవిపోగులు, హారాలు... అన్నింటిలోనూ వీటిని చేర్చుతున్నారు. ఇవి వేడుకలకు కట్టే దుస్తులకూ, పండుగల్లో కట్టే దుస్తులకు చక్కగా ఉంటాయి.





# లైమ్ సిరప్ కేక్



వల్సినవి : మైదా-200గ్రా, బేకింగ్‌సోడా-చెంచా, బాదంపొడి-100గ్రా, పంచదార పొడి-కప్పున్నర, బటర్-రెండు చెంచాలు, గుడ్లు-రెండు, పాలు- అరకప్పు, కివిపండ్ల తురుము- నాలుగు చెంచాలు (అనాస లేదా స్ట్రాబెర్రీలని ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు), నిమ్మ రసం- అరకప్పు తీసిపెట్టుకోవాలి), నిమ్మ చెక్కపైన పొట్టు సన్నగా తరిగి ఉంచాలి. **తయారి :** ముందుగా అవెన్‌ని 180 డిగ్రీల దగ్గర వేడి చేసుకుని.. కప్‌కేకులు తయారు చేసుకునే పాన్‌కి నెయ్యి రాసి ఉంచు కోవాలి. ఒక పాత్రలో సగం చక్కెరపొడి, బాదంపొడి, మైదా వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని కప్‌కేకుల పాన్‌లో నింపి ఇరవైనిమిషాల పాటు బేక్ చేసుకోవాలి. ఇప్పుడు నిమ్మచెక్కు, నిమ్మరసం, పంచదార ఒక పాత్రలో వేసి పాకం పట్టుకుని చల్లారనివ్వాలి. టూత్‌పిక్‌తో కప్‌కేకులపై రంధ్రాలు చేసుకుని సిరప్‌ని వేసుకోవాలి.

## చెలి చిట్కా

- సబ్జా ఆకు పిండి రసము తీసి చెవిలో పోసిన చెవినొప్పి మాయమవును.
- మామిడి ఆకుల నుండి తీసిన పసరు కొద్దిగా వేడిచేసి చెవిలో వేసుకుంటే చెవిపోటు తగ్గుతుంది.
- వేపాకు మరిగించిన నీటితో తలస్నానం చేస్తే జుత్తు ఉడడంతగ్గి నల్లగా బారుగా పెరుగుతుంది.

# జుట్టు ఆరోగ్యానికి..

**ఒత్తైన, నల్లని కురులు కావాలని అందరూ కోరుకుంటారు.** ఇందుకోసం వివిధ రకాల కేశ సంబంధిత ఉత్పత్తులను



వాడుతుంటారు. మరోవైపు ఇంటి చిట్కాలూ పాటిస్తుంటారు. ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఆహారం విషయంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ నిర్లక్ష్యమే కురుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని చెబుతున్నారు సౌందర్య నిపుణులు. ఈ క్రమంలో జుట్టు ఆరోగ్యాన్ని పెంపొందించే కొన్ని పదార్థాల గురించి తెలుసుకుందాం.. బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇందులోని విటమిన్ 'సి' కొలాజెన్ ఉత్పత్తికి, శరీరం ఐరన్‌ను గ్రహించడానికితోడ్పడుతుంది. ఫలితంగా జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.



- ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే చేపలు తినడం వల్ల జుట్టు సమస్యలు తగ్గిపోయి. ఒత్తైన, నల్లని కురుల్ని సొంతం చేసుకోవచ్చు.
- చిలగడదుంపల్లో ఉండే విటమిన్ 'ఎ' కుదుళ్లలో సీబమ్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఫలితంగా కుదుళ్ల పొడిబారిపోకుండా జాగ్రత్తపడచ్చు.
- 'బి', 'ఇ' విటమిన్లతో పాటు జింక్, ఇతర అత్యవసర ఫ్యాటీ ఆమ్లాలు నిండిన నట్స్ జుట్టు ఎదుగుదలను ప్రేరేపిస్తాయి. ఇక గింజల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు జుట్టు ఆరోగ్యానికి ఎంతో అవసరం.
- ఆకుకూరల్లో ఫోలేట్, ఐరన్, 'ఎ' 'సి' విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కుదుళ్లను దృఢంగా చేసిజుట్టు ఒత్తుగా పెరిగేలా చేస్తాయి.

# మానసిక ఆరోగ్యంతో మహోన్నతి




ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న :** వర్తమాన సమాజంలో కొంతమంది విపరీతంగా ప్రవర్తిస్తున్నారు. ఓర్పు, సహనం, మానవత్వం, జాలి, కరుణకు ప్రతీకలైన మహిళల్లో కొందరు కిరాతక చర్యలకు పాల్పడుతున్నారు. మా జిల్లాలో భర్త లేని 40ఏళ్ళ మహిళ 18 ఏళ్ళ వయసున్న అల్లుడితో వివాహేతర బంధం ఏర్పరచుకొన్నది. అతని చేత తాళి కట్టించుకునే ప్రయత్నం చేసింది. అడ్డు వచ్చిన 15 ఏళ్ళ కూతుర్ని రోకలి బండతో కొట్టింది. దేశంలో అక్కడక్కడా కొందరు స్త్రీలు ప్రియుని కోసం భర్తను పిల్లలను చంపుతున్న సంఘటనలు వార్తల్లో చూసి చలించిపోతున్నాను. నా వయస్సు 70 ఏళ్ళు. ఉపాధ్యాయనిగా పనిచేసి రిటైర్ అయ్యాను. నా బాల్యం, యవ్వనం, ఉద్యోగ దశల్లో ఇలాంటి విపరీతాలు చూడలేదు. గత కొన్ని సంవత్సరాలుగా సమాజంలో విపరీత ధోరణులు, వికృతప్రవర్తనలు కనిపిస్తున్నాయి. ఇవన్నీ మానసిక లోపాలుగా భావిస్తున్నాను. వ్యక్తులలోని లోపాలు లేదా రుగ్మతలు సమాజానికి శాపాలుగా మారుతున్నాయి. ఈ దశలో మానసిక ఆరోగ్యం, సామాజిక చైతన్యం మెలసి తీసుకరావడానికి తగిన మార్గాలు చూపండి.

వ్యథ

– ఒక సోదరి, తిరుపతి



**జవాబు :** అమ్మా మీ ఆవేదన అర్థం అయ్యింది. మీ రోజుల్లో మానసిక సమస్యలు తక్కువగా ఉన్నాయి. అయితే సామాజిక కట్టుబాట్లు, నియంత్రణ, జీవనశైలివల్ల నియంత్రణ ఉండేది. పైగా అంతగా ప్రచారం జరిగేదికాదు. ఆధునిక సమాజంలో అనేక కారణాల వల్ల మానసిక రుగ్మతలు, ప్రవర్తనా లోపాలు, హింసాప్రవృత్తి పెరిగి పోతున్నది. అయితే ఇలాంటివారు సమాజంలో ఐదు శాతం వరకు ఉండవచ్చుని అంచనా వేస్తున్నారు. అయితే వారిలో అత్యంత తక్కువ మంది మాత్రమే నేరాలకు పాల్పడుతున్నారు. అయితే సమాజంలో మానసిక ఆరోగ్యం, విలువలు, ఉన్నత ప్రమాణాలు పెంచవలసిన అవసరం ఉంది. దీని కోసం అక్టోబర్ 10వ తేదీని ప్రపంచ మానసిక ఆరోగ్యదినోత్సం జరుపుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ణయించింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ సందర్భంగా వారం రోజులపాటు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం ప్రకారం ఆరోగ్యం అంటే శారీరక, మానసిక, సామాజిక సమతుల్య స్థితి అని అర్థం. సహజంగా ఆరోగ్య వంతులు అందరితో కలసి జీవిస్తారు. సర్దు బాటు, సహ నం, క్షమ, దయ కలిగి ప్రవరి స్తారు. భయం, ఆందోళన, ద్రోహ చింతన, హింసకు దూరంగా ఉంటారు. హాయిగా నిద్ర పోగలుగుతారు. మాసిక ఆరోగ్యం వారి జ్ఞానం, వివేకం అవగాహన, ప్రవర్తనను ప్రభావితం చేస్తుంది. అయితే కొన్ని అంశాలు మనిషిలో మానసిక లోపాలు, రుగ్మతలకు దారి తీస్తాయి. హార్మోన్ల అసమతుల్యత, పెంపక లోపం, వ్యక్తిత్వలోపం, మానసిక ఒత్తిళ్ళు, ప్రతికూల పరిసరాలు, చెడుస్నేహాలు, వ్యసానాలు నిద్రలేమి, భయం, ఆందోళన, ఆత్మీన్యూత లాంటి అంశాలు రుగ్మతలకు దారి తేస్తాయి. వ్యక్తి ఆలోచనలు, ప్రవర్తన దారి తప్పుతెన్నట్టు గమనించిన వెంటనే సరిదిద్దకోవ దానికి ప్రయత్నించాలి అవసరం అయితే సైకాలజిస్టు లేదా సైకియాట్రిస్టును కలవాలి. సమతుల ఆహారం, చక్కని వ్యాయామం, సత్సంబంధాలు, సానుకూల దృక్పథం, నైతిక నిబద్ధత మానసిక ఆరోగ్యాన్ని వృద్ధి చేస్తాయి. అంటే జీవన శైలితో మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుంది. మానసిక ఆరోగ్యం మహోన్నతికి మార్గంగా మారుతుంది.

# తుంగభద్ర తట వాసినే నమః

**శ్రీ బి.వి. నరసింహ స్వామిగారు** సాయిబాబాను ఓం గోదావరి తట షిరిడి వాసినే నమః అనీ కీర్తిస్తారు. అష్టోత్తర శత నామావళిలో, మహాసమాధి అనంతరం సాయి తెలుగు ప్రాంతాలలో మందిరాలు నిర్మింపచేసుకున్నాడు. తొలినాటి సాయి మందిరాలలో ఒకటి తుంగభద్ర నదీ తీరం వద్ద గల కర్నూలులోనిది. అసలు తుంగభద్ర నదీ తీరానికి సాయిబాబా రావటం ఒక విశేషం కాదు. సాయి ఆరతులలో నిర్మలనది తుంగ జల ప్రానీ అని కీర్తించటం ఈనాటిది కాదు. ఈ ఆలయ కర్త శ్రీ కె. వీరాస్వామిగారు ఆయన శ్రీమతి అన్నపూర్ణమ్మగారు 1949లో షిరిడీ వెళ్ళి, ఆ తరువాత అప్పటి కర్నూలు బస్‌స్టాండ్ వద్ద చిన్న పాకవేసి సాయి పూజ చేయటం నారాయణ స్వామి అనే మహనీయులు అటువైపు వచ్చాడు. ఆయన ఒక చోటును చూపి అచ్చట సాయి మందిరాన్ని నిర్మింపుమని శ్రీ వీరాస్వామిని కోరారు. 1949లో ఆలయ నిర్మాణం మొదలైంది. సాయి సహచర విద్యార్థిగా చెప్పబడే బ్రహ్మశ్రీ హిమవత్ పర్వత ఋషి బాల సన్యాసి మే 10, 1949న ఆలయానికి శంకుస్థాపన చేశారు. ఇక్కడ ప్రతిష్ఠించిన విగ్రహం ఆగ్రాలో తయారై పాకిస్థాన్‌కు వెళ్ళి అక్కడ నుండి నాగర్‌కర్నూలుకు వెళ్ళి తరువాత కర్నూలుకు చేరింది.



ఆధ్యాత్మికం



ఈ ఆలయం నక్షత్ర ఆకారంలో ఉంటుంది. ఈ మందిరం దక్షణ షిరిడీగా ఖ్యాతి పొందింది. ఈ ఆలయాన్ని గూర్చి పలువురు పలుగాథలు చెబుతారు. 1954లో తెలుగు ప్రఖ్యాత రచయిత శ్రీ త్రిపురనేని గోపీచంద్‌గారు కర్నూలులో పనిచేసేవారు. ఆయనకు నాస్తిక భావాలుండేవి. ఒకసారి ఆయన భార్య శకుంతల దేవి ప్రసవం నిమిత్తం కర్నూలు ఆసుపత్రిలో చేరింది. ప్రసవం కష్టమవుతున్నది. సాయి మందిరం ప్రక్కనుండి వెళ్తూ అప్రయత్నంగా సాయి బాబా సర్వ శక్తిమంతుడైతే నా భార్య ప్రసవం వెంటనే జరగాలి అనుకున్నారు. ఆయన ఆసుపత్రి చేరేలోగా ఒక ఫకీరు వచ్చి గోపీచంద్‌గారి భార్యను బిడ్డా! భయంలేదు. సుఖ ప్రసవమవుతుంది అని దీవించారు. ఆమె నుదుట ఊదిపెట్టి, నీరుత్రాగించారు. సుఖ ప్రసవమైంది. ఆ బిడ్డకి సాయిచంద్ అనే నామకరణం చేశారు. ఆ తుంగభద్ర తటవాసిని ధ్యానించెదము గాక !

- యం.పి.సాయినాథ్

09-10pg10.qxd:09-10pg10.qxd 1/1/02 6:16 AM Page 1



ఆట



# వన్డేల్లో టాప్ కెప్టెన్లు

## అత్యధిక విక్టరీల హీరోస్

### టాప్ 2లో ధోనీ, 7లో అజరుద్దీన్

**న్యూఢిల్లీ:** వన్డే క్రికెట్ చరిత్రలో వివిధ దేశాలకు చెందిన పలువురు కెప్టెన్లు అత్యధిక విజయాలు సాధించారు. ఇందులో భారత్‌కెప్టెన్లు కూడా స్థానం సంపాదించారు. అత్యధిక విజయాలు సాధించిన టాప్ కెప్టెన్‌గా ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ నిలిచాడు. వన్డే ల్లో అత్యధిక విజయాలు సాధించిన కెప్టెన్ల జాబితాలో భారత మాజీ కెప్టెన్లు మహేంద్ర సింగ్ ధోని, మహ్మద్ అజారుద్దీన్ కూడా ఉన్నారు. కానీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజ కెప్టెన్ల పేర్లు ఈ రికార్డు జాబితాలో లేవు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ 230 మ్యాచ్‌లకు ఆస్ట్రేలియాకు నాయకత్వం వహించాడు, వాటిలో 165 విజయాలు సాధించాడు. పాంటింగ్ కెప్టెన్సీలో, ఆస్ట్రేలియా రెండుసార్లు (2003, 2007) వన్డే ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. టాప్ 7 కెప్టెన్ల జాబితాలో భారత మాజీ కెప్టెన్ ధోని రెండవ స్థానంలో ఉన్నాడు. అతను 200 మ్యాచ్‌లకు భారత జట్టుకు నాయకత్వం వహించాడు. వాటిలో 110 మ్యాచ్‌లలో గెలిచింది. ధోని కెప్టెన్సీలో భారత్ 2011లో వన్డే ప్రపంచ కప్, 2013లో ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అలన్ బోర్డర్ మూడవ స్థానంలో ఉన్నాడు. అతను 178 మ్యాచ్‌లకు ఆస్ట్రేలియాకు నాయకత్వం వహించగా, వాటిలో 107 మ్యాచ్‌లలో విజయం సాధించాడు. బోర్డర్ కెప్టెన్సీలో ఆస్ట్రేలియా 1987 వన్డే ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ హాన్సీ క్రోంజే వన్డే నాల్గవ స్థానంలో ఉన్నాడు. అతను దక్షిణాఫ్రికాకు 138 మ్యాచ్‌లకు నాయకత్వం వహించగా, వాటిలో 99 విజయాలు సాధించాడు. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ స్టీఫెన్ ఫ్లెమింగ్ ఐదవ స్థానంలో ఉన్నాడు. అతను 218 మ్యాచ్‌లకు నాయకత్వం వహించి, వాటిలో 98 విజయాలు సాధించాడు. దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ గ్రేమ్ స్మిత్ ఆరో స్థానంలో నిలిచాడు. దక్షిణాఫ్రికాకు 150 మ్యాచ్‌లకు నాయకత్వం వహించి, వాటిలో 92 విజయాలు సాధించాడు. వన్డే క్రికెట్‌లో అత్యధిక విజయాలు సాధించిన టాప్ ఏడుగురు కెప్టెన్ల జాబితాలో భారత మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ ఏడవ స్థానంలో ఉన్నాడు. అతను 174 మ్యాచ్‌లకు నాయకత్వం వహించాడు, వాటిలో 90 విజయాలు సాధించాడు.

# టెస్ట్ సిరీస్ భారత్ కైవసం

## 2-0తో ఆస్ట్రేలియా క్లీన్‌స్వీప్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా గడ్డపై జరిగిన టెస్ట్ సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకుంది. సొంత గడ్డపై ఆసిస్‌ను క్వీన్ స్వీప్ చేసింది. మూడు మ్యాచ్‌ల వన్డే, రెండు మ్యాచ్‌ల టెస్ సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించిన భారత్ వన్డే సిరీస్‌ను 3-0తో, టెస్ట్ సిరీస్‌ను 2-0 తేడాతో ఊడ్చేసింది. మెకెకే వేదికగా బుధవారం ముగిసిన రెండో టెస్ట్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ బౌలర్లు మూకుమ్మడిగా చెలరేగడంతో ఆస్ట్రేలియా బెంబేలెత్తింది. తొలి ఇన్నింగ్స్‌లో 135 పరుగులకే కుప్పకూలింది. భారత్ సైతం తొలి ఇన్నింగ్స్ 171 పరుగులకే ఆలౌట్ అయినా, 36 పరుగుల కీలక ఆధిక్యం సాధించింది. అనంతరం భారత్ బౌలర్లు మరోసారి చెలరేగిపోయారు. ఈ సారి ఆసిస్‌ను 116 పరుగులకే (రెండో ఇన్నింగ్స్‌లో) కుప్పకూల్చారు. తద్వారా భారత్ ముందు నామమాత్రపు 81 పరుగుల లక్ష్యం నిలిచింది. స్వల్ప ఛేదనలో భారత్ సైతం ఆదిలో తడబడింది. 13 పరుగుల వద్దే కెప్టెన్ ఆయుశ్ మాత్రే 13 వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత బంతికే స్టార్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ డకౌటయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో (14 బంతుల్లో 20, 2 ఫోర్లు, సిక్స్) మంచి ఆరంభం లభించినా భారీ స్కోర్‌గా మలచలేకపోయాడు. రెండో ఇన్నింగ్స్ ఎదుర్కొన్న తొలి బంతికే ఔటయ్యాడు. ఈ దశలో వేదాంత్ త్రివేది, విహాన్ మల్హోత్రా భారత్ ఇన్నింగ్స్‌ను నిర్మించే ప్రయత్నం చేశారు. అయితే 52 పరుగులవద్ద విహాన్ (21) కూడా ఔటయ్యాడు. ఈ సారి వేదాంత్ (33 నాటౌట్) మరో ఛాన్స్ తీసుకోకుండా రాహుల్ కుమార్ (13 నాటౌట్) సహకారంతో భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు.



# ఆసియా అక్వాటిక్స్ ఛాంపియన్‌గా కజికిస్థాన్

## జపాన్ చేతిలో 11-35తో భారత్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఆసియన్ అక్వాటిక్స్ ఛాంపియన్‌షిప్స్-2025లో కజకిస్తాన్ విజయం సాధించి ఛాంపియన్‌గా నిలవగా, భారత్ పురుషుల, మహిళల జట్లు ఓటమితో నిష్క్రమించాయి. ఈ అక్వాటిక్స్‌లో 10 పతకాలతో (6 బంగారు, 2 రజత, 2 కాంస్య) కజకిస్తాన్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఛాంపియన్‌షిప్ చివరి రోజు బుధవారం భారత పురుషుల వాటర్ పోలో జట్టు జపాన్ చేతిలో 11-35 తేడాతో, మహిళల జట్టు ప్రాథమిక రౌండ్‌లో ఉజ్బెకిస్తాన్ చేతిలో 4-23 తేడాతో ఓడిపోయాయి. పురుషుల గ్రూప్ బిలో లోరీ జున్ 6 గోల్స్‌తో జపాన్ స్కోర్‌బోర్డ్‌ను ముందుకు తీసుకెళ్లగా, కెప్టెన్ ఉరా ఎనిషి, మోరియా యుకీ తలా 4 రన్స్, మైదా తోషియుకి, సకామకి నరు, జో హిరోటో, మట్సునో ర్యోసుకే తలో 3, షోయామా యు, టకేడా ర్యూటా 2 జోడించగా, యమమోటో రియోటారో ఒక గోల్ చేశారు. భారత్ అంకిత్ ప్రసాద్ అత్యధికంగా 4 గోల్స్ చేయగా, సారంగ్ రవీంద్ర వైద్య 2, శ్రేయాస్ వైద్య, భాగేష్ కుతే, ప్రణవ్ మ్రే, ఉదయ్ ఉత్తేకర్, విభవ్ కుతే తలో ఒక గోల్స్ చేశారు. ఇక మహిళల గ్రూప్ ఎ లో, ఉజ్బెకిస్తాన్ 23-4 తేడాతో భారత్‌ను ఓడించింది. గవాషెలాష్వి ఎలెనా 6 గోల్స్‌తో రాణించగా, కెప్టెన్ యుసు పోవా ఖిలోలా, సలామాటోవా అజీజా, వెర్మోవా అలెక్సా తలా 4 గోల్స్ చేశారు. ఖుస్నియాబోను అబ్దుల్లావా 2, ముర్తజేవా కొమిలా, ఆండ్రియాఖినా సోఫియా, తలీనా సోఫియా తలో ఒక గోల్ జోడించారు. భారత్ తరఫున కృపా రాణిచిత్ర, ప్రచేత రాఘవేంద్రరావు చెరో 2 గోల్స్ చేశారు.





# వరల్డ్ కప్‌లో విఫలమైనా స్మృతి అగ్రస్థానం పదిలం

## టాప్ 10లో భారత్ మహిళలు నిల్

**న్యూఢిల్లీ:** ప్రపంచకప్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైనా ఐసీసీ మహిళల వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో మాత్రం స్మృతి మంధాన అగ్రస్థానం పదిలంగా నిలిచింది. స్మృతి మినహా మరే భారత ప్లేయర్ టాప్10లో లేరు. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 16వ స్థానంలో, దీప్తి శర్మ 17వ స్థానంలో ఉన్నారు. ఇక మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో శ్రీలంక, పాకిస్తాన్‌లతో జరిగిన మ్యాచ్‌ల్లో విఫలమైనప్పటికి కూడా స్మృతి తన స్థానాన్ని కాపాడుకుంది. 791 రేటింగ్ పాయింట్లు మంధాన ఖాతాలో ఉన్నాయి. ఇంగ్లాండ్ చెందిన నాట్ స్కైవర్‌బ్రంట్ 731 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. మంధాన, నాట్ స్కైవర్‌బ్రంట్ కు మధ్య 60 రేటింగ్ పాయింట్ల వ్యత్యాసం ఉంది. 713 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో ఆస్ట్రేలియా ప్లేయర్ బెత్ మూనీ కొనసాగుతోంది. న్యూజిలాండ్ పై శతకం బాదిన దక్షిణాఫ్రికా బ్యాటర్ టాజ్మిన్ బ్రిట్స్ రెండు స్థానాలు మెరుగుపరచుకుని నాలుగో స్థానానికి చేరుకుంది. ఆమె ఖాతాలో 706 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. న్యూజిలాండ్‌పై విధ్వంసక శతకం బాదిన తంజిమ్ బ్రిస్త్ టాప్5లోకి దూసుకొచ్చింది. ఇండోర్ స్టేడియంలో రికార్డు శతకంతో సఫారీ జట్టును గెలిపించిన బ్రిస్త్ ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానం సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఆమె ఖాతాలో 706 పాయింట్లు ఉన్నాయి. ఆస్ట్రేలియాకే చెందిన అష్ గార్డ్‌నర్ 697 రేటింగ్ పాయింట్లతో ఐదో ర్యాంక్ పట్టేసింది.

# ఆర్కిటిక్ ఓపెన్‌లో తరుణ్ సంచలన విజయం

## లక్ష్యసేన్, శ్రీకాంత్, కిరణ్ తదితరులు ఓటమి

**న్యూఢిల్లీ:** ఆర్కిటిక్ ఓపెన్‌లో మన్నేపల్లి తరుణ్ సంచలన విజయం సాధించగా, మిగిలిన భారత్ ప్లేయర్లు ఓటమిపాలయ్యాయి. ఫిన్లాండ్‌లోని వంటాన్ ఎనర్జియా అరీనాలో బుధవారం జరిగిన బిడబ్ల్యూఎఫ్ సూపర్ 500 ఈవెంట్ అయిన ఆర్కిటిక్ ఓపెన్ 2025 ప్రారంభ రౌండ్‌లో ప్రపంచ 46వ ర్యాంకర్ తరుణ్ అద్భుతమైన విజయం సాధించాడు. గంటా ఎనిమిది నిమిషాల పాటు జరిగిన ఉత్కంఠభరితమైన మూడు సెట్ల పోరులో తరుణ్ ఫ్రాన్స్‌కు చెందిన ఏడో సీడ్ టోమా జూనియర్ పోపోవ్‌ను ఓడించాడు. మొదటి గేమ్ ఓడిపోయిన తర్వాత తరుణ్ పుంజుకుని 11-21, 21-11, 22-20 తేడాతో విజయం సాధించాడు. ఇక లక్ష      ్య సేన్ నిరాశపరిచాడు, 57 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఐదో సీడ్ కొడై నరోకా (జపాన్) చేతిలో 15-21, 17-21 తేడాతో ఓడిపోయాడు. అలాగే కిదాంబి శ్రీకాంత్, కిరణ్ జార్జ్, ఎస్ సుబ్రమణియన్ వంటి ఇతర భారత షట్లర్లు కూడా ప్రభావం చూపలేకపోయారు. శ్రీకాంత్ టోర్నమెంట్ నుండి వైదొలగగా, కిరణ్ జార్జ్ ఆట ప్రారంభమైన 13 నిమిషాలకే నిష్క్రమించాడు. 10-21, 1-4 తేడాతో వెనుకబడిన తర్వాత జపాన్‌కు చెందిన కె వటనాబే చేతిలో ఓడిపోయాడు. ఎస్ సుబ్రమణియన్ 44 నిమిషాల్లో ఫ్రాన్స్‌కు చెందిన మూడవ సీడ్ క్రిస్టో పోపోవ్ చేతిలో 17-21, 11-21 తేడాతో, ఎ శెట్టి తన ప్రారంభ రౌండ్ మ్యాచ్‌లో టాప్ సీడ్ కె విటిడ్సార్న్ చేతిలో 15-21, 16-21 తేడాతో ఓడిపోయారు.



# 'సూపర్ బోర్డు' టాటా ట్రస్ట్ ప్రతిష్టను పరిరక్షించాలి

## కేంద్ర మంత్రులు అమిత్‌షా, నిర్మలా సీతారామన్‌ల భేటీ

**ముంబయి, అక్టోబరు 8:** దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యమైన టాటా గ్రూప్‌లో నెలకొన్న అంతర్గత విభేదాలపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. టాటా ట్రస్ట్స్‌లో నలుగురు ట్రస్టీలు "సూపర్ బోర్డు"గా వ్యవహరిస్తూ గ్రూప్ స్థిరత్వానికి భంగం కలిగిస్తున్నారన్న వార్తల నేపథ్యంలో, కేంద్రం నేరుగా రంగంలోకి దిగింది. ఎలాంటి పరిస్థితు ల్లోనైనా గ్రూప్‌లో స్థిరత్వాన్ని పునరుద్ధరించాలని, అవసరమైతే అందుకు బాధ్యులైన ట్రస్టీలను



తొలగించడానికి కూడా వెనుకాడొద్దని టాటా యాజమాన్యానికి సూచించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ నోయెల్ టాటా, వైస్‌ఛైర్మన్ వేణు శ్రీనివాసన్, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్‌తో పాటు ట్రస్టీ డారియస్ ఖంబటాతో దాదాపు గంటసేపు సమావేశమయ్యారు. టాటా గ్రూప్ పరిమాణం, ఆర్థిక వ్యవస్థలో దానికున్న ప్రాధాన్యత దృష్ట్యా, ట్రస్ట్‌కు ప్రజా బాధ్యత ఉందని మంత్రులు గుర్తుచేశారు. గతేడాది అక్టోబర్ 9న రతన్ టాటా మరణించిన నాటి నుంచి ట్రస్ట్‌లో విభేదాలు తలెత్తినట్లు సమాచారం. ముఖ్యంగా నలుగురు ట్రస్టీలు డారియస్ ఖంబటా, జహంగీర్ హెచ్‌సీ జహంగీర్, ప్రమిత్ ఝవేరి, మెహ్లీ మిస్త్రీ ఒక వర్గంగా ఏర్పడి ఛైర్మన్ నోయెల్ టాటా అధికారాన్ని ప్రశ్నిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి. టాటా సన్స్ బోర్డు సమావేశ మినిట్స్‌ను సమీక్షించడం, స్వతంత్ర డైరెక్టర్ల నియామకాలను ఆమోదించడం వంటి చర్యలతో వీరు కార్పొరేట్ పాలనా ప్రమాణాలను ఉల్లంఘిస్తున్నారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ పరిణామాల నేపథ్యంలో రతన్ టాటా ప్రథమ వర్ధంతికి ఒకరోజు ముందు ఈ కీలక సమావేశం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.



# రూ.3 లక్షలకోట్లకు మీడియా వినోదరంగం

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** భారత మీడియా, వినోద రంగం అద్భుతమైన వృద్ధి పథంలో దూసుకెళుతోంది. కంటెంట్, సృజనాత్మకత, సాంకేతికత కలయికతో ఈ రంగం ఆర్థిక వ్యవస్థకు కీలక చోదక శక్తిగా మారుతోంది. 2024లో రూ.2.5 లక్షల కోట్ల విలువ కలిగిన ఈ రంగం, రాబోయే మూడేళ్లలో అంటే 2027 నాటికి రూ.3 లక్షల కోట్ల మైలురాయిని అధిగమించనుందని ట్రాయ్ ఛైర్మన్ అనిల్ కుమార్ లహోటి అంచనా వేశారు. ఫిక్కీ ఫ్రేమ్స్ 25వ సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఈ రంగం భవిష్యత్తుకు సంబంధించిన కీలక అంశాలను పంచుకున్నారు. భారత ఆర్థిక వ్యవస్థలో మీడియా, వినోద రంగం ప్రాముఖ్యతను లహోటి ప్రత్యేకంగా ప్రస్తావించారు. గతేడాది ఈ రంగం నుంచి రూ.2.5 లక్షల కోట్ల ఆదాయం సమకూరగా, అందులో కేవలం టెలివిజన్, ప్రసార విభాగం వాటాయే దాదాపు రూ.68,000 కోట్లుగా ఉందని ఆయన తెలిపారు. అనలాగ్ నుంచి డిజిటల్, అక్కడి నుంచి 4జి ప్రసారాల వరకు ఈ రంగం సాంకేతికంగా ఎంతో పరిణితి సాధించిందని అన్నారు. స్మార్ట్ టీవీలు, 5జి టెక్నాలజీ, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల రాకతో వినియోగదారుల సంఖ్య 60 కోట్లు దాటిందని, ఇది అసాధారణమైన మార్పు అని పేర్కొన్నారు. అయితే, ఈ డిజిటల్ విప్లవం కొనసాగుతున్నప్పటికీ, దేశంలోని 190 మిలియన్ల గృహాల్లో ఇప్పటికీ సంప్రదాయ లీనియర్ టెలివిజన్‌దే ఆధిపత్యమని ఆయన గుర్తుచేశారు. ఈ వేగవంతమైన వృద్ధిని సమర్థవంతంగా నిర్వహించేందుకు నియంత్రణ, ఆవిష్కరణల మధ్య సమతుల్యత చాలా అవసరమని లహోటి స్పష్టం చేశారు. "ఆవిష్కరణలు, ఆరోగ్యకరమైన పోటీ ద్వారా క్రమబద్ధమైన వృద్ధిని ప్రోత్సహించడమే ట్రాయ్ విధానం. అదే సమయంలో, వినియోగదారులకు పూర్తి పారదర్శకత కల్పించడం, చిన్న సంస్థల ప్రయోజనాలను కాపాడటం కూడా మా బాధ్యత" అని ఆయన వివరించారు. వ్యాపార ప్రక్రియలను సులభతరం చేసేందుకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నిబంధనలను సరళీకరించేందుకు ట్రాయ్ అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

కేబుల్, టీవీ ప్రసార చట్టాల్లో చేసిన సవరణలు, టెలికమ్యూనికేషన్ చట్టం, 2023 కింద ప్రతిపాదించిన కొత్త అధికారాల వ్యవస్థ ఈ దిశగా వేసిన అడుగులేనని ఆయన అన్నారు. భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, దేశంలోని ప్రధాన నగరాల్లో డిజిటల్ రేడియో ప్రసారాలను ప్రారంభించేందుకు ట్రాయ్ చేసిన సిఫార్సులను లహోటి ప్రస్తావించారు. ఎఫ్‌ఎం రేడియో రంగాన్ని బలోపేతం చేసి, ఆడియో ప్రపంచంలో ఆధునికతను తీసుకురావడమే దీని లక్ష్యమని చెప్పారు. ఈ సిఫార్సుల ప్రకారం, ప్రస్తుతం ఉన్న అనలాగ్ ఎఫ్‌ఎం రేడియో ఛానెళ్లు అదే ఫ్రీక్వెన్సీలో డిజిటల్ ప్రసారాలను కూడా అందించవచ్చని తెలిపారు. దేశవ్యాప్తంగా ఒకే టెక్నాలజీ ప్రమాణాన్ని పాటించడం, 13 నగరాల్లో కొత్త ఫ్రీక్వెన్సీలను వేలం వేయడం వంటివి ఈ డిజిటల్ మార్పులో కీలక ఘట్టాలని పేర్కొన్నారు. కంటెంట్, క్రియేటివిటీ, సంస్కృతి ఆధారిత ఆరెంజ్ ఎకానమీని నిర్మించాలన్న ప్రధానమంత్రి దార్శనికతను సాకారం చేసేందుకు పరిశ్రమ వర్గాలతో కలిసి పనిచేస్తామని లహోటి పునరుద్ఘాటించారు.

## వచ్చే రెండేళ్లలో రూ.18 లక్షల కోట్లకు

# పసిడిపై తాకట్టు రుణాల టర్నోవర్!

### బంగారం ధరలు శరవేగంగా పెరుగుతుండటమే ఇందుకు కారణం అంటున్న 'ఇక్రా'




**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** భారత్‌లో గోల్డ్ మార్కెట్ 2026 మార్చి నాటికి రూ.15లక్షల కోట్లకు అధిగమిస్తుందని క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేసింది. గత కొన్ని నెలలుగా బంగారం ధరలు స్థిరంగా పెరగడం, అన్ని సమయాలలో గరిష్ట స్థాయికి చేరుకోవడం వేగవంతమైన వృద్ధికి కారణం. ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కోగ్రూప్ హెడ్ (ఫైనాన్షియల్ సెక్టార్ రేటింగ్స్) ఏఎం కార్తీక్ మాట్లాడుతూ వ్యవస్థీకృత గోల్డ్ లోన్ మార్కెట్ పరిమాణం 2027 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.18 లక్షల కోట్లకు పెరగవచ్చన్నారు. నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ బంగారు రుణ పోర్ట్‌ఫోలియో 30 నుంచి 35శాతానికి పెరగవచ్చని తెలిపింది. భారీగా పలుకుతున్న బంగారం ధరలు, అన్‌సెక్యూర్డ్ రుణ ఉత్పత్తుల్లో నెమ్మదిగా వృద్ధి చెందడం దీనికి కారణం. ఇవి సాధారణంగా ఒకే రుణగ్రహీత విభాగాన్ని లక్ష్యంగా చేసుకుంటాయి. ఈ రంగంలో అనేక కంపెనీల వైవిధ్యీకరణ, దేశంలో అందుబాటులో ఉన్న పెద్ద మొత్తంలో ఉచిత బంగారం నిల్వలు ఈ వృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడతాయని కార్తీక్ అన్నారు. ప్రధానంగా బంగారం ధరలు పెరగడం వల్ల వృద్ధి జరిగినప్పటికీ 2020-2025 ఆర్థిక సంవత్సరంలో పూచీకత్తుగా ఉంచుకున్న బంగారం టన్నులు 1.7 శాతం కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు వద్ద స్వల్పంగా పెరిగాయి. ఈ కాలంలో సగటు రుణ పరిమాణాలు రెండింతలయ్యాయి. 2425 ఆర్థిక సంవత్సరంలో బంగారు రుణాలు సుమారు 26శాతం సీఏజీఆర్ వద్ద విస్తరించి మార్చి 2025 నాటికి 11.8 ట్రిలియన్లకు చేరుకున్నాయి. బ్యాంకులు ఎన్‌బీఎఫ్‌సీల కంటే వేగంగా వృద్ధిని నమోదు చేశాయి. మార్చి 2025 నాటికి బ్యాంకులు మొత్తం వ్యవస్థీకృత బంగారు రుణ మార్కెట్‌లో సుమారు 82 శాతం వాటాను కలిగి ఉండగా, మిగిలిన 18 శాతాన్ని ఎన్‌బీఎఫ్‌సీలు కలిగి ఉన్నాయని ఇక్రా తెలిపి ంది. జూన్ 2025 నాటికి నిర్వహణలో ఉన్న మొత్తం ఎన్‌బీఎఫ్‌సీ బంగారు రుణాల విభాగంలో నిర్వహణ ఆస్తులు 2.4 ట్రిలియన్లుగా ఉన్నాయని ఇక్రా డేటా చూపించింది. ఇది దాదాపు 41 శాతం బలమైన వార్షిక వృద్ధిని సూచిస్తుందని చెప్పింది.

వాణిజ్యం





# ఇండిగోకు డిజిసిఎ రూ.20 లక్షల జరిమానా!

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు రూ.20 లక్షల జరిమానా విధించారు. పైలట్ శిక్షణ కోసం 'క్వాలిఫైడ్ సిమ్యులేటర్లు' ఉపయోగించకపోవడాన్ని పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) తప్పుపట్టి సంస్తకు జరిమానా విధించింది. ఇండిగో ఎయిర్‌లైన్స్ మాతృ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ బుధవారం ఈ విషయం తెలిపింది. సెక్యూరిటీస్ ఫైలింగ్‌లో దీనిని ప్రస్తావించింది. 'కేటగిరీ సీ' ఏరోడ్రోమ్‌లలో పైలట్ శిక్షణ కోసం 'అర్హత కలిగిన సిమ్యులేటర్‌లను' ఉపయోగించనందుకు డీజీసీఏ రూ.20 లక్షల జరిమానా విధించినట్లు పేర్కొంది. సెప్టెంబర్ 26న ఈ ఉత్తర్వు జారీ చేసినట్లు వివరించింది. కాగా, అంతర్గత కమ్యూనికేషన్ల సమస్య కారణంగా ఈ విషయాన్ని వెల్లడించడంలో ఆలస్యం జరిగినట్లు సెక్యూరిటీస్ ఫైలింగ్‌లో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ తెలిపింది. అయితే ఈ చెల్లింపును తాము సవాల్ చేస్తామని చెప్పింది. అలాగే ఇండిగో ఎయిర్‌లైన్స్ కార్యకలాపాలపై ఇది ఎటువంటి ప్రభావం చూపబోదని పేర్కొంది. మరోవైపు బుధవారం నాటి స్టాక్‌మార్కెట్‌లో ఇండిగో షేర్ల విలువ స్వల్పంగా తగ్గింది.

# నష్టాలతో వణికిన సెన్సెక్స్, నిఫ్టీలు

## ఐటి, కన్స్యూమర్ మినహా అన్నింటా అమ్మకాలజోరు!

**ముంబయి, అక్టోబరు 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయ. ఐటీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ మినహా అన్ని రంగాల్లో అమ్మకాలు కనిపించాయి. దాంతో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ప్రపంచ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు ఉదయం ఫ్లాట్‌గానే మొదలయ్యాయి. ఆ తర్వాత మార్కెట్లు లాభాల్లోకి దూసుకెళ్లిన కొద్దిసేపటికే మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి స్వల్పంగా కోలుకోవడంతో భారీ నష్టాల నుంచి బయటపడ్డాయి. ఉదయం 81,899.51 పాయింట్ల ప్రారంభమైన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 81,646.08 పాయింట్ల కనిష్టానికి చేరుకుంది. అత్యధికంగా 82,257.74 పాయింట్ల గరిష్టానికి పెరిగింది. చివరకు 153.09 పాయింట్లు తగ్గి 81,773.66 వద్ద ముగిసింది. ఎన్‌ఎస్ఇ నిఫ్టీ సైతం 62.15 పాయింట్లు తగ్గి 25,046.15 వద్ద ముగిసింది. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.7శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.4శాతం పతనమయ్యాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.7 శాతం, ఐటీ 1.5శాతం లాభపడ్డాయి. ఇక రియాల్టీ, టెలికాం,ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, ఆటో 0.3శాతం నుంచి 2శాతం వరకు పతనమయ్యాయి. నిఫ్టీలోటాటా మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్, జియో ఫైనాన్షియల్, ఓఎన్‌జీసీ, ట్రెంట్ నష్టాల్లో ముగియగా.. టైటాన్ కంపెనీ, ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, మ్యాక్స్ హెల్త్‌కేర్ లాభపడ్డాయి. రూ.695.83 ఫ్లోర్ ధరతో క్యూఐపీని ప్రారంభించిన అనంత్ రాజ్ షేర్లు 5శాతం తగ్గాయి. రూ.707 కోట్ల విలువైన ఆర్డర్ల తర్వాత సాత్విక్ గ్రీన్ ఎనర్జీ షేర్లు 10శాతం వృద్ధి చెందింది. క్యూవన్ లాభం 67శాతం పెరిగినప్పటికీ మంగళసూత్ర షేర్ల శ్రింగర్ హౌస్ 2శాతం పతనమయ్యాయి. నీలా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్ ధర 11శాతం పెరిగింది. ది కార్డ్ కంపెనీతో సహకారంతో డ్రీమ్‌ఫోక్స్ సర్వీసెస్ షేర్ ధర 5శాతం పెరిగింది. జాగ్వార్ ల్యాండ్ రోవర్ క్యూ2 హోల్‌సేల్స్ 24.2శాతం తగ్గడంతో టాటా మోటార్స్ షేర్లు 2.5శాతం పడిపోయాయి. క్యూ2లో రూ.4,570 కోట్ల ప్రీసేల్స్ ఉన్నప్పటికీ లోధా డెవలపర్స్ షేర్లు 1.5శాతం తగ్గాయి. త్రైమాసిక గణాంకాలు మెరుగ్గా ఉండడంతో టైటాన్ షేర్లు 4శాతం పెరగ్గా.. బార్వాహ్ ప్లాంట్‌లో తయారీ ప్రారంభించడంతో అసోసియేటెడ్ ఆల్కహాల్, బ్రూవరీస్ షేర్లు దాదాపు 3శాతం వృద్ధిని నమోదు చేశాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



# ప్రజలే తుది నిర్ణేతలు

**అవగాహన కల్పించాల్సిన బాధ్యత కంపెనీపై ఉంది : టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

ప్రజాభిప్రాయం తుది నిర్ణయం అని, ప్రజలు తమ భవిష్యత్తును నిర్ణయించే అంశాలపై తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచడం వారి ప్రజాస్వామ్య హక్కు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టంచేశారు. బుధవారం ఇక్కడ టిడిపి కార్యాలయంలో విశాఖ ఎంపీ శ్రీ భరత్‌తోపాటు 10వ పేజీలో

## బార్బడోస్‌లో కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు






## మాకు జీవన హక్కు కావాలి..




## ఎలా అడ్డుకుంటారో చూస్తామంటే మక్కెలు విరగ్గొట్టి మూలన కూర్చోబెడతాం..



**జగన్ టూర్‌పై గంటా మాస్ వార్నింగ్**

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త


శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా 63 కిలో మీటర్ల పొడవున రోడ్డు మార్గాన టూర్ చేస్తాం, ఎవరు అడ్డుకుంటారో చూస్తామంటే ప్రభుత్వం ఊరుకోదని.. మక్కెలు విరగ్గొట్టి లోపల కూర్చోపెడతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వైసీపీకి వార్నింగ్ ఇచ్చారు. ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ చట్టానికి ఎవరూ అతీతులు కాదని, వ్యవస్థలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పారు. దర్శి, సత్తెనపల్లి, నెల్లూరు, అనంతపురంలలో జగన్ పర్యటనలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ.. భద్రతా కారణాలరీత్యా నర్సీపట్నం పర్యటనకు హెలికాప్టర్ లో వెళ్లాలని పోలీస్ యంత్రాంగం సూచిస్తే దాన్ని రాజకీయం చేయాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అనంతరపురం జిల్లా రాప్తాడు పర్యటనకు హెలికాప్టర్ లోనే వెళ్లిన జగన్ ఇప్పుడు ఎందుకు వద్దంటున్నారని నిలదీశారు. తమిళ్ హీరో విజయ్ పర్యటనలో చోటు చేసుకున్న తొక్కిసలాటలో 40 మంది మృతి చెందారని.. 10వ పేజీలో

## వైఎస్సార్సీపీ సోషల్ మీడియా విభాగంతో సమావేశమైన కెకె రాజు




## ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో జీఎస్టీ సంస్కరణలపై అవగాహన

**జీఎస్ డబ్ల్యూఎస్ రివ్యూ మీటింగులో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



విశాఖపట్నం, అక్టోబర్ 08, ప్రభాతవార్త:

జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా ప్రజలకు చేకూరుతున్నలబ్ధి, ఇతర ప్రయోజనాలపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సచివాలయాల పరిధిలోని ఛాంపియన్ల సహకారంతో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. డీఆర్డీఏ, యూసీడీలోని మహిళల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గతానికి ఇప్పటికీ ధరల్లో వచ్చిన వ్యత్యాసాలను విడమరిచి చెప్పాలన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్, పీఎం సూర్యఘర్, పీ-4 మ్యాపింగ్.. మార్గదర్శుల రిజిస్ట్రేషన్ స్టేటస్, రైస్ కార్డుల పంపిణీ, తల్లికి వందనం, వర్క్ ఫ్రం హోమ్ డ్యాష్ బోర్డు నిర్వహణ, ఆధార్ సీడింగ్, ఇ-కేవైసీ, ఏపీ సేవా పోర్టల్ లో పెండింగ్ దరఖాస్తులు,సచివాలయాల సిబ్బంది పనితీరు తదితర అంశాలపై బుధవారం సాయంత్రం కలెక్టర్ వెబెక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

**సచివాలయ సిబ్బంది సేవలను సమృద్ధిగా వినియోగించుకోవాలి**

జిల్లాలోని సచివాలయ సిబ్బంది సేవలను సమృద్ధిగా వినియోగించుకోవాలని ఆయా జోనల్ కమిషనర్లకు, ఎంపీడీఓలకు కలెక్టర్ చెప్పారు. ఎవరైనా మాట వినని పక్షంలో తనకి నివేదించాలని సూచించారు. పీ-4లో భాగంగా మార్గదర్శులను బంగారు కుటుంబాలకు అనుసంధానం చేసి కార్యాచరణ మొదలు పెట్టాలని సూచించారు. ఎన్.ఆర్.ఐ.ల సహాయాన్ని కూడా తీసుకోవచ్చని చెప్పారు. వర్క్ ఫ్రం హోమ్ వివరాలను అప్డేట్ చేయాలన్నారు. ఆధార్ సీడింగ్, ఈ-కేవైసీ ప్రక్రియను సజావుగా 10వ పేజీలో

## సముద్రం వెనక్కి వెళ్ళింది..!





**సెల్ఫీ ఫోటోలతో సందడిగా వైజాగ్ బీచ్**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

విశాఖలో సముద్రం వెనక్కి వెళ్ళింది తీరం నుంచి సముద్రం దాదాపు 150 నుంచి 200 మీటర్లు దూరంగా వెళ్లడంతో రాళ్లు పైకి తేలి కనిపిస్తున్నాయి ఒకప్పుడు సముద్రపు అలలతో దూరంగా కనిపించే బండరాళ్లు బయటకు వచ్చే వీటిపై నిలబడి సందర్శకులు సెల్ఫీలు ఫోటోలు దిగుతున్నారు ఇంతకీ వెనక్కి వెళ్లిన సముద్రం తిరిగి ముందుకు వస్తుందా అసలు సముద్రం ఎందుకు వెనక్కి వెళ్ళింది తెలుసుకుందాం. సాధారణంగా తుఫాన్లు సునామీలు వచ్చినప్పుడు సముద్రపు అలల రాకపోకల్లో మార్పు వస్తుంది కానీ ఇప్పుడు తుఫాను సునామి లేని కాలంలో కూడా సముద్రం వెనక్కి వెళ్ళింది. నిజానికి తీరంలో ఆటుపోట్లు అలల ఎత్తు పొలాలు వేగంలో తేడాతో ప్రతిరోజు సముద్రం కొంత వెనక్కి వెళ్ళడం ముందుకు రావడం జరుగుతుంది అలా రోజులు రెండుసార్లు కచ్చితంగా సముద్రం కొంచెం వెనక్కి వెళ్లి మళ్లీ ముందుకు వస్తుంది ఇది రోజు బీచ్ పరిశీలించే మత్స్యకారులకు తెలుస్తుంది కానీ ఇప్పుడు చూస్తే సముద్రం చాలా వరకు దూరంగా వెళ్లడంతో రాళ్లు పైకి కనిపిస్తున్నాయి.

**ఉష్ణోగ్రతల్లో మార్పులతో కూడా అలల తాకిడిలో మార్పు**

సముద్రపు ఉష్ణోగ్రతల్లో ఆకస్మిక మార్పులు సముద్ర ప్రవాహ దిశ ఒక దిశ 10వ పేజీలో

## 'తల్లి, తండ్రి పేరును చిరస్మరణీయంగా మలచిన తనయుడు అవంతి'






(ప్రభాతవార్త-విశాఖపట్నం)

తాను పుట్టిన ఊరికి సొంత నిధులతో.. కళ్యాణ మండపం నిర్మించిన మాజీ మంత్రి అవంతి. స్థితి కలిగితే గతిని మరిచిపోయే ఈరోజుల్లో తల్లి లాంటి తన సొంత ఊరిని మరువని తనయుని గా గత కాలంలో పాటు నేడు పలు అభివృద్ధి పనులతో నిరూపించుకున్న అవంతి. అడగనిదే అమ్మ అయినా అన్నం పెట్టని ఈరోజుల్లో అడగకుండానే తాను పుట్టిన ఊరికి ఏమి కావాలో తెలుసుకుని తన తల్లి తండ్రి పేరును చిరస్థాయిగా నిలిచేలా ముత్తంశెట్టి వెంకట నారాయణ, నాగేశ్వరమ్మ పేరు మీద తన సొంత నిధులతో నూజివీడు మసునూరు 10వ పేజీలో

# మాకు జీవన హక్కు కావాలి..

గాజువాక, అక్టోబర్ 8, ప్రభాతవార్త

పెదగంట్యాడ మండలం నడుపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో అంబుజా సిమ్మెంట్ లిమిటెడ్ గ్రౌండిరగ్ మిల్ ఏర్పాటు కోసం బుధవారం నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. అంబుజా సిమ్మెంట్ లిమిటెడ్ ఏడాదికి 4మిలియన్ మెట్రిక్ టన్నుల సిమ్మెంట్ గ్రౌండిరగ్ సామర్ధం కలిగిన రెండు మిల్లులను పెదగంట్యాడ సమీపంలో ఏర్పాటు చేయతలపెట్టింది. దీనికోసం విశాఖ ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణకు పిలుపు నిచ్చింది. దీంతో ఇక్కడ నివాసం ఉంటున్న పరిసర గ్రామాల ప్రజలు, ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేసాయి. సిమ్మెంట్ ఫ్యాక్టరీ వద్దంటూ నినాదాలు చేశారు. మాకు జీవన హక్కు కావాలని..కాలుష్యం వెదజల్లే పరిశ్రమ వద్దని ప్రజలు నిరసన గళం విప్పారు. అధికారులు పబ్లిక్ హియిరింగ్ కొనసాగించేందుకు ప్రయత్నించగా ఆందోళన కారులు కదం తొక్కారు. వేదికను కూల్చి, కుర్చీలను కుప్పగా చేర్చి ధర్నా చేసారు. సంఘటన వద్ద ఉన్న పోలీసులు పరిస్థితిని కంట్రోల్ చేసేందుకు ప్రయత్నించినా వేలాదిగా వచ్చిన జనం తిరగబందంతో పాటు వేదికను కూల్చివేశారు. దీంతో అధికారులు పబ్లిక్ హియరింగ్‌ను ఆపేసి వేణుతిరగారు. విశాఖ ఆర్డీవో శ్రీలేఖను సయితం ఆందోళన కారులు అడ్డగించడంతో వెనుతిరిగింది. ఉదయం 9గంటలకే వేదిక వద్దకు వేలాదిమంది ఆందోళన కారులు చేరుకొని అంబుజా గో బ్యాక్ అంటూ నినదించారు. సిఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. వామ పక్షాలు, ప్రజా సంఘాలు, ప్రజలు ర్యాలీలు, ధర్నాలు నిర్వహించిన నిరసన తెలిపారు. కాలుష్యాన్ని వెదజల్లే అంబుజా సిమ్మెంట్ ఫ్యాక్టరీని ఆధాని డబ్బుకోసం తెరిస్తే ప్రజలు రోగాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. సిమ్మెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, ఇంటక్ నాయకుడు మంత్రి రాజశేఖర్‌లు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంత ప్రజల నెత్తిన కాలుష్య భూతాన్ని పెడితే సహించబోమన్నారు. అందరూ ముక్తకంఠంతో పెదగంట్యాడలో అంబూజ సిమ్మెంట్ ఫ్యాక్టరీ వద్దంటూ నినదించారు. తొలత ఆందోళన శాంతియుతంగా ప్రారంభమైనప్పటకీ అధికారుల తీరుతో ఉధృతమై చివరికి ఘర్షణ వాతావరణం నెలకొంది. అధికారులు పబ్లిక్ హియరింగ్ ముగిస్తూ ప్రజా వ్యతిరేకతను ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పడంతో ప్రజలు శాంతించారు. దింతో తత్కాలికంగా ప్రజాభిప్రాయం సేకరణ ముగిసింది. సిపిఎం, సిపిఐ నాయకులతో పాటు జనసేన, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఉక్కు నాయకులు అయోధ్యారాం, ఆదినారాయణ, ప్రగతిశీల మహిళా సమాఖ్య నాయకురాలు లక్ష్మి ఆందోళనలో పాల్గొన్నారు.

# ప్రజలు అభిప్రాయమే నా నిర్ణయం

## ఏపీ టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా




గాజువాక, అక్టోబర్ 8, ప్రభాతవార్త

పెదగంట్యాడ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై బుధవారం జరిగిన ప్రజాభిప్రాయం సేకరణపై రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పల్లా శ్రీనివాసరావు స్పందించారు. ప్రజలు అభిప్రాయమే తన అభిప్రాయం అని తెలిపారు. ప్రజలు అభిప్రాయం తీసుకున్న తర్వాతే ఫ్యాక్టరీ నిర్మాణానికి ముందుకు రావాలని అన్నారు. ప్రజలు తిరగబడితే ఇలాంటి పరిణామాలే ఎదురవుతాయని అన్నారు. ప్రజలు అభిప్రాయాన్ని కూటమి ప్రభుత్వం గౌరవిస్తుందని ప్రజల నిర్ణయం మేరకే పరిశ్రమ ఏర్పాటు అవుతుందని అన్నారు.

# బార్బడోస్‌లో కామన్వెల్త్ పార్లమెంటరీ

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో జరిగిన 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. వివిధ కామన్వెల్త్ దేశాల నుంచి దాదాపు 180 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. బార్బడోస్ అధ్యక్షులు ఈ సదస్సును లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బార్బడోస్ ప్రధానమంత్రి, సెనేట్ ఛైర్మన్, జాతీయ అసెంబ్లీ స్పీకర్ ప్రసంగించారు.

# ఎలా అడ్డుకుంటారో చూస్తామంటే ..

9వ పేజీ తరువాయి ..

మరోపక్క అంతర్జాతీయ మహిళ క్రికెట్ మ్యాచ్ జరుగుతున్న నేపథ్యంలో అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. గురువారం ఉదయం విశాఖ వచ్చి సాయంత్రం 4.30 గంటలకు బెంగుళూరు ప్యాలెస్ కు వెళ్లిపోయే వీకెండ్ పొలిటీషియన్‌గా జగన్‌ను అభివర్ణించారు. వైసీపీ అధికారంలో ఉండగా చంద్రబాబు ఇంటికి తాళాలు వేసినట్టు.. చంద్రబాబు పరామర్శకు వెళ్తున్న పవన్ కల్యాణ్ ను అడ్డుకున్నట్టు.. తామూ చేయగలమని, అయితే ప్రజాస్వామ్యాన్ని గౌరవించే రాజకీయ పార్టీ కావడం వల్ల ఎవరి హక్కులు హరించే ఉద్దేశం తమకు లేదన్నారు.

### కోటి సంతకాలు దేని కోసమో చెప్పాలి!

అధికారంలో ఉన్న అయిదేళ్లలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని పూర్తి చేయని జగన్మోహన్ రెడ్డి.. వాటిని పూర్తి చేయాలని ఇప్పుడు కోటి సంతకాలు సేకరించడం హాస్యాస్పదంగా ఉందని గంటా అన్నారు. 26 జిల్లాల్లో కోట్లాది రూపాయలతో వైసీపీ పార్టీ కార్యాలయాలు కట్టుకున్న జగన్ తాను పూర్తి చేయలేని నర్సీపట్నం మెడికల్ కాలేజీ సందర్శనకు వెళ్లడం విడ్డూరంగా ఉందని తెలిపారు. మెడికల్ కాలేజీల విషయంలో ఏమాత్రం నిబద్ధత ఉన్నా.. రూ.450 కోట్లతో రుషికొండ ప్యాలెస్ కట్టకుండా నర్సీపట్నం మెడికల్ కాలేజీ పూర్తి చేసి ఉండేవారని వ్యాఖ్యానించారు. వైసీపీ హయంలో నాణ్యమైన మద్యం అందించామని జగన్ చెప్పడం జోక్ ఆఫ్ ద ఇయర్ గా ఎద్దేవా చేశారు. తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ రాకూడదనే ఉద్దేశంతో చనిపోయిన రైతు పేరుతో కోర్టులో కేసు వేసి.. వైసీపీ నాయకులు ఆత్మరక్షణలో పడ్డారని చెప్పారు. అధికారంలో ఉండగా స్టీల్ ప్లాంట్ కార్మిక నాయకులకు అపాయింట్మెంట్ ఇవ్వని జగన్మోహన్ రెడ్డి ఏం ముఖం పెట్టుకుని స్టీల్ ప్లాంట్ కు వెళ్తారన్నారు. అభివృద్ధి, విజన్ లకు చంద్రబాబు.. అరాచకానికి, అవినీతికి జగన్మోహన్ రెడ్డి.. బ్రాండ్ అంబాసిడర్లుగా పేర్కొన్నారు.

### విశాఖ అభివృద్ధి అడ్డుకునేలా వైసీపీ తీర్మానం

విశాఖ అభివృద్ధిని ఆపడానికి ఉత్తరాంధ్ర వైసీపీ నాయకులు ఇటీవల పెద్దిపాలెంలోని చెన్నా ఫంక్షన్ హాల్లో రహస్యంగా సమావేశం కావడం సిగ్గు చేటన్నారు. గూగుల్, బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీ, అర్సెల్లాల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ వంటి పరిశ్రమల భూ సేకరణ అడ్డుకోవాలని ఆ సమావేశంలో తీర్మానించారని ఆరోపించారు. వేల మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలను అడ్డుకుని ఏం సాధిస్తారని, ఉత్తరాంధ్రపై చూపించే ప్రేమ ఇదేనా అని నిలదీశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు లొడగల అప్పారావు, పిల్లా మంగమ్మ, చిక్కాల విజయ్ బాబు, గాడు అప్పలనాయుడు, జనసేన నాయకుడు శాఖారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 'తల్లి, తండ్రి పేరును చిరస్మరణీయంగా మలచిన తనయుడు అవంతి'

9వ పేజీ తరువాయి ..

మండలం గోపవరం గ్రామం లో కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టి బుధవారం వేద పండితులు మంత్రోచ్చారణ మధ్యలో భక్తి శ్రద్ధలతో సతీ సమేతంగా పూజ లో పాల్గొని కళ్యాణ మండపం ప్రారంభోత్సవం చేశారు. వివాహం, ఎలాంటి కార్యక్రమాలు నిర్వహణ కోసమైనా కళ్యాణ మండపం లేని లోటు ఈరోజు అవంతి శ్రీనివాసరావు ద్వారా తీరడం వలన గ్రామ ప్రజలు సంతోషంతో అవంతి కి దన్యవాదాలు తెలిపారు. గ్రామ పెద్దలు స్పందిస్తూ అవంతి మా గ్రామస్థుడైన ఆయన అవంతి విద్యా సంస్థల అధినేత గా రాజకీయ నేత గా ఎక్కడ ఉన్నా ఆయన తాను పుట్టిన గ్రామాన్ని మరవడం గాని గ్రామం విషయంలో ఏనాడు ఆలసత్వం చూపడం గాని చేయలేదని,కళ్యాణ మండపం ఒకటే కాదు గతంలో గ్రామంలో తన సొంత నిధులు తో 3 ఎకరాలు స్థలం కొని కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయాన్ని నిర్మించారు అదే ప్రాంతంలో 1కోటి రూ లతో కళ్యాణ మండపం నిర్మించి ప్రారంభోత్సవం చేశారు. బస్ స్టాప్ నిర్మాణం చేపట్టడం తో తో పాటు గత ప్రభుత్వం లో గ్రామం లో ప్రభుత్వ ఆయుర్వేద హాస్పిటల్ నిర్మాణం లో తన వంతు సహాయం క్రింద 5 లక్షల రూ అందివ్వడం కూడా చేశారని,గ్రామానికి ఉపయోగకరమైన ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు అవంతి శ్రీనివాసరావు చేసారని కొనియాడారు.

# వైఎస్సార్సీపీ సోషల్ మీడియా విభాగంతో..

( ప్రభాతవార్త -విశాఖపట్నం

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గురువారం నర్సీపట్నం మెడికల్ కాలేజీ పర్యటనకు రానున్న నైపద్యంలో... సంబంధించి బుధవారం విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖ జిల్లా సోషల్ మీడియా విభాగంతో వైఎస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు కె.కె రాజు సమావేశమయ్యారు. వివిధ అంశాలపై చర్చించారు. జగన్ పర్యటనను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు బొండా ఉమా మహేశ్వర రావు, వాలంటరీ విభాగం జోనల్ అధ్యక్షుడు సునీల్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి గోపీరాజ్ వంక, ఉత్తర నియోజకవర్గం అధ్యక్షుడు కొట్యాడ సూర్య, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త పోలి రెడ్డి, దక్షిణ నియోజకవర్గం అధ్యక్షుడు బెవర మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మహేష్ బాబు తదితర సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు

# ప్రజలే తుది నిర్ణేతలు

9వ పేజీ తరువాయి ..

ఆయన మాట్లాడారు. ఇలాంటి ప్రజావినికిడి సమావేశాలకు ముందు కంపెనీ నిర్వాహకులు ప్రజల్లో సరైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టు లాభనష్టాలు, పర్యావరణ ప్రభావం వంటి అంశాలపై ప్రజలకు పూర్తి సమాచారం అందించాలి అని సూచించారు. అలాగే కొందరు స్వప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదారి పట్టించే వర్గాల వలలో పడకూడదని ప్రజలను అప్రమత్తం చేశారు.

# సముద్రం వెనక్కి వెళ్ళింది..!

9వ పేజీ తరువాయి ..

నుంచి మరో దిశకు మారే సమయంలో కూడా సముద్రం ముందుకు వెళ్లడం వెనక్కి రావడం జరుగుతుంది . ఈ పరిస్థితి ఎక్కువగా ఆగస్టు సెప్టెంబర్ నెలలో కనిపిస్తుంది ఆ సమయంలో సముద్రపు గాలులు ఎక్కువగా ఉంటాయి గాలులు బలంగా తీరానికి సమాంతరంగా వెళ్ళినప్పుడు సముద్రపు ఉపరితలంపై ఉండే నీటిని స్థానభ్రంశం చెందిస్తూ తీరం నుంచి వెనక్కి తీసుకు వెళుతుంది అప్పుడు సముద్రం వెనక్కి వెళ్లినట్టు స్పష్టంగా కనిపించడం కాక అప్పటివరకు నీటిలో ఉన్న బండ రాళ్లు ఇతర వస్తువులు మనకి కనిపిస్తాయి అయితే ఇది మళ్లీ బలమైన గాలులు వ్యతిరేక దిశలో వస్తే నీరు ముందుకు వస్తుంది ఇది ఒకరోజులో మారవచ్చు కొన్నిసార్లు మూడు నాలుగు రోజులు పాటు కూడా ఉంటుంది ఇదంతా వాతావరణ పరిస్థితిలపై ఆధారపడి జరుగుతుందని సముద్ర వాతావరణ పరిశోధకులు చెప్తున్నారు . ఇప్పుడు కూడా సముద్ర ఉపరితలం మీదుగా వీచే గాలుల కారణంగా సముద్రం వెనక్కి వెళ్లి ఉంటుందని ఓషినో గ్రఫీ అధికారులు చెప్తున్నారు

### సందర్శకులు ఏమంటున్నారు.

గడిచిన రెండు రోజులుగా సముద్రపు నీరు వెనక్కి వెళ్లడంతో సందర్శికుల్లో సందడిగా అనిపిస్తుంది ఆర్కే బీచ్ వద్ద సముద్రం వెనక్కి వెళ్లడంతో తేలిన బండరాళ్లపై నిలబడిసెల్ఫీలు ఫోటోలు దిగుతున్నారు ఇది ఒక రకంగా సందర్శకుల్లో ఉత్సాహం నింపుతోంది. ఇలాంటి పరిస్థితి అప్పుడప్పుడు చిన్నప్పుడు నుంచి గమనిస్తున్నావని స్థానిక మత్స్యకారులు ఏఎస్ఆర్ తెలిపారు. ఎక్కువగా తుఫాన్లు సునామి వచ్చినప్పుడు సముద్రం ఇలా వెనక్కి వెళ్లి చాలా వరకు ముందుకు వచ్చిందని గతాన్ని గుర్తు చేసుకున్నారు.

### ఇది అప్రమత్తంగా ఉండాల్సిన సమయం..

అయితే సముద్రం వెనక్కి వెళ్లిన పరిస్థితుల్లో మళ్లీ ఏదో ఒక రోజు ముందుకు వస్తుంది అది కొన్నిసార్లు ఆకస్మికంగా వచ్చే అవకాశాలు ఉంటాయి కాబట్టి సముద్రంలో ఫోటోలు దిగడానికి వెళ్లిన సమయంలో ఒక్కసారిగా నీరు వెనక్కి వచ్చి స్థిరంగా నిలబడినట్లైతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది ఈ విషయాన్ని ఇప్పటికే లైఫ్ గార్డ్ సిబ్బంది పర్యాటకులకు చెబుతున్నారు కానీ చల్లగా అందంగా వాతావరణం మారడం సముద్రం చాలా లోతుగా వెనక్కి వెళ్లడంతో ఇతరుల హెచ్చరికలు పట్టించుకునే స్థితిలో పర్యాటకులు కనిపించడం లేదు అయితే ఈ పరిస్థితి మరో రెండు రోజుల్లో మారే అవకాశం ఉంటుంది కాబట్టి మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.

# ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో..

9వ పేజీ తరువాయి ..

నిర్వహించాలన్నారు. ఫలితాలు మెరుగుపడాలని నిర్దేశించారు. సచివాలయ సిబ్బంది పనితీరు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని జడ్పీలను, ఎంపీడీవోలను ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, సమయపాలన పాటించని సిబ్బందికి నోటీసులు ఇవ్వాలని, చర్యలు తీసుకోవాలని చెప్పారు.

# మెప్మా ఆధ్వర్యంలో నేడు"సఖి సురక్ష" కార్యక్రమం ప్రారంభం

## జీవీఎంసీ యు. సి.డి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి ఎమ్.సత్యవేణి

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయ దిశగా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కు అనుగుణంగా పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘం (ఎస్‌హెచ్‌జి) మహిళల ఆరోగ్యం, సామాజిక, ఆర్థిక శ్రేయస్సును మెరుగుపరిచేందుకు మెప్మా ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10:30 నిమిషాలకు బీచ్ రోడ్‌లోని ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్, సాగరిక మీటింగ్ హాల్లో "సఖి సురక్ష" కార్యక్రమాన్ని విశాఖపట్నంలో గల స్థానిక ప్రజా ప్రతినిధులు ,మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ లాంచనంగా ప్రారంభిస్తారని జీవీఎంసీ యుసిడి ప్రాజెక్టు డైరెక్టర్ పిఎమ్.సత్యవేణి బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. సఖి సురక్ష కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు 16 రకాల వైద్య పరీక్షలు పూర్తి ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. స్వయం సహాయక సంఘ మహిళల యొక్క దీర్ఘకాలిక జీవనశైలి, మానసిక ఆరోగ్య స్థితిని ముందస్తుగా గుర్తించి వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు సఖి సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఎస్ హెచ్ జి గ్రూపులోని మహిళలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండి వారి వ్యాపార కార్యకలాపాలు చురుగ్గా నిర్వహించుటకు 35 సంవత్సరాల పైబడిన సంఘం సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు మెప్మా సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. మెప్మా, జాతీయ పట్టణ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా సఖి సురక్ష కార్యక్రమం 74 మున్సిపాలిటీలలో నిర్వహిస్తుందని రాబోవు సంవత్సరానికి ఒక లక్ష మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అత్యవసర పరిస్థితిలో వారికి ప్రభుత్వం లేదా ప్రైవేటు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. అలాగే సంఘ మహిళలకు రక్తపోటు మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె జబ్బులు, రక్తహీనత, విటమిన్ల లోపం, ప్రోటీన్ పోషకాహార లోపం, రొమ్ము, గర్భాశయ, నోటి క్యాన్సర్లలను ముందుగా గుర్తింపు అలాగే మానసిక సమస్యలైన ఆందోళన, ఒత్తిడి, సమస్యలకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆరోగ్య భీమా కింద ఆయుష్మాన్ భారత్ పథకం ఐదు లక్షల బీమా కవరేజ్ ఉంటుందని, అలాగే సంవత్సరానికి నాలుగు సార్లు టెలి కన్సలేషన్ సేవలు పొందవచ్చు అన్నారు. అత్యవసర పరిస్థితిలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేసే సౌకర్యం కూడా కల్పిస్తామని ఆమె తెలిపారు.

# ఈ నెల 17న 'గ్రేటర్' 4వ జోన్‌లో బహిరంగ వేలం నిర్వహణ

## 4వ జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు



విశాఖపట్నం అక్టోబర్ 8, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 4వ జోన్ లో పలు వాణిజ్య సముదాయాల దుకాణాలకు, ఒక కళ్యాణ మండపం, ఒక మార్కెట్, జీవీఎంసీ మెయిన్ ఆఫీ కాంటీన్ నకు ఈ నెల 16వ తేదీ ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగునని 4వ జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జివిఎంసి 4వ జోన్ (సూర్యబాగ్) పరిధిలో గల డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము, జగదాంబ జంక్షన్ వద్ద వాణిజ్య సముదాయము, పాత బస్ స్టాండ్ లవ్వకాణాములు, పద్మనగర్ వాణిజ్య సముదాయము, సూర్యబాగ్ వాణిజ్య సముదాయము, టి.ఎస్.ఆర్ కాంప్లెక్స్ వాణిజ్య సముదాయము, అంగడిదిబ్బ వాణిజ్య సముదాయము లలోని మిగిలిన దుకాణాలకు, జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని కాంటీన్, రెల్లి వీధిలోని అంబేద్కర్ కళ్యాణ మండపం, రెల్లివీధి రోడ్ సైడ్ ఫిష్ మార్కెట్లును 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు ఈ నెల 16 ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు 4వ జోనల్ కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్లు తెలిపారు.

# ఆదర్శ ఉపాధ్యాయులుగా నిలిచేందుకు పోటీపడి పని చేయాలి

## క్రమశిక్షణతో వృత్తిని ప్రేమిస్తూ పని చేస్తేనే ఉత్తమ ఫలితాలు -మెగా డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

ఆదర్శ ఉపాధ్యాయులుగా నిలిచేందుకు.. విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు పోటీ పడి పని చేయాలని ఇటీవల మెగా డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. కలకాలం విద్యార్థులు మిమ్మల్ని గుర్తుంచుకునేలా వినూత్న రీతిలో పాఠాలు బోధించాలని, విద్యాబుద్ధులు నేర్పించాలని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ అలవర్చుకొని, మంచి సమయపాలన పాటించి, వృత్తిని ప్రేమిస్తేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని, ఆ దిశగా అందరూ బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని సూచించారు. ఇటీవల మెగా డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు మధురవాడ ఐటీ హిల్స్ లోని శ్రీకళశ్ విద్యా సంస్థలో వారం రోజుల పాటు ఏర్పాటు చేసిన ఇండక్షన్ ట్రైనింగ్ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడారు. పలు విషయాలను ఉపదేశించారు. ఎంతో కష్టపడి ప్రభుత్వ కొలువు సాధించటం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో మంచి ఉపాధ్యాయులుగా ఉండేందుకు కష్టపడి పని చేయాలని, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ హితవు పలికారు. శిక్షణా కాలంలో ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా ఆకలింపు చేసుకోవాలన్నారు. ఆధునిక బోధనా పద్ధతుల గురించి తెలుసుకొని ఆచరణలో పెట్టాలని సూచించారు. వినూత్న రీతిలో బోధిస్తూ విద్యార్థుల మనస్సుల్లో చెరిగిపోని ముద్ర వేసుకోవాలని చెప్పారు. క్రమశిక్షణ, మంచి ప్రవర్తన, నడవడిక ద్వారా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలన్నారు. అంకితభావంతో పని చేయాలని, వృత్తిలో విజయవంతంగా రాణించాలని సూచించారు. సిలబస్, టైం టేబుల్ ప్రకారం పాఠం చెప్పాం అని కాకుండా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో బోధన సాగాలని, పిల్లల్ని, వృత్తిని ప్రేమించాలని సూచించారు. బడికి రావాలనే కుతూహలాన్ని విద్యార్థుల్లో కల్పించాలని హితవు పలికారు. మీ జీవితంలో బాగా పాఠం చెప్పిన గురువులను ఇప్పటికీ ఎలా గుర్తుంచుకుంటారో అదే మాదిరిగా మిమ్మల్ని మీ విద్యార్థులు కూడా గుర్తుంచుకునేలా వ్యవహరించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.




# 10 నుంచి పుట్టా మన్మధ రావు స్మారక వార్షిక బాస్కెట్ బాల్ టోర్నమెంట్

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

పుట్టా మన్మధరావు స్మారక బాస్కెట్ బాల్ టోర్నమెంట్ అక్టోబరు 10 నుంచి 12వ తేదీ వరకు ఏ.యు. బాస్కెట్ బాల్ మైదానంలో నిర్వహించనున్నట్టు సంస్థ కార్యనిర్వాహక కార్యదర్శి రామచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. 16 ఏళ్ల లోపు వయస్సు గల బాలురు, బాలికలకు మహిళలు, పురుషుల విభాగాల్లో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. పాఠశాలల తరపున పోటీల్లో పాల్గొనే జట్లలో పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులను మాత్రమే జట్లలో అనుమతించడం జరుగుతుందని తెలిపారు. పోటీల్లో పాల్గొనే జట్లలో పాల్గొనే క్రీడాకారుల ఆధార్ నెంబర్ లను తప్పనిసరిగా తెలియజేయాలని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే ఆసక్తి గల వారు ఈనెల 9వ తేదీలోగా టోర్నమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి రామచందర్ ను 9866441192 మొబైల్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు. ఒక్కో జట్టులో 11 మంది ఆటగాళ్లు పాల్గొనేందుకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు.

# విశాఖ పర్యటన అంతా జగన్నాటకమే!

## మెడికల్ కాలేజీలపై జగన్మోహన రెడ్డి మొసలి కన్నీరు - పర్యటన పేరుతో అల్లర్లు సృష్టించటమే లక్ష్యం

## వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్



విశాఖప్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

మెడికల్ కళాశాలల పేరుతో మాజీ ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న విశాఖ పర్యటన అంత జగన్నాటకమని విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎం వి.ప్రణవ్ గోపాల్ మండిపడ్డారు. కూటమి పాలనలో ప్రశాంతంగా ఉన్న విశాఖలో అల్లర్లు సృష్టించి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని వైఎస్సార్సీపీ నాయకులు చూస్తున్నారని, గతంలో వివిధ ప్రాంతాల్లో జగన్ పర్యటనలో ఇలాంటి సంఘటనలు చూశామని పేర్కొన్నారు. జగన్ పాలనలో 17 మెడికల్ కాలేజీలు మొదలుపెట్టి అర్ధాంతరంగా వదిలేశారని, రూ.8,500 కోట్లకు కేవలం రూ.1,451 కోట్లు మాత్రమే ఖర్చు చేసారని ఆరోపించారు. ప్రజల ఆరోగ్య నిమిత్తం నిధులు కేటాయిస్తే వాటిని పార్టీ కార్యాలయాల భవనాల నిర్మాణాలకు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. పీపీపీ పద్ధతి అంటే నిర్మాణం ప్రైవేట్‌దని, నిర్వహణ మాత్రం ప్రభుత్వమే చూస్తుందని, ప్రైవేట్‌కి, పీపీపీకి కనీసం తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. పేదల కోసం ఉచిత వైద్య సేవలు, ఉచిత విద్య అందించటం కూటమి ప్రభుత్వ లక్ష్యమని, వైసీపీకి మాత్రం పార్టీ ఆఫీసులే ప్రాధాన్యమని తెలిపారు. మాస్క్, పీపీఈ కిట్ లు అడిగిన పాపానికి దళిత వైద్యుడు సుధాకర్‌ను మానసికంగా వేధించి అయన మృతికి కారణమయ్యారని, పీపీఈ కిట్లు, మాస్కులు అందించలేని మీరు మెడికల్ కళాశాలను ఎలా పూర్తి చేస్తారనుకున్నారు అని ఎద్దేవా చేసారు. ముందుగా డాక్టర్ సుధాకర్ కుటుంబానికి క్షమాపణ చెప్పని మీరు జిల్లాలో అడుగుపెట్టి అర్హత లేదు అని పేర్కొన్నారు. విశాఖను రాజధాని చేస్తానని ప్రజలను మభ్య పెట్టి విశాఖలో భూములను దోచుకున్నారని, కేవలం ప్యాలెస్ కట్టడానికి ప్రాధాన్యత ఇచ్చిన మీరు విశాఖలో మరి ఏదైనా అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు. కోడి గుడ్డు మంత్రి గా పేరొందిన అమర్నాథ్ విశాఖకు ఎన్ని పరిశ్రమలు తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేసారు. ఆయన చేసిన అభివృద్ధి విసన్నపేట వెళ్తే తెలుస్తుంది అని పేర్కొన్నారు. పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జనగ్మోహనరెడ్డి విశాఖ పర్యటనను ఉత్తరాంధ్ర ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, విశాఖ ప్రశాంతతకు ఎక్కడ భగ్నం కలుగుతుందోనని విశాఖ వాసులు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. విశాఖ రాజధాని పేరిట విశాఖ ను దోచుకున్న జగన్మోహనరెడ్డి ఉత్తరాంధ్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేసారు. వైద్య కళాశాల నిర్మాణం కన్నా రుషికొండ లో ప్యాలస్ నిర్మాణానికి 500 కోట్ల కేటాయించిన మీరు మెడికల్ కళాశాలల గురించి మాట్లాడే అర్హత లేదు అని పేర్కొన్నారు. రుషికొండని బోడి గుండు గీసి సుమారు రూ.700 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మీ కుటుంబ సభ్యులు ఉండడానికి తగ్గట్టుగా అనువుగా నిర్మించుకున్నారని, ఆ రూ.500 కోట్లు పెడితే పాడేరు, నర్సీపట్నంలో మెడికల్ కాలేజీలు పూర్తి స్థాయిలో పూర్తయ్యేవి అని తెలిపారు. రాష్ట్రంలో సాంకేతిక విద్య, వైద్య విద్య అయినా అది అభివృద్ధి చెందిందంటే ఒక్క తెలుగుదేశం పార్టీ హయాంలో మాత్రమే జరిగిందని, ఇప్పుడు కూటమి పాలనలోనే మెడికల్ కాలేజీలకి మహార్దశ వస్తుందని తెలిపారు. ఏ మొహం పెట్టుకుని ఉత్తరాంధ్రలో పర్యటించడానికి జగన్మోహన్ రెడ్డి వస్తున్నారని, రాష్ట్రంలో కూటమికి అత్యధిక మెజార్టీలు వచ్చిన ప్రాంతాలు ఉత్తరాంధ్ర ప్రాంతాలే అని, గత ఐదేళ్లు మీరు ఉత్తరాంధ్రను ఎలా దోచుకున్నారో, ప్రజలను ఎన్ని ఇబ్బందులు పెట్టారు ఎవ్వరు మర్చిపోలేదని తెలిపారు. ఉత్తరాంధ్ర అంటే బీసీలకు పట్టుకొమ్మ అని, అలాంటి బీసీ నాయకుల్ని అనేక అవమానాలకు గురి చేసారని, చిత్రహింసలు పాలు చేశారు. ఆరోపించారు, నర్సీపట్నంలో అయ్యన్నపాత్రుడుని, పరవాడలో బండారు సత్యనారాయణమూర్తిని, శ్రీకాకుళంలో అచ్చం నాయుడుని ఇలా ఈ కుటుంబాలు ఎలా హింసించారో రాష్ట్రంలో ప్రతి బీసీలకు తెలుసు అని, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఉత్తరాంధ్రలో అడుగు పెడతారు అని ప్రశ్నించారు.

# వైఎస్ జగన్ పర్యటన యథావిధిగా కొనసాగుతుంది

విశాఖప్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త



వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నర్సీపట్నం పర్యటన రేపు (గురువారం, అక్టోబర్ 9వ తేదీ) యథావిధిగా కొనసాగుతుందని పార్టీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు స్పష్టం చేశారు. రేపు ఉదయం 11 గంటలకు వైఎస్ జగన్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని, రోడ్డు మార్గాన మెడికల్ కాలేజ్‌కి వెళ్తారని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ మీదుగా వెళ్లేందుకు పోలీసులు రూట్ మార్చారన్నారు. 'వైఎస్ జగన్ తన తిరుగు ప్రయాణంలో కేజీహెచ్‌కు వెళ్తారు. పచ్చకామెర్లతో బాధపడుతున్న విద్యార్థులను పరామర్శిస్తారు. 70 మంది వివిధ హాస్పిటల్స్‌లో అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇప్పటివరకు నలుగురు విద్యార్థులు మరణించారు. వైఎస్ జగన్ అంటే చంద్రబాబుకు భయం. వైఎస్ జగన్ బయటకు వస్తున్నారంటేనే చంద్రబాబుకు వణుకు పుడుతుంది.జగన్ పర్యటనకు ప్రజలు రాకుండా భయపెడుతున్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు కట్టే ఫ్లెక్సీలను అడ్డుకుంటున్నారు. అరిచేతను అడ్డంపెట్టి సూర్యకాంతిని అడ్డుకోలేరు. ఆంక్షలుతో వైఎస్ జగన్‌ను ఆపలేరు. మనుషులు ఉండే హాస్పటల్లో నిర్మించలేని చంద్రబాబు పశువులకు హాస్టల్స్ పెడతారట' అని విమర్శించారు. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ జగన్ పర్యటనపై పోలీసులు హైడ్రామా నడిపారు. స్టీల్ ప్లాంట్ కార్మికులను కలవడానికి వీల్లేదు అంటూ రూటు మార్చారు. మాకు ప్రజా సమస్యల ముఖ్యం. పోలీసుల రూట్ మార్చిన వైఎస్ జగన్ నర్సీపట్నం వెళుతున్నారు. వైఎస్ జగన్ కలవడానికి వచ్చే ప్రజలను పోలీసులు అడ్డుకోవాలని చూస్తున్నారు. జగన్ పర్యటనకు లేనిపోని ఆంక్షలు పెట్టారు. జగన్ పర్యటనను ఎంత అణగదొక్కాలని చూస్తే అంత తిరుగుబాటు మొదలవుతుంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో అనేక సమస్యలు ఉన్నాయి. స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పార్క్, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ, చిరు వ్యాపారుల సమస్యలు ఉన్నాయి' అని తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS · CLASSIFIEDS · వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, BHAMIDIPATI PADMAJA W/O MANTHA MUTYALA VISWANATHA RAVIKUMAR, previously called MANTHA MUTYALA PADMAJA, R/O 9-111/4-1, BHAVANI NAGAR, PAPAYYARA-JAPALEM, VIZAG, now changed my name from MANTHA MUTYALA PADMAJA to BHAMIDIPATI PADMAJA. Hence forth I will be called as BHAMIDIPATI PADMAJA for all purposes. (Ro.No.25545)

★ I, SARAGADAM SUJATHA W/O SARAGADAM ESWARA RAO, previously called ADARI CHANDRA SUJATHA R/O 13-107, VYAPAR-AVEEDHI,CHODAVARAM, ANAKA-PALLI, now changed my name from ADARI CHANDRA SUJATHA to SARAGADAM SUJATHA Henceforth I will be called as SARAGADAM SUJATHA for all purposes. (Ro.No.25566)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## సుప్రీంకోర్టు జడ్జిపై దాడి అమానుషం



ఆనందపురం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి పై జరిగిన దాడి హేయమైన చర్య అని డివిజినల్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దుమ్మెద అప్పలసూరి తీవ్రంగా ఖండించారు. ఈ దాడి ప్రజాస్వామ్యం మూల స్తంభాలలో ఒకటైన న్యాయవ్యవస్థ స్వతంత్రతపైన రాజ్యాంగ విలువలు, న్యాయస్థానం గౌరవంపైన జరిగిన దాడిగా పరిగణించాలన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ ఆశయాలను పరిరక్షించడంలో న్యాయమూర్తులు కీలక పాత్ర పోషిస్తున్నారని వెనుకబడిన వర్గాల నుంచి అత్యున్నత పదవిని అలంకరించిన జస్టిస్ గవాయిపై ఈ రకమైన చర్యకు పాల్పడటం, కేవలం వ్యక్తిగత దాడి మాత్రమే కాదని న్యాయవ్యవస్థ విశ్వాసాన్ని దెబ్బతీసే కుట్రగా అభివర్ణించారు. ఈ దాడిని ప్రతి ఒక్క పౌరుడు ఖండించాలన్నారు. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, దేశంలోని న్యాయస్థానాలలో న్యాయమూర్తుల భద్రతను మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా అప్పలసూరి డిమాండ్ చేశారు.

## జీఎస్టీ 2.0పై విద్యార్థులకు అవగాహన



ఆనందపురం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:

ఆనందపురం మండలంలోని తర్లువాడ హైస్కూల్లో బుధవారం జిఎస్టి 2.0పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 21న ప్రవేశపెట్టిన ఈ నూతన విధానంలో భాగంగా నూతన జిఎస్టి రేట్లలో 5, 18 శాతం లోనికి వచ్చే వస్తువుల వివరాలను విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. జిఎస్టి టాక్స్‌ను అక్షర రూపంలో విద్యార్థులు క్రమ పద్ధతిలో అమరి చేసిన విన్యాసం అందరిని ఆకట్టుకుంది. ఫిజికల్ డైరెక్టర్ పొన్నాడ మాధవరావు, హెచ్ఎం పి. జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆనందపురంలో దుర్గమ్మ సారె ఊరేగింపు



ఆనందపురం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

ఆనందపురం గ్రామంలోని ధనియాల వీధిలో జై దుర్గా భవాని సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం దుర్గమ్మ సారె ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవీ నవరాత్రులను పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఊరేగింపు అనంతరం అమ్మవారికి సారెను సమర్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు, కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నిధులు లేకుండా పంచాయితీలు ఎలా అభివృద్ధి చెందుతాయి?




పద్మనాభం, అక్టోబరు 8, ప్రభాతవార్త

పూర్తి స్థాయిలో నిధులు లేకుండా గ్రామ పంచాయతీలు ఎలాగున అభివృద్ధి చెందుతాయని రెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ సిరుగుడు అదిబాబుతో మిగిలిన సర్పంచులు అధికారులను నిలదీసారు. బుధవారం ఎండిఒ కె.రూపేష్ ఆధ్వర్యంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయితీ సుస్థిర అభివృద్ధిపై సర్పంచులు, ఎంపిటీసీలు, కార్యదర్శులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో వారు మాట్లాడారు. అరకొర నిధులు, పూర్తి స్థాయిలో అధికారులు లేనిపుడు పంచాయతీలు ఎలా అభివృద్ధి సాధిస్తాయని వారు శిక్షణ ఇచ్చిన అధికారులను నిలదీసారు. నిధులు రాక సంవత్సరాల కొలది పంచాయితీల బకాయిలు తీరలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు లేనిపుడు శిక్షణలు వల్ల పంచాయితీలు అభివృద్ధి చెందుతాయా అని వారు అన్నారు. అనంతరం పలు అంశాలపై అధికారులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

## రాష్ట్ర డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేసిన నాగోతి సూర్యప్రకాష్



మధురవాడ, అక్టోబరు 8, ప్రభాతవార్త

మధురవాడ నగరంపాలెంకు చెందిన నాగోతి సూర్యప్రకాషరావు నగరాల కార్పొరేషన్ డైరెక్టర్‌గా బుధవారం విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో చైర్మన్ మరుపిల్ల తిరుమలేష్‌తో పాటు మరియు మిగతా డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కూటమికి చెందిన రాష్ట్రవ్యాప్త మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు అతిరథ మహారదులు ముఖ్యఅతిదులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు యువనాయకుడు గంటా రవితేజ, భీమిలి నియోజకవర్గం జనసేన ఇంచార్జి పంచకర్ల సందీప్ హాజరయ్యి చైర్మన్ తిరుమలేసు, డైరెక్టర్ల పోతిన పైడిరాజు (చిన్ని) జనసేన బాలు నాగోతి అనిత తదితరులను అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ నాగోతి సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరాల సామాజిక వర్గ పెద్దలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నగరాల సామాజిక వర్గ ఐక్యతను చాటిచెప్పారు. మధురవాడకు చెందిన నాగోతి సత్యనారాయణ పోతిన ప్రసాదు బైపిల్ల పైడిరాజు పోతిన ఎల్లంనాయుడు గొల్లంగి ఆనంద్ బాబు పిల్లా మోహన్ కృష్ణ నాగోతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చు..

### ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.సంధ్యాదేవి




ఆరిలోవ, అక్టోబర్ 8, ప్రభాతవార్త

ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలను ప్రపంచ రొమ్ము క్యాన్సర్ అవగాహన నెలగా పురస్కరించుకొని ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో ఒక నెలపాటు ఉచిత బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య దేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, భారతదేశంలో ప్రతి నాలుగు నిమిషా లకు ఒక మహిళకు బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ అవుతుందని, మహిళల్లో క్యాన్సర్ మరణాలను తగ్గించడానికి ప్రారంభం దశలోనే గుర్తించడం అదే విధంగా క్రమం తప్పని స్క్రీనింగ్, సమయానికి వైద్య చికిత్స ఎంతో ముఖ్యమని ఆమె తెలిపారు. 30 ఏళ్లకు పైబడిన మహిళలను క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకునేలా ప్రోత్సహించాలనే లక్ష్యంతో ముందుకొస్తున్నామని తెలిపారు. ప్రజలకు రోగ నిరోధక ఆరోగ్య సేవలో విస్తరించడంలో మిడి కవర్ తీసుకుంటున్న ఆమె అభినందించారు. ఉచిత స్క్రీనింగ్ సేవలు ప్రతి సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 వరకు మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రమావత్ దేవ్, డాక్టర్ సాహిత్య డాక్టర్ కార్తీక్ చంద్ర డాక్టర్ ఏ రమేష్ డాక్టర్ అభిలాష్ సెంటర్ హెడ్ పాల్గొన్నారు.

## టెక్నికల్ కోర్సులతో యువతకు బంగారు భవిష్యత్తు



మాధవధార, అక్టోబర్ 8, ప్రభాతవార్త

స్థానిక మురళి నగర్ విశాఖ ఐ.టి.ఐలో 2023-2025 బ్యాచ్ టెక్నికల్ విద్యార్థుల స్నాతకోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. 50వ వార్డు టీడీపీ అధ్యక్షులు,కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల వరప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వరప్రసాద్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో రాణించాలన్నా,నిలబడాలన్నా తప్పకుండా స్కిల్స్ ఉండాల్సిందని ప్రపంచదేశాల్లో ఎక్కడాలేని యువశక్తి మన దేశంలోనే ఉందన్నారు. నైపుణ్యాలు గల యువతతోనే ప్రపంచ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం ప్రపంచం మొత్తం నైపుణ్యం కలిగిన యువతకు చాలా చోట్ల ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన స్కిల్ ఇండియా ట్రైనింగ్ సెంటర్లను ఉపయోగించుకొని అప్రెంటిషిప్, చిన్న చిన్న కంపెనీలలో చేరి పనిలో నైపుణ్యన్ని మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన చేతులు మీదుగా 98మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.కార్యక్రమంలో విశాఖ ఐ.టి.ఐ చైర్మన్ సనపల ఏకాంత వెంకటేశ్వర్లు,కాలేజీ ప్రెసిడెంట్ కంచరాన సూర్యనారాయణ,ప్రిన్సిపాల్ కాళ్ళ సింహాద్రి ఉన్నారు.

## రెడ్డిపల్లిలో భూముల రీసర్వేను ప్రారంభించిన మాజీ జెడ్పీటీసీ దామోదరరావు



పద్మనాభం, అక్టోబరు 8, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో రెవిన్యూ అధికారులు చేపట్టిన భూముల రీసర్వేను బుధవారం మాజీ జెడ్డీటీసీ కె.దామోదరరావు ప్రారంభించారు. గ్రామ చివరిలో సర్వే నెంబరులు 516,517 లలో వి ఆర్ ఒ వీర్రాజు, సర్వేయర్లు,గ్రామ కార్యదర్శి భూముల రీసర్వేను చేసారు. ఆయా భూములకి చెందిన రైతుల సమక్షంలో రీసర్వే చేయాలని దామోదరరావు అధికారులకు సూచించారు.

## కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కల్తీ మద్యం అరికట్టాలి



మాధవధార , అక్టోబర్ 8 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె.రాజు రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కల్యాణి ఆదేశాలు మేరుకు, బుధవారం విశాఖపట్నం జిల్లా నిషేధ అండ్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం వద్ద టిడిపి వారి కల్తి మధ్యం వ్యాపారాలకు వ్యతిరేకంగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లే అనురాధ, రాష్ట్ర, మాజీ జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మన్లు ,జీవీఎంసీ కార్పొరేటర్, రాష్ట్ర పార్టీ కార్యవర్గం సభ్యులు నగర జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు,ముఖ్య నాయకులు, నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు,రాష్ట్ర పార్టీ కార్యవర్గం సభ్యులు నగర జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు,మహిళా విభాగం నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో దామోదర దీపోత్సవం

ఆనందపురం అక్టోబర్ 7, ప్రభాతవార్త




మండలంలోని గంభీరంలో ఉన్న శ్రీ రాధా మధన మోహన్ మందిరం, హరే కృష్ణ వైకుంఠం లో హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో రెండో రోజైన బుధవారం దామోదరా దీపోత్స వం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రాధామదన్ మోహన్ విగ్రహా లకు, దామోదరా యశోద కృష్ణ విగ్రహాలకు హారతి, సంకీర్తన నిర్వహించారు. దామోదర మాసం ప్రాముఖ్యత గురించి హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రెసి డెంట్ డాక్టర్ నిష్కించిన భక్త దాస భక్తులకు వివరించారు. భక్తులు దామోదర అష్టకాన్ని లయ బద్ధంగా పాడుతూ వారే స్వయంగా దామోదర కృష్ణునికి నెయ్యి దీపాలతో హారతి ఇచ్చారు. ఆత్మకు హత్తుకునే రీతిలో సంగీత వాయిద్యాలతో దామోదర అష్టకం భజన కార్యక్రమము నిర్వహించారు.

## రెండు వరాల తరువాత ప్రజా అభిప్రాయ సేకరణ జరిపే అవకాశం



### పెదగంట్యాడ ఎంఆర్ఓ అమల

గాజువాక, అక్టోబర్ 8, ప్రభాతవార్త

రెండు వరాల తరువాత ప్రజా అభిప్రాయా సేకరణ జరిపే అవకాశం ఉందని పెదగంట్యాడ తహసీల్దార్ అమల పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ అశోక్ స్థానిక నేతలతో సమావేశం అయ్యారని ఈ సమావేశంలో బుధవారం జరిగిన ప్రజా అభిప్రాయా సేకరణ ను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకస్తూ తిరుగుబాటు చేయడంతో ప్రజా అభిప్రాయా సేకరణ ప్రస్తుతానికి ఆపాడం జరిగిందని, ఐతే స్థానిక నేతలు కొన్నిరోజులు గడువు కావాలని జాయింట్ కలెక్టర్ నీ కోరాడంతో దీనితో మరల రెండు వరాల తరువాత ప్రజా అభిప్రాయా సేకరణ జరిపే అవకాశం వుందని తెలిపారు.

## విశ్వేశ్వరయ్య నగర్‌లో ఆర్.ఎస్.ఎస్ శతాబ్ది ఉత్సవాలు



గాజువాక, అక్టోబర్ 8,ప్రభాతవార్త

విశ్వేశ్వరయ్యనగర్‌లో స్వయం సేవకులు వాసు ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు బుధవారం ఘణంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కోలనీ అధ్యక్షులు శ్రీనివాసరావు, బాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, ముఖ్య వక్తగా జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ జీ ఆశయం భారతదేశం విశ్వ గురువు కావాలని ఆకాంక్షించేవారని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి స్వయం సేవకుడు పని చేయాలని కోరారు. దేశం ముందు తరవాతే మనం అనే దృక్పథంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో కట్టా పద్మ శ్రీను పలువురు స్వయం సేవకులు మహిళలు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు



గాజువాక,అక్టోబర్ 08,ప్రభాతవార్త

పెదగంట్యాడ వై సి పి క్యాంపస్ ఆఫీస్ లో గాజువాక నియోజకవర్గం అనుబంధ విభాగం వై ఎస్ ఆర్ టీ యూ సి అధ్యక్షులు గా నియమితులైన పిట్టా రెడ్డి వై సి పి గాజువాక నియోజకవర్గం ఇంచార్జి తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, నియోజకవర్గం పరిశీలకు తైనాల విజయ్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి,విజయ్ కుమార్ మాట్లాడుతూ పిట్టా రెడ్డి పార్టీ ఆవిర్భావ%శీ% నుండి పార్టీ కోసం ఎనలేని కృషి చేశారని, అలాగే స్టీల్ ప్లాంట్ లో వై ఎస్ ఆర్ టీ యూ సి యూనియన్ స్థాపించి మూడు జాతీయ యూనియన్ లకు దీటిగా మొదటి గుర్తింపు ఎన్నికల్లో 907 ఓట్లు నాలుగు వ స్థానం లో నిలబెట్టారని అన్నారు. వై సి పి ప్రతీ ఎన్నికల్లో శక్తివంచన లేకుండా అభ్యర్థులు గెలుపు కృషి చేశారని అన్నారు. పార్టీ లో కష్టపడి పనిచేసే ప్రతీ ఒక్కరిని పార్టీ గుర్తించి సరైన సమయం లో మంచి గుర్తింపు ఇస్తాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్ధుపూడి పరదేశి,పి వి సురేష్, ఆర్ అనిల్ కుమార్,పల్లా చిన్నతల్లి,నక్క వెంకటరమణ, గోందేశీ వెంకటరమణ రెడ్డి,సంపంగి ఈశ్వర్ రావు,బోరా శశిభూషన్ రావు, గేదల మధుసూదన్ రెడ్డి,గోందేశీ రాము,ములకలపల్లి వెంకటేష్,గోందేశీ అప్పలరెడ్డి,రోజరాణి, ఈశ్వరి, రామ లక్ష్మి గోందేశీ కుంచయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో, పాఠశాలల్లో పారిశుద్ధ్యం లోపించకుండా జాగ్రత్తలు

### ప్రత్యేక అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త



ఇటీవల కురుపాం గురుకుల పాఠశాల వసతి గృహంలో జరిగిన ఘటనను దృష్టిలో పెట్టుకొని అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వసతి గృహాల్లో, పాఠశాలల్లో పారిశుద్ధ్యం లోపించ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరించారు. ఆయా మండల, జోనల్ ప్రత్యేకాధికారులు వసతి గృహాలను, పాఠశాలలను సందర్శించాల ని, అక్కడి పరిస్థితులను పరిశీలించి నివేదించాలని ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం సంబంధిత అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. తాగునీటి పైప్ లైన్లు లీకులను సరిచేయాలని, మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంకుల నుంచి అనుసంధానమయ్యే పైపులను పరిశీలించాలని, ఎక్కడైనా లోపాలుంటే సరిచేయాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. మలేరియా, డెంగ్యూ ఇతర సీజనల్ వ్యాధుల పట్ల అందరినీ అప్రమత్తం చేయాలని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెల్ఫేర్ శాఖల పరిధిలోని వసతి గృహాలను నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. ఐటీఐ, పాలిటెక్నిక్, గురుకులాలు, కేజీబీవీల్లోని తాజా పరిస్థితులను పరిశీలించి నివేదించాలని ఆయా ప్రత్యేకాధికారులను కలెక్టర్ ఆదేశించారు.

Main tab page 12_Main tab page 12.qxd 10/8/2025 10:15 PM Page 1






## తగ్గిన జియస్‌టి పై ప్రజలకు అవగాహన

**మోతుగూడెం, అక్టోబరు 8, ప్రభాతవార్త**



అల్లూరిజిల్లా డొంకరాయి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జి యస్ టి పై గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్ రఘుబాబు ఆధ్వర్యంలో ప్రజలకు చిన్న దుకాణ దారులకు, కరపత్రాలు పంచుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రానికి ముఖ్య అతిధిగా స్థానిక ఎంపిటిసి కరకా వెంకటరమణ హాజరయ్యారు ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జి యస్ టి తగ్గింపు నిర్ణయంతో ఈ రాష్ట్ర ప్రజలకు సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఆదా అయ్యిందని, కొన్ని వస్తువులపై జి యస్ టి పూర్తిగా ఎత్తివేయడం శుభపరిణామామని దీనివలన ప్రజలకు మరింత కొనుగోలు శక్తి పెరుగుతుందని దాని ద్వారా రాష్ట్ర ఆదాయం మరింత పెరిగి మన రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి చెందుతుందని, కేంద్రంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు ప్రజలకు మెరుగైన పాలన అందిస్తూ ఈ రాష్టాన్నీ అభివృద్ధి సంక్షేమం దిశగా పరుగులు తీయిస్తున్నాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగ్ జయదాసు, కూటమి పార్టీల నాయకులుమావూరి వీర వెంకట సత్యనారాయణ నీలాపు సత్యనారాయణ గంగిరెడ్ల గురుమూర్త కిముడు సహదేవ్మావూరి శ్రీను ప్రవీణ్ శంకర్ కోటి శ్రీను రాజారావు రాంబాబు సచివాలయ సిబ్బంది శివప్రసాద్ రెడ్డి,సుబ్రహ్మణ్యం, రామూర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**అరకులోయ, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన కమిటీ బుధవారం ఏకగ్రీవంగా ఎంపికయ్యింది. అరకులోయ లో సిఐటియు అల్లూరి జిల్లా రెండవ మహాసభలు ఈనెల 6, 7 తేదీ ల్లో రెండు రోజులపాటు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముగింపు రెండవ రోజు సిఐటియు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రతినిధులు ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షులు గా బోనంగి చిన్నయ్య పడాలి, ప్రధాన కార్యదర్శి గా వి ఉమామహేశ్వరరావు, కోశాధికారిగా ఎస్ బి పోతురాజు ను ఎన్నుకోగా , సహాయ కార్యదర్శిగా కే భాగ్యలక్ష్మి, భగత్ రాం, దీని బంధు, ఎల్ సుందర్ రావ్, రవి, కే బాలన్న, ప్రసాద్ లను, ఉపాధ్యక్షులుగా కిలో మోసియా, జి సత్యనారాయణ, కుర్ర శంకర్రావు, దురియ నాగమ్మ, రేణుక, వెంకటగిరి, ఎల్బీ రాజ్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు . అలాగే నూతన కమిటీలో మరో 40 మందిని జిల్లా కార్యవర్గం సభ్యులుగా ఎన్నుకున్నారు.

## జడ్డంగి పంచాయితీలో ఆదికర్మ యోగి కార్యక్రమం

**రాజవొమ్మంగి, అక్టోబరు 8, ప్రభాతవార్త**



జడ్డంగి పంచాయితీ లో గల జడ్డంగి, రేవటిపాలెం గ్రామాల్లో బుధవారం సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన ప్రత్యేకాదికారి, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదికర్మ యోగి కార్యక్రమం జరిగింది. ఆదికర్మ యోగి భవనాన్ని రాజవొమ్మంగి జడ్పీటీసీ వడుగుల జ్యోతి ప్రారంబించారు. జడ్డంగి, రేవటిపాలెం గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు సంయుక్తంగా తిరిగి ప్రజలకు కావాల్సిన అవసరాలను గుర్తించారు. ఆదికర్మ యోగి అభియాన్ లక్ష్యంను ప్రజలకు ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, కూటమి నేతలు గణజాల తాతారావు, తెడ్ల రాంబాబు, భారంగి అనుదీప్, చెక్కా పండుబాబు, మఠం సత్తిబాబు, పంచాయితీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ కోపూరి మల్లేశ్వరరావు, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

## ఉపాధి 100 రోజులు కల్పనపై దృష్టి పెట్టండి: ఏ.పి.ఓ శ్రీనివాస్

**రాజవొమ్మంగి, అక్టోబరు 8, ప్రభాతవార్త**



మండలంలో గల ఉపాధి హామీ కుటుంబాలకు 100 రోజులు పని కల్పనపై ప్రధానంగా దృష్టి సారించాలని ఏ. పి. ఓ శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్స్ కు సూచించారు. బుధవారం రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయంలో వారాంతపు పనుల ప్రగతిపై సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏ. పి. ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో 17 వేల మంది ఉపాధి హామీ వేతనదారుల్లో ఇంకా 7 వేల మందికి ఇ. కె. వై. సి అవ్వాల్సి ఉందని అన్నారు. లబ్బర్తి, లాగరాయి, రాజవొమ్మంగి, శరభవరంలో ఇ. కె. వై. సి లో వెనుకబడి ఉన్నట్లు తెలిపారు. సోమవారం నుండి పూర్తి స్థాయిలో పనులను కల్పించాలని అన్నారు. ప్రతీ కుటుంబానికి ఒక ఎరువులు గుంతలు త్రవ్వుకొనేలా చూడాలన్నారు. భువన యాప్ లో ఈరోజు పనులు ఆరోజే అప్ లోడ్ చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏ. పి. ఓ శ్రీనివాస్, టి. ఏ లు అర్జున్, లోవకుమారి, పార్వతి, తులసి, రాజబాబు, 15 మంది ఫీల్డ్ అసిస్టెంట్స్, కంప్యూటర్ ఆపురేటర్లు పాల్గొన్నారు.

## 13న చలో ఐటిడిఏ కార్యక్రమానికి భారీగా తరలిరండి

### - గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు

**రాజవొమ్మంగి, అక్టోబరు 8, ప్రభాతవార్త**



ఏజెన్సీలో నూరు శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించాలంటూ 13న రంపచోడవరం ఐటీడీఏ వద్ద ఆదివాసి హక్కులు,ఉద్యోగాలు సాధన కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ఐటిడిఏ కార్యక్రమానికి భారీగా ఆదివాసీలు తరలి రావాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు బుధవారం ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరుకు ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు గిరిజనులచే భర్తీ చేయాలని, మెగా డీఎస్సీ లో తీవ్ర అన్యాయం జరిగిన నేపథ్యంలో గిరిజన యువత ఇప్పటికైనా మేల్కోవాలని,ఎజెన్సీ లో 100శాతం నియామకాలు చేపట్టాలన్నారు. గిరిజన హక్కులు, చట్టాలు అమలు కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.ఈ నేపథ్యంలో 13న చలో ఐటీడీఏ కార్యక్రమానికి గిరిజన యువత,మహిళలు ప్రజాసంఘాల నాయకులు,ఆదివాసి గిరిజన సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో గిరిజనులు తరలివచ్చి జయప్రదం చేయాలని రామారావు పిలుపు నిచ్చారు.

# వెదురు ఉత్పత్తులపై శిక్షణ

**రంపచోడవరం, అక్టోబర్.8 ప్రభాతవార్త**

ఏజెన్సీలో మహిళా సంఘ సభ్యులు వెదురు ఉత్పత్తుల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక యూత్ సెంటర్ సమావేశపు హాలులో మారేడుమిల్లి,రంపచోడవరం, దేవీపట్నం, గంగవరం మండలాలలో (ఇండియన్ స్కూల్ బిజినెస్) ఫారెస్ట్ ప్రొడ్యూసర్,కంపెనీ ద్వారా సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సభ్యులు,పీసా ఉపాధ్యక్షులు,కార్యదర్శులతో (మహిళా సంఘ సభ్యులు) ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్,డివిజనల్ ఫారెస్ట్ అధికారి రవీంద్ర దామ,సబ్ డి ఎఫ్ ఓ అనూష ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా



రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ప్రొడ్యూసర్ ఒకటి ద్వారా ముందుగా రంపచోడవరం,మారేడుమిల్లి, దేవీపట్నం,గంగవరం మండలాల్లోని మహిళా సంఘ సభ్యులు



ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా ఈనెల ఎనిమిదో తారీకు నుండి తొమ్మిదో తారీఖు వరకు రెండు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.నాలుగు మండలాల్లో కమ్యూనిటీ ల్యాండ్స్ లో,అడవి హక్కుల చట్టం ద్వారా ఇచ్చిన భూములలో వెదురును అభివృద్ధి చేసి వివిధ రకాలలో పరికరాల తయారుచేసి మార్కెట్ కు పంపే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. సీజనల్ ప్రోడక్ట్ సెల్ ద్వారా గిరిజనులతో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ప్రమోటర్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో వెదురు పరిరక్షించుకొనే బాధ్యత ఆయా గ్రామ ప్రజలపై ఉందని ఆయన అన్నారు.వెదురు ఉన్న ప్రాంతాలలోని ఎంపిక చేసిన గ్రామాలలో పీసా కమిటీ సభ్యులతో అడవులను పరిరక్షించుకునే విధంగా ఎంపిక చేసిన గ్రామాలలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. రెండు రోజులపాటు జరుగు వర్క్ షాప్ సమావేశంలో అందరూ శ్రద్ధగా విని నేర్చుకొని ఏ విధంగా అభివృద్ధి చెందాలో అవగాహన చేసుకోవాలని వచ్చిన సభ్యులకు ప్రాజెక్ట్ అధికారి తెలియజేయడం జరిగింది. ముందుగా పాన్ కార్డ్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ లతో ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ బాలాజీ, ఎంపీడీవో వై రాజబాబు, ఇండియన్ స్కూల్ బిజినెస్ మెంట్ అధికారులు హేమంత్,కామిని, నాని బాబు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ అధికారి జి.ఆనంద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నిర్మల, వీఆర్వో శివకుమార్, వై టి సి మేనేజర్ సుధీస్, నాలుగు మండలాలకు సంబంధించిన పీసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై పోలీసుల అవగాహన కార్యక్రమం

**చింతపల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త**




మండలంలోని చౌడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తుపదార్థాలపై డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈగల్ ఇన్స్పెక్టర్ ఎస్ నారాయణరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చౌడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమం నిర్వహించమన్నారు. విద్యార్థి దశలో చెడు మార్గాలకు వెళ్లకుండా ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసిస్తే తమరు తాము తీర్చిదిద్దుకోవడంతోపాటు దేశాభివృద్ధిలో కూడా ప్రముఖ పాత్ర పోషించిన వారవుతారన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు డ్రగ్స్ మరియు గంజాయి అనే మహమ్మారి బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అన్నారు. ఎన్ డి పి ఎస్ చట్టాలను గురించి కూడా వివరించడం జరిగిందని గంజాయి పండించిన రవాణా చేసిన లేదా కలిగి ఉన్న వాటికి సహకరించిన ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయన్నారు వాటిలో చిక్కుకున్నట్లయితే జీవితం ఎలా నాశనం అవుతుందో తెలుపుతూ వాటికి దూరంగా ఉండమని హెచ్చరించారు. విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు అలాగే బంధువులకు డ్రగ్స్ పై అవగాహన తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ ఆపరేషన్ గరుడ ఆపరేషన్ ఈగల్ వంటి వాటి కొరకు వివరించడం జరిగిందన్నారు. ఈ ఉద్యమంలో పోలీసులతో పాటు ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థులకు సైబర్ క్రైమ్ గురించి కూడా అవగాహన కల్పించడం జరిగిందని డ్రగ్స్ పై విద్యార్థిని విద్యార్థులచే డ్రగ్స్ వద్దు బ్రో నినాద ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. గంజాయి సంబంధిత కదలికలపై ఎటువంటి సమాచారం ఉన్న 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా 8977 781972 నెంబర్కు వాట్సాప్ ద్వారా సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తరల్ శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన స్టేట్ అబ్జర్వర్ కల్పన సైని

**కూనవరం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



కూనవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న తరల్ శిక్షణా కార్యక్రమాన్ని స్టేట్ అబ్జర్వర్ కల్పన సైని బుధవారం సందర్శించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం గురించి ఉపాధ్యాయులకు శిక్షణ యొక్క ఆవశ్యకత గురించి, అలాగే తరల్ టిఎల్ఎం ఆవశ్యకత గురించి అడగడం జరిగింది. ప్రాథమిక పాఠశాలలు, మరియు ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె అన్నారు. తరల్ శిక్షణ మొదటి బ్యాచ్ నేటితో ముగియడం జరిగింది. మూడు రోజులపాటు 54 మంది ఉపాధ్యాయులు తరల్ శిక్షణ పొందారు. అలాగే ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు రెండవ బ్యాచ్ శిక్షణ పొందనున్నారని విద్యాశాఖాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు లక్ష్మీనారాయణ, లక్ష్మయ్య, మరియు క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## 11 మండలాల్లో మలేరియా కేసులు తగ్గుదల...

### - ఏ.యం.ఓ భాస్కరరావు

**రాజవొమ్మంగి, అక్టోబరు 8, ప్రభాతవార్త**



రంపచోడవరం నియోజకవర్గంలో గల 11 మండలాల్లో మలేరియా కేసులు తగ్గడం జరిగిందని అసిస్టెంట్ మలేరియా అధికారి భాస్కరరావు అన్నారు. మంగళవారం బోర్నగూడెం, జడ్డంగి గ్రామాల్లో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలను తనిఖీ చేసారు. డ్రైనేజీలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని త్రాగడానికి ఇవ్వాలని, జ్వరం, అనారోగ్య సమస్యలు పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. జడ్డంగి పి. హెచ్. సి లో రక్త పరీక్షల గదిని చూసి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ 11 మండలాల్లో గల 29 ప్రభుత్వ ఆసుపత్రుల్లో మలేరియా నిర్ధారణకు వినియోగించే ఆర్. టి కిట్లు ప్రతీ చోట 500 సిద్ధంగా ఉన్నాయని అన్నారు. రంపచోడవరంలో 45 వేల కిట్లు నిల్వ ఉన్నట్లు వివరించారు. మందులు కూడా ఉన్నాయని అన్నారు. 11 మండలాల్లో ఆగస్టు నెలలో 93 మలేరియా పాజిటివ్ కేసులు నమోదు కాగా, సెప్టెంబరు నెలలో కేసులు సంఖ్య 57 కు తగ్గిందన్నారు. వర్షాలు కురుస్తున్న రీత్యా జ్వరపీడితులు పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో ఏ. యం. ఓ భాస్కరరావు, ఆశ్రమ పాఠశాలల హెచ్.యం.లు రమేష్ బాబు, వారాతి శైలజ, మలేరియా టెక్నికల్ సూపర్ వైజర్ పల్లాల సోమ రాజురెడ్డి, యంపిహెచ్. ఇ. ఓ గొడుగు నాగవాసు, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, సింగిరెడ్డి పద్ధరాజు, ఎల్. టి.తమ్మారావు, హెచ్. వి. నీలాద్రి లక్ష్మీ పాల్గొన్నారు

## గిరిజనులకు అద్దె ప్రతిపాదికన షాపులు

**రంపచోడవరం, అక్టోబర్ 8. ప్రభాతవార్త**

రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ లో అద్దె ప్రతిపాదికన షాపులు కావలసిన గిరిజన ప్రాంత యువతి యువకుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం సాయంకాలం ఐటీడీఏ కార్యాలయంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల షాపులు ఏజెన్సీ ప్రాంత గిరిజన యువతి యువకులకు అద్దె ప్రాతిపదికన వేలంపాట ద్వారా షాపులు కేటాయించే విధంగా గిరిజన యువతి యువకుల నుండి ఈనెల 15వ తారీకు వరకు ఐటీడీఏ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించబడునని ఆయన తెలిపారు. 1, ఐదు బల్ల మార్కెట్ బ్లాక్ నెంబర్ షాప్ నెంబర్ 8.25, 2,ఐదు బండ్ల మార్కెట్ బ్లాక్ నెంబర్ 2 షాప్ నెంబర్ 8.33, 3,వెటర్నరీ హాస్పటల్ దగ్గర షాప్ నెంబర్ 8,4, డి యం హెచ్ స్కూల్ ఎదురుగా షాప్ నెంబర్8, 5,రామకృష్ణ థియేటర్ ఎదురుగా బ్లాక్ వన్ షాపు నెంబర్ 8 మొత్తం రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో షాపులకు గిరిజన యువతి యువకుల నుండి అద్దె ప్రాతిపదికన ప్రతి నెల చెల్లించే విధంగా దరఖాస్తులు స్వీకరించి లాటరీ పద్ధతిపై ఏజెన్సీ గిరిజన యువతి యువకులకు షాపులు కేటాయించడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలియజేయడం జరిగింది.

## ఆర్.ఎస్.ఎస్ శతాబ్ది ఉత్సవాలు: చలుమర్తి విశ్వనాధ్‌రెడ్డి

**రాజవొమ్మంగి, అక్టోబరు 8, ప్రభాతవార్త**



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు ఈనెల 10, 11, 12 తేదీల్లో రాజవొమ్మంగి మండలంలో నిర్వహించడం జరుగుతుందని సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ చలుమర్తి విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఆర్. ఎస్. ఎస్ మొట్టమొదటిగా సెప్టెంబరు 27, 1925 సం. లో మహారాష్ట్ర లోగల నాగ్ పూర్ లో ప్రారంభించడం జరిగిందని అన్నారు. వందేళ్ల పూర్తి అవుతున్న తరుణంలో శతాబ్ది ఉత్సవాలను లబ్బర్తి, రాజవొమ్మంగి, జడ్డంగి గ్రామాల్లో నిర్వహిస్తామని అన్నారు. ఈ ఉత్సవాలకు ప్రత్యేకంగా దుస్తులు ఉన్నాయని అన్నారు. తెల్ల చొక్కా, ఖాకీ ప్యాంటు, టోపీ, బూట్లు, బెల్ట్ దారించిన పాల్గొనడం జరుగుతుందని విశ్వనాథ్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమానికి సంఘ పెద్దలు వస్తారని అన్నారు.

## భారీ వర్షంతో పొంగి ప్రవహించిన వాగులు గెడ్డలు

**అరకులోయ, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



అరకులోయ లో బుధవారం ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎండ వాతావరణం ఉన్నప్పటికీ, మధ్యాహ్నం ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. సుమారు గంటకు పైగా కుండ పోత వర్షం కురవడంతో జనజీవనం స్తంభించిపోయింది. వర్షం కారణంగా ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ముఖ్యంగా భారీ వర్షం వలన. వాగులు గడ్డలు ఉదృతంగా పొంగి ప్రవహించడంతో మారుమూల గ్రామాల నుండి అరకులోకు వచ్చిన గిరిజనులు తమ స్వగ్రహాలకు వెళ్లేందుకు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అల్పపీడన ద్రోనీ కారణంగా ఇటీవల కాలంలో అరకులోయ నియోజకవర్గంలో వర్షాలు భారీగా కురవడం తో వాగులు గడ్డలు ఉదృతంగా ప్రవహించాయి. ఈ నేపథ్యంలో అరకు చొంపి మార్గ మధ్యలో ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నడంతో గిరిజనులు భయాందోళన వ్యక్తం చేశారు . ఇదే వాగు దాటుతూ గతంలో ఒక గిరిజన యువకుడు గల్లంతయి మృతి చెందగా, మరో గిరిజనుడు వాగులో కొట్టుకుపోతూ అదృష్టవశాత్తు మధ్యలో ఉన్న సిమెంట్ పిల్లర్ ని పట్టుకొని, స్థానికుల సహాయంతో తమ ప్రాణాలను కాపాడుకున్నాడు. దీంతో ఆ మార్గంలో ప్రయాణం ప్రమాద భరితంగా మారింది. కాగా అరకులోయ లో ప్రతిరోజు మధ్యాహ్నం అయితే వాతావరణం లో ఒక్కసారిగా మార్పులు చోటుచేసుకుని భారీ వర్షం కురుస్తోంది.

## సరిహద్దుల్లో జోరుగా పేకాట..

### - లక్షల్లో చేతులు మారుతున్న వైనం.. పట్టించుకొని అధికారులు..

### - అటవీ ప్రాంతాలే అడ్డాలుగా మారుతున్న వైనం

**ఎటపాక: అక్టోబర్ 8, ప్రభాతవార్త**



ఆంధ్రా తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో జోరుగా పేకాట సాగుతుంది అన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి. తెలంగాణ ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు మండల సరిహద్దు ప్రాంతాల్లో జోరుగా పేకాట నిర్వహిస్తున్నారు. లక్షల్లో పేకాట నడుస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వివిధ ప్రాంతాల నుంచి జూదగాళ్లు పేకాటకు వస్తున్నారు. ఈ వ్యసనానికి బానిసలై ఆర్థికంగా చితికి పోయి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పేకాట ఆడుతూ ఆస్తులు కూడా కోల్పోతున్నారు. ఇదే అదునుగా కొంతమంది అక్రమార్కులు పేకాట రాయుళ్ల ద్వారా వడ్డీ వ్యాపారం చేస్తు లక్షల్లో లబ్ధి పొందుతున్నారు. జూదాల అప్పుల కోసం ఆస్తులు అమ్ముకుంటున్న సంఘటనలు కూడా ఉన్నాయి. పేకాట స్థావరాలపై అధికారులు దాడులు నిర్వహించి నియంత్రించకపోతే విచ్చలవిడిగా విస్తరించే అవకాశం ఉంది. అధికారులు పేకాట నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జిఎస్టి 2.0 పై అవగాహన కార్యక్రమం

**చింతపల్లి అక్టోబర్ 8, ప్రభాతవార్త**




జీఎస్టీ 2.0 సంస్కరణలో భాగంగా చింతపల్లి డిగ్రీ కళాశాలలో జిఎస్టి పై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎం విజయభారతి మాట్లాడుతూ జీఎస్టీ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు కొన్ని వస్తువుల స్లాబ్ రేట్లు తగ్గించడం వల్ల వినియోగదారులకు సరైన ధరకు నిత్యవసర వస్తువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం కళాశాల కామర్స్ అధ్యాపకులు వి ఈశ్వర్ మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణలు సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వచ్చాయని ఈ నూతన సంస్కరణ లక్ష్యం పన్నుల వ్యవస్థను సరళీకృతం చేసి సామాన్య ప్రజలు మరియు వ్యాపారులకు మేలు చేయడమని అన్నారు. జీఎస్టీ ని నాలుగు పన్ను స్లాబులను రెండు ప్రాథమిక స్లాబులకు కుదించడం వల్ల కీలకమైన మార్పు వచ్చిందని నూతన జీఎస్టీ సంస్కరణలు ప్రజలకు పన్నుల భారం తగ్గి కొనుగోలు పెరిగిందని ఆయన తెలిపారు. అనంతరం నూతనంగా ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 పై బుధవారం చింతపల్లి వారపు సంత కావడంతో 2.0 సూపర్ జీఎస్టీ పై ఒకే దేశం ఒకే పన్ను విధానము సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే నినాదాలతో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం శ్రీనివాస్ పాత్రుడు ,కామర్స్ అధ్యాపకులు కే రవీంద్రబాబు, పి రామరాజు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# ఉత్తరాంధ్రలో అలజడులు సృష్టించేందుకే జగన్ పర్యటన..

*- మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు*

**ఎలమంచిలి, అక్టోబర్ 8, ప్రభాతవార్త**
నియోజకవర్గం అచ్చుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అచ్చుతాపురం మండల తెలుగుదేశం పార్టీ సమావేశం మండల అధ్యక్షులు పీల తులసిరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ తెలుగుదేశం నాయకులు,మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కూటమి ప్రభుత్వం పనిచేస్తున్న కార్యక్రమాలు, పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని, కూటమి పార్టీల సమన్వయంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలను నష్టం కలగకుండా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని, తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని, చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సూపర్ సిక్స్ పథకాలలో, సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమని ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని కోరారు. వైసిపి పార్టీ



అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రశాంతంగా ఉన్న ఉత్తరాంధ్రలో అలజడులు సృష్టించేందుకే పర్యటనకు వస్తున్నారని, గత ఐదేళ్ల పాలల్లో విధ్వంసం సృష్టించారని, పి పి పి కి ప్రైవేటీకరణకు తేడా తెలియకుండా వైసీపీ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని, కులాల మధ్య, మతాల మధ్య, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవాలని వైసిపి పార్టీకి చెందిన నాయకులు అనుకుంటున్నారని, అటువంటివి కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని, 17 మెడికల్ కాలేజ్ లో అందుబాటులోకి వస్తే ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ఎంత నిర్లక్ష్యం చేశాడో ఎంత ద్రోహం చేశాడో ప్రజలకు తెలిసిపోతుందని, ఈ నాటకాలు డ్రామాలు వైసీపీ పార్టీకి చెందిన వ్యక్తులు చేస్తున్నారని, పిపిపి మోడల్ అంటే ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం కాదని, వైద్య కళాశాల ఆసుపత్రి నిర్మించి 33 ఏళ్ల నిర్వహించిన తర్వాత ప్రభుత్వానికి అప్పగించి వెళ్లడమని ప్రభుత్వ ఆస్తి భద్రంగా ఉంటుందని రోగులకు ఉచిత సేవలు అందుతాయని, ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తుంటే జగన్మోహన్ రెడ్డి చెడగొట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల అప్పారావు, పీ ఏ సీ ఎస్ చైర్మన్లు రమణ, జగప్పారావు, రెడ్డి నగేష్, పోనమల్ల కొండబాబు, లాలం రాజు, పుర్రె శ్రీనివాసరావు,యాండ్ర అప్పల నాయుడు, లాలం రమణ,శివ బాపు నాయుడు, ఐటీడీపీ ఇంచార్జ్ పతివాడ చిన్నయ్య నాయుడు, రాజాన రామనాయుడు, కట్టమూరు చిత్తేశ్వరరావు, దేశం శెట్టి అప్పలనాయుడు, ఎల్లయ్య నాయుడు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడి దుర్మార్గం

**నర్సీపట్నం,అక్టోబర్ 8,(ప్రభాతవార్త**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై చెప్పుతో దాడి చేయడం అన్యాయమని దళిత గిరిజన సంఘాలు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం నర్సీపట్నం అబీద్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెల్లి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని విమర్శించారని నెపంతో సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడి చేశారని, దేశ అత్యున్నత న్యాయస్థానంలో న్యాయమూర్తి పైనే దాడి జరిగితే సామాన్యులు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. వెనకబడిన వర్గాలపై మతన్మాదుల దాడులు రోజురోజుకీ పెరుగుతున్నాయన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడి జరిగినట్లు భావిస్తున్నామని వారు అన్నారు. ఇలాంటి దాడులు జరిగితే ప్రజాస్వామ్యానికి రక్షణ ఎక్కడుంటుందని ప్రశ్నించారు. ఇటువంటి సంఘటనలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు సత్యే హరిప్రసాద్, రెల్లి హక్కుల పోరాట సమితి నాయకులు మంగళగిరి తలుపులు, భూపతిని లావరాజు, కెవిపిఎస్ నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని జానకయ్య పేట గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం ఉదయం పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు పరిశీలించారు. నేలబావులను ఈ సందర్భంగా క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే క్లోరినేషన్ చేయాలని కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలో ఎక్కడ కూడా తడి పొడి చెత్త కనిపించడానికి వీలులేదని ప్రతి ఒక్కరు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సహకరించాలని కోరారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, గ్రామ సర్పంచ్, జనసేన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కురుందాసు అప్పలరాజు, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో ముద్దాయి ప్రగాఢ గణేష్‌కి 10 ఏళ్లు కఠిన కారాగారశిక్ష.. లక్ష జరిమానా

*- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా*

**చోడవరం, అక్టోబర్ 8, (ప్రభాతవార్త**



గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడు ప్రగాఢ గణేష్ కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ..1,00,000/ జరిమానా విధిస్తూ, జరిమానా చెల్లించని పక్షంలో 2 సంవత్సరాలు 6 నెలల అదనపు సాధారణ జైలు శిక్షను కూడా విధిస్తూ చోడవరం 9వ అదనపు జిల్లా జడ్జి హరి నారాయణ బుధవారం తీర్పు వెలువరించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పత్రికా ప్రకటనలో తెలిపారు. వివరాలు పరిశీలిస్తే మాడుగుల మండలం ముకుంద పురం గ్రామానికి చెంది నప్రాగఢ గణేష్, (38,) 2015 నవంబర్ 11వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో చోడవరం అప్పటి ఎస్సై బి రమణయ్య అందిన సమాచారంతో సిబ్బందితో కలిసి చోడవరం కొత్తూరు జంక్షన్ వద్దకు వెళ్లగా అక్కడ పై ముద్దాయి తన కారు ఏపీ 05 ఏపీ 2799లో 5 గోనె బస్తాలు పెట్టి ఉండగా పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నం చేశాడు. వెంటనే అతనిని వెంబడించి పట్టుకున్నారు వారి వద్ద 100 కిలోల గంజాయి పట్టుబడింది.ఈ మేరకు చోడవరం పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 153/ 2015 నమోదు చేశారు. నిందితుడు పాడేరు చుట్టుపక్కల ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి గోనే బస్తాలు కారు లో వస్తుండగా పై నిందితుడు,పోలీసులు మధ్యవర్తుల సమక్షంలో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసులో అప్పటి ఎస్సై బి రమణయ్య దర్యాప్తు జరిపి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యు .వెంకటరావు న్యాయస్థానంలో సమర్థవంతంగా వాదనలు వినిపించగా, సాక్ష్యాధారాల ఆధారంగా న్యాయస్థానం నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ..1,00,000/ జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో 2 సంవత్సరాలు 6 నెలల అదనపు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. దీంతో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అప్పటి దర్యాప్తు అధికారి ఎస్సై బి రమణయ్యను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యు.వెంకటరావు, చోడవరం పోలీసులకు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందికి ఈ విజయానికి కృషికి అభినందనలు తెలిపారు.

## వెంకన్నపాలెంలో క్లీన్‌అండ్ గ్రీన్ కార్యక్రమం

**చోడవరం, అక్టోబర్ 8, (ప్రభాతవార్త**



చోడవరం మండలం వెంకన్నపాలెం ఎస్సిబ్బక్క షెడ్ వద్ద బుధవారం పారిశుద్ధ్య పక్షోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.షెడ్డు చుట్టూ ఉన్న తుప్పలను, దొంకలను తొలగించి క్లీన్ చేశారు. పిట్స్ లో తడి చెత్త పొడి చెత్త వేరు చేశారు. మరో పిట్స్ లో కాయగూరలు విత్తనాలు కూడా వేయడం జరిగింది. ఎంపీడీవో ఆంజనేయులు సెక్రటరీ గంగాధర్, క్లాప్ మిత్ర కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ వద్ద నిర్వహణ చేయడంతో పాటు పైపులైను ట్యాంకు ఏర్పాటు చేయడం జరిగింది.

## పారిశుద్ధ్య పనులు పరిశీలన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్. రాయవరంమండలం దార్లపూడి మేజర్ పంచాయతీలో ఎంపీడీవో మీనా కుమారి ఆధ్వర్యంలో సర్పంచ్ సుభాషిణి డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి మూర్తి తదితరులు తడిపొడి చెత్త సేకరణ,పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రతీ ఇంటికీ తిరుగుతూ తడి పొడి చెత్తలను తెలిపే కరపత్రాలను గోడలకు అంటించే కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. గృహ యజమానులు తమ ఇంటి నుంచి వస్తున్న చెత్త ను తడి పొడి చెత్త లుగా వేరుచేసి పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ ఎంపిడిఓ పిలుపు ఇచ్చారు. మన గ్రామం ఆదర్శంగా నిలిచేందుకు అందరూ సహకరించాలని సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి పేర్కొ న్నారు. ఈ గ్రామాలతోపాటు ఎంపీడీవో మీనా కుమారి గుర్రాజు పేట, తిమ్మాపురం గ్రామాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట నరసింహ మూర్తి, గ్రామ సచివాలయం సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు, వెలుగు సిబ్బంది పాల్గొని ర్యాలీ నిర్వహించారు.

## విద్యార్థిని అదృశ్యం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**
నక్కపల్లి బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏడోతరగతి చదువుతున్న విద్యార్థిని అదృశ్యమైనట్లు పోలీసులు అందిన ఫిర్యాదుమేరకు బుధవారం స్థానిక విలేకరులకు సీఐ కుమార్ స్వామి, పరివేక్షణలో ఎస్ఐ కే. సన్నిబాబు తెలిపారు. మాకవరలుపాలెం మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన ఏడో తరగతి చదువుతున్న విద్యార్థిని దసరా పండక్కి వెళ్లి మంగళవారం పాఠశాలకు వచ్చింది. రాత్రి 10:30 సమయంలో పక్కనే ఉన్న గోడదూకి బయటకు వెళ్ళిపోయింది. తోటి విద్యార్థుల ద్వారా విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు వార్డెన్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా ఇంటికి కూడా ఇంత వరకు వెళ్లలేదని తెలుపుతూ దర్యాప్తు ప్రారంభించారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్‌ను సంప్రదించగా ఆ విద్యార్థిని గోడదూకి వెళ్లినట్లు ఆ విద్యార్థులతో కలిసి మరో విద్యార్థి కూడా వెళ్లడం వలన విషయం తెలిసిందని తెలిపారు.

## హోరాహోరీగా సాగుతున్న చెడుగూడు పోటీలు పోటీలు..

**ఎలమంచిలి, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



మండలంలోని జంపపాలెం గ్రామంలో మరిడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవ సందర్భంగా జిల్లా స్థాయి చెడుగూడు పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. బుధవారం గ్రూప్ ఎ, గ్రూపు జట్ల మధ్య పోటీలు జరుగుతున్నాయి. విజేతలకు గురువారం అమ్మవారి పండుగ మహోత్సవ సందర్భంగా సాయంత్రం బహుమతి ప్రధాన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని నక్కపల్లి గ్రామ పంచా యతీలో గల జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల యందు అంతర్జాతీయ బాలికల దినోత్సవం వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముందుగా బాలికలకు సంబంధించిన పలు చట్టాలు వారి హక్కులు వివరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా బాలికలకు డిబేట్, వ్యాసరసణ పోటీలు నిర్వహించారు. బాలికలకు గుడ్ టచ్, బాడ్ టచ్, బాల్య వివాహాలు వాటి దుష్ప్రభావాలు, సోషల్ మీడియా ఎడిక్షన్, బాల్య వివాహాలు వాటి దుష్ప్రభావాలు గురించి పూర్తిస్థాయిలో వివరించారు. సోషల్ మీడియా ఎడిషన్ దాని వల్ల కలిగే నష్టాలు గురించి బాలికలు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఐసిడిస్ సిహెచ్ సత్యవతి సీడ్ ఎన్జీవో సభ్యులు, ఏఎన్ఎం ,పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు, అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



అచ్చుతాపురం నుండి అనకాపల్లి రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులతో పనులను పర్యవేక్షించారు. నాణ్యతతో కూడిన పనులను చెయ్యాలని, త్వరత గతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

## పలు విభాగాలపై ఎంపీడీవో "దెందుకూరు" సమీక్ష .!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలానికి సంబంధించిన పలు కార్యక్రమాలపై మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరం నందు ఎంపీడీవో ఇందుకూరి సీతా రామరాజు బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో అమలవుతున్న పలు కార్యక్రమాలు శానిటేషన్ విషయంలో ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉండకూడదని కోరారు. అందరు మండల స్థాయి అధికారుల తో కలిసి సమన్వయంతో పంచాయతీ కార్యదర్శులు , వీఆర్వోలు ల తో ముందుకు నడవాలని సూచించారు. ప్రధానంగా ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పైన అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని కోరారు. ఎనర్జీ ఎస్ కూలీలు విషయంలో ఈ కేవైసీ పై దృష్టి పెట్టాలని ఆదేశించారు. పలు కార్యక్రమాలకు సంబంధించి పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, ఎంఈఓ నరేష్, ఏపిఎం శ్రీనివాసరావు, ఏపీవో భాగ్యలక్ష్మీతో పంచాయతీ కార్యదర్శులు పివిపి రాజశేఖర్, మజ్జి శ్రీనివాసరావు, నర్సింగరావు, సిహెచ్ జయప్రకాష్ ఉన్నారు.

## విద్యార్థులకు పోటీలు స్పందన

**నక్కపల్లి, ప్రభాతవార్త**






కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మంగా నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమంపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు విద్యార్థి లోకాన్ని మేలుకొలుపుతున్నారు. అందుకు సంబంధించి ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో పలు ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలో వ్యాచరచన, డిబేట్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఎంపీడీవో సీతారామరాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గింపు పైన ఏవిధంగా ప్రజలకు తెలియజేయవచ్చు ఏవ వస్తువులపై జీఎస్టీ తగ్గింపు జరిగింది, అనేది వివరించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సి న అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ శ్రీదేవి, డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, అధ్యాపకులు ఉన్నారు.

## క్యాన్సర్ బాధిత కుటుంబానికి జనసేన ఆర్థిక సహాయం

**నక్కపల్లి, ప్రభాతవార్త**
మండలం లోని జానకయ్య పేట గ్రామంలో పిగ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న బాధితుడు నానాజీ కుటుంబానికి జనసేన పార్టీ ముందుకొచ్చి ఆదుకుంది. జనసేన జిల్లా సహాయ కార్యదర్శి కురుందాసు అప్పలరాజు ఆధ్వర్యంలో బుధవారం జానకయ్యపేట జనసైనికులు అందరితో కలిసి క్యాన్సర్ బాధితులకు 25000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.జనసేన పార్టీ ఎప్పుడు మీకుటుంబానికి అండగా ఉంటుందని జనసైనికులు భరోసా ఇచ్చారు. ఎటు వంటి అవసరం వచ్చిన ఆ కుటుంబానికి తోడు గా ఆదుకుంటామని మాటఇచ్చిన ధైర్యం చెప్పారు.



## యువత ఆలోచనలను నేటి సమాజంలో భాగస్వామ్యం చేసేందుకు నేను నా యువత కార్యక్రమం :ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



నేటి యువత ఆలోచనలను దేశం కోసం, సమాజ అభివృద్ధి కోసం భాగస్వామ్యం చేసేందుకు నేను నా యువత కార్యక్రమాన్ని ఈ నెల 12వ తేదీన నియోజక వర్గ రాంబిల్లి మండలం వెంకటాపురంలో జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా నేను నా యువత గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ విలేకరులతో మాట్లాడుతూ నేటి యువతను ప్రభావశీలులుగా తయారు చేసేందుకు రాష్ట్రంలోనే మొట్టమొదటిగా తను ప్రయత్నం చేస్తున్నట్లు, ఆదివారం కార్యక్రమంలో 200 మంది యువత యొక్క ఆలోచనలు, వారి అభిరుచులను తెలుసుకొని సమాజంలో ఇష్టమైన పనిని చేపట్టే విధంగా వాళ్లను ప్రోత్సహించి తరచూ వాళ్ళు కలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పడే విధంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఇలా ప్రతి నెల ఒక ఆదివారం 200 మందిని ఎంపిక చేయడం జరుగుతుందని, ఒకసారి వచ్చినవారు మరొకసారి తీసుకోవడం జరగదని, ఈ యొక్క కార్యక్రమానికి 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల మధ్య వయసు ఉన్న యువతి,యువకులు పాల్గొనవచ్చు అన్నారు. బుధవారం నుంచే ఉత్సాహవంతమైన యువకులు 7577887777 కు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలోని ప్రధాన ఉద్దేశం యువత ఆలోచనలు వారి కున్న నైపుణ్యం తో సరిహైన సలహాలను సూచనలను తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోనే కాక దేశంలోని అందరూ రాష్ట్రం వైపు చూసేలా నిర్వహిస్తామని అన్నారు. అనంతరం జనవాణి కార్యక్రమంలో పాల్గొనీ ప్రజా సమస్యలు పై వినతులను పై వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో శ్రీరామ దాసు, జనపరెడ్డి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ మోటూరు గోపీనాథ్, కూటమి నాయకులు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు,బొద్దపు శ్రీను, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు ,రాజాన నారా యణమ్మ, నూకన్నదొర, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, గంధం శివ,సతీష్, చిట్టిబాబు, ఆనంద్,ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన ఉప బీసీవెల్ఫేర్ అధికారి సుజాత

**ఎలమంచిలి, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉప బీసీ వెల్ఫేర్ అధికారిని సుజాత ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమారును మర్యాదగాపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఏఏపి చైర్మన్‌ను సత్కరించిన "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**







స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ అనిమిన రవి నాయుడు ని విజయవాడలో పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, వాలంటీర్ కమిటీ రాష్ట్ర ఇన్‌చార్జ్ బోడపాటి శివదత్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ 2010 నుండి ఇప్పటివరకు పారా వాలీ బాల్ సంఘం జరిపిన విజయవంతమైన రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలు, క్రీడా కార్యక్రమాల ప్రయాణాన్ని వివరించారు. ఆధ్యాత్మికమైన కృషితో ఎంతోమంది అర్హత గల ఆటగాళ్లను రూపొందించి, అమెరికా లోని ఇండియాలో జరగనున్న వరల్డ్‌కప్‌కు పంపిన విషయం కూడా దృష్టికి తీసుకువెళ్లారు. పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ను లో కలుపుకునే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని శివ దత్తు చైర్మన్ ని కలిసిన సందర్భంలో కోరారు. రాష్ట్ర క్రీడల అభివృద్ధిలో పారా క్రీడల ప్రాముఖ్యతను గుర్తించి, ఈ సంఘానికి ప్రోత్సాహం అందించాలనే ఆకాంక్షను ఈ సమావేశంలో పి వి ఏ ఏ పి డైరెక్టర్లు గణేష్, స్వరూప్, సంతోష్ వ్యక్తం చేశారు.

## 25వ రోజుకు చేరిన మహా శాంతియుత దీక్ష.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**
రాజయ్య పేట వద్ద ఏర్పాటు చేయబోతు న్నబల్క్ డ్రగ్ పార్క్ రద్దు చెయ్యాలి కోరుతూ



మత్స్యకారులు చేస్తున్న శాంతియుత దీక్షలు బుధ వారం నాటికి 25 రోజుకి చేరుకున్నాయి. మద్దతుగా సిపిఐ, సిపిఎం, ఏపీ మత్స్యకార సంఘాల పాల్గొని బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తే తీవ్రమైన కాలుష్యం వెదజల్లడం వల్ల మత్స్య సంపద, పచ్చని పంట పొలాలు తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. దీనివల్ల మత్స్యకారులు రైతులు తీవ్రం గా నష్టపోయి జీవన మరణ సమస్యతో బాధపడతారన్నారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బల్క్ డక్స్ పార్క్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బల్క్ డ్రగ్ పార్క్ రద్దు చేసే వరకు అనకాపల్లి జిల్లా జిల్లావ్యాప్తంగానే కాకుండా రాష్ట్రవ్యాప్త ఆందోళనకు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంల సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి.బాబ్జి ,సిపిఎం ఏపీ మత్స్యకార సంఘం నాయ కులు రాష్ట్ర అధ్యక్షులు క్రరి.చంద్ర శేఖర్, నాయకులు సత్తిబాబు, మత్స్యకార నాయకులు నానాజీ, సోమేష్, షోమీ, మహేష్, పీక్కి స్వామి, అప్పలరాజు, సూరి, తాతీలు, కాశి పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 10/8/2025 10:15 PM Page 1



## బి ఎన్ రోడ్డు గురించి పట్టించుకోండి ముఖ్యమంత్రికి విన్నవించిన జనసేన రాజు

**చోడవరం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జి పి.వి.ఎస్.ఎన్. రాజు, చోడవ్వర నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న బీమునిపట్నం-నర్సీపట్నం స్టేట్ హైవే (బి ఎన్ రోడ్) అత్యంత తీవ్ర సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి బుధవారం లిఖిత పూర్వకంగా సీఎం కార్యాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చోడవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాలను కలుపుతున్న బి ఎన్ రోడ్, మడుగుల పాడేరు ఏజెన్సీకి కూడా చేరుకునే అత్యంత కీలక రహదారన్నారు. 2018 వరకు ఈ రహదారి పరిస్థితి బాగానే ఉండేదనీ, కానీ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో సంరక్షణ లేకపోవడంతో రహదారి పూర్తిగా ధ్వంసం అయింది అన్నారు. అలాగే వడ్డాది విజయరామరాజుపేట వద్ద రెండు ప్రధాన వంతెనలు కూలిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేర్కొంటూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డిబి) ఆర్థిక సహకారంతో ఈ రహదారి నిర్మాణానికి టెండర్లు కూడా ఫైనలైజ్ చేసిందన్నారు. కానీ నిధులు విడుదల చేయకపోవడంతో కాంట్రాక్టర్ పనిని ప్రారంభించలేదన్నారు. 2024 ఎన్నికల సమయంలో మన కూటమి ప్రజలకు ఈ రహదారి వంతెనలను పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చాం. అయితే 16 నెలలు గడిచినా రోడ్లు భవనాల శాఖ ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదు" అని అన్నారు. ఇటీవలి కాలంలో వర్షాల కారణంగా విజయరామరాజు పేట వద్ద కాజ్‌వే కొట్టుకు పోయి ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ప్రతిరోజూ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా లో వార్తలు ప్రధానంగా వస్తున్నాయి. రైతులు, విద్యార్థులు, మహిళలు, వ్యాపారులు, రోజువారీ ప్రయాణికులు అందరూ ఈ రహదారి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అందువల్ల ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకుని రహదారి వంతెనల పునర్నిర్మాణం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపత్రం కాపీని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా పంపినట్లు ఆయన పేర్కొన్నారు.

## దానబోయినపాలెం శ్రీ నూకమాంభక ఆలయమునకు మైక్ సెట్ వితరణ చేసిన బలిరెడ్డి నాగేశ్వరరావు

**అగనంపూడి, ప్రభాతవార్త**



జీవీఎంసీ 85 వార్డ్ అగనంపూడి సెక్టర్ 3 దానబోయినపాలెం శ్రీ నూకమాంబిక ఆలయమునకు జీవీఎంసీ 79 వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బలిరెడ్డి నాగేశ్వరరావు మైక్ సెట్ వితరణ చేసి తిరిగి అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు దానబోయినపాలెం ఆదర్శమని అన్నారు. 2014 సంవత్సరంలో ఈ ఆలయమునకు బోరింగు విద్యుత్ మీటరు విద్యుత్ స్తంభాలు ఏపించడం జరిగిందని నూక మాంబా ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ దాన బోయినపాలెం ప్రజలు ముఖ్యంగా మహిళలు ఎంతో ఐక్యతతో మన సంస్కృతి సంప్రదాయాలకు మనుగుణంగా కోలాటాలు పారాయణం పురుషులు చెట్టు భజనలు చక్కగా నిర్వహిస్తారని, పారాయణం మహిళలకు ఈ మైక్ సెట్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామ పెద్ద ఎల్ వి రమణ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్వతా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గుదే సుశీల గజేంద్ర, గ్రామ పెద్దలు దానబాల పెద్ద సన్యాసిరావు, మెడి శెట్టి పైడియ, అమరపిన్ని అప్పారావు ,జి వి ఎస్ నారాయణ, ఎల్ అప్పలరాజు, ఎల్ సన్యాసిరావు, గ్రామ పెద్దలు మహిళలు గ్రామ పుర ప్రజలు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ద్వారా ఇంటి పన్ను చెల్లింపు

### : కార్యదర్శి పివిపి రాజశేఖర్

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు ఇకమీదట ఇంటింటికి వచ్చి ఇంటి పన్నులు వసూలు చేసే విధానానికి స్వస్తి పలికి నేరుగా ఆన్లైన్ ద్వారా ఇంటి పని చెల్లించుటకు అవకాశం కల్పించారు. ఈ మేరకు పెద్ద ఎత్తున డిపిఓ సందీప్ ఆధ్వర్యంలో ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో కే .చలపతిరావు ల ఆధ్వర్యంలో గ్రామాల్లో గ్రామ కార్యదర్శిలు సచివాలయ సిబ్బంది ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నక్కపల్లి గ్రామ పంచాయతీ ఈవో పివిపి రాజశేఖర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇంటి పన్నుకు సంబంధించిన ప్రతి ఏడాది పన్ను బకాయి ఆ గృహ యజమాని సెల్ ఫోన్ కు మెసేజ్ చేరుతుందని అందుకున్న ఆ మెసేజ్ మేరకు వారి కేటాయించిన నెంబరు ఆధారంగా ఆన్లైన్ లో ఇంటి పన్ను చెల్లించుకోవచ్చని సూచించారు. బుధవారం నక్కపల్లిలో ఆన్లైన్లో ఇంటి పన్ను వసూలు చేయడంపై అవగాహన కలుగజేశారు. ఇప్పటివరకు ఇంటి పన్ను విషయంలో పూర్తిస్థాయిలో చెల్లించకపోతే ఆ బకాయి తో సహా సంబంధిత గృహ యజమాని ఫోన్ లకు పూర్తిస్థాయి వివరాలు వస్తాయని తెలిపారు. ఈ మేరకు గ్రామ ప్రజలకు దండోరా ద్వారా తెలియజేస్తున్నారు. ఇకపై ఇంటిపన్నులు పైన తెలిపిన విధముగా రసీదులు ఆన్లైన్ సిస్టమ్ నుండి మాత్రమే అనేది తెలియజేశారు. 202526 ఈ విధమైన రసీదులు మాత్రమే చెల్లుబాటు అవుతాయి. ప్రస్తుతం ఆన్లైన్ నందు మీ ఇంటిపన్నులు కూడా వచ్చేసి ఉన్నాయని తెలిపారు. ముందులా మార్చి 31 వరకు కడదాము అనుకుంటే అపరాధ రుసుము తో సాంకేతికంగా నిలిచిపోవడం జరుగుతుందని సూచించారు . దీన్ని దృష్టిలో ఉంచుకొని మీ ఇంటి పన్నులు కట్టేవారు పంచాయతీ కార్యదర్శి వారిని గానీ లేదా చందనాడ కు నూతనంగా వచ్చిన గ్రేడ్ 5 కార్యదర్శి వారిని గానీ సంప్రదించగలరని తెలిపారు. మూడు సంవత్సరాలు బకాయిలు ఉన్న పన్నులు రద్దు అవుతాయని చెప్పారు . ఇంటి పనుల విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే ఈ ఫోన్ నెంబర్లకు 8919679137 8978401178 సంప్రదించాలని పిలుపునిచ్చారు.

## దమ్ముంటే మెడికల్ కళాశాల జీఓ చూపించి రండీ...

### - జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర

**నర్సీపట్నం,అక్టోబర్ 8,ప్రభాతవార్త**



గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో కనీసం లిఫ్ట్ బాగు చేయించలేని మీరు మెడికల్ కళాశాలను నిర్మిస్తున్నామని చెప్ప డం హాస్యాస్పదంగా ఉందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. మంగళవారం ఆయన మీడియా తో మాట్లాడారు. ప్రజలను మభ్యపెట్టేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి మాకవరపాలెం పర్యటనను వస్తున్నారన్నారు. జగన్ మాటలు నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు ఎవరు లేరన్నారు. కేంద్ర ప్రభు త్వం అనుమతులు లేకుండా నర్సీపట్నం మెడికల్ కళాశాల శంకుస్థాపన చేశారని చెప్పారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే మెడికల్ కళాశాల జీఓ కాపీ చూపించి నర్సీపట్నం అడుగు పెట్టాలని చెప్పారు. వైసీపీ పాలనతో విసుగుచెందిన ప్రజలు కేవలం 11 సీట్లు ఇచ్చి సాగనంపార న్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ 11 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. గత ఐదేళ్లలో తాండవ జలాశయ గేట్లు బాగు చేయలేదని ఎద్దేవా చేశారు. రూ.450 కోట్లతో ఎత్తిపోతల పథకం కింద శంకుస్థాపన చేస్తే ఒక ఇటుక బెట్టు అయినా పేర్చారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా చౌకబారు మాటలు మానుకోవాలని, ప్రజలను మభ్యపెట్టే చర్యలు మానుకోవాలని హితవు పలికారు.

## జిఎస్టి 2. 0 ప్రచారంలో అవగాహనా సదస్సు

**పాడేరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

ఎలక్ట్రానిక్స్, అప్లిన్సెస్ వర్తకుల సహకారంతో ఈనెల 10వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలనుండి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కాఫీ హౌస్ లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సూచనల మేరకు సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరికి జిఎస్టి 2. 0 పై అవగాహన కార్యక్రమం తో పాటు ఎలక్ట్రానిక్స్, అప్లిన్సెస్ ప్రదర్శన మరియు అమ్మకాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని పాడేరు జిల్లా ప్రజలు సద్వినియోగం చేయనుకోవాలని జిఎస్టి సహాయ కమిషనర్ అచ్చయ్య ఒక ప్రకటలో తెలిపారు.

## ఆదికర్మయోగి అభియాన్‌తో గిరిజనులు..

### - గిరిజన ప్రాంతాల అభివృద్ధి ఆదికర్మయోగి అభియాన్‌తో మారనున్న గిరిజన ప్రాంతాల రూపురేఖలు: సహాయ కలెక్టర్ కె సాహిత్

**పాడేరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త**




గ్రామాభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు. గిరిజనాభివృద్ధి లో భాగంగా ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం ద్వారా గిరిజనులు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టిందని సహాయ కలెక్టర్ సాహిత్ అన్నారు. గిరిజనాభివృద్ధికి చేపట్టే ప్రతీ కార్యక్రమ ఫలాలు చిట్టచివరి గిరిజన గ్రామంవరకు చేరాలన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన ఆశయం అని బుధవారం హుకుంపేట మండలం సంపంగి పుట్టు గ్రామంలో నిర్వహించిన ఆది కర్మయోగి అభియాన్, (ఆది సేవ కేంద్రం) గ్రామ సభలో సహాయ కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహాయ కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా గిరిజనులు అవసరాలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన రహదారులు, త్రాగునీరు, వ్యక్తిగత మరుగుదొడ్లు, విద్యుత్, వంటి మౌలిక సదుపాయాలతో పాటు గృహాలు, పరిశ్రమల స్థాపన, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు చేయూత వంటి అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక పెన్షన్లు, తదితర సంక్షేమ కార్యక్రమాలు, శాంతి, భద్రతలు వంటి అనేక అంశాలకు సంబంధించి ప్రతీ గ్రామానికి అవసరమైన అంశాలతో గ్రామాల వారీగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలతో విజన్ యాక్షన్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందన్నారు. ఆదికర్మ యోగి అభియాన్ కార్యక్రమం గిరిజనులు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఒక వరం లాంటిదని, ఈ కార్యక్రమం ద్వారా గిరిజనుల జీవితాలలో వెలుగు నిండి, గిరిజన ప్రాంతాల రూపురేఖలు మారి అభివృద్ధికి చిరునామాగా నిలుస్తాయాన్నారు.

## వెలగలపాలెంలో ఆదికర్మ యోగి గ్రామసభ

**రాజవొమ్మంగి, అక్టోబరు 8, ప్రభాతవార్త**




చెరుకుంపాలెం గ్రామ పంచాయితీ పాతవెలగలపాలెం, కొత్తవెలగలపాలెం గ్రామాల్లో బుధవారం పంచాయితీ కార్య దర్శి వరప్రసాద్ ఆధ్వ ర్యంలో ఆదికర్మ యోగి అభియాన్ కార్యక్రమం జరిగింది. మడేరు వాగుపై వంతేన కావా లని గిరిజనులు అధికారులు దృష్టికి తెచ్చారు. పంట కాల్వలు మర మ్మతులు చేయించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయితీకార్యదర్శి వరప్రసాద్,సచివాలయ సిబ్బంది,ఆశవర్కర్స్ పాల్గొన్నారు..

## పిడుగుపాటుకు గుర్రై వ్యక్తి మృతి

**చింతపల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త**



చింతపల్లి మండలంలో పిడుగుపాటుకు గుర్రై ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని గన్నవరం పంచాయతీ పరిధిలో చిన్న కొత్తపాలెంలో బుధవారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే నాతవరం మండలం మన్యపు ఉరట్ల గ్రామానికి చెందిన ముత్తా రమణ(54) గ్రామంలో వ్యవసాయంతో పాటు ఏజెన్సీలు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బుధవారం ఉదయాన్నే స్వగ్రామం నుండి బయలుదేరి చింతపల్లి మండలం గన్నవరం పంచాయతీ చిన్న కొత్తపాలెం గ్రామానికి వచ్చాడు. తిరుగు ప్రయాణంలో వర్షం పడుతుండటంతో ఒక చెట్టు క్రింద ఆగాడు. అదే సమయంలో ఆ చెట్టుపై పిడుగు పడటంతో రమణ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా వర్షాలు పడుతున్న సమయంలో చెట్ల నీడను ఆశ్రయించకూడదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## కాఫీ రైతులకు రూ8 రెండవ విడత బోనస్ చెల్లింపు

### - ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ

**పాడేరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



పాడేరు డివిజన్ పరిధిలో ఉన్నటువంటి ది విశాఖ చింతపల్లి గిరిజన కాఫీ ఉత్పత్తిదారుల పరస్పర సహకార పరపతి సంఘం (మ్యాక్స్) ఆధ్వర్యంలో కాఫీ రైతులకు 2024 25 వార్షిక సంవత్సరానికి రెండో విడత బోనస్ కిలో కాఫీకి రూ ఎనిమిది చెల్లించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమని శ్రీ పూజ తెలిపారు. బుధవారం స్థానిక ఎక్కువ పల్పింగ్ యూనిట్ను ఆమె సందర్శించారు. అనంతరం ఏపీఓ వెంకటేశ్వరరావు తో కలిసి ప్రాజెక్ట్ అధికారి మార్క్స్ కాఫీ బోర్డు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ ఏడాది కాఫీ మార్కెటింగ్ పై బోర్డ్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీ మాట్లాడుతూ గత ఏడాది డివిజన్ పరిధిలో 621 మెట్రిక్ టన్నుల కాఫీ పండ్లను సేకరించి పల్పింగ్ యూనిట్లో ప్రాసెసింగ్ చేసి పార్చ్మెంట్ కాపీని తయారు చేయడం జరిగిందన్నారు. అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా తొలి విడతలో రూ 44 ధరతో రూ 8 బోనస్ గా చెల్లించడం జరిగిందన్నారు. అదేవిధంగా రైతులకు రెండో విడతలో కూడా కిలోకి మరో 8 రూపాయలను రైతులకు బోనస్తులు చెల్లించడం జరిగిందన్నారు. అదేవిధంగా రైతులకు రెండో విడతలో కూడా కిలోపు మరో ఎనిమిది రూపాయలు రైతులకు చెల్లించడానికి మ్యాక్స్ బోర్డ్ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు ఈ నగదును నాలుగు రోజుల్లో రైతుల వ్యక్తిగత ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ది విశాఖ చింతపల్లి గిరిజన కాఫీ ఉత్పత్తిదారుల పరస్పర సహకార పరపతి సంఘం (మ్యాక్స్) అధ్యక్షునిగా జన కాని సింహాచలం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పిఓ తిరుమల శ్రీ పూజ తెలిపారు. బుధవారం ప్రాజెక్టధికారి సమక్షంలో బోర్డు నూతన కార్యవర్గాన్ని ఎన్నిక జరిగింది. అధ్యక్షునితోపాటు ఉపాధ్యక్షులుగా మర్రి వెంకటరావు, కార్యదర్శి కోశాధికారిగా మామిడి గోవిందరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కాఫీ అసిస్టెంట్ డైరెక్టర్ లకే బొంజు బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగికి రెండు త్రాగునీటి పధకాలు కావాలని పి.ఓ.కు అర్జీ

**రాజవొమ్మంగి, అక్టోబరు 8, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండల కేంద్రంతో 40 వేల లీటర్ల నీరు నిల్వ సామర్థం గల రెండు త్రాగునీటి పదకాలను మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ కనిగిరి దుర్గాప్రసాద్ రంపచోడవరం ఐ. టి. డి. ఏ ప్రాజెక్ట్ అధికారికి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. రాజవొమ్మంగి మేజర్ పంచాయతీ అని, రాజవొమ్మంగిలో సుమారు 10 వేల జనాభా ఉంటుందని అర్జీలో పేర్కొన్నారు. ప్రజలు నీటి సమస్యను పరిష్కరించడానికి సహకారం అందించాలని పి. ఓ ను దుర్గాప్రసాద్ కోరారు.

## అరకులోయలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం

**అరకు రూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



అరకులోయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం నూతన పాలకవర్గం సాధారణ సమావేశం ఎంసీఏ చైర్మన్ బోరి బోరి లక్ష్మి, వైస్ చైర్మన్ జ్ఞాన ప్రకాష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి జగ్గన్న ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో రైతుల పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కమిటీ సభ్యులు తీర్మానం చేశారు. అలాగే మార్కెట్ కమిటీ ప్రకటిత ప్రాంతంలోని వారపు సంతల్లో రైతులు అమ్మకానికి తీసుకువచ్చిన వ్యవసాయ ఉత్పత్తులు వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా తూకం మిషన్ ఏర్పాటు చేసి తూకం చేసి ఇచ్చుటకు సమావేశంలో పాలకవర్గ సభ్యులు నిర్ణయించారు. నియోజకవర్గ పరిధిలోని పెద్దబయలు,హుకుంపేట, కాశీపట్నం, అరకు సంత బయలు లో జరిగే వారపు సంతలలో రైతుల సౌకర్యార్థం తాగునీటి సదుపాయం ఏర్పాటు చేయాలని, రైతులకు సౌకర్యార్థం మార్కెట్ షెడ్లు ఏర్పాటు. చేయడానికి పాలకవర్గ సభ్యులు ప్రతిపాదన చేశారు. అదే విధంగా రైతుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని నూతన పాలకవర్గ సాధారణ కమిటీ సమావేశంలో కమిటీ సభ్యులు చర్చించుకున్నారు.

## ఐద్వా మహాసభలకు ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ క్వింటా బియ్యం విరాళం

**చింతూరు అక్టోబర్ 8 ప్రభుతావార్త**



చింతూరు మండల కేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐద్వా జిల్లా మహాసభలకు కింటాబియ్యాన్ని చింతూరుకు చెందిన జెకే చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ విరాళంగా అందజేశారు. జమాల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా సమస్యల పరిష్కారంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న 1938లో ఏర్పడిన ఐద్వా కృష్ణాజిల్లాలో స్వతంత్ర ఉద్యమంలో భాగంగా ఏర్పడిందని అప్పటినుండి స్త్రీల పట్ల జరిగే అనేక సాంఘిక దురాచారాలను ఎదుర్కోవడంలో ఐద్వా ఎప్పుడూ ముందుంటుందని వరకట్నం దురాచారాలకు బలైపోతున్న ఎంతోమంది మహిళల కు ఓదార్పుగా నిలబడి గృహహింస నిరోధిక చట్టం సాధించేందుకు పోరాడి సాధించుకున్న ఘనత, నిర్భయ చట్టం అమలు చేయుటకు అహర్నిశలు కృషిచేసిన ఐద్వా వంటి మహిళా సంఘాలు దేశానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు ఐ .పద్మ, రాములమ్మ, సాల్మన్ రాజు, చిన్నక్క, జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జిఎస్టి 2.0పై అవగాహన

**అరకు రూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త**




ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు అధ్యక్షతన కామర్స్, ఎకనామిక్స్ విభాగాల ఆధ్వర్యంలో జి ఎస్టి 2. వీ అనే అంశం మీద విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ వస్తు సేవల పన్ను విధానాన్ని మొట్ట మొదటిసారిగా భారతదేశంలో 2017 నుంచి ప్రారంభించడం జరిగింది. జీఎస్టీ అనేది ఒక పరోక్ష పన్ను అని, దీనిని ఒకే దేశం ఒకే పన్ను అనే విధానం ద్వారా అమలు చేయడం జరిగిందన్నారు. వ్యాట్ మరియు కాస్కాడింగ్ ప్రభావాన్ని తొలగించి ఒకే రకమైన పన్ను విధించడం వలన వినియోగదారులకు పన్ను భారం తగ్గి ఎక్కువ వస్తువులను కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని, పాత స్లాబ్ రేటు స్థానంలో కొత్త స్లాబులను విధించడం జరిగిందని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, ఎలక్యూషన్ మరియు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. కాగా జిఎస్టి 2. 0 పై విద్యార్థులు అవగాహన కలిగి వారి కుటుంబ సభ్యులకు, సమాజంలో వ్యక్తులకు తెలియజేసే విధంగా అవగాహన కలిగి ఇతరులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే.శశి కుమార్, కామర్స్ అధ్యాపకులు కే.బాలరాజు, జి.సంధ్య, ఎస్. అన్నపూర్ణ మరియు ఎకనామిక్స్ అధ్యాపకులు ఎన్. నాగేశ్వరరావు, డాక్టర్ కే.లక్ష్మీ జిఎస్టి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతూరులో చికెన్ రేట్లు కొండెక్కిన ఘటనపై స్పందించిన రెవెన్యూ అధికారులు

**చింతూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



చింతూరులో బాయిలర్ చికెన్ రేట్లు కొండెక్కిన ఘటనపై ప్రభాతవార్తా ప్రచురించిన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. బుధవారం చింతూరు ఆర్ఐ విగ్నేష్ ఆధ్వర్యంలో నలుగురు విఆర్వోలు చికెన్ దుకాణాలను పరిశీలించి పేపర్ రేటు ప్రకారం ఏ రోజు ధరను ఆరోజు బోర్డులు ఏర్పాటు చేసి చికెన్ విక్రయాలు చేపట్టాలని వ్యాపారులకు సూచనలు జారీ చేశారు, లేని పక్షంలో షాపులను సీజ్ చేయాల్సి వస్తుంది హెచ్చరికలు జారీ చేశారు.

## పేపర్ లెస్ గవర్నెన్స్ ఈ ఆఫీస్ ద్వారా అన్ని ఉత్తర ప్రత్యుతరాలు: జిల్లా రెవిన్యూ అధికారి కె.పద్మల

**పాడేరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



ఈ కార్యాలయం ద్వారా అన్ని ఉత్తర ప్రత్యుతరాలు జరగాలని, పేపర్ లెస్ గవర్నెన్స్ కు అందరూ సహకరించాలని జిల్లా రెవిన్యూ అధికారి కె.పద్మలత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాల్లో రోజు వారి జరిపే ప్రత్యుతరాలకు సంబంధించి పేపర్ లెస్ గవర్నెన్స్ పూర్తి స్థాయిలో అమలు పరచాలని జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా రెవెన్యూ అధికారి జిల్లా కలెక్టర్ కార్యాలయ, సబ్ కలెక్టర్, అన్ని మండల తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ ఆఫీస్ అమలు వంటి అంశాలపై శిక్షణ అందించారు. ఈ శిక్షణా తరగతులకు తహసీల్దార్ లు, హెచ్ డి టి లు, సీనియర్, జూనియర్ సహాయకులు, టైపిస్ట్ లు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## పలగరా పిఎసిఎస్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారంలో డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున



బలిజిపేట అక్టోబర్ 8 ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందంటే అది కేవలం కూటమి ప్రభుత్వం వల్లేనని విజయనగరం జిల్లా డీసీజీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. బలిజిపేట మండలం పలగర పిఎసిఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అప్పట్లో ముఖ్యమంత్రి అయిన తొలిరోజే అతి తక్కువ ఉన్న పెన్షన్ ను వేయి రూపాయలు చేశారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే 4000, 6000 పెంచడం అభినందనీయమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో పరిపాలనలో కొనసాగు తుందంటే అది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు అని అన్నారు. పిఎసిఎస్ నూతన పాలకవర్గం రైతుల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలి : ఏవో ప్రవీణ్ కుమార్

చీపురుపల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త




చీపురుపల్లి మండలంలో పంచాయతీల వారీగా గ్రామ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చయాలని డిప్యూటీ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కోరారు. జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం, ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, విజయనగరం వారి ఆదేశాల మేరకు ఈనెల 7,8 తేదీలలో చీపురుపల్లి మండలంలోని సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు రెండు రోజులు పాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. బుధవారం చీపురుపల్లి మండల పరిషత్ కార్యాల యంలో శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఏవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎంపీడీవో సురేష్ సారథలో నిర్వహించిన శిక్షణ తరగతులలో ఆర్జిఎస్ఏ కార్యాచరణ ప్రణాళిక, ఓన్ సోర్స్ రెవెన్యూ ఆర్జి 2025-26, సంవత్సరములకు సంబంధించి శిక్షణలను అందజేశారు. ఈ శిక్షణలో స్వంతఆదాయ వనరుల (ఓఎస్ఆర్) పరిచయం పన్ను, పన్నేతర ఆదాయ వనరులు శిక్షణాసామగ్రి, స్వంతఆదాయం పెంపుదుకు వ్యూహాలు, వివరించారు. పన్నువసూళ్ళ కోసం సమాజంలో వ్యక్తిగత ప్రవర్తన నియమావళిని, వివరించారు. అదేవిధంగా, గ్రామఅభివృద్ధికి స్వంత ఆదాయ వనరుల వినియోగం, వినూత్నప్రాజెక్టుల ఏర్పాటుకు నిధుల సమీకరణ మార్గాలు, గ్రామ పంచాయతీల స్థిరమైన వనరుల సృష్టి కోసం ఆదాయఅంచనా ప్రణాళిక, స్వంతఆదాయ వనరుల సృష్టికి విశ్లేషణ జరిపారు, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో ప్రాజెక్టు నిర్వహణ నైపుణ్యాల ప్రాముఖ్యత మొదలగు అంశాలపై శిక్షణాకార్యక్రమము నిర్వహించమన్నారు. ఈ శిక్షణాకార్యక్రమమునకు శిక్షకులుగా ఐ.సురేష్, యం.పి.డి.ఒ., టీ.ప్రవీణ్ కుమార్లు వ్యవహరించారు.

## రాజా కళాశాలలో సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ఆధ్వర్యంలో వారోత్సవాలు




బొబ్బిలి అక్టోబర్ 8 ప్రభాతవార్త

ప్రపంచ అంతరిక్ష వారోత్సవం 20 25 సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ఎస్టిఎస్సి సార్ ఆధ్వర్యంలో బొబ్బిలి రాజా కళా శాలలో వారోత్సవాలు ప్రారంభించారు. ఈ వారోత్సవాలు ముఖ్య అతిథిగా బొబ్బిలి ఆర్ ఎస్ఆర్ కె.రంగారావు కళాశాల ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వీరేంద్ర కుమార్ హరికృష్ణ ఎస్ డిఎస్ సార్ కంట్రోలర్ అండ్ డిప్యూట్ డైరెక్టర్ ఎస్ఎంపిసి రమేష్ బాబు ఎమ్మెల్యే ఆర్విఎస్ కే రంగారావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు కమిటీ చైర్మన్ వివరించారు. ఇది అంతరిక్ష కార్యక్రమంపై ప్రజలలో అవగాహన పెంపొందించడానికి మానవజాతి భవిష్యత్తులో చేసే పాత్రను గుర్తించడా నికి గ్లోబల్ స్థాయిలో నిర్వహించే ఉత్సవం అని తెలియజేశారు. రమేష్ బాబు మాట్లాడుతూ ప్రేరనాత్మక ప్రసంగం లివింగ్ ఇన్స్పేస్ ప్రాముఖ్యతను వివరించారు అంతరిక్ష పర్యటకం భవిష్యత్తులో సాధారణ పౌరులకు అంతరిక్ష యాత్రల అవకాశాలపై ఆయన ఆసక్తికరమైన విషయాలను విద్యార్థులకు బోధించారు . బొబ్బిలి ప్రాంతం సాంస్కృతిక చారిత్రక ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ అంతరిక్ష శాస్త్రం సాంకేతిక ప్రాముఖ్యత వివరించారు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ విజయాలలో మాజీ శాస్త్రవేత్తల కృషిని గుర్తు చేశారు ఆపరేషన్ సింధులో వైఎస్ఆర్ ఓ చేసిన సేవలను ఆయన ప్రసంగించారు. డబ్ల్యూ డబ్ల్యూ 20 25 సభ్య కార్యదర్శి ప్రదీప్ నాయక్ మాట్లాడుతూ ఆరో తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థుల కోసం అంతరిక్ష పరిశోధనలు వైయస్ఆర్వో సాధించిన విజయాలు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ వీరేంద్ర కుమార్ వివరణ ఇచ్చారు.

## యోగా 20 వసంతాల కరపత్ర ఆవిష్కరణ

గరివిడి అక్టోబర్,8 ప్రభాత వార్త



స్థానిక వాసవి నిత్య నిర్మల యోగా పీఠం 20 వసంతాల వేడుకల కరపత్రాన్ని బుధవారం నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ నెల 12న వాసవి నిత్య నిర్మల యోగా పీఠం 20 వసంతాల వేడుక వాకాడ స్వామి నాయుడు భవనంలో నిర్వహిస్తున్నట్లు యోగా గురువు అల్లం కనకేశ్వర రావు వెల్లడించారు. 12న జరిగే వార్షికోత్సవ కార్యక్రమంలో ఆరోగ్యాన్ని కాంక్షించే ఉత్సాహ వంతులందరూ పాల్గొనాలని ఆయన కోరారు. కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో యోగా పీఠం ప్రతినిధులు ఆలమూరు సత్య శ్రీనివాస్, కంది ఆనంద్,కంది రామారావు, అంబళ్ల గౌరినాయుడు, బొర్రా నానాజీ, మంగవేణి తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకతతో మా సేవలు అందజేస్తాం : ఎస్టిఓ

బొబ్బిలి అక్టోబర్ 8 ప్రభాతవార్త



పారదర్శకత్వంతో ట్రెజరీ నుంచి సేవలు అంద జేయడమే మా లక్ష్యం అని సబ్ ట్రెజరీ అధికారి పద్మనాభం తెలియజేశారు. తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఉత్తమ గవర్నెన్స్ అవార్డు స్వచ్ఛంద అవార్డు ప్రభుత్వం అందజేయడం మాకు మరింత బాధ్యత పారదర్శకత వచ్చే విధంగా పనిచేయాలని సూచిస్తున్నాయన్నారు. పెన్షనర్లు ఉపాధ్యాయులు ఉద్యోగులకు ఇచ్చే పెన్షన్ అందజేయడంలో పారదర్శకతతో లంచాలు లేని వ్యవస్థను ఈ ట్రెజరీలో చేస్తున్నందుకుగాను ప్రభుత్వం ఈ అవార్డులు బహూకరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యాలయం స్వచ్ఛత కాకుండా పనిలో ఏ విధమైన జాప్యం జరగకుండా ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెన్షనర్లకు మా సేవలు తక్షణమే అందజేస్తామని అన్నారు. సిబ్బంది కొరత ఉన్న ఇబ్బంది లేకుండా పనిచేస్తూ పనిచేస్తున్నానని అన్నారు ఏ విధమైన పెన్షనర్లకు ఇబ్బందులు ఉంటే స్వయంగా నాతో సంప్రదించాలని కింద స్థాయి సిబ్బందితో మాట్లాడి నాపై ఆరోపణలు చేయొద్దని పలికారు ఈ అవార్డులు రాడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మన జిల్లా కలెక్టర్ వారికి జిల్లా ట్రెజరీ అధికారికి నా కృతజ్ఞతలు అని తెలియజేశారు.

## కీర్తి శేషులు చిట్టూరి గాంధి మాస్టర్ సేవలు గణనీయం


రామభద్రపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



కీర్తిశేషులు చిట్టూరి గాంధీ మాస్టారు జ్ఞాపకార్థం వారి పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆరికతోట గ్రామంలో సామాజిక కార్యక్రమాలు చేయడం జరిగినది. ఆరికతోట గ్రామపంచాయతీ, చర్చి సమీపంలో సిమెంట్ కుర్చీ ఏర్పాటు చేయడం జరిగినది. అదేవిధంగా జగన్నాధపురం గ్రామం నందు పలువురికి వస్త్ర దానం చేయడం జరిగినది. చిట్టూరి గాంధీ మాస్టారు 34 సంవత్సరములు సర్వీస్‌లో సుమారుగా 25 సంవత్సరాలు ఆరికతోట గ్రామానికి సేవలు అందించారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా విద్యార్జన చేయాలి

గరివిడి అక్టోబర్,8 ప్రభాతవార్త



విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా విద్యార్జన చేయాలని జిల్లా వృత్తి, మానసిక ఆరోగ్య కౌన్సిలర్ మంజు భార్గవి అన్నారు. ఒత్తిడిని జయించి విద్యాభ్యాసం చేయాలని ఆమె ఉద్బోధించారు. గరివిడి ఉన్నత పాఠశాలలో బుధవారం ఆమె మానసిక ఒత్తిడిపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. మానసిక ఒత్తిడి ని ఏవిధంగా అధిగమించాలో వివరించారు. శారీరక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా విద్యార్జన చేయాలి

గరివిడి అక్టోబర్,8 ప్రభాతవార్త



విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా విద్యార్జన చేయాలని జిల్లా వృత్తి, మానసిక ఆరోగ్య కౌన్సిలర్ మంజు భార్గవి అన్నారు. ఒత్తిడి ని జయించి విద్యాభ్యాసం చేయాలని ఆమె ఉద్బోధించారు. గరివిడి ఉన్నత పాఠశాలలో బుధవారం ఆమె మానసిక ఒత్తిడి పై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. మానసిక ఒత్తిడి ని ఏవిధంగా అధిగమించాలో వివరించారు. శారీరక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పచ్చకామర్లతో నాలుగుకి చేరిన మృతుల సంఖ్య

### ఏజెన్సీలో వ్యాపిస్తున్న పచ్చకామర్ల ఆందోళన గిరిజనులు

కురుపాం, అక్టోబర్8 ప్రభాతవార్త.



మన్యం జిల్లా కురుపాం గురుకులంలో ఇద్దరు విద్యార్థినిలు మృతి చెందిన సంఘటన మరొక ముందే మరోక ఇద్దరు గిరిజన యువకులు గిరి సీమలలో మృతి చెందడంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. గత ఐదు రోజుల క్రితం కురుపాం గురుకుల పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినిలు కల్పన, అంజలి మృతి చెందారు. ఈ సంఘటన నుండి అధికారులు తేరక ముందే మరో ఇద్దరు గిరిజన యువకులు పచ్చకమార్లుతో మృత్యు వాత పడ్డారు. ఈ వ్యాధి ఇంకా ఎందరికిసోకుతుందోనాని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గుమ్మలక్ష్మీ పురం మండలం బాలేష్ గ్రామానికి చెందిన నిమ్మక సుమన్ మంగళవారం మృతి చెందగా, జియ్యమ్మవలస మండలం చిన్నదోడిజి గ్రామానికి చెందిన నిమ్మక ప్రశాంత్ పార్వతీపురం జిల్లా ఆస్పత్రిలో విజయనగరం ఆసుపత్రులలో చికిత్స పొంది కేజీఎచ్‌కి తరలించగా బుధవారం మృతి చెందారు.మృతుల సంఖ్య నాలుగుకి చేరగా, విశాఖపట్నం కేజీహెచ్‌లో 40 మందికి పైగా విద్యార్థులు చికిత్స పొందుతున్నారు. పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో సుమారు 80 మంది చికిత్స పొందుతున్నారు. ఇప్పటికిఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండడం తో గిరి సేమలలో పచ్చకామర్ల కలకలం రేగి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి మృతులు సంఖ్య పెరగక ముందు జాగ్రత్తలు తీసుకొని ఈ వ్యాధి సోకటానికి కారణాలు తెలుసు కొని చర్యలు చేపట్టాలని హెల్త్‌జోన్‌గా ప్రకటించాలని గిరిజన సంఘాలు గిరిజనులు,ప్రజలు కోరుతున్నారు.

## కొండగుంపాం పాఠశాల విద్యార్థినులకు బహుమతులు



నెల్లిమర్ల, అక్టోబర్ 8, ప్రభాతవార్త

వైల్డ్ లైఫ్ వీక్‌ను పురస్కరించుకొని విశాఖపట్నం ఇందిరాగాంధీ జంతుప్రదర్శన శాల అధికారులు ఉత్తరాంధ్ర స్థాయిలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ పోటీలలో మండలంలోని కొండగుంపాం ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యా ర్థులు బహుమతులు సాధించారు. చిత్రలేఖనం పోటీలో పతివాడ షర్మిలకు ద్వితీయ బహుమతి రాగా, మరో విద్యార్థిని పతివాడ మేఘన వక్తృత పోటీలలో తృతీయ బహుమతి సాధించింది. డ్రోన్లు, కెమెరా ట్రాప్‌లపై ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పాత్ర అనే అంశంపై మేఘనకు బహుమతు లభించింది. ఈ బాలికకు పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు సత్య ప్రకాష్ మార్గదర్శిగా వ్యవహరించారు. బహుమతులు సాధించిన విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## చలో మెడికల్ కాలేజీ ఏర్పాట్ల పరిశీలనలో పాల్గొన్న ఎంపీపీ గేదెల

లక్కవరపుకోట, అక్టోబర్ 8, ప్రభాతవార్త



మాజీ సీఎం వైసీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్ అనకాపల్లి జిల్లా నర్సీపట్నం లోని మెడికల్ కాలేజీ పరిశీలనలో భాగంగా గురువారం తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం రూట్ క్లియరెన్స్ ఇతర ఏర్పాట్లు పరిశీలనలో భాగంగా మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీను వాసరావు మాజీ వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబులు పాల్గొన్నారు. వీరితో పాటు ఎల్ కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎల్ కోటలో ఎంపీపీ విలేకర్లతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు చివరి ఏడాదిలోవై ఎస్ జగన్ చొరవతో ఏపీకి కేంద్రము 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీ లు మంజూరు చేస్తే వాటిని అనంతరం అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రవేట్ పరం చేసే లా చర్యలు తీసుకుంటుంది అని కొన్ని కళాశాలల నిర్మాణం లో లోపాలు ఉన్నాయని ఎందరో పేద మధ్య తరగతి విద్యార్థులను బావి డాక్టర్స్ గా తయారు చేసేందుకు అవకాశం వస్తే ఆ అవకాశంను నేటి కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేయకుండా ప్రవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నంను అడ్డుకునే ఉద్దేశ్యం తో వై ఎస్ జగన్ ఈ చలో మెడికల్ కాలేజీ కార్యక్రమం తల పెట్టారు అని ముందుగా నర్సీపట్నం నుంచి ఈ కార్యక్రమం మొదలు అవుతుంది అని ఎల్ కోట మండలం నుంచి ఈ కార్యక్రమం లోవైసీపీ నాయకులు పాల్గొనాలి అని ఎంపీపీ పిలుపు నిచ్చారు.

## గ్రామ పంచాయితీల్లో వనరులను గుర్తించి సంపదన సృష్టించాలి : ఈవో పిఆర్‌డి



పాచిపెంట, అక్టోబర్ 8, ప్రభాతవార్త

గ్రామపంచాయతీలు బలోపేతం చెందడానికి పంచాయతీలు పరిధిలో ఉన్న వనరులను గుర్తించి వాటి ద్వారా సంపదను సృష్టించవచ్చని ఈవోపీఆర్డి మల్లేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్తు అభివృద్ధి కార్యాల యం సమావేశం భవనంలో గ్రామపంచాయతీల అభివృద్ధిపై సర్పంచులు కార్యదర్శులకు డిజిటల్ అసిస్టెంట్ మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లుకు బుధవారం శిక్షణ తరగతి నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలకు ప్రభుత్వం అందజేసిన నిధులు కాకుండా గ్రామపంచాయితీలో ఉన్న వనరులను గుర్తించవలసిన బాధ్యత సిబ్బందిపై ఉందని వనరులను గుర్తించి అవి ఆ వనరులపై సంపదను సృష్టించ వచ్చని పంచాయతీలు బలోపేతానికి ఈ వనరులు ఎంతో దోహద పడతాయని ఆయన అన్నారు. ఈ శిక్షణా తరగతులకు మండలంలో గల గ్రామపంచాయతీ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

## చెట్టు పడి వ్యక్తి మృతి

కొమరాడ, అక్టోబర్ 8, ప్రభాతవార్త



కొమరాడ మండలం గుణద తీలేసు పంచాయితీ తీలేసు గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామ సమీపంలో ఉన్న కొండపై పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నడు. ప్రతిరోజు లాగే బుధవారం పువ్వల రామారావు(47) పోడుకు వెళ్లి పనులు చేస్తున్న సమయంలో రామారావుపై మామిడి చెట్టు విరిగి పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు 108 కు సమాచారం అందించి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వన్యప్రాణులను కాపాడుకోవాలి..



కొమరాడ,అక్టోబర్ 8, ప్రభాతవార్త

అంతర్జాతీయ వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగా కొమరాడ మండలం కోటిపాం జడ్పీహెచ్ స్కూల్‌లో విద్యార్థులకు పార్వతీ పురం రేంజ్ కె.మణికంఠ ఆధ్వర్యంలో డ్రాయింగ్ కాంపిటేషన్‌ను బుధవారం నిర్వ హించారు. కాంపిటేషన్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం వన్యప్రాణులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వన్యప్రాణులు రక్షించుకోకపోతే పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందన్నారు. వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిజెఐపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి : దళిత సంఘాల వినతి



చీపురుపల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త

సుప్రీంకోర్టులో బిఆర్ గవాయి సిజేఐపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బుధవారం నాడు డిమాండ్ చేశారు. చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలిపారు. ఈ దాడిని యావత్ న్యాయస్థానాల పైన జరిగిన దాడిగా పరిగణించాలి అని వారు ఖండించారు. ఇది రాజ్యాంగంపై జరిగిన కుట్రగా అనగారిన వర్గాలు ఎంతటి స్థాయిలో ఉన్నా మనుధర్మ వాదులకు ఈర్ష్ గానే ఉంటుందని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. క్షమించరాని నేరం చేసిన వారిని కఠినంగా శిక్షిస్తేనే మరో తప్పు జరగకుండా ఉంటుందని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ దళిత సంఘాల నాయకులు గంటన అప్పారావు, టీ, సంజీవి, బి, సూర్యనారాయణ రేగిడి రాము, బూర రాము, ఎందవ పోలయ్య , బోడసింగి అప్పలనాయుడు, యు.రాము దన్నాన రవి, ఎం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ ఏర్పాటు చేయరూ....!



గజపతినగరం అక్టోబర్ 8, ప్రభాతవార్త

స్థానిక జాతీయ రహదారి పక్కన గల గణేష్ టెంపుల్ వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఎం.భాస్కరరావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. నిత్యము ప్రయాణికులతో రద్దీగా ఉండే ఈ పాయింట్ వద్ద షెల్టర్ లేని కారణంగా ఎండకి, వర్షానికి తడుస్తూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం భారీ వర్షానికి ప్రయాణికులు తడుస్తూ బస్సులు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఈ పరిస్థితినితాను ప్రత్యక్షంగా చూసి బస్ షెల్టర్ కోసం విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీవో ఈ విజ్ఞప్తిని పరిశీలనగా తీసుకొని, బస్సు షెల్టర్ మంజూరు చేయాలని కోరారు.

## పంట కొత్త ప్రయోగాలపై సిబ్బందికి శిక్షణ




లక్కవరపుకోట, అక్టోబర్ 8,ప్రభాతవార్త

పంట కొత్త ప్రయోగాలపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమా లు నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ ఏఓ డాక్టర్ హరి కృష్ణ తెలిపారు. రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ సిబ్బందికి పంట కోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం ఎల్ కోట ఆర్‌బి కె కేంద్రంలో బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రస్తుత పంట కాలంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ఇన్సూరెన్స్ పథకం అమలు చేయుటకు ప్రధానమైన పద్ధతి పంట కోత ప్రయోగాలు ఈ పంట కోత ప్రయోగాలు ఏ విధంగా చేయాలనే విషయంప అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ కృష్ణ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగినది. వీటిలో ఎటువంటి తప్పిదాలు లేకుండా పంట కోత ప్రయోగాలు చేసి దిగుబడిని అంచనా వేయుటలో ప్రధాన భూమిక వహించాలని కోరడమైనది. దీని వలన మండలంలో ఎంత భూమి సాగు చేస్తే ఎంత దిగుబడి వచ్చింది అలాగే జిల్లాలో ఇలా రాష్ట్ర ములోని పంట దిగుబడి ఎంత జనాభా నిష్పత్తిలో ఈ పంట ఎంత మందికి సరి పోతుంది చాలక పోతే ఎంత ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవాలి అనే నిర్దిష్ట అంచనా ప్రభుత్వంకి పంట కోత ప్రయోగం ద్వారా వస్తుంది అని అయన తెలిపారు. ముఖ్య అతిథిగా ఏడిఏ పాల్గొని పలు విషయాలు మాట్లాడారు ఆగష్టు 31 లోపు ఇన్సూరెన్స్ చేసుకున్న ప్రతి ఒక్కరికి పంట నష్టం జరిగితే ప్రభుత్వం ఈ పంట కోత ప్రయోగం ఆధారంగా నష్ట పరిహారం లెక్కించి అందిస్తుంది అని ఏడిఏ తెలిపారు. ఈ పంట కాలానికి సంబంధించిన పంట నమోదు కార్యక్రమం కూడా ప్రతి ల్యాండ్ పార్సెల్స్ ను కవర్ చేస్తూ శతశాతం పంట నమోదు పూర్తి చేయాలని సూచనలు చేయడం జరిగింది. హార్టీ కల్చర్ అధికారిని ఆర్‌బి కె సిబ్బంది పాల్గొన్నారు.

## సిజేఐ పై దాడిని ఖండించిన ఐయుకేయఫ్

రామభద్రపురం,అక్టోబర్ 8,ప్రభాతవార్త

భారతదేశ చరిత్రను వక్రీకరించే విధంగా మతతత్వవాదులు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడాన్ని ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం ఫౌండేషన్ ఏపి అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు తీవ్రంగా ఖండిస్తూ ఈ మతోన్మాదుల దాడులను ఎదుర్కొని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా అందరూ పని చేయాలని, ముఖ్యంగా యువత,స్వచ్ఛంధ సంస్థలు ఇలాంటి చర్యలను వ్యతిరేకించాలని కోరారు.దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని,ఏ న్యాయస్థానంలో కూడా న్యాయవాదిగా లేకుండా చేయాలని ఆయన కోరారు.అత్యున్నత న్యాయస్థానాన్ని గౌరవించడం దేశ పౌరుల భాధ్యతని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా దేశ గౌరవాన్ని కాపాడుకోవడం ఎంతో అవుసరమని తెలిపారు.

## పంచాయితీలు అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం




దత్తిరాజేరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త

పంచాయితీలో ఉన్న వనరులను గుర్తించి వాటి ద్వారా సంపద సృష్టించి పంచాయతీలును అభివృద్ధి చేసుకోవచ్చు ఎంపీడీవో వై.వి.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో గ్రామ పంచాయతీ అభివృద్ధిపై సర్పంచులకు కార్యదర్శు లకు డిజిటల్ అసిస్టెంట్లకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు బుధవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. గ్రామ పంచాయతీలో ప్రభుత్వ అందజేసిన నిధులు కాకుండా గ్రామపంచాయతీలో ఉన్న వనరులను గుర్తించ వలసిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు 2025 26 సంవత్సరంనకు సంబంధించి శిక్షన్ అందజేశారు శిక్షణా తరగతుల రిసోర్స్ పర్సన్ శివరామకృష్ణ ఎంసిఓ గోవింద్ సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.



## అధిక అప్పులు ... జీవితంపై విరక్తి ... ఆత్మహత్య ...!

### ఫారెస్ట్ బీట్ అధికారి ముద్దాడ శ్రీకాంత్ మృతి

సాలూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త

సాలూరు రేంజ్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ బీట్ అధికారి ముద్దాడ శ్రీకాంత్ (43) గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. బుధవారం టౌన్ సీఐ అప్పలనాయుడు తెలియజేసిన వివరాల ప్రకారం పట్టణ బంగారమ్మ కాలనీలో నివాసం ఉంటున్న ఇంట్లో గడ్డిమందు తాగిన తరువాత ఉద్యోగం నిమిత్తం (మానపురం పోలీస్ స్టేషన్) పరిధిలో ఉన్న గుడివాడ గ్రామానికి శ్రీకాంత్ వెళ్లేడన్నారు. అక్కడ నీరసంగా ఉండడంతో కుటుంబ సభ్యులకు సమాచారం తెలియజేయగా గజపతినగరం హాస్పిటల్లో వైద్యులు ప్రథమచికిత్స అందించారన్నారు.అలాగే సీరియస్‌గా ఉండడంతో విజయనగరం మహారాజ్ ఆసుపత్రికి ప్రిఫర్ చేయగ చికిత్స పొందుతు మృతి చెందాడని తెలిపారు. మృతుడి భార్య జ్యోతి కంప్లైంట్ చేయగా అధిక అప్పులు చేసి ఆర్థిక సమస్యలతో జీవితం మీద విరక్తితో శ్రీకాంత్ ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలియజేశారు.


## శాలిహుండం సందర్శనలో గోవా రాష్ట్ర గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు

శ్రీకాకుళం, అక్టోబరు 8, ప్రభాతవార్త



శాలిహుండం బుద్ధిస్టు మాన్యుమెంటును గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు సందర్శించారు. బుధవారం శ్రీ కూర్మనాథ స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం జరిగింది. అనంతరం ఆయన శాలిహుండం వెళ్ళారు. అక్కడ ఉన్న గైడ్ బుద్ధిస్టు మాన్యుమెంటుకు సంబంధించిన వివరాలను ఆయనతో పాటు విజయనగరం శాసన సభ్యురాలు పూసపాటి అతిథి, ఆర్డీఓ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

# 'మాస్ జాతర' నుంచి మూడవ గీతం విడుదల



**'మాస్ జాతర'** చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన 'తు మేరా లవర్', 'ఓలే ఓలే' గీతాలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకొని, సామాజిక మాధ్యమాల్లో ఉర్రూతలూగించాయి. తాజాగా చిత్ర బృందం, మూడవ గీతంగా 'హుడియో హుడియో' అనే సరికొత్త మెలోడీని ప్రేక్షకులకు అందించింది. మాస్ మరియు మెలోడీని అందంగా మిళితం చేసిన ఈ మనోహరమైన ట్యూన్, అందరినీ కట్టిపడేస్తోంది. ఈ గీతం సినిమా మరియు ఆల్బమ్ రెండింటికీ సరైన భావోద్వేగ లయను తాకుతుంది.

రెండు ఉత్సాహభరితమైన పాటలతో అందరినీ కాలు కదిపేలా చేసిన తర్వాత, ఇప్పుడు శ్రోతల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకునే ఓ మంచి మెలోడీతో వచ్చారు. మునుపటి మాస్ మహారాజా రవితేజను తిరిగి తీసుకొని వస్తున్నట్టుగా మాస్‌క్లాస్ కలిసిన ఆరా ఇందులో కనిపిస్తోంది. ఇక శ్రీలీల మరోసారి తెరపై వెలుగులు వెదజల్లారు. రవితేజ, శ్రీలీల ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ, ఈ అందమైన గీతానికి మరింత అందాన్ని తీసుకొని వచ్చింది. 'హుడియో హుడియో' గీతాన్ని సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో శ్రావ్యంగా మరియు హుషారుగా ఉండేలా తనదైన శైలిలో అద్భుతంగా స్వరపరిచారు. మాస్ చిత్రానికి తగ్గట్టుగా ఓ సరికొత్త మెలోడీని అందించారు. ఈ సంగీత మాయాజాలానికి తోడు, సంగీత సంచలనం హేషమ్ అబ్దుల్ వహాబ్ తన మనోహరమైన స్వరంతో భీమ్స్‌తో కలిసి ఈ గీతాన్ని ఆలపించారు.

ఇది ఒక చిరస్మరణీయ సంగీత అనుభవాన్ని సృష్టించింది. దేవ్ రచించిన సాహిత్యం ఉల్లాసంగా, ఆకర్షణీయంగా ఉండి, శ్రావ్యమైన మాధుర్యంతో చుట్టబడి, పాట యొక్క మంచి అనుభూతిని సంపూర్ణంగా సంగ్రహిస్తుంది. తెలుగులో ఎన్నో విజయవంతమైన చిత్రాలకు రచయితగా పనిచేసిన భాను భోగవరపు, 'మాస్ జాతర' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. చిత్ర ప్రకటన వచ్చినప్పటి నుండి 'మాస్ జాతర'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, రెండు పాటలకు విశేష స్పందన లభించింది. తాజాగా విడుదలైన మూడవ గీతం 'హుడియో హుడియో' సినిమా పట్ల ఆసక్తిని మరింత పెంచుతోంది. ప్రేక్షకులకు పూర్తి స్థాయి మాస్ విందుని అందించడానికి అక్టోబర్ 31న 'మాస్ జాతర' చిత్రం థియేటర్లలో అడుగుపెట్టనుంది.

# 'అరి' ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుంది

## డైరెక్టర్ జయశంకర్



**ఆర్వీ సినిమాస్** పతాకంపై రామిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి (ఆర్వి రెడ్డి ) సమర్పణలో శ్రీనివాస్ రామిరెడ్డి, డి. శేషురెడ్డి మారంరెడ్డి, డా. తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, బీరం సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా 'అరి'. లింగ గుణపనేని కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'పేపర్ బాయ్' చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. 'అరి' సినిమా ఏషియన్ సురేష్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ నెల 10వ తేదీన వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో ఈ సినిమా హైలైట్స్ తెలిపారు డైరెక్టర్ జయశంకర్.

సినిమాల మీద ప్యాషన్‌తో మంచి ఉద్యోగం వదులుకుని ఇండస్ట్రీకి వచ్చాను. 2014లో టాలీవుడ్ లో అడుగుపెట్టి నాలుగేళ్లకు 2018లో 'పేపర్ బాయ్' మూవీతో దర్శకుడిని అయ్యాను. తక్కువ టైమ్‌లోనే దర్శకుడివి అయ్యావు అన్నారు. నా మొదటి సినిమా తర్వాత పెద్ద సంస్థల నుంచి ఆఫర్స్ వచ్చాయి. అయితే కోవిడ్, ఇతర పరిస్థితుల వల్ల ఆ ప్రాజెక్ట్స్ మెటీరియలైజ్ కాలేదు. అప్పుడు బయటకు వచ్చి 2021లో 'అరి' మూవీకి వర్క్ చేయడం ప్రారంభించాను. నాకు చిన్నప్పటి నుంచి పురాణాలు, ఇతిహాసాలు అంటే ఆసక్తి. వాటి గురించి తెలుసుకుని, అవగాహన పెంచుకున్నాను. మన పురణాల్లో అరిషడ్వర్గాలను జయించాలి అని చెప్పారే తప్ప ఎక్కడా వాటిని ఎలా జయించాలో చెప్పలేదు. 2016లో ఈ స్టోరీ ఐడియా వచ్చింది. హిమాలయాలకు వెళ్లి కొందరు యోగులను కలిసి అరిషడ్వర్గాల గురించి సినిమా చేయాలనే ఆలోచనను తెలిపాను. వారు మంచి ప్రయత్నమని చెప్పి అనేక విషయాలు వెల్లడించారు. అరిషడ్వర్గాలను జయించేందుకు వారి ద్వారా మార్గాలు, సూచనలు తెలుసుకున్నాను. వాటి ఆధారంగానే ఈ 'అరి' చిత్రాన్ని రూపొందించాను. ఇలాంటి కథల్ని పూర్తిగా సందేశాత్మకంగా కాకుండా ఎంటర్ టైనింగ్‌గా చెప్పాలి. ఆ ప్రయత్నంలో సఫలమయ్యాననే అనుకుంటున్నా. వైవా హర్ష కామెడీ బాగా నవ్విస్తుంది. 'అరి' లాంటి మూవీని స్టార్స్ కూడా చేయొచ్చు. అయితే పాత్రల కంటే వారి స్టార్ డమ్ రిఫ్లెక్ట్ అవుతుందని పాత్రలకు సరిపోయేలా సాయి కుమార్, అనసూయ, వైవా హర్ష ..ఇలాంటి వారిని తీసుకున్నాను. ఆరు ప్రధాన పాత్రల్లో నటించిన నటీనటుల పర్ ఫార్మెన్స్ హైలైట్‌గా నిలుస్తుంది. ఈ పాత్రలన్నీ మీకు బాగా గుర్తుండిపోతాయి. సందేశం ఇవ్వాలని ఈ మూవీ రూపొందించలేదు. నాకు ఉపేంద్ర గారి మూవీస్ బాగా ఇష్టం. ఆయన సినిమాలు కమర్షియల్‌గా ఉంటూనే ఒక మెసేజ్ ఉంటుంది. ఉపేంద్ర మూవీ చూసినప్పుడు అలా ఒక సినిమా తెరకెక్కించాలనే ఆలోచన కలిగింది. 'అరి' కథ చెప్పినప్పుడు మా మూవీలో నటించిన ఆర్టిస్టులంతా హ్యాపీగా ఫీలయ్యారు. ఇలాంటి సబ్జెక్ట్ తో మూవీ రాలేదని అన్నారు. మా 'అరి' మూవీలో వీఎఫ్ఎక్స్ ఆకర్షణగా నిలుస్తాయి. మాకున్న బడ్జెట్‌లో క్వాలిటీ విజువల్ ఎఫెక్టులు చేశాం. అలాగే ఎఐ టెక్నాలజీని కూడా ఉపయోగించాం. సినిమాలో రెండు సాంగ్స్ ఉంటాయి. ఆ సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. మనిషి కోరికలన్నీ ఒకదానితో మరొకటి ముడిపడే ఉంటాయి. మనం కోరుకున్నది దక్కినప్పుడు అహం ఏర్పడుతుంది, అదే పక్కవారికి దక్కితే అసూయ కలుగుతుంది. అరిషడ్వర్గాలు అనే సబ్జెక్ట్ సాధారణ ప్రేక్షకులకు కూడా సులువుగా అర్థమయ్యే విధంగా అరి సినిమాను రూపొందించాను. ఈ కారణం వల్లే చిత్రీకరణ ఆలస్యమైంది. వీలైనంత సింపుల్ గా ఈ సబ్జెక్ట్ ను తెరకెక్కించాం. సెన్సార్ వాళ్లు సినిమా చూసి అప్రిషియేట్ చేశారు. హార్ట్ టచింగ్‌గా మూవీ రూపొందించారని ప్రశంసించారు. మా సినిమాకు మంచి ఓపెనింగ్స్ వస్తాయని ఆశిస్తున్నా. ఎందుకంటే మంచి సినిమాలను ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు.

వెంకయ్య నాయుడు, మల్లాది, యండమూరి లాంటి వాళ్లు మా సినిమాను చూసి అభినందించారు. వెంకయ్య నాయుడు గారు 'అరి' సినిమా చూసి మోడరన్ భగవద్గీతలా ఉంది అన్నారు. పురణాలు, ఇతిహాసాలు చదవని యువత ఈ సినిమా చూస్తే వాటిలోని సారం తెలుస్తుంది అన్నారు. ఆయన మాటల్ని గొప్ప ప్రశంసగా తీసుకున్నాం. అశ్వనీదత్ గారు కూడా మా మూవీ చూసి అభినందించారు. మా మూవీని హిందీలో ఒక పెద్ద హీరో, కన్నడలో ఒక స్టార్ చూశారు. వారికి బాగా నచ్చింది. అన్నీ కుదిరితే వారితో ఆయా భాషల్లో 'అరి' రీమేక్ చేస్తా. 'అరి' లాంటి మూవీ చేయాలంటే నిర్మాతలకు అభిరుచితో పాటు ధైర్యం ఉండాలి. అలాంటి ప్రొడ్యూసర్స్ నాకు దొరకడం సంతోషంగా ఉంది. ఇది రెగ్యులర్ మూవీ కాదు, రిజల్ట్ ఎలా ఉంటుందో తెలియదు. షూటింగ్‌లో కొంత బడ్జెట్ పెరిగింది. అయినా ఇప్పటికీ వారు సపోర్ట్ చేస్తూనే వస్తున్నారు. ఏ సినిమా కూడా ప్రేక్షకులందరికీ యునానమస్‌గా నచ్చదు. మన దేశంలో పబ్బులకు వెళ్లేవాళ్లు ఎంతమంది ఉన్నారో, గుడికి వెళ్లేవారు కూడా అంతకంటే ఎక్కువే ఉన్నారు. అలా స్పిరిచువల్ ఆలోచనలు ఉన్నవారు మా సినిమాను చూసినా చాలు అనుకుంటున్నాం. 'అరి' సినిమా యూత్ ఆడియెన్స్‌కు కూడా బాగా కనెక్ట్ అవుతుంది. ప్రీ క్లైమాక్స్ వరకు మా మూవీ ఏం జరుగుతుంది నెక్స్ట్ అనే క్యూరియాసిటీ క్రియేట్ చేస్తుంది. క్లైమాక్స్ 20 నిమిషాలు మాత్రం ఎక్సలెంట్‌గా అనిపిస్తుంది. తమకు కావాల్సినది దక్కించుకునేందుకు కొందరు వ్యక్తులు ఏం చేశారు అనేది ఈ చిత్ర నేపథ్యం. జాక్వెలిన్ ఫెర్నాండేజ్‌తో ఓ సినిమా చేయబోతున్నా. డిసెంబర్ నుంచి ఆ మూవీ షూటింగ్ కు వెళ్తున్నాం అన్నారు

# 'మటన్ సూప్' చిత్రం పెద్ద విజయం సాధించాలి: డైరెక్టర్ వశిష్ట



**డిఫరెంట్ కథా,** కథనాలతో రామకృష్ణ వట్టికూటి సమర్పణలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు బ్యానర్లపై రమణ్, వర్షా విశ్వనాథ్ హీరో హీరోయిన్లుగా రామచంద్ర వట్టికూటి తెరకెక్కించిన చిత్రం 'మటన్ సూప్'. 'విట్‌నెస్ ది రియల్ క్రైమ్' ట్యాగ్ లైన్. మల్లిఖార్జున ఎలికా (గోపాల్), రామకృష్ణ సనపల, అరుణ్ చంద్ర వట్టికూటి సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 10న థియేటర్లోకి రాబోతోంది. ఈక్రమంలో మంగళవారం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెన్సేషనల్ డైరెక్టర్ వశిష్ట ముఖ్య అతిథిగా విచ్చేసి ట్రైలర్‌ను లాంచ్ చేశారు. అనంతరం నిర్వహించిన ఈవెంట్‌లో.. డైరెక్టర్ వశిష్ట మాట్లాడుతూ.. 'మటన్ సూప్' టైటిల్ చాలా బాగుంది. ట్రైలర్ బాగుంది. ట్రైలర్ ఎంత బాగుందో.. సినిమా కూడా అంత పెద్ద సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్' అని అన్నారు. రామచంద్ర వట్టికూటి మాట్లాడుతూ.. మా కోసం వచ్చిన విశిష్ట అతిథి వశిష్ట గారికి థాంక్స్. 'మటన్ సూప్'ను ఎంతో ఇష్టపడి తీశాం. అక్టోబర్ 10న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయండి అని అన్నారు. హీరో రమణ్ మాట్లాడుతూ..'మటన్ సూప్'ని రామచంద్ర అద్భుతంగా తీశారు. ప్రతీ ఒక్కరూ ప్రాణం పెట్టి సినిమా కోసం పని చేశారు. నిర్మాతలు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. అక్టోబర్ 10న మా సినిమాను చూడండి అన్నారు. నిర్మాత మల్లిఖార్జున ఎలికా మాట్లాడుతూ.. 'మటన్ సూప్' సినిమాకు టీం ఎంతో సహకరించింది. జెమినీ సురేష్‌గారు మాకు ఇచ్చిన సపోర్ట్ ఎప్పటికీ మర్చిపోలేం. వెంకీ వీణా ఇచ్చిన మ్యూజిక్ అద్భుతం. 'మటన్ సూప్' టైటిల్ వద్దని మొదట్లో చెప్పాను. కానీ కథ విన్న తరువాత ఆ టైటిల్ అయితేనే పర్ఫెక్ట్ అని తెలిసింది. అక్టోబర్ 10న మా చిత్రం ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. రామచంద్ర ఈ సినిమాను ఎంతో గొప్పగా చిత్రీకరించారు. మా మూవీని ఆడియెన్స్ చూసి సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పర్వతనేని రాంబాబు మాట్లాడుతూ.. 'మటన్ సూప్' సినిమాను నేను చూశాను. చాలా అద్భుతంగా ఉంది. ఈ చిత్రం అందరికీ నచ్చుతుంది అని అన్నారు. నిర్మాత రామకృష్ణ సనపల మాట్లాడుతూ.. ..మా 'మటన్ సూప్' టైటిల్ చూసి నాకు చాలా ఆశ్చర్యమేసింది. కానీ ఈ మూవీకి, ఈ కథకు ఆ టైటిల్ కరెక్ట్‌గా సెట్ అవుతుంది. మన చుట్టూ జరిగే కథల్నే ఈ సినిమాలో రామచంద్ర అద్భుతంగా చూపించారు. ఈ మూవీ ప్రతీ ఒక్కరికీ నచ్చుతుంది. ఈ మూవీలో స్క్రీన్ ప్లే అద్భుతంగా ఉంటుంది. ఈ మూవీ పెద్ద సక్సెస్ అవుతుందని నమ్మకంగా చెబుతున్నాను అని అన్నారు. నటుడు జెమినీ సురేష్ మాట్లాడుతూ.. 'మటన్ సూప్'టైటిల్ విచిత్రంగా, బాగుందని అనిల్ రావిపూడి గారు మెచ్చుకున్నారు. ఈ మూవీ కూడా చాలా చిత్రంగాఉంటుంది. మా చిత్రాన్ని అందరూ చూసి సపోర్ట్ చేయండి అన్నారు.



# 'శ్రీ చిదంబరం' పెద్ద హిట్ అవ్వాలి

## టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సత్యదేవ్

**శ్రీమతి చింతా వరలక్ష్మీ** సమర్పణలో శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ మీద చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణా రెడ్డి నిర్మాతలుగా చింతా రాజశేఖర్ రెడ్డి సహ నిర్మాతగా వినయ్ రత్నం తెరకెక్కించిన చిత్రం 'శ్రీ చిదంబరం'. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన ఈ చిత్రం నుంచి టీజర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి హీరో సత్యదేవ్, దర్శకులు వశిష్ట, వెంకటేష్ మహా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ టీజర్‌ను గమనిస్తే.. ఓ అందమైన ప్రేమ కథా, వింటేజ్ విలేజ్ డ్రామాను ఎంతో అందంగా చూపించబోతోన్నట్టుగా కనిపిస్తోంది. 'శ్రీ చిదంబరం' కథను నాకు ముందు చెప్పారు. వినయ్ రత్నం మంచి కథను అద్భుతంగా చూపించారు. వంశీ తుమ్మల అద్భుతంగా నటించారు. సంధ్య ఎంతో సహజంగా కనిపిస్తున్నారు.ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు. దర్శకుడు వశిష్ట మాట్లాడుతూ..శ్రీ చిదంబరం టీజర్ చాలా బాగుంది. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని, టీంకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు.వెంకటేష్ మహా మాట్లాడుతూ.. 'ఈ మూవీని నేను దాదాపు పూర్తిగా చూశాను. హీరో వంశీ చక్కగా నటించారు. సంధ్య అయితే ఎంతో సహజంగా నటించారు. ఈ చిత్రం మంచి విజయాన్ని సాధిస్తుందని నాకు నమ్మకం ఉంది అన్నారు. నిర్మాత గోపాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ.. 'శ్రీ చిదంబరం' కథను వినయ్ చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. గ్లామర్ కంటే గ్రామర్‌కే ఇంపార్టెన్స్ ఇచ్చి కొత్త ఆర్టిస్టులతో సినిమాను తీశాం.ఈ మూవీని మీడియానే ముందుకు తీసుకు వెళ్లాలి అని అన్నారు. హీరో వంశీ తుమ్మల మాట్లాడుతూ.. 'వినయ్‌తో నా జర్నీ స్కూల్ నుంచే స్టార్ట్ అయింది. మా ఇద్దరికీ కూడా సినిమాల్లోకి రావాలనే కల ఉండేది. మా టీజర్ అందరికీనచ్చి ఉంటుందని భావిస్తున్నాను. సినిమా అందరికీ నచ్చుతుందని, పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాను అన్నారు. దర్శకుడు వినయ్ రత్నం మాట్లాడుతూ.. 'రెండేళ్లు నేను ఈ కథను పట్టుకుని అన్ని ప్రొడక్షన్ కంపెనీల చుట్టూ తిరిగాను. అప్పుడు వినీషాగారి వద్దకు మాకథవెళ్లింది. గోపాలకృష్ణ రెడ్డిగారు మాకు అండగా నిలిచారు అన్నారు.

# 'ప్రెడేటర్: బ్యాడ్‌ల్యాండ్స్' ఫైనల్ ట్రైలర్ విడుదల




**ఎంతో ఆసక్తిగా** ఎదురుచూస్తున్న యాక్షన్ అడ్వెంచర్ చిత్రం 'ప్రెడేటర్: బ్యాడ్‌ల్యాండ్స్' ఫైనల్ ట్రైలర్‌ను అధికారికంగా విడుదల చేసింది. డైరెక్టర్ డాన్ ట్రాచ్టెన్‌బర్గ్ ఈ ఐకానిక్ ఫ్రాంచైజీకి కొత్త బోల్డ్ విజన్‌ను అందిస్తున్నారు. ట్రైలర్‌లో ఎక్స్‌ప్లోసివ్ సెట్ పీసెస్, అనూహ్యమైన అలయన్సెస్, ప్రెడేటర్ వర్సెస్ ప్రెడేటర్ బ్యాటిల్స్ లాంటివి ప్రేక్షకులు ఇంతకు ముందు చూడని విధంగా టీజ్ చేస్తున్నాయి. భవిష్యత్తులో 'మోస్ట్ డేంజరస్ ప్లానెట్' పై సెట్ చేయబడిన ఈ చిత్రంలో తన క్లాన్ నుంచి బహిష్కరించబడిన యంగ్ ప్రెడేటర్ (ఘుస్టర్‌కోలోమాటంగి)కు, హాఫ్ డిస్ట్రాయ్డ్ ఆండ్రాయిడ్ థియా (ఫానింగ్)తో అనూహ్యమైన అలయన్స్ ఏర్పడుతుంది. వీరిద్దరూ కలిసి అల్టిమేట్ అడ్వర్సరీని వెతుకుతూ ప్రమాదకరమైన జర్నీకి బయలుదేరుతారు. డెడ్లీ న్యూ క్రీచర్స్, రైవల్ ప్రెడేటర్స్‌తో తమ బలం, లాయల్టీ, సర్వైవల్‌ను పరీక్షించుకుంటారు. డాన్ ట్రాచ్టెన్‌బర్గ్ డైరెక్షన్‌లో రూపొందిన ఈ చిత్రం, జిమ్ థామస్, జాన్ థామస్ సృష్టించిన క్యారెక్టర్ల ఆధారంగా తీర్చిదిద్దబడింది. జాన్ డేవిస్, డాన్ ట్రాచ్టెన్‌బర్గ్, మార్క్ టోబెరాఫ్, బెన్ రోజెన్‌బ్లాట్, బ్రెంట్ ఓఖికానర్ నిర్మాతలు.

# 'డ్యూడ్' అందరూ రిలేట్ చేసుకునేలా ఉంటుంది

## హీరో ప్రదీప్ రంగనాథన్



**వరుస బ్లాక్‌బస్టర్** విజయాలతో దూసుకుపోతున్న యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ పాన్ ఇండియా మూవీ 'డ్యూడ్'తో అలరించడానికి రెడీ అవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. 'ప్రేమలు' అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. 'డ్యూడ్' అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా తిరుపతిలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్‌మీట్‌లో హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ.. 'డ్యూడ్' కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. చాలా రిలేటబుల్ క్యారెక్టర్. మైత్రి మూవీ మేకర్స్‌తో కలిసి పని చేయడం హ్యాపీగా ప్రౌడ్‌గా ఉంది. డైరెక్టర్ గారు ఈ కథ చెప్తున్నప్పుడే తనలోని కాన్ఫిడెన్స్ కన్విక్షన్ చాలా నచ్చింది. తిరుపతి నుంచి ప్రమోషన్స్ స్టార్ట్ చేయడం అనేది ఒక ఆశీర్వాదంగా భావిస్తున్నాను. తిరుపతిలో ఒక పాజిటివ్ వైబ్ ఉంటుంది. సినిమా మీద చాలామంది జీవితాలు ఆధారపడి ఉంటాయి. దయచేసి పైరసీని ఎవరూ కూడా ఎంకరేజ్ చేయకూడదని కోరుకుంటు న్నాను. డ్యూడ్ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. అందరూ థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను అన్నారు.

# 'గత వైభవ' డిఫరెంట్ మూవీ

## సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో హీరో ఎస్ఎస్ దుష్యంత్



**ఎస్ఎస్ దుశ్యంత్,** అశికా రంగనాథ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఎపిక్ ఫాంటసీ డ్రామా 'గత వైభవ'. సింపుల్ సుని దర్శకత్వంలో సర్వెగర సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ బ్యానర్స్‌పై దీపక్ తిమ్మప్ప, సుని నిర్మిస్తున్నారు. ఈ సినిమా టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. నవంబర్ 14న ఈ చిత్రం విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా నుంచి వర్ణమాల సాంగ్‌ని లాంచ్ చేశారు.సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో హీరో దుశ్యంత్ మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు అంటే నాకు చాలా ఇష్టం. ఈ సినిమాతో మీ అందరికి ముందుకు రావడం చాలా సంతోషంగా ఉంది. డైరెక్టర్ సుని గారితో వర్క్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన కన్నడలో చాలా విజయవంతమైన సినిమాలు అందించారు. గత వైభవ అద్భుతమైన స్క్రిప్టు. హిస్టరీ మైథాలజీ సనాతన ధర్మ ఎలిమెంట్స్ అన్నీ అద్భుతంగా కుదిరిన స్క్రిప్ట్ ఇది.ఆశిక రంగనాథన్ తన కెరీర్‌లో బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఈ సినిమాల్లో చేశారు. శాండీ గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఆయన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో సినిమా నేను నెక్స్ట్ లెవెల్ తీసుకువచ్చారు. ఇది చాలా పెద్ద ప్రాజెక్టు. మా నిర్మాత ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా గ్రాండ్ స్కేల్ లో తీశారు. టీజర్ సాంగ్ రిలీజ్ చేసాము. ఇంకా మున్ముందు కంటెంట్ రిలీజ్ చేయబోతున్నాము. నవంబర్ 14న కన్నడ తెలుగులో గత వైభవ సినిమా రిలీజ్ అవుతుంది అన్నారు. హీరోయిన్ అశిక మాట్లాడుతూ.. ఇప్పటివరకు నేను చేసిన సినిమాల్లో చాలా డిఫరెంట్ సినిమా ఇది. ఈ సినిమాలో నాలుగు డిఫరెంట్ స్టోరీస్ ఉన్నాయి. డైరెక్టర్ సుని గారు సినిమాని చాలా అద్భుతంగా తీశారు. తెలుగు ప్రేక్షకులకు ఆయన స్టైల్ ఆఫ్ ఫిలిం మేకింగ్ ఇష్టపడతారని నమ్ముతున్నాను. డైరెక్టర్ సునీ మాట్లాడుతూ అందరికీ నమస్కారం.ఇది ఫాంటసీ మైథిలాజికల్ మూవీ. నవంబర్ 14న రిలీజ్ అవుతుంది. మీరందరూ థియేటర్స్‌లో చూస్తారని కోరుకుంటున్నాను. ప్రొడ్యూసర్ దీపక్ మాట్లాడుతూ... ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశాము. కంటెంట్ నచ్చితే తప్పకుండా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. సింగర్ అనురాగ్ కులకర్ణి మాట్లాడుతూ.. ఈ పాట చాలా అద్భుతంగా వచ్చింది. చాలా ఇంట్రెస్టింగ్సినిమా ఇది. మంచి సినిమాని సెలెబ్రేట్ చేయడం మన తెలుగు ప్రేక్షకు అలవాటు. అదే ప్రేమ ఈ టీముకు కూడా ఇస్తామని ఆశిస్తున్నాను. మ్యూజిక్ డైరెక్టర్ శాండీ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మ్యూజిక్ దేవుడిచ్చిన ఆశీర్వాదంగా భావిస్తున్నాను. గత వైభవ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది అన్నారు.

# డిసెంబర్ 5న వస్తున్న 'వా వాదియార్'



**స్టార్ హీరో కార్తి** నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'వా వాతియార్' రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకుంది. ఈ సినిమాను డిసెంబర్ 5న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు తాజాగా మేకర్స్ ప్రకటించారు. 'వా వాదియార్' చిత్రాన్ని ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి రూపొందిస్తున్నారు. కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా హీరో కార్తి నటిస్తున్న 'వా వాదియార్' సినిమా పాన్ ఇండియా స్థాయిలో మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటికే రిలీజైన ఈ సినిమా టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. కార్తి కెరీర్ లో ఒక ప్రత్యేకమైన చిత్రంగా "వా వాదియార్' నిలుస్తుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి.

# 'పెద్ది' పుణేలో సాంగ్ షూటింగ్ ప్రారంభం



**మెగా పవర్ స్టార్** రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా పెద్ది చిత్రీకరణ శర వేగంగా జరుగుతోంది. బుచ్చి బాబు సనా దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నారు. ఈ చిత్రం భారీ స్థాయిలో చిత్రీకరణ జరుపుకుంటోంది. రేపు పూణేలో ప్రారంభమయ్యే నెక్స్ట్ షూటింగ్ షెడ్యూల్ కోసం టీం సిద్ధమవుతోంది. ఈ షెడ్యూల్‌లో రామ్ చరణ్, హీరోయిన్ జాన్వీ కపూర్‌పై అద్భుతమైన పాటను చిత్రీకరించనున్నారు. అకాడమీ అవార్డు విన్నర్ మాస్ట్రో ఎఆర్ రెహమాన్ అదిరిపోయే సాంగ్‌ని కంపోజ్ చేశారు. ఈ సాంగ్ కి స్టార్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ పాట విజువల్ ట్రీట్‌గా ఉండనుంది. సినిమా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడా సైమల్టేనియస్ కొనసాగుతున్నాయి. షెడ్యూల్ ప్రకారం సినిమా పూర్తయ్యేలా టీమ్ పాషన్‌తో పనిచేస్తోంది. రామ్ చరణ్ తన పాత్ర కోసం కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం వర్క్ చేస్తోంది. ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27, 2026న పెద్ది గ్రాండ్ పాన్‌ఇండియా థియేట్రికల్ విడుదలకు సిద్ధంగా ఉంది.